

# గురువులు

రామకృష్ణ పరమహంస

## శ్రీ రామకృష్ణ పరమ హంస





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050018662

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

# మకృష్ణపరమహంస

జీవితము; ఉపదేశములు.

[తెలుగు]

కింభంపాటి విశ్వనాధముచే

రచియింపఁబడినది.

ప్రథమముద్రణము 1000 ప్రతులు.

డి. కే. పంత్ చే

బజవాడ వాణి ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.



1910.

వెల 0-8-0 లు.

# పీఠిక.

సుధీమణులారా!

ఈగ్రంథమాదియందు వంగదేశభాషయందును దరువాత నాంగ్లేయ భాషయందును వ్రాయబడియున్నది. పురాణవిద్యాభ్యాసకులకు నీగ్రంథము యొక్క ముఖ్యతనుగూర్చిగాని యవసరమును గూర్చిగాని యుప్పాడిచట క్రొత్తగా వ్రాయనవసరమగుపడదు. ఇక 'శ్రీరామకృష్ణ పరమహంస' గారెవరో యెఱుగని సామాన్యులకు నించుకనుమున వలయునని తోచి యిట్లు చేయుచున్నాను. 'శ్రీరామకృష్ణ పరమహంస' జీవన్ముక్తుడు. కాని యాయన సామాన్య జీవన్ముక్తులవలెగాక భూలోకమునందుండు తన సోదరులతోగలసిమెలసి తిరుగుచు వారికి జ్ఞానోపదేశమును జేసి వారి మనోపద్మము భగవత్ప్రభాకరునివైపునకుదిరిగి వికసించునట్లు పాటుబడెను. ఇట్లు చేయుటలో నాయన ప్రయత్నమునకు జయమును బొందినాడనుట నిస్సంశయము. అక్షరమెట్టిదో యెఱుగనివారికిగూడ దన మృదుమధుర భాషణములమూలమున వేదాంతమునందు రుచికలుగునట్లు చేసెను. క్షీరములకు శర్కరతోడగునట్లు శ్రీరామకృష్ణుని సులభశైలికి నాయనయుపయోగించిన సామాన్యోపమానములు తోడ్పడుచుండ దనుపదేశములు వినువారి హృదయకోశములయందుజొచ్చి పనిజేయుచున్నవి. అవి సామాన్య మాటలతోం జెప్పబడినను గొప్ప వేదాంతరహస్యములను బోధించుచున్నవి. ఇంతయు ననేల మనగ్రంథనాయకునిగూర్చి యెఱిగినవారిలో నాయనను వేనోళ్ల బొగడనివారెవ్వరు? ఆర్యులారా! శ్రీరామకృష్ణ పరమహంస యొద్ద మఱియొక విశేషముకలదు. ఆయన యనుభవశాలి. సామాన్యులవలె డాంబికముగా నొరులకు నుపదేశములు చేయువాడు కాడు. చిన్ననాటినుండియు లోకమును బరిత్యజించి సమస్త వేదాంత రహస్యములను ననుభవమూలమునం దెలిసికొని పరులకు బోధించెను. అట్టి యీమహాత్ముని చరిత్రం జదివినను జాలును. గ్రంథమాసాంతము జదివినవారిలో విశేషముమందికి భగవంతునియందు బుద్ధితిరుగక మానదు.

ప్రారంభకుఁడను ఇంతయత్యల్ప సామర్థ్యముగల్గి పుస్తకములు వ్రాయుటయెంత వెఱ్ఱిసాహసము జేయుటయగును? అందులో నిట్టి వేదాంతగ్రంథమును రచియింపదలచుట యెట్లుండునో మీరేయూహింపుడు. ఇంతకును నన్నీపుస్తకము వ్రాయ ప్రోత్సాహపఱచినది హూణభాషయందుగల శ్రీపరమహంసగారి చరిత్రఁ జదువుటవలన గలిగినయానందమే కాని మఱివేఱుకాదు. ఇక నీపుస్తకమును వ్రాయుటయందు శైలియందేమి వ్యాకరణమునందేమి శబ్దప్రయోగమునందేమి మఱి యితర విషయమునందేమి యనేకతప్పులను లోపములను జేసియుందుననుట నిస్సంశయము. గ్రంథవిషయమునందేమియైనఁ దప్పులున్నయెడల నవి నాతప్పులేగాని మఱియెవ్వరివి కానేరవు కనుక పెద్దలైనవారు నేనొనగించిన సకలవిధదోషములను దయార్ద్రచిత్తులై మన్నింప ప్రార్థించుచున్నాడను.

ముద్రణమునందనివార్యమైన దోషములుకొన్ని కలిగియుండఁగలుగవచ్చును. నాకీపర్యాయముతగిన యుత్సాహముకలిగి యీగ్రంథమునకు బునర్ముద్రణము పడవలసినగతియే యున్నయెడల నప్పుడు సాధ్యమైనంతవఱకు సవరించుకొనెదను. జ్ఞానవిషయమున వృద్ధులైనవారెవ్వరైనను నేను ఘటించినదోషములను లోపములను గనుబఱచి మార్పులజేసికొనవలసినదని సకారణంబుగ దెలియబఱచినవారి సలహాలను వందనపూర్వకముగ గ్రహించుటకు సిద్ధముగనున్నవాఁడను.

ఇప్పొత్తమును వ్రాయునప్పుడు నాకు విశేషముపకారమొనర్చి తమ స్వార్థత్యాగమహాగుణమును వెల్లడిపఱచినట్టియు నాప్రాణస్నేహితులునైన గుంటుపల్లి సుబ్రహ్మణ్యమునకు, గుంటుపల్లి శివానందమునకు వేనవేలు వందనములర్పించుచున్నాడను. బెజవాడ హైస్కూలులో నాంధ్రోపాధ్యాయులగు మా।రా।రా।శ్రీ గొల్లపూడి లక్ష్మణశాస్త్రిగారుగూడ నావందనములకుఁ బాత్రులైయున్నారు.

ఇట్లు బుధజనవిధేయుఁడు,

కంభంపాటి విశ్వనాథం.

శ్రీమరకతేశ్వరాయైనమః.

—* అవిఘ్నమస్తు. *—

# శ్రీ రామకృష్ణ పరమహంస.

## —* తప్పొప్పుల పట్టీ. *—

| పుట | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| 2 | 13 | 1883 | 1833 |
| 2 | 28 | సెఱుఁగ | నెఱుఁగ |
| 3 | 12 | ధృష్టాంతరము | దృష్టాంతరము |
| 4 | 9 | ప్రశాశానుభవము | ప్రకాశానుభవము |
| 4 | 13 | మనోకలశము | మనఃకలశము |
| 5 | 7 | పనఁల | వలనఁ |
| 6 | 21 | యల్ప | యనల్ప |
| 6 | 3 | వృథాకోరికలు | రిక్తకోరికలు |
| 6 | 7 | వ్రస్తుత | ప్రస్తుత |
| 6 | 13 | విముక్తుఁడ | విముక్తుని |
| 6 | 14 | నామెఘర్త | నామెభర్త |
| 7 | 7 | వినసేర్చిన | వినియున్న |
| 7 | 12 | సంయోగము | సంఘటన |
| 8 | 9 | యింకొక | నింకొక |
| 8 | 1[illegible] | ప్రంచము | ప్రపంచము |
| 8 | 17 | యద్భుమయిన | యద్భుతమయిన |
| 8 | 18 | మాత్రమే | ను |
| 10 | 10 | ,యుండియుండి | యుండియుండు |
| 10 | 18 | లమితయాసక్తి | లమితాసక్తి |
| 11 | 9 | చెప్పలేరు | చెప్పలేరు? |

| పుట | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| 11 | 24 | కాకున్న | కానున్న |
| 11 | 25 | యీశ్వర | నీశ్వర |
| 11 | 26 | ముందుయాసక్తి | ముందునాసక్తి |
| 11 | 27 | యుపదేశ | నుపదేశ |
| 12 | 1 | పుస్టక | పుస్తక |
| 12 | 13 | కలసి | గలసి |
| 12 | 22 | మొదలగువవి | మొదలగునవి |
| 12 | 25 | సత్పదార్ణము | సత్పదార్ధము |
| 13 | 2 | బానిసత్వము | బానిసతనము |
| 13 | 4 | మనోస్వేచ్ఛ | మనస్స్వేచ్ఛ |
| 13 | 8 | విషయమువ | విషయమున |
| 13 | 12 | పైఁబెట్టు | బైఁబెట్టు |
| 13 | 21 | దగులుయారు | దగుబారు |
| 13 | 26 | కనుగొననేర్చునంత | కనుగొనలేనంత |
| 14 | 10 | యదార్ణ | యధార్ధ |
| 14 | 23 | తాటి | త్రాటి |
| 14 | 25 | మతమునుయొక | మతమునొక |
| 15 | 3 | పరమాత్మనుయేల | పరమాత్మనేల |
| 15 | 12 | జెప్పఁబడు యీశ్వరు | జెప్పఁబడునీశ్వరు |
| 15 | 27 | గురువుయొద్ద | గురువునొద్ద |
| 16 | 2 | వాఁడి | వాని |
| 17 | 10 | యీరెండు | ఈరెండు |
| 18 | 2 | యాశ | నాశ |
| 18 | 12 | యధార్ణ | యథార్ధ |
| 18 | 22 | సంప్రాప్తి | సంప్రాప్త |
| 19 | 10 | వెళ్ళిరి | వెళ్లిరి |
| 19 | 12 | కాయలున్నది | కాయలున్నవి |

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| 19 | 28 | దీసుకొని | దీసికొని |
| 20 | 3 | యీమూఁడవ | నీమూఁడవ |
| 20 | 25 | వదలిబోవును | వదలిపోవును |
| 21 | 12 | మూడతలచును | మూఁడఁదలఁచును |
| 21 | 21 | దానిని | వానిని |
| 21 | 28 | బ్రాహ్మణ | బ్రాహ్మ |
| 22 | 4 | యదార్థము | యథార్థము |
| 22 | 17 | దీసుకొని | దీసికొని |
| 22 | 24 | అట్ల | అట్లె |
| 23 | 8 | యక్కడనే | యెక్కడనో |
| 23 | 19 | గురుపువు | గురువవు |
| 23 | 27 | భగవంతునికి | భగవంతునకు |
| 23 | 28 | బ్రాధన | బ్రార్థన |
| 24 | 8 | గ్గ | గద్ద |
| 25 | 6 | జంధ్యము | జందెము |
| 41 | 13 | మఱపోతివి | మఱచిపోతివి |
| 42 | 15 | జేసినదెవరని | జేసినదెవ్వరని |
| 45 | 13 | భక్తులైవారి | భక్తులైనవారి |
| 45 | 17 | మనస్సుయందు | మనస్సునందు |
| 53 | 15 | సర్బము | సర్పము |

శ్రీ మరకతేశ్వరాయైనమః.

అవిఘ్నమస్తు.

# "శ్రీ రామకృష్ణపరమహంస"

శ్రీ రామకృష్ణపరమహంసగారియొద్దఁ గల యనేక సుగుణములను జూచి మానవకోటి సకలకాలములయందు నాయనను బ్రేమించి పూజించుచుండును. ఆయనయందుఁ గల గుణజాలమంతటను మన కొకదానిని ముఖ్యముగ 'నాయనగొప్పతనమునకు విశేషముపకారముఁ జేసిన దిది' యని యిచటఁ జెప్పఁగావచ్చును. దీనిఁ బ్రత్యేకముగ నుడువ నవసరములేదు. ఏలయన రామకృష్ణునిచేఁ జెప్పఁబడిన యొక సుందరమయిన కథగలదు. దానిని వక్కాణించినఁ జాలును. అతిసుందరమయిన తోటగలదని విని ముగ్గురు మనుష్యులు దానిని వెదకుటకుఁ బ్రయాణమైరి. కాళ్లకు నొప్పులు దేహమున కాయాసముఁ గలుగునట్లుగ వా రట్లు చాలదూరము నడచివెళ్ళిరి. తుదకు వారి యదృష్టవశమున వారి కాతోట యగుపడినదిగాని దానిలోపలికిఁబోవుటకు నొక పెద్దగోడను దాటవలసివచ్చెను. కష్టించి వా రాగోడపైకెక్కి కన్నులపండువగునటుల నాతోటలోఁగల వృక్షజాలమును మఱియితర సుందరావహములను బొడఁగాంచిరి. వాని నన్నిటినిఁ జూచుటవలనఁ గలిగిన యానందసాగరమందు మునిఁగినవారయి వారిలో నిద్దరు తటాలున నాతోటలోని భాగమునకు దుమికిరి. కాని మూడవమానవుఁడు దుమికినవారితో సమానముగ సంతోషమునుబొందియు వీరివలెఁ దోటలోపలికిఁ దుమికినవాఁడుకాఁడు. ఈయనకు నట్లుచేయుటకు నిచ్చగలదు. దుముకఁబోయెనుగాని యాసమయమునం దజ్ఞానములో మునిఁగియున్న తన సహోదరులసంగతి జ్ఞాపకమునకువచ్చెను. అప్పుడు తత్క్షణమే వీరి యందఱికి నా శృంగారవనాతిశయమును, దానికిఁబోవుమార్గమును దెలుప నిచ్ఛఁగలవాఁడయి వెనుకకుమఱలి తిన్నగాఁ గోడనుదిగివచ్చినవాఁడాయెను. ఆహా! ఈ మానవుని యుదారబుద్ధి నేమనిచెప్పవచ్చును! ముక్తినిఁగోరి సదా భగవన్నామస్మరణఁ జేయుచుండియు

పాపకార్యములసలుపుటయం దాసక్తిఁగల మానవకోటి యజ్ఞానమంతయు రూపుమాపి జ్ఞానోపదేశమువలన వారిని సన్మార్గమునకుఁ దీసికొనిరావలయునని వారిమధ్య బ్రతికియుండు మహాపురుషులందఱు పైఁజెప్పఁబడినకథలోని మూఁడవపురుషునివంటివారని శ్రీ రామకృష్ణుఁడు చెప్పుచుండెడివాఁడు. ఈ మహాత్ములు కష్టములఁబొందుచుండు మానవకోటి సౌఖ్యమునకుఁ బాటుపడక నిత్యసమాధియందుండువారికంటెఁ దక్కువ జ్ఞానవంతులుకారు. వారికిని సమాధియందుండుటకు నిష్టముండునుగాని జ్ఞానభానోదయములేఁచక నజ్ఞానమునందు నిద్రించుచున్న తన నరసోదరులందు వారికిఁగల దయ వారి నట్లుచేయుటకుఁ బ్రేరేపించుచున్నది. లోకోద్ధారణమే వారి ముఖ్యపనియై యున్నది. శ్రీ రామకృష్ణపరమహంస యిటువంటిమహాపురుషులలోనొకరు. పుట్టినప్పటినుండియు నాయన సంసారబంధనముచేతఁ గట్టుఁబడియుండలేదు. ఆయన జీవన్ముక్తుఁడు. అయినను తన జీవితమును లోకమునకు ధారవోసెను.

## పుట్టుక; చిన్నతనము.

శ్రీ రామకృష్ణుఁడు ఖుదిరాంచటర్జీగారి కుమారుఁడు. ఖుదిరాం వంగదేశమందొకగ్రామమందునివసించు వైదికబ్రాహ్మణుఁడు. రామకృష్ణుఁడు హూణశకము 1833 వ సంవత్సరమున ఫిబ్రవరి యిరువదియవదినమున 'కుమార్‌పుకర్' యను గ్రామమునందు జన్మించెను. ఈయనతండ్రికిఁబుట్టిన ముగ్గురిలో మూఁడవవాఁడు. చిన్నతనమునం దీయనను గదాధరుఁడని పిల్చుచుండిరి. పసితనమం దీమహాపురుషునకుఁగల యప్రతిమానగ్రహణశక్తినిఁ దెలుపుటకు నొకచిత్రమయిన కథగలదు. 'నీవు దుర్నడతనుగలిగియున్నయెడల రక్తముఁగ్రక్కెద' వని యొకపర్యాయము రామకృష్ణుని పెద్దన్నగారీయనతోఁ జెప్పెను. రామకృష్ణున కిది యంతయు మనస్సునకుఁ దగిలినది గావున నాయన నిజముగ నెత్తురుఁ గ్రక్కసాగె. ఈయనతలిదండ్రులు తమ మూఁడవకుమారుని యుక్తకాలమునందు పాఠశాలకుఁబంపిరిగాని యాతనికి విద్యలందుమనస్సులేకపోయెను. అంతటఁ గాళికాదేవి యర్చకత్వమునకుఁ గలకత్తానగరము యొద్దనున్న దక్షిణేశ్వరమునకు వెళ్ళి యచటనుండెను. అప్పటినుండియు సాక్షాదీశ్వరసందర్శనముఁ జేయవలయునను కుతూహల మాయన మనమునఁ గాఢముగఁ దగులుకొనెను. 'ఇది నా కష్టమసంప్రాప్తమౌనా' యని యహర్నిశములు చింతించుచుండెడివాఁడు. ఒక్కొకదినమున దేవిఁ బూజచేయుటఁ గూడ మాని "ఓతల్లీ! యొకదినము వ్యర్థముగాఁ గడచిపోయినది. ఇంకను నీవు వచ్చి నాకుఁ బొడసూపవైతివి. నాకుఁగల యల్పాయువులో నప్పుడే యొకదినము గడచినది. కాని సత్పదార్థము సెలుఁగఁజాలనైతిని" యని యీవిధముగ భూమిపైఁబడి చింతించుచుండెడివాఁడు. ఈసందర్భమున వివేకానందస్వామి యిట్లు వ్రాయుచున్నాడు.

"బాల్యావస్థయందుఁ దాను సూర్యుఁ డెప్పుడుదయించినది యెప్పుడస్తమించినది చెప్పలేకుంటిననియుఁ గొన్ని సమయములయందు వారములవఱకు మఱియేవిచారణయు లేక చెక్కులపై నేత్రాంబువులు ప్రవహించుచుండగాఁ 'ఓ జగన్మాతా! నాలోనున్న పరమాత్మను నాకుఁ గనపఱచుము నాకు నీయందుఁదప్ప మఱియితరులయందుఁ గోరిక లేదని యెఱుంగుము' యీ ప్రార్థనమాత్రము నా నోటనుండి వచ్చుచుండెననియు నాతో రామకృష్ణుఁడు పలుమాఱులు చెప్పియున్నారు." 'భామ, బంగారము' ఈ రెంటియొక్క పరిత్యాగమే నిజముగ నాధ్యాత్మికమయినజీవనమునకు మొదటఁ గావలసినదని యీ కథానాయకుఁడు చక్కఁగా గుర్తెఱిఁగినాఁడు. తన స్వంతమగు స్వల్పాస్తి సర్వస్వమును విసర్జించి 'యిక నెన్నఁడు ధనము ముట్ట' నని యొక దీక్షవహించెను. తరువాతఁ గొంతకాలమునకు సమాధియందున్నపుడు నాణెమొక దానిని నీ మహానుభావుని తనువున కంటించినమాత్రమున నొడలుయొక్క యాభాగము ముడుచుకొనిపోవుచుండెను. ఆయనకు ధనమునందుఁగల పరమానురాగమును దెల్పుటకు నింతకంటెఁ బ్రబలదృష్టాంతరము కావలయునా? మఱియు శ్రీ రామకృష్ణుని తలిదండ్రులు తమ తృతీయతనయునకుఁ బసితనమందే శారదాదేవినిచ్చి వివాహమొనర్చిరి. గుణవతియగు శ్రీ శారదాదేవి కడకు వెళ్ళి శ్రీ రామకృష్ణుఁడు "జగన్మాతయగు నాతల్లిఁ బూజించుటకు నాకీకాంతము కావలయును. వివాహమును త్రాటిచేఁ గట్టఁబడిన నాకీ కాంతము లభించుట దుర్లభము. కావున నీవు కరుణార్ద్రచిత్తవై నీకును నాకును గల వివాహసంబంధమును దెగఁగోసి నన్ను విడుదలఁజేయుము"ని ప్రార్థించెను. పతికోరికఁ గొనసాగించుటకుఁ దలఁచి శారదాదేవి తన మృదుమధురభాషణములచే భర్తను దేవీపూజకై మఱింత ప్రోత్సాహపఱచెను. తరువాత శిష్యురాలై యాయనను సేవించినది. తోతాపురీయను మహాత్ముఁడును, మఱియొక సన్యాసినియును శ్రీ రామకృష్ణునకు యోగమును నేర్పి పెక్కు వేదాంతరహస్యములను బోధించెను. విర్వాతి నీతఁ డీశ్వరావలోకనేచ్ఛుఁడై యమితంబగు కృషిఁజేసెను. ఇట్లు చేయుటలోఁ దనదేహమునుఁగూర్చి యేమాత్రమును జాగ్రత్తపుచ్చుకొనినవాఁడుకాఁడు. ఆకాలమందు నా రామకృష్ణున కాయనస్నేహితులు సాయమొనర్పనిచో నా మహానుభావుఁ డా దెబ్బలోనే పరలోకయాత్రఁ జేయవలసినవాఁడు. కాని దేవునిదయవలన నాదెబ్బకాచుకొని బ్రతికి తనయసమానకృషికిఁ దగినఫలమునుఁ బొందినవాఁడాయెను. ఆకాశములోని యంబుదమురీతి మానవజీవాత్మకు స్వాభావికమగు సరిహద్దు రామకృష్ణునిజీవాత్మ దాఁటిపోయి పరమాత్మలోఁజేరినది. మానవునకింతకంటెఁ బొందఁదగినదేది?

'ఇది నాదేహమను మాటయే' యాయనకుఁ దప్పిపోయినది. 'ఇది నాతల్లి నివాసస్థల'మని శ్రీ రామకృష్ణుఁడు తనతనువునుఁజూచి పలుకుచుండెడివాఁడు. ఈ సందర్భ

మున సహోదరి 'నివేదిత' యిట్లు వ్రాయుచున్నది. తన స్వభావమును గనీసము పండ్రెండు వత్సరములు విశ్రాంతియనుమాట తెలియఁగకుండునట్లున్న యనివార్యమయిన యవసరమునఁ దన్నుఁ బ్రేరేపింపఁగ నంతరాత్మతో యుద్ధమునువిడువక పట్టుదలతోఁ జేసెను. తుదకాకలహములో జయించి తన గమ్యస్థానమునుఁ జేరినవాఁడాయెను. దేవి సాక్షాత్కారమయ్యెను. ఆ నిముసమునుండియుఁ బసిబిడ్డతీరునఁ దన తల్లిహస్తములయందుఁ దాను సురక్షితముగనుండెను.

## మధ్య కాలము.

రామకృష్ణుఁడు దేనినిఁగోరి యప్రతిమానమయినయోర్పుగలిగి విసుకను మాటలేకఁ గష్టించెనో దానిఁ బొందఁగలిగెనని యిదివరలో వ్రాసియుంటిమి. ఇంతటితో నాయన కృషి తుదకురాలేదు. విశ్వప్రకాశానుభవమును భంగపఱచనొప్పు ప్రతియుద్దేశమునుండియు విడుదలయగుట కాయన బహుప్రయత్నములఁజేసెను. ఒకానొకప్పుడీయన నగ్రజాతిలో జన్మించితిమియను గర్వరహితుఁడను కావలయునను కోరికజనించినది. అది మొదలు కల్మషపూరితంబులగు ప్రతి మాలవానిగుడిసెయుఁ బరిశుభ్రతఁజెందునట్లు చేసెను. ఈపని పూర్తియగువఱకాయన మనస్సు శాంతియెఱుంగదు. ఆయన మనోకలశము 'సర్వభూతదయ' యను రసముచే నింపఁబడియున్నది. శ్రీ రామకృష్ణుఁడు పరుల కష్టములఁజూచి సహింపఁజాలఁడు. మధ్యకాలమునందుఁ బరమతములయందుఁ గల సత్యాసత్యములఁ గనుఁగొనుటకీయనకు నిచ్ఛపొడమినది. ఈకాలమున కీమహాత్మునకు నొక మహమ్మదీయసన్యాసియగుపడి మహమ్మదీయమతసిద్ధాంతముల బోధఁజేసెను. ఈ మతములోఁ జెప్పఁబడిన కర్మలును ద్రొక్కఁబడినమార్గములను శ్రీరామకృష్ణుఁడు చక్కగఁ బరిశీలించిచూచెను. తుదకాయనకుఁ దానిదివఱలో హిందూమతమార్గమునఁ గనుఁగొనిన భగవదాలయమునకు మహమ్మదీయమతమార్గము మఱియొకటియని తెలిసినది. ఈవిధముగఁ గ్రైస్తవమతముకూడ యొకమార్గమేయని యెఱింగెను. రామకృష్ణుని యభిప్రాయములో నన్ని మతములు భగవంతునిఁజేరుటకు మార్గములే. కొన్ని వేళల పరమహంస గోపికాస్త్రీవేషములధరించి కృష్ణునిరాకకై యెదురుచూచుచున్నట్లుగఁ గూర్చొని పూర్వమా శ్రీకృష్ణునియెడ గోపికలుచూపిన పరమానురాగము నభినయించును. మఱికొన్నిసమయములయందు రామభక్తాగ్రేసరుఁడగు హనుమంతునిరూపముఁ దాల్చి చెట్లపైకెక్కి ఫలములమెక్కుచు 'రామ, రామ' యని నోటఁ బలుమాఱు ఉచ్చరింపుచుఁ గాలముఁ జఱుపుచుండెడివాఁడు. ఈవిధంబున ననుపమానంబగు పరమేశ్వరభక్తిఁగలిగి శ్రీ రామకృష్ణపరమహంస తన జీవితకాలములో నలువదివత్సరములు వెళ్ళఁబుచ్చెను. రామకృష్ణుఁడు ప్రేమించనిదియు, బూజసేయనిదియు హిందూదేశములో నొక్కవస్తు

వుకూడ లేదు. తనయొద్ద నడవడిలోలేని గుణమేమయిన మఱియేయీశ్వరార్చనానియందగుపడినను దానకది పట్టుబడువఱకు వదలువాఁడుకాఁడు.

## ఉపాధ్యాయుఁడు.

తమ కీశ్వరుఁడు ప్రసాదించిన యొక యఖండమహిమాన్వితుఁడైన మహాఋషునిగ రామకృష్ణుని లోకులు కాలమతిక్రమించినకొలఁది నెమ్మదిగఁ దెలిసికొనసాగిరి. జ్ఞానాధికారముల రెంటినిఁ గలిగిన మానవులువచ్చి శ్రీ పరమహంసపాదములముందఱఁ గూర్చుచుండెడివారు. కేశవచంద్రసేనుని మనస్సు మన కథానాయకుని కీర్తియనఁబడు నయస్కాంతముచే నాకర్షింపఁబడియె. రామకృష్ణుని బోధలవలనఁ బహుళఫలితమునొందిచంద్రసేన్ నూతనమతము నొకదాని నేర్పాటుచేసెను. వంగదేశస్థుఁడును, పట్టపరీక్షలో గృతార్థుఁడైనట్టివివేకానందస్వామి శ్రీరామకృష్ణపరమహంసశరణుఁజొచ్చెను. ఈయన యాయననుఁగూర్చి "భవిష్యత్కాలమున నీవు మహాపురుషుఁడ వగుదు"వని ముందుగఁ జెప్పెను. ప్రపంచమంతటను సూర్యుఁడేవిధమున వెలుతురుఁ బ్రసరింపఁజేయునో యాతీరున రామకృష్ణుఁడు జాతిమతభేదములం బాటింపకఁ బ్రతిమానవునకును బరబ్రహ్మజ్ఞానమును బోధించుచుండువాఁడు. ఆయన జీవితకాలాంతమందు కొద్దివత్సరములు దన సోదరుల ముక్తికై యెడతెగనికృషిలోఁ గడపఁబడెను. మాట్లాడలేనంత జబ్బుస్థితిలో నుండియు శ్రీ రామకృష్ణుఁడు పరులకు జ్ఞానోపదేశముఁ జేయుచుండెడివాఁడు. హూణశకము 1886 వ సంవత్సరము అగష్టు పదునాఱవదినమున నమ్మహానుభావుని జీవాత్మ పరమాత్మలో లీనమైనది.

## రామకృష్ణుని ప్రాపంచిక సంబంధము.

శ్రీ రామకృష్ణుని స్వభావమాధుర్యమును సకలప్రాణికోటియందు నాయనకుఁగల యపారమయిన దయయును దగురీతిని వర్ణించుటకు వీలుకాదు. ఆయన దయార్ద్రహృదయము భూలోకమంతటను నందుబాటులోనున్నది. ఈశ్వరసాక్షాత్కారమునకై యమ్మహాత్ముఁడు పడిన యల్పకృషినిఁజూచినంతమాత్రమున మన మాయనను బనివిషయమునందు నిరుపమానమగు పట్టుదల కలదని యూహింపవచ్చును. ప్రతిసంగతియొక్క నిజము గనుగొనుటయందు రామకృష్ణునకుఁ జాలకోరికఁగలదు. వాక్కునందు, వాదనయందు నపరిమితమయిన చాతుర్యమునుజూపుచు "భగవంతుఁ డిటువంటివాఁడని యటువంటివాఁడ"ని వాదనసల్పు కోవిదులఁజూచిన నీయన విశేషముగా నసహ్యపడును. ఈయన పనులయందు డాంబికమగుపడదు. ఈయనప్రవర్తన నటనతోఁగూడినదికాదు. క్రియయందుఁ బ్రవర్తనయందును మితిలేని కరుణఁగనఁబరచువాఁడు. 'పరమహంస' బుద్ధి వా

ద్దది. దేనినిఁజూచినను దాని నిజానిజములను జెప్పి వర్ణించుటకు రామకృష్ణునకు నతి సూక్ష్మబుద్ధిగలదు. ఇంతయేల, ప్రతిమానవునకును నామహానుభావునియొద్దకుఁబోయి నిలచినంతనె యదివఱలోఁ దనకుఁగల వృథాకోరికలు, ఫలమొసంగని ప్రపంచవిషయములందలిరుచి రూపుమాసిపోయి యీశ్వరుని నిత్యము ధ్యానించుటయందుఁగోరికయుదయించును. శ్రీ రామకృష్ణునిపైఁ గొంతమందిఘనులుపల్కు వృథాలాపములను వివేకానందస్వామి తన మహావాగ్వైభవమును వెల్లడిచేయుపల్కులచే నిరాకరించును. అప్పుడప్పుడు ప్రస్తుతకథానాయకుండు మోటువారివలెమాట్లాడుననిఁ గొందఱందురు. నిజముగనాలోచనజేసిచూచిన నీయన యింద్రియములఁ బూర్ణముగా జయించినవాఁడుకాని సామాన్యుఁడుకాఁడు. పసులుబ్బునట్లుమాట్లాడుట రామకృష్ణునిచేతఁగాకపోవుటవలనను ప్రతివిషయముయొక్క సత్యముఁగనుఁగొనఁగల సామర్థ్యమీయనయందుఁ గలదేయను యసూయవలన, నొరులు పైఁజెప్పఁబడిన నింద నీయనయందుమోపిరి శ్రీ రామకృష్ణుఁడు భార్యనువదలినాఁడని మఱికొందఱందురు. గుణవతియు, భార్యయు నగు శారదాదేవి కడకేగి యీమహాఋషి "నీవు దయయుంచి నన్ను వివాహబంధమునుండి విముక్తుఁడఁ జేయుమా" యని ప్రార్థింపఁగ నామెయతని యట్లేచేయుట కొప్పుకొనినదనుమాట నీ వృథానిందవేయువారు మఱచిరికాబోలు? అవును పరనిందారోపణాభిలాషులకు సారాసారవిచక్షణయుండకుండుట సహజముగదా! "మీరు మీభార్యతోనుండి యేలకాపురముఁజేయరు?" అని యొక సందర్భమున శ్రీ రామకృష్ణునిఁ బ్రశ్నించిరి. ఈప్రశ్నకు వీరు "శారదాదేవి నాకు తల్లివంటిదిగాని భార్యకాదు. లోకమునందుగల కాంతలందఱు నాభావమునకుఁ దల్లులవంటివారని యుత్తరమిచ్చిరి. 'ఏమతమునయినఁజూచి పరిశీలించి యూరకుండుటయేగాని దానిలోపములను, దురాచారములఁగనుఁగొని యసహ్యపడఁడ'ని శ్రీ రామకృష్ణునియందు మఱియొకతప్పెంచిరి. వేశ్యలను ద్రాగుబోతులనుఁ జూచి యేల దూషించవనిరి. కాని యీవిషయమునందిట్లుచేసినఁ దీయనయొక్కఁడే కాదు. క్రైస్తుజీవచారిత్రముఁదీసి మనమాయనచేసిన పనులఁజదివిన నాయనయు రామకృష్ణునివలె వర్తించెనని తెలియవచ్చును. చాటునఁ దాము కూడనికార్యములన్నియుఁ జేయుచు బయటికిఁ బాపకార్యవర్తనులయందు సజ్జనులయందు దోషములు వెదకుటకు నభిలషించునట్టి స్వభావముగల్గినట్టియు. తమకుఁగలుగఁజేసిన మంచికంతకును భగవంతునిఁబొగడుచు తృప్తిపడితాది దుర్బలులకు సహాయముఁజేయుటకు నిచ్చగింపనట్టియు ఫిలిస్టైన్ వేదాంతులు మన శ్రీ రామకృష్ణునిఁ బొగడకపోదురుగాక! గొప్పయాత్మజ్ఞానులకు ఫిలిస్టైన్లు వైరికోటిలోఁజేరినవారనుట క్రొత్తసంగతికాదుకదా! లోకమంతయు శ్రీ రామకృష్ణుని సత్కార్యములను, సదుపదేశములఁ దెలిసికొని యొప్పుకొనినటుకను, జగత్తులోనివారందఱికి జ్ఞానబోధఁజేసి ముక్తికిపాటుపడునట్లుగాను ప్రతిసంగతియొక్క

నిజముఁ దెలిసికొనువిధము నేర్పుటకుఁ బుట్టినవాఁడీయన యనిలోకము తెలిసికొనినదనుటకు సందేహ మణుమాత్రము లేదు.

## శ్రీ రామకృష్ణుని బుద్ధికుశలతయొక్క కొన్ని చిహ్నములు.

శ్రీ రామకృష్ణపరమహంసపాఠశాలలోఁ జదివి నేర్చుకొనినది కొద్దియైనను నాయన బుద్ధి పలువిధముల వికసించినది. ఆయనకు సంగీతమునందుఁ జాలరుచిగలదు. రసజ్ఞానసంబంధమయిన రుచి రామకృష్ణునకు విశేషముగఁ గలదు. అతిసుందరముగాఁ జిత్రములను వ్రాయఁగలఁడు. ఇదియొక యాశ్చర్యమా? ఏమానవుఁడును జూడ నేరని యనుపమానసౌందర్యమునుఁ జూచి యెవ్వరును విననేరని మధురమయినసంగీతమునువిన నేర్చినవాఁడుఁ గనియు, చిత్రకారుఁడు కాకుండుటకు వీలున్నదా? ఈ సందర్భమున 'యమర్సన్' యిట్లువ్రాయుచున్నాఁడు. అణకువ, ప్రేమ, న్యాయము, కోరిక వీనినిఁగల్గినవాఁ డిదివఱలోనే కళలను, శాస్త్రములను, పద్యకావ్యములందును, ఉపన్యాసములిచ్చుటయందును మొదలగువానియందు జ్ఞానమును సంపాదించియుండును.

ఆలోచనఁ జేసి సంయోగముఁ జేయు నేర్పు 'పరమహంస'యొద్ద నత్యధికముగఁ గలదు. యథార్థముయొక్క వివిధరూపములఁ గనుఁగొనుటకు నీయన కమితాసక్తి కలదు. ఈ మహానుభావునిమనస్సు సర్వజనసమ్మతముగనుండుట యత్యద్భుతావహము. హిందూమతసిద్ధాంతములకు మూలముగ నడచుకొని గొప్పగొప్పసిద్ధాంతములనిజముననుభవసిద్ధముగ రామకృష్ణుఁడు కనుఁగొనెను. ఈయనసామాన్యముగఁ బండితులుచేయు వివాదమార్గమున కసూయఁ జూపి దానిని విడిచిపెట్టిచక్కని యుపమానముల నుపయోగించి మతమునుబోధించెను. ఆయన యుపదేశవాక్యములు సరళముగనుండి సాధారణముగనుండును. నోటవచ్చుమాట సాధారణమేకాని బోధించు తత్త్వార్థము సామాన్యమయినది కాదు. వానిని జదివికాని లేక వినికాని "ఇంతసరళముగ నింతసాధారణముగ నంతంత గొప్పసిద్ధాంతముల బోధించినవా రిదివఱలో నుండిరా?" యని యెవరు ప్రశ్న వేయరు?

## హిందూదేశమునందు మతాభివృద్ధి: రామకృష్ణుని కృషి.

మనహిందూదేశమునందుఁగల్గిన మతాభివృద్ధినిగూర్చి యొక పెద్దచరిత్రవ్రాయవచ్చును. ఇప్పుడదియంతయు వ్రాయుటకు వీలులేదు గనుక నాయభివృద్ధికి రామకృష్ణుఁ డెంతవఱకు కారకుఁడయ్యెనో యంతవఱకు నిచట వ్రాయఁబడును. ఆర్యావర్తములోఁ బ్రాచీనమహోన్నత మతముకర్మలే ప్రధానముగాఁగల మతముగామారనున్న సమయమునబుద్ధుఁ డవతరించెను. ఈ మహాపురుషుడు నీతిశాస్త్ర వేదాంత శాస్త్రములననుసరించియుండున

ట్లొక నూతనమతమును స్థాపింపఁ బ్రయత్నించె- పూర్వమెన్నఁడు నమ్మకముండనటువంటి దుర్విషయములఁ గూడ జనులిప్పుడు నమ్మసాగిరి- ఈ సమయమున దేశముద్ధరింపఁ బుట్టినది శంకరాచార్యులు- ఈయన జన్మించిచేసిన పనియేమి? సులభముగనుండి గొప్ప విషయముల బోధించు వేదాంత మతవృక్షమునకుఁ దిరిగి యీ శంకరాచార్యులు జీవము వోసెను. ఈయన మొదలిడిన పనిని వీరితరువాత వారగు శ్రీరామానుజాచార్యులు మధ్వాచార్యులు పూర్తిజేసిరి- హిందూదేశమునకు మహమ్మదీయులు వచ్చిన తరువాత రామానంద, కబీరు, నానక్, చైతన్య, దాదు వీరు పెక్కుమతవిషయిక మార్పులఁజేసిరి. వీరుమతమునందుఁ బ్రతిమానవునకు నెక్కుడు స్వాతంత్ర్యమిచ్చిరి- భక్తియోగమునకు నెక్కుడు ప్రాముఖ్యత యివ్వఁబడినది- అప్పటినుండియు యింకొక క్రొత్తమార్పు హిందూసంఘమునందుఁ బనిచేయుచుండె- ఆంగ్లేయులీ దేశమునకు వచ్చినపుడు ప్రాచీననాగరికతయొక్క రూపు మారిపోయినది- వీరువచ్చి మనకు యవనదేశ యాచారము, ఆపద్ధతుల మఱి సర్వస్వమును మనకు నేర్పిరి- బాహ్య ప్రపంచముయొక్క సౌందర్యమును తప్పకఁ జూడవలయుననియు నట్లుచేయుటవలన ప్రతిమనుజుఁడును రాజకీయ వ్యవహారములలో సౌఖ్యముఁ గలుగఁజేసికొనవలయుననియు కూడ నొక్కినొక్కి చెప్పిరి- మానవసౌఖ్యమే నీతిశాస్త్రముయొక్క పరమరహస్యమని చెప్పునట్టి శాస్త్రపద్ధతులుఁ గలిగిన హూణుల యభిప్రాయములు హిందూదేశమందుఁ జదువుకొనినవారి మనములందుగూడ సొచ్చి యద్భుతమయిన పనిఁజేయుచున్నవి. కాని వివేకానంద స్వామిచేఁ బలుమారు చెప్పఁబడినరీతిగా హిందువులకు మతవిషయములందుమాత్రమే యెక్కుడు తెలివి తేటలు కలవుగాన మతమనుగోడను దిరిగికట్టుటకు నూతనపద్ధతులు ప్రయత్నింపఁ బడుచున్నవి. రాజా రామమోహన్ రాయిగారు నూతన వేదాంతమును గనిపెట్టుటకుఁ గోరిరి- దయానంద సరస్వతిస్వామి వేదమతమునే స్థాపించుట కుద్దేశించెను- ఈ మహాత్ముఁడు స్థాపించిన మతము పేరార్య సమాజము. దయానందుఁడు వేదములకుఁ జిత్రవిచిత్రములగు నర్థములు గల్పించి సంఘమిప్పుడు పూర్ణమయిన సంస్కరణము గోరుచున్నదని చెప్పి యీ సమాజము నేర్పఱచెను- కాని యీ సమాజ కార్యమునకుఁ దగినపునాది లేదు- అందువలన నిది క్షీణించుటకుఁ బ్రారంభించినది- కర్మకూడదని బ్రాహ్మమతము బయలుదేరినది- ఇది యందఱినిఁ గలుపుకొనుటకు మాత్రము తలఁచినదికాదు- ఈ కారణములవలన నీమతము పదికాలములపాటు స్థిరముగ నుండలేకపోయెను- ఈ విధమున మతములంతలోఁ బుట్టుచు నంతలో క్షీణించుచు దేశమునంతయు నల్లకల్లోల పఱచుచుండ నీగ్రంథనాయకుఁ డుద్భవించెను- ఈయన యిదివఱలో మతము లేవిధమున నున్నవో యావిధమున నేయుంచి తనపద్ధతి ప్రకారము వాని నన్నిఁటినిఁ గలిపి వానికి నూతన వికాసమును, జీవమును బోసెను- మనజన్మభూమియగు యీ పవిత్రభూమియం దనాదినుండి వేదీ

ప్యమానముతో వెలుంగు జ్ఞానదీపము నారిపోకుండ నిల్పుటకుఁ బుట్టిన మహామహులలో శ్రీ రామ కృష్ణుఁడు చివరఁబుట్టినవాఁడు.

## హిందూదేశమునకు రామకృష్ణుఁడంపిన వార్త.

రామకృష్ణుఁడు హిందూదేశమునకంపిన వార్తలలో ముఖ్యమయినదియేది ? అనాదినుండియు జెప్పఁబడుచున్న 'మతమనుభవమేకాని పేరుకాద'ను తత్వార్థము నీయన తిరిగి లోకమునకు నొక్కి నొక్కి బోధించియున్నాఁడు. కర్మలపైఁ గాంతుకాదనియు విషయముల నిజానిజములను గనుఁగొనుటకుఁ గాంతుకూడుననియుఁ దెలిపెను. మతము సంఘవినోదమునకు విషయమగుటకు సిద్ధమై, పశ్చిమదేశములలోమాదిరి హిందూదేశమునందును బ్రార్థనాలయము పుట్టుటకుఁ బ్రారంభమగుచున్నపుడు శ్రీ రామకృష్ణుఁడు లేచినిలువఁబడెను. ప్రాచీనులవలె నీయనయు మతవిషయములలో నెవరికి వారేయని పోరాడుచుండెను. ఈ మహాత్ముఁడు హిందువులకు నేర్పినది మఱియొకటిగలదు. 'పరమతములలోఁగల మంచివిషయములను మెచ్చుకొనవలసినదనియు, అన్నిమతములొండొరులతో సంబంధముఁ గలిగి యున్నియు, నీశ్వరసన్నిధానమునకుఁ జేర్చుననియు, కావున మీరు వాని నన్నిఁటినిఁ బరిశీలించుచుండవలయు'ననియు వాక్రుచ్చెను.

## పశ్చిమదేశములకు రామకృష్ణుఁడంపిన వార్త.

శ్రీరామకృష్ణుఁడు పాశ్చాత్యులకు నేర్పినది చాలగలదు- ప్రార్థనాలయములందు వేతనములఁ బుచ్చుకొనుచుఁ బనిచేయువారు నిజమయిన మతగురువులు కాఁజాలరనియు, ఆత్మజ్ఞానాభివృద్ధి స్వయంకృషి వలననే కలుగనేర్చుననియు నీ పరమజ్ఞాని పశ్చిమదేశీయులకు నేర్పెను- బాహ్యప్రపంచమునం దెద్దానినిఁ గోరవద్దనెను- "బలవంతులయిన పాశ్చాత్యులు వారికంటెఁ దక్కువ బలముగలిగిన మానవకోటిని జూచునపుడు బహుయన్యాయ పద్ధతుల నవలంబింతురు- బంగారమునందు భూమియందు వీరికిఁగల యభిలాషయే వీరిట్లుజేయుటకు గారణము- కావున పాశ్చాత్యుల కదికూడదని శ్రీరామకృష్ణ పరమహంసబహురీతులనొక్కి వక్కాణించెను- మతైక్యత, పరమతసహిష్ణుత యీ రెంటివలనఁగల్గు లాభములకు నో పాశ్చాత్యులారా! మీకు నాజీవచరిత్రయే దృష్టాంతము.

## ఉపాధ్యాయపద్ధతి.

శ్రీ రామకృష్ణపరమహంస యుపాధ్యాయపద్ధతికిని, పూర్వకాలమందుఁగల యుపాధ్యాయులపద్ధతులకును నంతఁగా భేదమగుపడదు. ఎవ్వానికెట్లు చెప్పిన నెక్కువగనుపయోగపడునో నాతనికి నవ్విధముగనే బోధించును. భగవంతునిగూర్చి చెప్పుటకు

ము, జనులకు నీశ్వరభక్తిఁగలుగఁబ్రయత్నించునపుడు మనవారెన్నఁడు పాశ్చాత్యులవలెఁ బెద్దపెద్ద జనానీకములకు న్యాసములిచ్చుట యెఱుంగరు. ఇట్లుచేయుటనిరర్థకమని మన ప్రాచీనులకుఁ జక్కఁగఁ దెలియును. హిందూమహోపాధ్యాయులు తమతమ జీవితములవలననే సామాన్యజనులకందఱ కుపయోగముండునట్లు జీవించిరి. "మాకు జ్ఞానోపదేశము చేయుఁడి"యని దగ్గఱకువచ్చియడుగువారల నందఱఁబరీక్షించిచూచి వారిలోఁ దాము తగునను కొనువారికిమాత్రమే జ్ఞానోపదేశము జేయుచుండిరి. 'అధికారుల'ను మాటయందు జాల సత్యముకలదు. నిజముగ జ్ఞానమతము శాశ్వతముగ నెట్లుండఁగలదు? తగినవారికే జ్ఞానమునుపదేశించుచు, నావిధముగ దాని నడుగంటిపోనీయకుండఁ బట్టుకొనినప్పుడు జ్ఞానమతము స్థిరపడి కలకాలమునిలువఁగలదు. మనము పాశ్చాత్యులపద్ధతి నవలంబించి యుండినయెడల మనకును పాశ్చాత్యులకుఁబలె ప్రాభవాలయ చరిత్ర యుండుయుండినది కాని యాధ్యాత్మికచరిత్ర యుండునదికాదు.

శ్రీ రామకృష్ణుఁ డిట్లుచెప్పుచున్నారు. గులాబిపుష్పమువికసించి దానివాసన దిశలఁగ్రమ్ముకొనినపుడు తేనెటీగలు వానియంతటవియే యా పుష్పముయొద్దకు వచ్చును. తేనెటీగలువికసించిన గులాబిపుష్పమునకైఁ దమకుఁదామే వెదకుచుండునుగాని యెప్పుడును గులాబిపువ్వు తేనెటీగలకై వెదకులాడదు. ఇప్పుడు పరలోకనివాసియైన "ప్రొఫెసర్ మాక్సుమిల్లర్" యిట్లువ్రాయును. శ్రీ రామకృష్ణునివాక్యము (పైఁజెప్పబడిన వాక్యము) చాల యనుభవమువలనఁ జెప్పఁబడినదికానివట్టిదికాదు. అన్నిజాతులయొక్క మానవు లమితయాసక్తిఁగలిగి జ్ఞానోపదేశముఁగాంక్షించి రామకృష్ణునిపాదముల చెంతకు నసంఖ్యాకములుగవచ్చి సేవఁజేయుటకుఁ బ్రారంభించిరి. ఇట్లువచ్చి తన్నాశ్రయించిన వారికందఱకు జ్ఞానబోధఁజేయుచుండుటచేత 'పరమహంస'కు సూర్యోదయాము మొదలు సూర్యాస్తమయమువఱకును దినుటకుఁ ద్రాగుటకుఁ దీరికలేకయుండెను.

ప్రాచీన యాధ్యాత్మికగురువులను శ్రీ రామకృష్ణుఁడు సకలవిషయములఁ బోలి యున్నను వారికిని యీయనకును భేదవిషయములులేకఁబోలేదు. శ్రీ రామకృష్ణుఁడు క్రమక్రమముగఁ బాఠశాలలోఁ జదివినవాఁడుకాఁడు. ఇది యీయనకుఁ జాల నుపకారము జేసినది. విశేషముగఁ జదువుకొని శత్రువుల కనుగుణముగనుండు నన్నిటిఁ దర్కశాస్త్ర సంబంధముగఁ జెప్పఁబూనిన నాధ్యాత్మికపక్షమునకు రామకృష్ణుఁడంత బలముగ నుండెడివాఁడుకాఁడు. అట్లేచెప్పినట్లయిన నాయనబోధించునదంతయుఁ జదువుకొనినవారికొద్ది సంఖ్యకుఁదప్ప మఱి యితరులకుఁ దెలియునదికాదుగదా. ఇఁక నీ చదువుకొనినవారన్నను రామకృష్ణుఁడు చెప్పువిషయముల నుపహసింపకుండుటయేగాక వానిలోఁ దప్పులనెంచి వాదములారంభించుటకు ముందంజవేయుదురు. కనుక వీరిమార్గమునువిడచి శ్రీ

రామకృష్ణుఁడు బోధనావిషయములోఁ బెడమార్గముఁ ద్రొక్కెను. మహా మహా యాధ్యాత్మికసిద్ధాంతములనుగూడ సామాన్యమయిన వాడుకమాటలలోఁ జెప్పినాఁడు. ఇవి యన్నియు నతిసులభపద్ధతినిఁ జెప్పఁబడుచుండుటచే వినువారిమనముల కానందముగ నుండుటయేకాక వారి హృదయాంతరాళములకు వెళ్ళినాటుచున్నవి. అనేకవేలసంవత్సరములనుండియున్న మహోపాధ్యాయులలోఁ గొందఱుపయోగించునట్లుగఁ బరమహంస కూడ యుపమాలంకారములను విశేషముగ వాడినాఁడు. ఇందువలననే యీయన తన సోదరుల హృదయములనాకర్షించి వారికి నీశ్వరభక్తి కల్గునట్లు చేయనేర్చినది. ఈయనకీ మహాకార్యముఁ జేయుటవలనఁ గలిగిన యసమానమయినకీర్తి యాచంద్రార్కముగ నిలుమనని యెవ్వరుచెప్పలేరు.

శ్రీ రామకృష్ణునియుపదేశములలోఁ బైనిచెప్పఁబడినవి చాలముఖ్యమయినవి. ఆధ్యాత్మికవిషయములకు నతిసులభసూత్రముగను దృష్టాంతకరముగను చెప్పఁబడినయుత్తరువులు వేనవేలుకలవు. జ్ఞానియగుటకుఁ గోరికకలవాఁడు ప్రపంచముతో నంతగ సంబంధముఁ బెట్టుకొనుట కూడదని శ్రీ రామకృష్ణునియభిప్రాయము. ఈసందర్భమున నీ మహాత్ముఁడేచెప్పియున్నాఁడు. "ఆత్మాభివృద్ధికై పాటుబడు ప్రతిప్రారంభకుఁడును ప్రపంచములోని యన్నితరగతులమనుజులతోఁ గలసిమెలసితిరుఁగుచున్నయెడ వానికిఁ బూర్వముండిన మనోరథసృష్టియు, (Ideal) భక్తియు, ప్రేమయు, మఱియుత్సాహము రూపుకూడ లేకుండ నశించిపోవుననుటకు సందేహములేదు". ఇంకొకచోట నిట్లుచెప్పియున్నాఁడు. "ఆత్మాభివృద్ధికై పాటుబడు ప్రతిప్రారంభకునకు నేకాంతములేనిది మొదటిమెట్టులోనేపడిపోవును. మనముకోరినపుడువెళ్ళి యేకాంతముగనుండుటకు వీలయినస్థలము, మనస్సు, అడవి యీమూఁడును భగవధ్ధ్యానమునకుఁ దగినస్థలములు.

భగవంతునిఁజూడ నేర్చుటకు సాధనములివియని శ్రీ రామకృష్ణుఁడు కొన్నిటినిఁ జెప్పియున్నాఁడు. అవియేవియనిన, (1) అప్పుడప్పుడేకాంతమునుఁగోరి వెళ్లుట. (2) భగవన్నామమును స్మరియించుచు నాయనగుణములను వర్ణించుచుండుట (3) తత్త్వవిచారము. (4) మహాసక్తిగలిగి యీశ్వరప్రార్థనఁ జేయుట. సూర్యోదయముకాకున్న సమయమున నభ్రతలమున నరుణకాంతియగుపడును. ఆతీరుననే తర్వాతఁగలుగు యీశ్వరధ్యానమునకు ముందు యాసక్తి వొడమును.

అప్రతిరోధమునుబోధించు యుపదేశవిషయములో శ్రీ రామకృష్ణుఁడు తనసోదరులగువారినిఁ జెఱుపుటకుఁ జెఱుపుచేయకూడదుగాని, యాత్మరక్షణము జేసికొనుటకు మాత్రము ప్రతిరోధముచేయఁదలఁచినట్లు కనుఁబడవలయునని చెప్పుచుండెడివాఁడు.

ఇఁక పుస్తకపాండిత్యవిషయము. కేవలము పుస్తకపాండిత్యముకలుగువారిఁజూచిన శ్రీ రామకృష్ణపరమహంస కమితమయిన యసహ్యతకలదు పుస్తకములను' శ్రుతులను మాత్రముచదివి ముక్తిఁబొందుటకుఁ బ్రయత్నించువారిమాటవినిన నపరిమితముగఁ బరిహాసముఁజేయును. ఈసందర్భమున రామకృష్ణుం డిట్లు చెప్పుచున్నాఁడు పుస్తకపాండిత్యమువలనఁ గర్వితుఁడయినమనుజుఁడు నిష్ప్రయోజనముగ సృష్టియెప్పుడయినది యెట్లయినది యిట్టి సృష్టిక్రమమునాలోచింపుచుండును. ఇఁక జ్ఞానిలక్షణమట్టిదికాదు. జ్ఞాని యీశ్వరునితో సహవాసముఁజేయుచు బ్రహ్మానందమనుభవించును.

సృష్టిలోనున్న చెడుగు సర్వాధారుఁడయిన యీశ్వరునకు చెడుగుకాదు. పాముకోరలలోఁగలవిషము దానికి విషమనితోచునా. సర్వేశ్వరుఁడు మంచిచెడ్డలకంటుకొనక వెలుఁగుచున్నాఁడు.

భగవంతుఁ డాకారుఁడా నిరాకారుఁడాయను వివాదమును శ్రీ రామకృష్ణుఁడతి చమత్కారముగఁ దీర్చినాఁడు. "ఈశ్వరుఁ డాకారత్వమును నిరాకారత్వమును రెంటిని గలిగియున్నాఁడు. ఆకార యనాకారములు రెండును కలసియున్నవి. ఒకదానినివిడచి మఱియొకదాని నూహింపలేము. ఉష్ణమెఱుఁగనియగ్ని యనిన నీకర్థమగునా. పాలరంగు తెలుపుకాదు మఱియొకటియనిన నీవు గ్రహించుకొనఁగలుగుదువా? వజ్రమునకుఁగాంతి సహజమయినరీతి, సర్పమునకువక్రగమనము నైజమయిన తెఱఁగున నిరాకారుఁడయిన ఈశ్వరున కాకారముకూడఁగలదు". మఱియొకచోట నీసందర్భముననే రామకృష్ణుఁడిట్లు చెప్పుచున్నాఁడు. "ఒక పెద్ద సముద్రమున్నది. అందులోనీరు పైభాగమందు నడుగుభాగమందు మఱియన్నిప్రక్కలఁగలదు. అతిశీతలమువలన మంచుగడ్డగ నొకవైపున మారినది. తిరిగి యది యుష్ణసంబంధమువలన నీరుగామారినది. నిరంకుశుఁడయినపరమేశ్వరుఁడు సముద్రమువంటివాఁడు భక్తులుమాత్రము చూడఁగలిగిన యీశ్వరరూపము పైఁజెప్పఁబడిన మంచుగడ్డవంటిది. భక్తులకుఁగలభక్తి, ప్రేమ, పూజ, స్వార్థత్యాగము మొదలగునవియే జగన్నాథసాగరమునకుఁదాకుచున్న శీతలము. అహంకారము లడుగంటఁజేసి సమాధియందునిలచి సదసద్విచారము సేయుటయే యుష్ణము. భక్తులకనేకరూపములుగ భగవంతు డగుపడవచ్చును. సమాధియందు సత్పదార్థమును బూర్తిగఁ గాంచగలిగినవాఁడు తిరిగి నిరాకారుఁడగుచున్నాఁడు. ఇప్పుడు వేదాంతమార్గ భక్తిమార్గములు రెండు మైత్రిగలిగియున్నవి. అనఁగా రెండు నొకవిషయమునే బోధించుచున్నవనుట". నిరాకారుఁడయిన సచ్చిదానందరూపునిఁ జూడనేర్చుటకు ముందాకారసహితుఁడై యున్నవానినే పూజింపవలయునని శ్రీ రామకృష్ణపరమహంస యభిప్రాయము.

మానవులందఱు కేవలముపాపులని పాశ్చాత్యులునమ్ముదురు. రామకృష్ణుఁడువీరి నిందువలననే పరిహాసపాత్రులుగఁ జేయుచుండెడివాఁడు. స్వేచ్ఛ, బానిసత్వము యీ రెండుమనస్సువే. నాయాత్మకుఁబరిపూర్ణస్వేచ్ఛగలదు. ప్రజాసాంగత్యముకలిగి యూర నుండినను లేక నడవియందుండినను నా మనోస్వేచ్ఛ నొకరు తీసివేయఁజాలరు. ఎప్వు డు నేను పాపిని నేను పాపినియని పల్కువాఁడు నిజముగఁ బాపిగమారును.

ప్రాపంచకవిషయములనే మన మింక నభివృద్ధిజేయవలయునని పాశ్చాత్యులవలె మనవారును జాల యపేక్షఁబడుచుండిరి. కాని మనముచేయు ప్రతిపనియు నీశ్వరునిఁజే రుట కుపయోగపడునట్లుండవలయును. పరమహంస యీవిషయమువ "మానవజన్మయం దు కర్మయే సర్వస్వమనుకొనుటకంటె వేరువెఱ్ఱిలేదు. మానవజన్మయను పుస్తకమునందు కర్మయనునది మొదటియధ్యాయము. ఈశ్వరుఁడనునది కడపటియధ్యాయము. ఆచరిం పవలసినకర్మయందు నతిజాగ్రతఁదీసికొనవలయును. అత్యవసరమయినపనిమాత్రము చ క్కఁబఱచుకొనుము. నీవుచక్కగా నిర్వాహకముఁజేసికొనలేనిపనిని పైఁబెట్టుకొనకుము అట్లుపెట్టుకొనినయెడల నీశ్వరసన్నిధానమునకు నీవుచేరలేవు. కర్మచేయుట ప్రతివానికి గర్తవ్యమైయున్నది. అదియే వానికి మోక్షసామ్రాజ్యముసంపాదించి యివ్వనోపును.

ఈశ్వరసాన్నిధ్యమునకుఁ జాలదూరముననుండఁగనే మాకుఁ గర్మయవసరములేదని చెప్పు మహానుభావులఁ జూచి పరమహంస యసూయఁగనపఱచును. పరమహంస యీ సందర్భమున "భగవంతునిఁ జూడనేర్చినవానికే కర్మవిముక్తుండగుటకు వీలున్నది. అ న్యునకులేదు". శ్రీ రామకృష్ణునిచే మఱియొకసంగతి బోధింపఁబడెను "ఈశ్వరసాన్ని ధ్యమునకుఁజేర్పనోపు మూడుమార్గములలోఁ (కర్మ, జ్ఞాన, భక్తి) భక్తిమార్గము తేలి కయైనది. ఈయుగమున నీ భక్తిమార్గమునే ద్రొక్కవలసియున్నది". భక్తిమార్గము నకుఁదగులు యీరుద్వారములను జక్కఁగ వర్ణించియున్నాఁడు.

జాతిమతములగూర్చి యీ చరిత్రనాయకుఁ డిట్లువ్రాయుచున్నాఁడు. సర్వకాల సర్వావస్థలయం దీశ్వరధ్యానపరాయణుఁడైనవానికి మఱియొకసంగతిఁజూచుటకు వీలులే దు. కీర్తిని, గౌరవమును నభిలషించువాఁడుమాత్ర మీతెగల నేర్పఱుచుటకు నుద్దేశిం చును". ప్రపంచమునందుగల సర్వవస్తువులు సర్వభూతములు భగవంతుఁడేయని కనుగొ ననేర్చునంతవఱకును మతభేదములనుండి మానవుఁడు విముక్తుఁడుకాలేఁడు.

# శ్రీరామకృష్ణుని యుపదేశవాక్యములు.

శ్రీ రామకృష్ణుఁడు క్రొత్తఁగ బోధించిన దిదియని చెప్పుటకష్టము. ఏలనన నీయన ప్రాచీనగ్రంథములందుఁ జెప్పఁబడినవిషయములనే బోధించుచు మనోరథసృష్టికిఁ దగిన మానవునిరీతిఁ దానుజీవించెను. కొన్నికొన్నిఁటికిమాత్ర మెక్కుడు ప్రాముఖ్యత నిచ్చినాఁడు. పైచూపులకు భేదములుగలవిగానున్నను, అరసిచూచిన యన్నిమతములును భగవత్సాన్నిధ్యముఁ జేర్పనోపునని శ్రీరామకృష్ణుఁడుబోధించెను. ఈశ్వరుఁడు తల్లివంటివాఁడని యందఱకుఁదెలియఁ గారణుఁడయ్యె. ఆకాలములోఁ దా నొక్కఁడుమాత్రము పొందఁగలిగిన నిర్వాణము నందఱుపొందునట్లుచేసెను. ఆయనలోనన్నిభక్తులు, అన్ని మతములు మిళితములై పోయినవి. ఈసందర్భమున శ్రీరామకృష్ణుని ప్రియశిష్యుఁడిట్లువ్రాయుచున్నాఁడు. "ఆయనజీవిత మొక దీపమువంటిది. ఆదీపసహాయమువలనఁ బ్రతిమనుజుఁడును హిందూమతయదార్థమును కనుఁగొనఁగల్గును. శాస్త్రములోఁ జెప్పఁబడిన విషయములన్నిఁటికి నీయన (పరమహంస) వస్తుపాత్రమువంటివాఁడు. మహాఋషులు, అవతారపురుషులును నిజముగ నేమిబోధింపఁగోరినది తెలిసికొనుట శ్రీరామకృష్ణుని జీవచరిత్రఁ జదివినఁజాలును. పుస్తకములు మాటలనుమాత్రము చెప్పును కాని రామకృష్ణుని జీవితమంతయు ననుభవముతోఁగూడియున్నది. ఎనిమిదివేలయేండ్లలోఁ జెప్పఁబడినఁ జాతీయయాత్మవిద్యనంతయు నొక్క యేబదినాలుగుసంవత్సరములలో బోధించినాఁడు. ముందువారందఱకును మార్గదర్శియైనాఁడు. అవస్థలనుఁగూర్చి రామకృష్ణునకుఁగల యూహ వేదములను శాస్త్రములనుబద్దలుకొట్టి యర్థముచెప్పును. పరమహంసయీశ్వరారాధనా స్వేచ్ఛగావలెనని నొక్కివక్కాణించినాఁడు. ఈమహాత్ముఁ డొకపర్యాయమిట్లు చెప్పియున్నాఁడు. "జలముకలదు. దీని నేకొందఱు వారియనియు, కొందరు పానియనియు, మఱికొందఱు వాటరనియు, నింకొంద ఱాక్వాయనియుఁ బిల్చుచున్నారుకదా. ఈవిధముననే యీశ్వరుని కొందఱు హరి యనియు, మఱికొంద ఱల్లాయనియు, మఱికొందఱు బ్రహ్మమని పిల్చుచున్నారు." మఱియొకపర్యాయము, "ఒకచెట్టున్నది. దానికొన నొక నిచ్చెనసహాయమువలనఁగాని ఒక వాసముసహాయమువలనఁగాని లేక నొక తాటిసహాయమువలనఁగాని యెక్కవచ్చును. ఇట్లే భగవత్సాన్నిధ్యమునకుఁబోవుట కనేక మార్గములుకలవు. ప్రతిమతమును నొకమార్గమే". శ్రీ రామకృష్ణుఁడు పరమేశ్వరునిఁ దల్లిగఁజూచుకొని జీవించినాఁడు. పాశ్చాత్యులు తండ్రిగ భావించుచున్నారు. భగవంతుఁడు మన తండ్రియనినప్పటికంటె తల్లియనిచెప్పిన మన మనమునకుఁ ద్వరగఁ బట్టునుగదా. ఈవిషయమునుఁగూర్చి పరమహంస "ఓ మానవుఁడా! నీవు ప్రపంచవిషయములలో మునిఁగి జగన్మాతను మఱచియుంటివి. కావున నీవు వీనినుండి తొలఁగించుకొని యామెను

గూర్చి దీనముగ ధ్యానముఁ జేయుము. తత్క్షణమువచ్చి యామె నిన్నామె చేతులలోనికిఁ దీసికొనును." "భక్తుఁడు పరమాత్మను యేల మాతయని పిలువవలెననినఁ బసిబిడ్డ తల్లిగొద్ద దిరిఁగినంత స్వేచ్ఛగ మఱియొకరియొద్దఁ దిరుఁగదుగదా. కావున భక్తుఁడట్లు పిల్చుచున్నాఁడు."

## శ్రీరామకృష్ణుని యుపదేశ వాక్యములు

అగణితంబయిన శ్రీరామకృష్ణుని యుపదేశవాక్యములు సారవంతములు చక్కగానుండును. వానినన్నిటిని నిచట వ్రాయుట బాగుగ నుండునని తలచి యట్లు చేయుచున్నాను.

(1) జలమును గొంతమంది వారియని కొందఱు వాటరని కొందఱు పానియని యీ విధముగా ననేకు లనేకరీతులుగఁ బిల్చుచున్నారుగదా. అట్లే సచ్చిదానంద స్వరూపుఁడైన యా పరబ్రహ్మమును గొందఱల్లాయని కొందఱు హరియని మఱి కొందఱు క్రీస్తనియుఁ బిల్చుచున్నారు.

(2) ప్రతిమతములో జెప్పఁబడు యీశ్వరుఁ డొక్కఁడేయయిన పక్షమున వివిధమతస్థులచేత నీవిధముగా నీశ్వరుని యాకారము నిరూపింపఁబడుటకుఁ గారణమేమి? ఈశ్వరుఁ డొక్కఁడు గాని యాయన యాకారములు మెండు. ఇంటియజమాని తండ్రి యొకరికి సహోదరుఁ డొకరికి భర్త మఱియొకరికినయి పలుమందిచేతఁ బలురీతుల నెట్లు పిలువఁబడుచున్నాఁడో యీశ్వరుని సంగతియు నంతియే. ఏ భక్తున కేరూపమున దర్శన మిచ్చునో యారూపమును వాఁడు శ్లాఘించి చెప్పుచుండును.

(3) ఒక యుపాధ్యాయుఁడు తన శిష్యుని నొకనిని జూచి "భూమిపై విలసిల్లు సర్వస్వము భగవద్రూపమే" యని చెప్పెను. శిష్యుఁ డామాటలయొక్క ముక్కస్యము కార్థమును మాత్రము గ్రహించె నేర్చి యథార్థమును గనుఁగొనలేకపోయెను. తరువాత నతఁడొకనాఁడు వీధినడుచుచుండగా నొక యేనుఁగ యెదుర్కొనెను. మావటివాఁడు త్రోవనుండి తొలఁగుమని యీ శిష్యునితో నఱచిచెప్పెను. కాని "నేనేల దొలఁగిపోవలయును. నేను భగవంతుఁడను. ఏనుఁగయు భగవంతుఁడే. భగవంతునకుఁ దనలోఁ దనకు భయమేలఁ కలుగును?" అని లోలోపల వితర్కించుకొనుచుఁ బాపమా శిష్యుఁడు తొలఁగిపోడయ్యె. అయ్యేనుఁగ మఱికొన్ని నిముసములకే పరమ వేదాంతి వేదండతొండములోఁ జిక్కి దూరముగా విసరివేయఁబడినవాఁ డాయెను. చర్మమంతయుఁ బగిలిపోయినది. చాలాశ్రమమునకుఁ గారణమాయెను. అంతట నా శిష్యుఁడు గురువుయొద్దకేగి జ

రిగిన వృత్తాంతమంతయు నుడివెను. ఆశ్చర్యమగ్నుఁడై గురువు శిష్యునిఁజూచి "బాగానున్నది. నీవు భగవంతుఁడవు. ఏనుఁగ భగవంతుఁడు. అయినను మావటివాఁడి రూపమున భగవంతుఁడే త్రోవదొలగి జాగ్రత్త పడవలసినదని పైనుండి చెప్పుచున్నాఁడు గదా. ఆమాటల నీవేల లక్ష్యముచేయ వైతివి?" యని పలికెను.

(4) మానవుండొకఁడొక కల్పవృక్షముక్రింద గూర్చొని రాజును గావలయునను కొనెను. తక్షణము రాజయ్యెను: తరువాత నొక సుందరకాంతామణిఁ గాంక్షించె. ఆ నిముసముననే యాయన ప్రక్కనొక సౌందర్యవతి ప్రకాశించుచున్నది. మూఁడవ నిముసముననే నొక పెద్దపులిచేఁ బట్టిచంపఁబడిన నేమా'మనుకొనెను. అనుకొనుటయే యాలస్యమాయనునట్లు తక్షణమాయన యొకపులి వాడికోఱ్ఱలఁ జిక్కియుండెను. భగవంతుఁడు కల్పవృక్షము వంటివాఁడు. ఎవ్వరాయనయెదుట 'నేనుదిక్కుమాలినవాఁడను. బీదవాఁడ'నని తలచెదరో వారు నిజముగ నట్టివారగుదురు. 'భగవంతుఁడే నాకుకావలసిన సర్వస్వము నిచ్చును. నాకోరికలఁదీర్చు'నని యెవ్వరు తలచి నమ్ముదురో వారికి నిశ్చయముగ సమస్తము భగవంతుఁడే యొసగును.

(5) పిల్లవాఁడు చిన్నయక్షరముల వ్రాయ నేర్చుటకు బూర్వము పెద్దయక్షరముల దిద్దుకొనవలయును. ఈవిధముననే నిరాకారుఁడైన యీశ్వరుని నిశ్చలబుద్ధితో ధ్యానించ నేర్చుటకు బూర్వము భగవంతునకు నాకారములఁ గల్పించి ధ్యానించి పూజించవలయును. ఇట్లుచేసినగాని నిశ్చలబుద్ధి కలుగనేరదు.

(6) ధనుర్విద్య నేర్చుకొనువాఁడు మొట్టమొదటఁ బెద్దపెద్ద వస్తువులపైఁ దనగురిని నిలుపును. క్రమముగఁ జిన్నవస్తువులపై గురినిల్పుటకు నేర్చును. ఈ విధముగఁ బ్రతిమానవుఁడును భగవంతునకు రూపములఁ గల్పించి పూజించిన మనోనిశ్చలతఁ బొందును. కాలము గడచి తన మనోదార్ఢ్యము హెచ్చినకొలఁదిని బరమేశ్వరుని నిర్గుణరూపమును బూజింపవచ్చును.

(7) వరద వచ్చినప్పుడు చెరువులు, గాలువలు, నదులునేకమై భూమి యంతయు నొక్కజలప్రవాహమై కనఁబడును. కాని వాననీరు చిన్నచిన్న కాలువలవలెఁ బ్రవహించుచుండును. అట్లే భగవంతుఁ డవతరించినపుడాయన యనుగ్రహముచేత నందఱును రక్షింపఁబడుదురు. సిద్ధులమిత శ్రమఁబడి తపస్సుజేసి వారుమాత్రము రక్షింపఁబడుదురు.

(8) ఒక పెద్దదూలము ప్రవాహములోఁ గొట్టుకొనిపోవుచుండఁగా ననేకమంది దానిపై నెక్కి మునిగిపోకుండ రక్షింపఁబడవచ్చును. ఒక పూరిపుడక కొట్టుకొని పోవుచుండఁగా దానిమీద నొక కాకి యెక్కినను నది మునిగిపోవును. ఇవ్విధముననే భగవంతుఁడు భూమిపై నవతరించినప్పుడు పలుమంది తదనుగ్రహమువలన ముక్తిఁబొందుదురు. సిద్ధులన్ననో వారికి వారే రక్షింపఁబడుదురు.

(9) రాముఁడు, సీత, కృష్ణుఁడు, రాధ, అర్జునుఁడు మొదలయినవారు కేవలము చరిత్రసంబంధమైన మానవులు కారు. వారినిగూర్చి యథార్థము వేఱుగా నున్నది. శ్రుతులగర్భమందొక రహస్యార్థము దాగియున్నది. వారును నీవలె నెత్తురుకండ గల్గిన దేహముగలవారు. కానివారు దేవతలు గనుక వారిజీవితములను 1 చరిత్రవిషయము 2 ఆత్మికవిషయము యీరెండు విధములుగా దీసికొనవచ్చును.

(10) నీటిపక్షియొకటి కలదు. అది నీటిలో మునిగినను దానిరెక్కలకు నీరంటుకొనుటలేదు. ఈవిధముననే మహాత్ములు లోకములో మానవులతో మెలఁగుచున్నను ప్రపంచవిషయముల కంటుకొనరు.

(11) 'హోమ' యను నొకపక్షి కలదు. అది యెత్తుగా నెగిరి యాకాశమండలములోనుండుటకుఁ గోరును. భూతలంబునకుబోయి వచ్చెదమనుతలఁపెన్నఁడును దానికి గొడమదు. అదిగుడ్ల నాకాశమందే పెట్టును. ఇవి భూమియొక్క యాకర్షణశక్తివలన భూమిమీదకుఁ బడిపోవుచుండఁగా మధ్యమార్గములోనే పిల్లలుగ మారుచున్నవి. ఈపిల్లలకెట్లు మనము క్రిందికిఁ బడిపోవుచుంటిమని యెఱింగి తిరిగి పైకి నెగిరిపోయి తమ తల్లితో నుండును. శుకదేవుఁడు, నారదుఁడు, క్రైస్టు, శంకరాచారి మొదలగువారు పైఁ జెప్పఁబడిన పక్షులవంటివారు. వారు పసితనమందే యీలోకము మనసుఁగాదని విడిచి సత్యార్థమైన బ్రహ్మజ్ఞానము యొక్క యగ్రమునకుఁజేరి సుఖమున నున్నవారు. వీరినినిత్యసిద్ధులందురు.

(12) చింతామణివలన నుక్కుకత్తి బంగారుకత్తిగమారుచున్నది. ఇప్పుడు పూర్వపాకారమే యున్నను నాకత్తినఱకుట కుపయోగపడుటలేదు. ఈచందముననే యీశ్వరపాదకమల సేవాసంగయుతుఁడయిన మానవుఁడు రూపమునందు మారనప్పటికి నేపాపకార్యమును జేయుటకు నిచ్ఛగింపఁడు.

(18) పాలు నీరు కలసిపోయినప్పుడు పాలను నీటినుండి విడదీయ నేర్తుమా? మనకట్లుచేయుటవశముగాదు. ఇట్లే యాత్మాభివృద్ధిఁబొందఁ గాంక్షించువాఁడు లోకపు

వారందఱితో విచ్చలవిడిగఁ దిరుగకూడదు- అట్లు మెలఁగినవాని మనోలక్ష్యములు తప్పి పోవుటయేకాక పూర్వము వానికిగల భక్త్యనురాగోత్సాహములుగూడ యాశలేకుండన ణగిపోవును- ii తిరిగి పాలనుండి వెన్నపూసనుదీసినపుడిది మజ్జిగలోఁగలువకఁ బైనఁ దేలుచుండును- ఒకపర్యాయము నిర్వాణదశను బొందనేర్చినవాఁ డెన్నివిధముల నెంత మందితో మెలఁగుచున్నను వానినివారిదుర్గుణము లేమియుఁ జేయఁజాలవు-

(14) ఓభగవంతుఁడా! ఓఅల్లా! ఓహరీయని యీవిధమునఁ బెద్దకేకలఁ బెట్టుచు భగవన్నామమును స్మరించు ప్రతిమానవుఁడు సెంకభగవంతుని గనుఁగొనలేదని మనము నమ్మవచ్చును- ఏలయనిన భగవంతునిఁజూచినవాఁడు మితభాషిగనుండును-

(15) పుష్పముయొక్క మకరందముఁ ద్రాగనంతవఱకును దుమ్మెద పుష్పముచుట్టు దిరుగుచు రొదఁజేయుచుండును- మకరందమును ద్రాగుచున్నపుడు రొదఁజేయుటమానును- ఇత్తెఱంగున మానవుఁడు 'భగవంతుఁడిట్టివాఁడు- తలయిట్టిది- రొమ్మిటువంటిది' యనివాదములు సల్పునంతవఱకు యధార్థజ్ఞానామృతమును గ్రోలలేదని మనమూహింపవచ్చును- ఈయమృతమునొకపర్యాయము చవిచూచినతరువాత వాదములాపివేసి మితభాషియై నెమ్మదిగనుండును.

(16) ఒకగదిలోఁ బిల్లలుబొమ్మలతో నాడుకొనుచుందురు- ఇంతలో నవతలనుండి వారితల్లివచ్చును- ఆమెనుజూచినతక్షణము వారాబొమ్మలఁ ద్రోసివేసి తల్లివంకకు బరుఁగెత్తియామె యొడిఁజేరుదురు- భాగ్యము, గౌరవము, కీర్తి మొదలయినటువంటిబొమ్మలతో నరులాడుకొనుచున్నారు- ఈశ్వరదర్శన మొక్కతూరియైనయెడల నీ భాగ్యమీకీర్తి మొదలగువాని వాసించక విడిచిపెట్టి యాయనయొద్దకు బరుగెత్తుదురు

(17) ఇహలోక సంబంధమయిన ఫలముఁ బొందవలయునని మనుజులెన్నియో పుణ్యకార్యములు ధర్మకార్యములు జేయుచుందురు- కాని దుష్కాలము, దుఃఖము, బీదతనము వారికి సంప్రాప్తమైనప్పుడు వారాపుణ్యకార్యములఁ జేయుటమానుదురు- వీరందఱు, 'రామ, కృష్ణ'యని పలుకుచు బిల్లిచేఁబట్టుపడినే, 'కా, కా'యని యఱచు రామచిలుకలవంటివారు-

(18) ఈప్రపంచమునుండియే జనకమహారాజు ముక్తిఁగాంచెనని మనుజులెప్పుడును జెప్పుచుందురు- ఇది సర్వసామాన్యమైన సంగతికాదు- అపవాదముకాని సామాన్యసూత్రముకాదు- కోరిక, యసూయ యీ రెంటిని జయించినవాఁడే ముక్తిఁ బొందనేర్చునని సామాన్యసూత్రము 'నేనుజనకుఁడ'నని యొప్పుడుతలచకుము. జనకుని తదనంతర

ము వేలకొలఁది సంవత్సరములు గడచిపోయినవి. ఆయన తర్వాత నింతవఱకు నింకొక జనకుఁడు పుట్టలేదు.

(19) ఉప్పుతోఁ జేయఁబడిన బొమ్మయొకటి, గుడ్డతోఁ జేయఁబడినది యొకటి రాతితోఁ జేయఁబడినదియొకటి మూఁడుబొమ్మలుకలవు- ఈమూటిని నీటిలో వేయగా నుప్పుబొమ్మ కఱగిపోవును- గుడ్డబొమ్మ నీటినిపీల్చుకొని యారూపము నేకలిగియుండును- రాతిబొమ్మ నీటినిగూడ పీల్చుకొనకయుండును- తనయాత్మను బరమాత్మలో లీనము చేయువాఁడు పైకథలోనియుప్పుబొమ్మవంటివాఁడు- దేవునికరుణఁగల్గి పూర్తిగ నీశ్వరజ్ఞానముఁ గలుగు భక్తుఁడు గుడ్డబొమ్మవంటివాఁడు- కేవలము నీలోకము నేనమ్ముకొని దేవుఁడనినఁ దలనొప్పివచ్చువాఁడు రాతిబొమ్మవంటివాఁడు-

(20) ఇద్దఱు మనుష్యులొక తోటలోనికి వెళ్ళిరి- వారిలో నొకఁడు లోకవ్యవహారములో మంచి తెలివితేటలుకలవాఁడు- కనుక నీతఁడు తోటలోఁ బ్రవేశించగనే యక్కడ యెన్ని మామిడిచెట్లున్నవి యొక్కొక్క చెట్టునకు నెన్ని కాయలున్నది తోట ఖరీదెంతయగునది యీసంగతుల నాలోచించుచుండె- రెండవమానవుఁడు నెమ్మదిగఁ దోట యధికారియొద్దకు నేగి వానియనుగ్రహమును సంపాదించి యొక్కొక్క పండునే తినసాగెను- ఇప్పుడు వీరిద్దఱిలో నెవరు తెలివిగలవారు? మామిడిపండ్లదినినట్లయిన నాకలితీరి కోరికయడఁగును- ఆకులెన్నియున్నవని కాయలెన్నియున్నవని వృథా లెక్కలవేయుచున్న నేమిలాభము? పరతత్త్వజ్ఞానవిహీనుఁడు 'సృష్టియెట్లు కలిగెను? ఎప్పుడుకలిగెను? ఎవరిచేఁ గలిగెను?' యీవిధమయిన ప్రశ్నలలో మునిగి వృథావాదములుసల్పుచుండును- సాధువయినవాఁడు మితభాషియై యీశ్వరుని సహవాసమునుగోరి యాయనచెంతకుజేరి శాశ్వతసుఖమును బొందును-

(21) ప్రయాణీకుఁడొకఁ డుండును- ముందుపట్టణమునకు దారి తెలుగకుండును- అప్పుడాతఁ డెవరయిన యొకరు చెప్పినమార్గమున వెళ్ళిన నక్కడికి సులభముగఁ జేరును- అట్లుగాక బహుమంది చెప్పుమార్గములఁ బోవ నారంభించినఁ జాలాచిక్కుల ననుభవింపవలసినవాఁడగును- ఈశ్వరుని సాన్నిధ్యమునకు బోవనిచ్ఛగించువాని సంగతియు నింతయే- ఒకగురువును నమ్ముకొని యాయనమాటప్రకారము నడచుకొనిన ననాయాసముగఁ జేరును- మెడమీదఁదలఁగల ప్రతిమానవునిమాట ప్రకారము నడుచుకొనిన బ్రయాసకుగారణమగును-

(22) ముత్యమును దీసుకొని మనము ముత్యపుచిప్పను బారవేయుదుము- అట్లే మనము మన మతగురువు చెప్పిన మంత్రమునుగ్రహించి బాగుపడవలయును- అంతియకాని యాయనలోపములను దుర్గుణములను నెంచఁగూడదు-

(23) 'ఈశ్వరజ్ఞానము; ఈశ్వరప్రేమ' ఈరెండు నొకటియే- జ్ఞానమునకు ప్రేమకు భేదమగుపడదు- i సమస్తము నేను ii సమస్తమునీవు iii నీవు దొరవు నేను సేవకుఁడ'నను యీమూఁడవస్థలలో నేదియో యొకదానిని ననుభవించినవాఁడు నిజముగ బరిపూర్ణుఁడగును-

(24) ఈకాలములో నూతనముగ నేర్పఱుపబడ్డ మతబోధ(మతము నుపన్యాసము లిచ్చిబోధించుట) పద్ధతినిగూర్చి మీ రేమి తలచెదరు? ఈమతబోధ వంటనొకరికి జేసి నూరుగురిని భోజనమునకుఁ బిల్చుటవంటిది-

(25) అనేక వేలతరబడి యేండ్లనుండి యొకయిల్లు వెలుతురెఱుంగదు- ఎప్పుడు నందులోఁ జీకటికాపురముండును- ఆయింటిలోపలికి నీవొకదీపమును గొనిపొమ్ము- తక్షణమాచీకటియంతయు మాయమైపోవును- ఈచందమున సత్కరుణార్ద్రదృష్టితో నీశ్వరుఁ డొకపర్యాయము దర్శనమిచ్చినఁ గోట్లజన్మములనుండి చేసిన సంచితకర్మ మంతయు రూపుమాసిపోవును-

(26) రాజుతన భృత్యునియింటికిఁబోవుచు వాఁడుతనకు సరిగా మర్యాదఁజేయఁ గల్గుటకు వానియింటికి ముందుగనవసరమైన పీఠములు, భూషణావళులు, నాహారపదార్థములు మొదలగునవి పంపును- ఈవిధముననే భగవంతుఁడు దర్శనమిచ్చుటకు బూర్వము ప్రేమ, గౌరవము భక్తి మొదలగునవి భక్తునకుఁ గలుగఁజేయును-

(27) ఇతరులకు మతమును బోధించుటకుఁ బదులుతానే యాకాలమంతయు నీశ్వరారాధనయందు వ్యయపఱచినఁ బాగుండును. ఇదియేమతమునుబోధించుట- ఇహలోకవ్యవహారములనుండి తొలఁగి జితేంద్రియుఁడయినవాఁడు నిజమయిన గురువు- దిగంతములనుండియుఁ బలుమంది జ్ఞానోపదేశమును వాంఛించి పిలువనిపేరంటముగవచ్చి యిట్టి నిజగురువునకు సేవఁజేయుదురు- 'నేను వికసించితిని- నా మకరందమును గ్రోలవలసిన'దని పుష్పము వెళ్ళి తుమ్మెదలకుఁ జెప్పుచున్నదా?

(28) కాయసహజముగ ముదిరిపండినదాని రుచికిఁ జిన్నగా ముదరనికాయదెచ్చి మగ్గవేసినదానిరుచి యెన్నిరెట్లు తక్కువగనుండునో! ఈశ్వరసాన్నిధ్యమును బొందనేర్చినవారికి బరస్పరమతభేదములు క్రమక్రమముగనవియే వదిలిబోవును- ఇతరులకు మతభేదములఁ బాటించకుండుట తప్పు-

(29) మీరు మీ భార్యనుగలసి యేల సంసారముఁజేయరు? స్వర్గమునందు సేనానాయకుఁడయిన కార్తికేయదేవుఁడొకనాఁడు తనగోరులతో నొకపిల్లిని రక్తము న

చ్చునట్లుగీచెను. అంతట నింటికిఁబోవునప్పటికి దనతల్లిబుగ్గపై నొకగీఱినగుర్తుగుపడెను. "ఓతల్లీ! నీకీగీరు కల్గుట యెట్లుతటస్థించెను?" అనికొడుకు ప్రశ్న వేయగావిని తల్లియయిన దుర్గాదేవి, "ఇదినీవుచేసినదియే. నీవునీగోరుతో గీరినావుగదా" యని ప్రత్యుత్తరమిచ్చెను. అంత గార్తికేయుఁడు, "ఇదిచాల వింతగనున్నది. నిన్ను నేను గీరినట్లే నాకు జ్ఞాపకములేదు. అట్లుపల్కుచుంటివియేల'యని యడిగెను. 'ఈయుదయము పిల్లిని గీచినసంగతియే మఱచిపోతివా?' యని తల్లితిరిగియడుగగావిని కుమారుడు, "నిజమే పిల్లినిగోటితో గీరితిని. అయినను నీబుగ్గయెట్లా గోటిగీరుగలదయ్యె'నని తిరిగి ప్రశ్నించెను. అంతటదుర్గాదేవి, "ఓకుమారపుత్రా! ఈలోకమంతయు నేనే. నేనుతప్ప మఱియేమియులేదు. సృష్టియంతయు నేనే. నీవెవరికి నపాయముఁజేసినను నాకపాయముజేసినట్లేయని తలచుము"ని పలికెను. ఈమాట లత్యంతాశ్చర్యంబును గల్గఁజేయఁ గార్తికేయుఁడికముందెన్నఁడును వివాహమాడనని ప్రతిజ్ఞఁబట్టెను. ఎవరిని నాయన వివాహమాడితలచును? లోకమందుఁగల ప్రతిస్త్రీనితను దల్లిగానెంచుచుండె. కనుక నేను కార్తికేయునివంటివాఁడను. నాకంటికి నగుపడు ప్రతి పద్మాక్షియు నా కాజగన్మాతగఁ దోచును.

(30) త్రాటిచే నీటిపై గీతగీసిన గీత కలదా? లేదు. ఇట్టిదియే సాధుజనముల కోపము.

(31) దీపముయొక్క కాంతి యెంతదూరమువఱకు వ్యాపించినను నాదీపముక్రిందఁ నీడయుండునుగదా! మహాపురుషుల చెంతనుండువారు వారిమహాత్మ్యముఁ గనుఁగొనజాలరు. దూరముననుండువారి మహామహిమలవల్ల నాకర్షింపఁబడుదురు.

(32) హిందూ పంచాంగములలో వర్షయోగమునుగూర్చివ్రాయబడియుండును. కాని నీవుదానిని నలిపివేసిన వానిలోనుండి యొక్కనీటిబొట్టుగూడ బయలుదేరదు. ఈ విధముననే గ్రంథములలో మంచియుపదేశము లనేకములుకలవు. వానినన్నిటిఁ జదివినంతమాత్రమున లాభములేదు. నీవు మోక్షసామ్రాజ్యము లభింప నేరవు. నీవువానిని స్వంతముగ ననుభవములోఁ బెట్టుకొనవలయును.

(33) ఒకయింటికోడలెట్లు తనమామగారిని నత్తగారిని మఱియితరులను ప్రేమించుచుఁ దనభర్తను విశేషముగఁ బ్రేమించునో యావిధమున భక్తుడు తన యిష్టదేవతను విశేషముగఁ బ్రేమించినను నితరదేవతలకుఁగూడ గౌరవముఁజూపవలయును.

(34) క్రొత్తఁగబుట్టిన బ్రాహ్మమతమునకును ప్రాచీనమయిన హిందూమతమునకునుగల భేదము సంగీతశాస్త్రమంతకును దానిలోనొక రాగమునకుఁగల భేదమువంటిది.

(35) చిత్రవిచిత్రములఁ జేయుదమనువారియొద్దకు జేరకుము- వారు సన్మార్గము విడిచి సంచరించుచుందురు- వారొనరించు పనులన్నియుఁ బరబ్రహ్మ సన్నిధానమున కేగదలచువారికి భ్రమఁగల్పించి తమయొద్దకు నాకర్షించుచుండును- కావుననీవు వాని యదార్థమును గుర్తెఱిగి యెన్నఁడును వానినిఁ గోరకుము-

(36) 'కోరిక'యను సుడిగాలిలోబడి మనము గిరగిర బొంగరమువలెఁ దిరుగుచున్నంతవఱకును భగవంతునిఁజూడలేము- ఈశ్వరుని సందర్శింపఁగోరువాఁడు మహాశాంతిఁగల్గి భగవన్నామచింతనయందు మగ్నమైన మనస్సుఁగల్గియుండవలయును.

(37) జగన్మాతను మనమేలజూడలేము? ఆమె రాజాధిరాజుల యిండ్లలోఁబుట్టిన స్త్రీవంటిది- ఆమెయెన్నఁడునుబయటికి రాదు- తెరచాటుననుండి మాట్లాడును- ఆమె పరులనుజూడనేర్చునుగాని పరులామెనుజూడనేరు- కాని యామె పరమభక్తులు మాత్రము 'మాయ'యను తెరదాటి యావలకుఁబోయి యామెను దర్శింపనేర్తురు-

(38) "i మనిషి పురుగురానిస్థలము ii అడవులలోనేకాంతము iii మనస్సు" ఈమూఁడుస్థలములలో నెక్కడయినను భగవధ్యానముఁ జేయవలయును-

(39) ఈకలియుగములో నవలంబించుటకు భక్తిమార్గము సర్వవిధముల నత్యుత్తమమైన మార్గము-

(40) మనలను జ్ఞానమొకవస్తువునకు గొనిపోవును- మూఢత్వము పలువస్తువులకుఁ దీసుకొనిపోవును-

(41) సముద్రమునకుఁ గొంచెముదూరమున నిల్చిచూచిన దానియందలినీరు నీలవర్ణముగలిగినట్లగుపడును- దగ్గరకువెళ్ళిచూచిన వర్ణహీనమై నిర్మలముగనుండును- అవ్విధముననే భగవంతుఁడయిన కృష్ణుఁడుగూడ దూరమునుండిచూచిన నీలవర్ణముఁ గల్గియుండును- నిజమాలోచించిన నాయనకు వర్ణములేదు. ఆయనపరిశుద్ధుఁడు. నిర్మలమైనవాఁడు.

(42) ఒకపెద్దయోడ (పొగయోడ) సముద్రములోఁ బోవుచుండినపుడెన్నియో చిన్నపడవలు,డింగీలు దానివెంటపోవుచుండును-అట్లేభగవంతుఁడవతరించినపుడు 'మాయ' యనుసముద్రముగుండ ననేకవేలమనుష్యులఁదనవెంటనాయనకురక్షితముగఁ గొనిపోవును

(43) పొగబండి యంత్రము నడచుచుఁ దాని వెంట ననేక బండ్లను లాగుకొనిపోవుచున్నది. అట్లే మనయుద్ధారకులును పాపములతో నిండియున్న వారి ననేక వేలమందిని భగవత్సన్నిధానమునకుఁ దీసికొనిపోవుచుందురు.

(44) భగవత్ప్రేరేపకుఁడై పలుకు వానినాయన చుట్టములేల ప్రేమించి గౌరవింపరు? గారడివాఁడు చేయు చిత్రముఁ జూచుటకు వానిచుట్టములు రారు కాని పరులువచ్చి యేమేమిచేయునోయని నోరుదెఱచుకొని చూచుచుందురు.

(45) వజ్రవతుల చెట్టువిత్తనములు క్రింద భూమిమీద పడవు. గాలిలో గొట్టుకొని పోయి యెక్కడనే మొలచుచుండును. అట్టులనే భగవత్ప్రేరేపకుని శక్తిని నాయనయింటివారు మెచ్చుకొనరు. దూరప్రదేశములందు శ్లాఘించుచుందురు.

(46) అమితభక్తితో నమితాసక్తితో నెవ్వరుమనస్సునిల్పి భగవద్ధ్యానముఁ జేయుదురో వారికి గురువుతోఁ బనిలేదు. కాని యటువంటివా రరుదు. కనుక ప్రతిమనుజునకు సామాన్యముగ గురువుకావలయును. ఉపగురువులు పెక్కుమందియుండిననుండ వచ్చును. మనమెవ్వరియొద్దనైన నేదయిన నేర్చుకొనినవారు మనకు నుపగురువులగుదురు. మనమహావధూతగారికి నిరువది నలుగురు యుపగురువులు కలరు'

(47) పెండ్లివారెవ్వరో పెద్దపెద్దధ్వనులఁ జేయుచు నతిసంతోషముగ నొకమైదానమార్గమున వెళ్ళుచుండుట నవధూతగారు చూచినారు. ఈ మార్గమునకు జేరువలో నొక వేటగాఁడు పక్షి నొకదానిని గురిబెట్టుచున్నాఁడు. ఒక్కపర్యాయమైన పెండ్లివారివంకఁ దిరిగిచూడఁడాయె. ఈధ్వనులు నీ సంతోషము నీ వేటగాని లక్ష్యమును మార్పఁజాలకఁ బోయినవి. అప్పుడవధూతగారీయనను జూచి "నీవు నా యుపగురువువు. నీవాపక్షియందెట్లు మనస్సును గదలకుండ నిల్పివేసితివో యట్లే నేనును భగవంతుని ధ్యానముఁ జేయుటకు గూర్చుండినపుడు నామనస్సును నాయనయందునిల్పుదును గాక" యనిపలికెను.

(48) ఒకఁడొకగుంటలోఁ జేపలఁబట్టుచున్నాఁడు. అవధూతగా రాతనియొద్దకుఁ జనుదెంచి 'కాశికిఁబోవుమార్గమేది' యని యడిగెను. అప్పుడే చేపయెఱ్ఱను బట్టుకొనుచున్నట్లుండెను. అందువలన నతిజాగ్రత్తగానుండి యాతఁడు ప్రయాణీకునకు జవాబు నివ్వలేదు. తరువాత మత్స్యమును బయటికిలాగి 'మీరడుగు ప్రశ్నయేమి' యని యడిగెను. అవధూత యప్పుడాతనికి దండముఁబెట్టి 'నీవు నాగురువువు. నేను భగవంతునికి ప్రార్థనఁజేయువేళ నేనును నీవలె మనస్సునిల్పుదును గాక. ఆపనినిబూర్తిఁ జేయక రెండవపనిఁ జూడకుందును గాక' యని పలికెను.

(49) ఒక హంస చేపనొకదానినిబట్టుకొనుటకు మెల్లగా నడచిపోవుచుండెను. దానివెనుక నొకవేటగాఁడు దానినిగాల్చుటకు గురిపెట్టుచుండెను. ఈసంగతి నెఱుఁగక హంస ముందుకునడచుచునేయుండె. అప్పు డవధూతగారు దానినిజూచి "భగవత్ప్రార్థనజేయునపుడు నేను నీవలె నావెనుక నేమియున్నదిచూడక నాపనినిమాత్రమే చక్కఁబెట్టుకొందునుగాక" యని పలికెను

(50) ఒకగద్ద యొకమత్స్యమును నోటిలోఁబెట్టుకొనిపోవుచుండెను. దానివెనుక నాచేపను లాగుకొనదలచి కొన్ని కాకులు గద్దలు వెంటఁబడి దానిని దరుముకొనిపోవుచున్నవి. అదిపోయినచోటికెల్ల నవిగూడ నఱచుచు నరుగుచున్నవి. అప్పుడాగద్దకు విసుకుజనించి మత్స్యమునువిడిచివేసినది. క్రిందఁబడినదాని నింకొకగద్ద నోటఁగఱచుకొని ఎగిరిపోవుచుండఁ దక్కినగద్దలు కాకులు దానివెంటఁబడినవి. మొట్టమొదటిగద్ద 'నా కష్టమంతయు నిప్పుడు తుదకువచ్చిన'దనితలచి యొక చెట్టుకొమ్మనై గూర్చుండెను. అప్పుడు దానికి నవధూత నమస్కరించి, ఓగద్దా! నీవు నాకు గురువువు. మనుజుఁ డెంతవరకు ప్రాపంచకకామమును బాధలనువిడిచిపెట్టఁడో యంతవఱకు నాయనమనస్సునకు శాంతియు హాయియుఁ గలుగదు" యని వచించెను

(51) శిష్యుఁడు గురువుమాటలతిరస్కరింపక శిరసావహింపవలయును. "నా గురువు కల్లుదుకాణమునకు వెళ్ళినను నాయన సర్వకాలములయందు 'రాయనిత్యానంద'రైయున్నాఁడు. 'పాపులు, దుర్మార్గులు' వీరిమధ్యనున్నను నాగురువు నాబుద్ధికి నిర్దోషి, పరిశుద్ధుఁడగుచున్నాఁ"డని యర్థమిచ్చు పద్యమొకటి వంగదేశభాషలోఁగలదు.

(52) మానవగురువు పవిత్రవాక్యములను కర్ణములోఁజెప్పును ఇక దైవగురువు యాత్మలోఁజెప్పును.

(53) నలుగురుగ్రుడ్డివారు గజముయొక్క యాకారముఁగనుఁగొనుటకు మొదలుపెట్టిరి ఒకడు కాలునుబట్టుకొని 'ఏనుగ స్తంభమువంటిది'యనియు రెండవవాఁడు తొండమునుబట్టిచూచి 'ఏనుగ పెద్దదుండుకఱ్ఱవంటిది'యనియును. మూడవవాఁడు కడుపును బట్టిచూచి 'ఏనుగ పెద్ద తట్టవంటిది'యనియు నాల్గవవాఁడుచూచి 'ఏనుగతొట్టివంటిది'యనియుఁ బలెక్కెను. కనుక వీరిట్లు భేదాభిప్రాయులై పోట్లాడుకొనజొచ్చిరి. ఇంతలో నొకరు దారినడచుచు వీరున్నచోటికివచ్చి 'మీ రేలబోట్లాడెద'రని యడిగెను. సంగతి నంతయువిని వాఁడప్పుడు "మీలో నొకరును గజముఁజూచియుండలేదు. ఏనుగుకాళ్లు స్తంభములవలెనున్నవి. కడుపు తట్టవలెనున్నది. తొండముకఱ్ఱవలెనున్నది. ఇవియన్నియు గలసి యేనుగయయినది" యనిపలికెను. భగవంతునిరూపములలో నొక్కదానినిమాత్ర

మే చూచినవారికథలోని గ్రుడ్డివారివంటివారు. కనుక వీరివలె వారును బోట్లాడుచుందురు.

(54) బ్రహ్మజ్ఞానియైనతర్వాతఁగూడ యజ్ఞోపవీతములధరించవలయునా? బ్రహ్మజ్ఞానముఁ బొందినవానికి నేబంధ మంటుకొనియుండదు. అప్పుడు బ్రాహ్మణునకు శూద్రునకు భేదముండదు, జాతిభేదమునశించును. కనుక యజ్ఞోపవీతముండవలసిన యవసరములేదు, 'ఈశ్వరుఁడు వేఱు. తాను వేఱు' అనితలచునంతవఱకు జంధ్యముండకఁదప్పదు.

(55) దేహము పనికిమాలినది యశాశ్వతమయినదియైనయెడల భక్తులేల దానిని గూర్చి జాగ్రతఁదీసికొనెదరు? ఉత్తపెట్టెనుగూర్చి యెవ్వరు జాగ్రత్తదీసికొనరు- కాని బంగారము ధనము దాచినపెట్టెనుగూర్చి యమితశ్రద్ధగానుందురు- మనదేహములో భగవంతుఁడుండునుగనుక భక్తులా దేహము నతిజాగ్రత్తతోఁగాపాడుదురు-

(56) నువ్వులమూటపగిలి క్రిందరాలిపోవును- అప్పుడు వానినన్నిటినిఁ బోగుచేయుట గష్టముగదా? అట్లే మనుష్యుఁడు ప్రాపంచకవిషయములందు మునిగియుండును- వానినివిడిచి మనస్సు భగవంతునిపైనిల్పుట దుర్లభము-

(57) భగవద్భక్తుఁడేల ప్రపంచమునువిడువవలయును? దోమకు వెలుతురగుపడిన చీకటిలోనికిరాదు- చీమకు పంచదారకుప్పయగుపడిన దానినివిడిచిరానేరదు- ఆచందముననే భగవంతునిఁ గనుఁగొనినవాఁడెప్పుడాయనసాన్నిధ్యముననే యుండగోరును-

(58) భగవద్భక్తుఁడేల యేకాంతముగనుండఁగోరును? పొగచుట్టగాల్చువాఁడెప్పుడు నేకాంతముగనుండికాల్చుటకుఁగోరును- భగవద్భక్తునివిషయము నట్టిదియే-

(59) యోగులు, సన్యాసులు పాములవంటివారు- పామెప్పుడును దనబొక్కను దాను జేసికొనదు- ఎలికబొక్కలోనుండును- ఒకబొక్క నివాసయోగ్యముగాక పోయిన నింకొకదానిలోపలికిఁబోవును- ఇట్లే యోగులకు సన్యాసులకు నిండ్లులేవు- పరులయిండ్లలోఁ గాలముఁగడుపుచుందురు-

(60) ఏదయిన నొకపరజంతు వావులగుంపులోపలికివచ్చిన నివియన్నియుఁ దానిని గొమ్ములతోఁబొడిచి తరిమివేయును- మఱియొకజంతువుకాక యావేవచ్చిన దానియొద్దకుఁబోయి దానిదేహమును నాకుచు స్నేహముఁజేసికొనును- అవ్విధముననే యొకభక్తునియొద్దకు మఱియొకభక్తుఁడువచ్చిన నిద్దఱికి నమితహాయిగానుండును- వారిద్దఱికి విడి

పోవుటకిష్టముండదు. వెక్కిరించువాఁడొకఁడు వారిలోఁ జేరఁ బ్రయత్నించిన వానిని రు వెళ్ళఁగొట్టుదురు.

(61) నూలునమ్ముచు నూలుతోఁ బనిచేయువాఁడే దానిఁ గూర్చిన నంబరు మొదలగు విషయములఁ గనుఁగొనఁగల్గినరీతి జ్ఞానియే జ్ఞానినిఁ గనుఁగొనఁగల్గును.

(62) ఒకజ్ఞాని యొకమార్గము ప్రక్క సమాధియందుండెను. ఒక దొంగ యా మార్గమునఁ బోవుచు నీయననుఁ జూచి "ఈతఁడునుదొంగయే. రాత్రి యెక్కడనో కష్టము చేసి యిప్పుడిచట గాఢనిద్రఁ బోవుచున్నాఁడు. కనుక నీతనిని త్వరలోఁ బోలీసువారు బట్టుకొనిపోవుదురు. కనుక నేను త్వరగాఁ బారిపోయెద" నని తలఁచుచు బరుగెత్తుకొనిపోయెను. తరువాత నచటికి యొకత్రాగుబోతువచ్చి "నీవు గోతిలోఁ బడిపోవుచున్నావు. నీకంటె నేను నిజముగా నెక్కువబలమునుగలిగియున్నాను. నీవలె నేను దొర్లుటలే'దని చెప్పిపోయెను. ఇంతలో నాస్థలమునకొక జ్ఞానివచ్చి యీమహాత్ముఁడిచట సమాధియందున్నాఁడని తెలిసికొని పాదములనొత్తుచు సేవఁజేసెను.

(63) ఇతరులఁ జంపుటకుఁ గత్తులు, కటారములు గావలయును. తనకుఁ దానుఁ బొడుచుకొనిచచ్చుటకు నొక గుండుసూదిచాలును. అట్లే యితరులకుఁ జెప్పుటకు శ్రుతిస్మృతులను జదువవలయును. కాని తనకు జ్ఞానము కలుగుటకు నొక దివ్యమయిన మనోరథదృష్టి చాలును.

(64) విశేషములోతులేని యొకగుంటలో నీరుకలదు. నిర్మలమయిన నీరుద్రాగుటకు దానిలోనీరు కదలింపకుండవలయును. ఏమాత్రముకదల్చినను బురదదై పోవును. నీవు పరిశుద్ధుఁడవుకావలయుననితలచిన నిశ్చలభక్తిగలిగి మెల్లగ భగవద్ధ్యానముఁ జేయుము. వట్టివాదములలో నీకాలమును బలమును వ్యయపఱచకుము. అప్పుడు నీ మెదడు నిర్మలముగనుండి యాలోచనఁజేయుటకు వీలగును.

(65) నేతినిఁ జక్కగ మరగపెట్టి యందులో రొట్టెలకై పిండిని వేసినపుడు విశేష శబ్దమగును. క్రమక్రమముగ నాధ్వనితగ్గిపోవును. ఈచందముననే స్వల్పజ్ఞానమును గలిగియున్నంతవఱకు నరుఁడు వట్టివాదములఁ బెట్టుకొనుచు నుపన్యాసముల నిచ్చుచుండును. గాని జ్ఞాని యయియన్నియుమాని సర్వకాలములయందు శాంతిగలిగియుండును.

(66) ప్రపంచములోనుండి ముక్తిని బొందగల్గువారు నిజమయినవీరులు.

(67) 'ప్రపంచము, భగవంతుఁడు' ఈరెంటిని నెట్లుకలిపెదవు? వడ్రంగి భార్య కు నెన్నియోపనులుకలవు- ఒకచేతితో గుండిలోపలిబియ్యమును గదల్చుచుండును- రెం డవహస్తముతోఁ బిల్లవానినిఁబట్టుకొని పాలిచ్చుచుండును- బియ్యమునకువచ్చినవారితో నీసమయమున మాట్లాడుచుండును- అన్నిపనులఁజేయుచున్నప్పటికి రోకలి తనచేతిపైఁ బడకుండునట్లు దంపువేయుటయందే యామెమనస్సుకలదు- లోకమువారితోఁ దిరుగుచు వ్యవహారములఁజేసికొనుచున్నను భగవంతుని నెప్పుడుమరచియుండకుము- ఆయననుజేరు మార్గమునువిడిచి యెప్పుడు నడువకుము-

(68) మొసలికి నీటిపైనుండుటయిష్టము- నీటిపైకివచ్చినపుడు వేటగాండ్రుచంపి వేయుదురు. కనుక నీటిలోనుండితీరవలయును- అయినను మొసలి వీలుగానున్నపు డె ప్పుడు పైభాగమునకువచ్చి యాడుచుండును- ప్రాపంచకవిషయములలో మునిగిన యో మనుజుఁడా! నీకును భగవత్సాన్నిధ్యమందుదిరుగుటయిష్టమేకాని అట్లుచేయుటకు నిన్ను లోకవ్యవహారముబాధించుచున్నది- కనుక వీలుగానుండి తీరికయున్నపుడెల్ల మంచియా సక్తితో దేవునిబ్రార్థింపుము- నీదుఃఖములనన్నిటిని నాయనతోఁజెప్పుము- సరియైనవేళ వచ్చినపుడు నీవెప్పుడు నిత్యానందసాగరమునందు మునిగియుండునట్లు భగవంతుఁడేయవ కాశముఁగలుగఁజేయును-

(69) బజారులో సంగీతముఁబాడుచు తిరుగువారు సంగీతవాద్యము నొకహస్త ముచేతవాయించుచు మఱియొకచేత మద్దెలగొట్టుచు నోట బాటలఁబాడుచుందురు- అ ట్లే మనుజుఁడు చేతులతో నేపనిజేయుచున్నను మనస్సునందు భగవన్నామమును స్మరించు ట మరువగూడదు-

(70) ఇంటియందెన్నిపనులఁజేయుచున్నను జారస్త్రీ తన మనస్సును ప్రియుల యందేయుంచును- అవ్విధమునసే మనుజుఁడుగూడ భగవంతునియందులక్ష్యముంచి లో కవ్యవహారములఁ జక్కపఱచుకొనుచుండవలయును-

(71) భాగ్యవంతులయిండ్లలోనుండుదాసీలు వారిపిల్లలు దమపిల్లలుగఁజూచుకొని యాడించుచుందురు- అయినను యీదాసీలకు వారు తమపిల్లలుగారని తెలుసును. అట్లే మీరును మీపిల్లలకు నిజమయినతండ్రి భగవంతుఁడనియు, మీరు పోషించువారమమాత్ర మేయనియు దలఁచుడి-

(72) వివేకము, విరక్తిగలిగినమనస్సులేక నూరక శ్రుతిస్మృతుల పఠించుటవలన లాభములేదు- వివేకము వైరాగ్యములేక నాత్మజ్ఞానాభివృద్ధిగలుగ నేరదు-

(73) నీవు మొదట నీయాత్మను గనుగొనుము- అప్పుడే పరమాత్మనుగూడ దెలిసికొనినవాఁడవగుదువు- అహంభావత్వమననేమి? అది "నాచెయ్యి, నాపాదము, నా కండలు, నాసొత్తు" అని యర్థమిచ్చునా? తిన్నగ నాలోచనఁజేయుము- అప్పుడు నీకు 'అహం' అనునదియే లేనట్లు తోచును- పొరలనుదీసినకొలది నుల్లిపాయ సన్నగిలిపోవునట్లు క్రమముగనాలోచించిన నహమనునది లేదు- ఈయాలోచనకంతకు ఫలము భగవంతునిఁ గనుఁగొనుటయే. అహంభావత్వముపోయిన నీశ్వరుఁడు ప్రసన్నమగును.

(74) భగవంతునిఁజూడవలయునని నీవు నిశ్చయముగఁదలఁచినట్లయిన గట్టినమ్మకఁగలిగి హరినామస్మరణఁజేయుము- సదసత్పదార్థముల తారతమ్యమునుగనుగొనుము

(75) ఏనుగనువిడిచిపెట్టినపుడు చెట్లనుబీకి కొమ్మలనువిరిచివేయును- కాని మావటివానియంకుశముచేతఁ బొడువఁబడియణఁగియుండును- అట్లే మనస్సును మనముస్వాధీనపఱచుకొననియెడల నది యిష్టమువచ్చినట్లు తలఁచుచుండును- కాన వివేకమనుయంకుశముచేత మనము దానిఁబొడువగనే యది స్వేచ్ఛగనుండుటమాని శాంతిగలిగి నిశ్చలముగ నుండును-

(76) చప్పటులవాయించుచు హరిసంకీర్తనముజేయుము- కొంతకాలమునకు మనమునకు నిలుకడకలుగును- చెట్టుక్రిందఁగూర్చుండి చప్పట్లువాయించుచు హరినామస్మరణఁజేసిన నీకుఁగల దుష్టతలంపులన్నియుఁ దొలఁగిపోవును-

(77) హరినామమును వినినంతమాత్రమున నానందబాష్పములు కలుగునంతవఱకు యోగాభ్యాసములవసరము. హరినామమువిని యానందబాష్పములువిడుచువానికి భగవత్ప్రార్థనలతోఁబనిలేదు-

(78) ఒకఁడడవిలోఁ గట్టెలఁగొట్టుకొనిదెచ్చి యొకఁడమ్ము కొనుచుండువాఁడు. ఒక దినమున వాఁడడవిలోఁ గట్టెలఁగొట్టుచుండ నొకసన్యాసి యామార్గమునఁ బోవుచు నీతనినిజూచి, 'ఓమానవుఁడా! నీవింకను నీ యడవిలోపలికిఁ బొమ్ము- అందువలన నీకు లాభము కలుగు'నని చెప్పెను- కట్టెలఁగొట్టువాఁడీమాటలవిని ముందుకుబోయి యొక చందనవృక్షముఁగాంచి చాలాసంతోషించి యాచెట్టుకొయ్యను గొట్టితెచ్చి వీధిలోనమ్ముకొనియమితలాభముఁ బొందెను- అప్పుడువాడు 'నాకాసన్యాసియక్కడ చందన వృక్షమున్నది పొమ్మనక నూరకలోపలికిఁ బొమ్మనుటయేల?'యని యనుకొని మరు వాఁడు మఱికొంతదూరము లోపలికిఁబోయి యొక రాగిగనిని గనుఁగొనెను. తరువాత మూడు దినములు క్రమముగ నరుఁగఁగా నాతనికి వెండి బంగారు వజ్రపుఁగనులగపడెను- వీనిఁ

గొనిపోయి వీధినమ్ముకొని త్వరలో భాగ్యవంతుఁడయ్యెను- భగవత్ జ్ఞానమును గాంక్షించి పనిఁజేయువాని స్థితియు నీకట్టెలమ్మువాని స్థితివంటిదియే- కొంతవఱకు జ్ఞానము కల్గిన తరువాత వదలివేయక నింకఁగృషిఁజేయుచున్న యెడల వాఁడు పూర్ణవివేకముఁబొంది నిజమైన భాగ్యవంతుఁడగును.

(79) ఆత్మైకవృద్ధికిఁ గావలసిన యుపకరణములలో సజ్జన (వివేకులు, భక్తులు) సాంగత్యమొకటి-

(80) చచ్చిపోవునప్పుడెట్లు మనస్సుతలఁచుకొనుచుండునో తిరిగియట్లు పుట్టుచుండును- కావున భగవత్ప్రార్థనలు విశేషమవసరము- ప్రాపంచక విషయములఁగూర్చి తలఁచుట సంతతాభ్యాసమువలన మనస్సునకు దప్పదు- ఇట్టి మనస్సుఁగలవాఁడెన్నఁడు భగవధ్యానమును విడువఁడు.

(81) అహంభావత్వమెప్పుడు పూర్తిగ నణగిపోదా? కమలముయొక్క రేకులు యూడిపోయినను వాని యంకురములు కనఁబడుచుండును- అట్లే యహంభావత్వము పూర్తిగా నశించినను దానిచిహ్నములుపోవు- అయిననివియుండి యేపనియు జేయలేవు- కనుక నీచిహ్నములుండి ననుభయమవసరములేదు-

(82) భగవద్భక్తుని బలమేమి? భక్తుఁడు భగవంతుని బిడ్డవంటివాఁడు- ఆనంద బాష్పములే భక్తుని బలము-

(83) భక్తుఁడెట్లు భగవంతునిఁ బ్రేమించవలయును? పతివ్రతతనభర్తనెల్లప్పుడుఁ బ్రేమించును- పీనాసివాఁడు తన ధనమునదేవిధమునఁ బ్రేమించును. అట్లే భక్తుఁడయిన వాఁడు భగవంతుని సర్వకాల సర్వావస్థలయందు మనస్పూర్తిగాఁ బ్రేమించవలయును

(84) నీవునీదుర్గుణములనెట్లు జయించెదవు? కాయపుట్టినపుడుపువ్వు రేకులు వానియంతటనవియే యూడిపోవును. అట్లేయీశ్వరునియందు నీకుఁగల పరిశుద్ధభక్తి యెక్కుడయినకొలఁది నీదుర్గుణములు వానియంతటనవియే మాయమైపోవును-

(85) "గీతా"యను పదమును ద్వరత్వరగాఁ బలుమాఱుచ్చరింపుము. కొంచముసేపటికి 'తాగి, తాగి' యనివినఁబడును- ఈనూతనపదమునకు 'విడువుమ'ని యర్థము- ఓ మానవుఁడా! నీవు తత్క్షణము సకలము ద్యజించి యీశ్వరారాధనను సల్పుము.

(86) కోతిపిల్లతల్లిని కాగలించుకొనియుండును. పిల్లికూన యట్లుగాదు- ఇదితల్లి యెక్కడయుండిన నక్కడయుండి 'మ్యావ్, మ్యావ్' అని యఱచును- కోతిపిల్లని తల్లి

విడిచినగ్రిందఁబడి బాధపడును. ఏలయన దానికి నోరులసహాయ ముండక పోవుటవలన దనకుఁదానే పోషించుకొనవలయును. పిల్లితనకూనల నెక్కడబోయినను వెంటఁదీసికొని పోవును. తనకుతానుండుటలో, భగవంతుని యిష్టాయిష్టముల ప్రకారముందుననుట లోఁగల భేదమిట్టిది.

(87) హిందూదేశములోఁ గాంతలు నాలుగైదు నీళ్ళబిందెల నెత్తిమీదఁ బెట్టుకొనినవ్వుచు నుత్సాహముతోఁ బోవుచుందురు. అయినను నీటిబొట్టొకటిగూడఁ గ్రిందికిఁదొణకిపడదు. సద్గుణమార్గమున నడచువారుగూడ నట్లే నడువవలయును. ఎట్టి స్థితులు కలిగినప్పటికి సత్యమార్గమును తనమనస్సువదలకుండునట్లు జాగ్రత్తపడవలయును

(88) సముద్రములో నీదఁదలచినవాఁడు బాగుగానభ్యాసముఁ జేయవలయును. ఒక్కదిన మభ్యసించిన నీఁతరాదు. అట్లే 'బ్రహ్మ'మను సాగరములో నీదవలయుననిన విశేషము కృషిఁజేయవలయును.

(89) కృష్ణుని నాటకమాడెదరు. మొదట 'ఓ కృష్ణా'యని సంగీతములు బాడుచు మద్దెలవాయించి తాళముల నుపయోగించుచుందురు. అయినను కృష్ణునివేషము వేయువాఁడు పొగచుట్టలఁ గాల్చుచుఁ దెరచాటునఁ గూర్చునియుండవచ్చును. ఇట్టి సంగీతనాదములు కొంతకాలమునకు నాగిపోయి రంగముపైకి నారదమహర్షి వచ్చును, ఈయన శృంగారముగ సంగీతముఁబాడుచుఁ 'కృష్ణా'రమ్మనిపిలుచును. అంతటకృష్ణవేషగాఁడు నిట్లుకూర్చుండుట బాగుగనుండదని తలఁచి తత్క్షణము బయలుదేరి వచ్చును. ఎన్నితడవలు పెదవులతో భగవన్నామము దలఁచినను భగవంతుఁడు దర్శనమీయఁడు. భగవద్దర్శనమయినపుడు భక్తుని మనస్సుశాంతిఁగల్గి యానందములో మునిగియుండును. అమితాసక్తిఁ బ్రేమగలిగి భక్తుఁడు పిలిచినపుడు భగవంతుఁడుదర్శనమిచ్చుట కాలస్యముఁజేయఁడు,

(90) భగవంతుఁ డెక్కడనున్నాఁడు? ఆయనయొద్దకు మనమెట్లుపోయి చేరఁగలము? సముద్రములో ముత్యములుగలవు. వానికొఱకు నీవుపలుపర్యాయములు మునిఁగి వెదుకవలయును. అట్లే భగవంతుఁడు ప్రపంచములో నున్నాఁడు. తద్దర్శనార్థివై నీవుపాటుఁపడవలయును.

(91) భుజించుటకు బియ్యముమాత్రమే పనికివచ్చినప్పటికి నాబియ్యమును నారుపోసిన మొలవనేరవు. నారుగావలయుననిన వడ్లనే చల్లవలయును. భోజనమునకు నుపయోగపడవలెననినఁ పైపొట్టు మొదలగునవి తీసి బియ్యముఁజేయవలయును. ఇట్లే మత

ము సర్వకాలములయందు, స్థిరముగా నిలిచి యభివృద్ధినొందుచుండుటకుఁ గర్మలవసరము. ఇవి యే సత్పదార్థమును పంటఁబొందఁగల్గుట కుపయోగించు విత్తనములు. కావునఁ బ్రతి మనుజుఁడును ముందుగఁ గర్మల నాచరింపవలయును.

(92) ఏమతమువా రా మతమునే యవలంబింపవలయును. హిందువుఁడు హిందూమతమునే, మహమ్మదీయుఁడు మహమ్మదీయ మతమునే, క్రైస్తవులు క్రైస్తవమతమునే యవలంబించవలయును. హిందువులకుఁ బూర్వమున ఋషులు స్థాపించినమతమే ముఖ్యమతము.

(93) నావికులయొద్దనుండు సూదంటురాయి సంబంధమయిన సూది యెప్పుడును ఉత్తరదిశనే చూచుచుండును, అందువలన నావికులు నావలను సరిగాఁ బోనివ్వగల్గియుండిరి. ఇదేవిధమున మనుజుఁడు సర్వకాలములయందు భగవంతునిమీద దృష్టినుంచినట్లయినఁ బ్రాపంచకవిషయములలోనుండి తప్పించుకొనఁగలుఁగును.

(94) మనజున కీశ్వరత్వ మెంతకాలముండును? నిప్పులోనున్నంతవఱకు నినుమెఱ్ఱగానుండును- దానిలోనుండితీసిన తక్షణము నల్లపడిపోవును. అట్లే మానవుఁ డీశ్వరునకుఁ గొలువుఁజేసినన్నిదినములు వానికిదైవత్వముండును. తరువాతనుండదు.

(95) నీటిలోఁబుట్టు బుడగలు నీరుయొకటియే. బుడగలు నీటిలోఁబుట్టి నీటిలో దేలి నీటిలోఁదిరిగి కలియుచున్నవి. జీవాత్మ పరమాత్మలొకటిగాని రెండుకావు. కాని కొన్ని సూక్ష్మభేదములుకలవు. పరమాత్మ యపారమైనది. కాని జీవాత్మయట్టిదికాదు. ని పరమాత్మకు స్వతంత్రముకలదు. జీవాత్మకు స్వతంత్రములేదు

96) జీవాత్మ, పరమాత్మ, వీనియైక్యము గడియారముయొక్క రెండుముళ్ళ యైక్యమువంటిది. వానిలో వానికి సంబంధముకలదు. ఒకదానినొకటి యాసించుకొనియుండును- చూపులకవి వేఱుగానున్నట్లు కనఁబడినను వీలుగానున్నప్పుడెప్పుడు జీవాత్మపరమాత్మలు కలియుచునేయుండును.

97) రాత్రివేళ మనకగుపడుచున్న నక్షత్రములు సూర్యుఁడుండగ నగుపడుచున్నవా? అగుపడుటలేదు. అంతమాత్రమున నక్షత్రములు లేవనవచ్చునా? వీలులేదు- ఈ విధముననే నీ వజ్ఞానదశలో నున్నంతవఱకు భగవంతునిఁ గనుఁగొనఁజాలవు. అంతమాత్రమున భగవంతుఁడు లేడనకుము.

98) ఊసరవెల్లి రంగునుగూర్చి యిద్దఱు మనుష్యులు పోట్లాడుచుండిరి. వారిలో నొకరు, "ఆతాటిచెట్టుపైనున్న యూసరవెల్లి యెఱ్ఱగనుండి సుందరముగ నున్నది" యనియనెను. రెండవవాఁడు, "నీవుతలఁచినది తప్పు. దానివర్ణము నీలముకాని రక్తవర్ణముకాదు." అని చెప్పెను వారిద్దఱికి తగవుతీరక దుదకాచెట్టుక్రింద నుండుమనుజుని యడుగుటకు వెళ్ళిరి వాఁడచటనుండి యూసరవెల్లి వర్ణము సర్వకాలములందు మారుచుండుటఁ జూచు చుండె వారిలో నొకరు, "ఊసరవెల్లివర్ణ మెఱుపుకాదా" యని యడిగెను. తక్షణము రెండవ మనుజుఁడు, "అట్లు పలికెదవేమి? దానిదినీలవర్ణముకాని యెఱుపుకాదని చెప్పలేదా?" యనెను. వీరిద్దఱు చెప్పుమాటలకు నాచెట్టుక్రిందనుండు మనుజుఁడు తలయూచెను. ఆతనికి నూసరవెల్లివర్ణము స్థిరమైనదికాదనియు మార్పులు జెందుచుండుననియు దెలియును. కనుకనే యిద్దఱిమాటలకు 'నౌ' యనెను. ఈయూసరవెల్లికివలె సచ్చిదానంద మూర్తికి ననేకరూపములుకలవు. ఒకభక్తునికి నొకవిధముగ భగవంతుఁడు దర్శనమిచ్చిన నారూపముమాత్రమే యాయనకు దెలిసియుండును. అన్నిరూపములఁ జూడఁగల్గినవాఁడు మాత్రము 'భగవంతునకు వివిధరూపములుకల' వని చెప్పఁగలుగును. భగవద్రూపములనన్నిటిఁ జూడఁగల్గినవా రెవ్వరులేరు. దేవునకు రూపారూపములు రెండునుకలవు,

(99) గాలిదీపమున్నది. దానికాంతి వివిధస్థలములఁ బ్రకాశింపఁజేయుచున్నది. కాని యొక్కొక్కస్థలమునందుఁగల తీక్ష్ణతమారుచున్నది. అయినను గాలి, దీపమున కొక్కబుడ్డినుండియే వచ్చుచున్నది, అట్లే వివేకము భగవంతునివలన మతగురువులైనవారికి నందఱికిఁ గలుఁగుచున్నది. అనగా వీరు దానిని తెలిసికొని యితరులకుఁ జెప్పుచున్నారు. కనుక సర్వమునకు భగవంతుఁడేమూలము.

(100) 'దాగుడుమూత' యను యాటలో నెవరైననొకరు వెదుకువానిచేఁ బట్టుబడక దల్లిస్థానమునకు జేరును. ఇకవానిని 'దొంగ'వనలేరుగదా. అట్లే భగవంతునిఁజూడ నేర్చినవాఁడు తిరిగి ప్రాపంచకవిషయములలో మునుఁగ నేరఁడు. పైఁజెప్పఁబడిన యాటలోఁ దల్లిస్థానముఁజేరినవాఁడు 'దొంగ'వని పిలువఁబడకుండ నిష్టమువచ్చినట్లు తిరుగవచ్చునుగదా. అట్లే యొకపర్యాయము భగవత్సాన్నిధ్యగమునకు బోనేర్చినవాఁడు దేనిచేతఁ గట్టుబడఁడు. లోకవిషయములందాసక్తి నిజిజ్ఞాసయుండదు.

(101) ఏఫలముఁ బొందఁదలచుకొనినవాఁ డాఫలమునిచ్చుపనినిజేయుటకు దగిన యుపకరణములఁ గలిగియుండవలయును. పాలలో వెన్నకలదని యూరకనంటిన లాభముండునా? వెన్నకావలసియున్న పాలనుఁ బెరుగుగఁజేసి చల్లఁజేసి వెన్నతీయుము. నీ

వు భగవంతునిఁజూడఁదలఁచుకొనిన సాధనలన్నిటి నభ్యసించుము. ఊరక 'భగవంతుఁడా! భగవంతుఁడా'యని యఱచిన నేమిసార్థకము?

(102) 'గంజాయియా'కనుకొనినమాత్రమున మత్తుకలుగదు. దానినిదెచ్చి నలిపి ముద్దఁజేసిమ్రింగిన మత్తుకలుగును. 'దేవా, దేవా'యని పెదవులతోఁబల్కిన లాభములేదు. సతతము భగవన్నామస్మరణ నాసక్తితోఁ జేయుము. యుక్తకాలములో నీకు భగవంతుఁడు దర్శనమిచ్చును.

(103) మనుజునకు ముక్తి యెప్పుడుకలుగును? అహంకారముచచ్చిపోయినపుడు ముక్తిగలుగును.

(104) కాలిలో ముల్లువిరిగినపుడు మఱియొకముల్లుసహాయముతోఁ దానిఁదీసి యప్పుడు రెంటిని బారవేయుదుము. మనయాత్మనుగప్పియుండ జ్ఞానమును వివేకమే తొలగించును. నిజమయినజ్ఞానికి జ్ఞానాజ్ఞానములు రెండునుండవు. ఆయనస్వేచ్ఛగ నుండును.

(105) మాయనుండితప్పించుకొనుటకు సాధనములెవ్వి? మాయనుండి విడుదలకాగోరువానికి భగవంతుఁడే సాధనములఁజూపును. కాని నిజమయిన యాసక్తి యుండవలయును.

(106) మాయకలదనియెఱిఁగి దానిస్వభావమునుదెలిసికొనిన, దొంగతీరున నది దానంతటనదియే మనయొద్దనుండిపారిపోవును.

(107) నీవు శాశ్వతమయిన సచ్చిదానందసాగరములోమునుగవలయును. 'ధనాశ, కోపము'నఁబడు నీటిజంతువులకు భయపడకుము. 'వివేకము, వైరాగ్యము'నఁబడు పసుపుఁబూసికొనిన నావాసనకు నేజంతువయు నీచెంతకురాక దూరముగఁబోవును.

(108) భ్రాంతికలుగునని భయమున్నచోటికి వెళ్ళకఁదప్పకబోయిన జగన్మాతను మఱవక స్మరించుకొనుచుండుము. నీ కక్కడఁగలుఁగఁగల దురుద్దేశములనన్నిటి నా జగన్మాతయే త్రుంచివేయును. అట్లుతలఁచుటకు నీ కప్పుడు సిగ్గుకలిగి యనుకొనక బాగుపడుదువు.

(109) మనము భగవంతునిఁబిగ్గరగ బ్రార్థింపవలయునా? నీ యిష్టమువచ్చినట్లు ప్రార్థనసలుపుము. నీ వెట్లుప్రార్థించినను భగవంతుఁడు వినుననుమాటనిశ్చయము. చీమ నడుచునపుడగుశబ్దముఁగూడ నాయనవినఁగలుగు ను.

(110) ప్రాణముపై నిచ్ఛ మనకెట్లుపోఁగలదు? ఈదేహము కండ, యెముక, నెత్తురు మొదలగువానిచేఁ జేయఁబడెననియు నివియన్నియు నశాశ్వతమనియుఁ దలఁచుచుండిన ప్రాణేచ్ఛఁ దప్పిపోవును-

(111) భక్తుఁడుధరించవలసిన దుస్తులు వేఱుగాఁగలవా? అనుకూలముగనుండు దుస్తులధరించినమంచిది. కాషాయవస్త్రములుధరించి కమండలువు, దండముఁబూనినవాఁడు (సన్యాసి) తత్వమునుబోధింపకఁబోవచ్చును- ఈశ్వరకీర్తనల బాడలేకపోవచ్చును- జారునివలె దుస్తులఁధరించువాఁడు సర్వకాలములందు భగవత్ప్రార్థనలఁజేయుచు నాయన మహిమల వర్ణింపుచుండవచ్చును-

(112) భగవంతుఁడు దర్శనమిచ్చుటకుఁ బూర్వమగుపడు చిహ్నములెవ్వి? సూర్యుఁడు రాఁబోవుచుండఁగా హరిహయదిగ్నభస్థలము రక్తవర్ణముఁగలిగియుండును- అట్లే భగవంతుఁడు భక్తునకుఁగనఁబడఁబోవుపూర్వము 'నిష్కపటత్వము, పరిశుద్ధత, పాపరహితత్వము' భక్తునకివికలుగును-

(113) మనకు ప్రాపంచకసుఖములయం దరుచియెప్పుడుకలుఁగును? భగవంతుఁడు సచ్చిదానందస్వరూపుఁడు- ఈయానందము శాశ్వతమయినది- ఈశ్వరభవనమునకుఁ జేరఁగలిగినవారికి నశాశ్వతములయిన యీ యిహలోకసుఖముల ననుభవించుటకు నిష్టముండదు-

(114) మనస్సుస్థితి యెట్టిదై యుండినపుడు భగవద్దర్శనము సంప్రాప్తమగును? మనస్సునకు శాంతియున్నపుడు భగవంతుఁడు భక్తునకగుపడును- మనస్సనఁబడుసముద్రము కోరికయనఁబడుగాలివల్లఁ గదలుచుండిన భగవంతునిరూపమప్పు డందులో నగుపడుటకు వీలుండదు-

(115) మనము మనప్రభువైన యీశ్వరుని నెట్లు చూడఁగలము? పెద్దగిగనుండి సుందరముగనుండు మత్స్యముఁ బట్టఁదలఁచి చేపలఁబట్టువాఁడు తనగాలమును నీటిలోవేసి చాలకాలము వేచుకొనియుండును. 'శాంతి, ఓర్పు, ఆసక్తి' వీనినిగలిగియున్నవాఁడు చిరకాలము ప్రార్థనలఁజేసి భగవంతునిఁగనుఁగొనఁగలుఁగును.

(116) క్రొత్తఁగాఁబుట్టినదూడ తిన్నగనిల్చినడచుటకుఁబూర్వము పలుపర్యాయములుఁ క్రిందికిఁబడిపోవును. అట్లే భగవంతునియొద్దకుఁబోఁగోరువాఁడు మార్గమునందనేకతడవలు పడిపోవును. ఓర్పుఁగలిగి యత్నింపుచు లేచుచుబోయినఁదుదకు 'ముక్తి'యను గమ్యస్థానమును జేరును.

(117) ఇద్దఱుమనుష్యులు 'శవసాధన'యనఁబడు క్రూరపద్ధతిప్రకారముకాళినిఁబ్రార్థించుటకు మొదలుబెట్టిరి. (చీకటిరాత్రియందు శవముమీదఁగూర్చుని ప్రార్థించుట 'శవసాధన'యనఁబడును). వారిలోనొకరు పూర్వరాత్రియందుభయపడెను. రెండవమనుజుఁడు రాత్ర్యంతమందుగలిగిన దేవి సాక్షాత్కారమువల్ల సంతోషపడెను. అప్పు డీతఁడామెనుజూచి 'అతఁడేల భయఁపడి పిచ్చివాఁడాయె'నని యడిగెను. ఆమె 'ఓభక్తా! నీవును వానివలె నిదివఱకుజన్మలలోఁ బిచ్చివాఁడవైతివి. ఇప్పుడు నన్ను జూడఁగలిగితివి' యని బదులుచెప్పెను.

(118) హిందువులలో ననేకతెగలుకలవు. వీనిలో దేనిని మనమవలంబించవలయును? పార్వతి యొకానొకప్పుడు మహాదేవునితో, "నాథా! సచ్చిదానందస్వరూపునకు మూలమేది" యనిప్రశ్నించెను. అప్పుడాయన 'భక్తి'యేమూలమని ప్రత్యుత్తరమిచ్చెను. కనుక మతభేదములఁబాటింపక నమ్మిక, భక్తిఁగలిగి మీమీమతముల ప్రకారము మీరు కృషిఁజేయుడు.

(119) మొక్కను మేకలు మొదలగునవివచ్చి త్రొక్కిపోకుండ మనము దాని చుట్టు కంచనువేయుదుము. తర్వాత నది పెద్దదయినపుడు గొఱ్ఱెలు, గోవులు మొదలగు యనేకజంతువులు దానిక్రిందికివెళ్ళి దానియాకులనుదిని బ్రతుకవచ్చును. అట్లే నీకు విశేషము భక్తిలేనపుడు దానిని దుర్గుణములనుండి దుస్సహవాసమునుండి రక్షింపవలయును- నీభక్తి యధికమయినపు డవియన్నియు నిన్నేమియుఁజేయలేవు. దుర్మార్గులు దుష్టులుఁగూడ నీచెంతకువచ్చి బాగుపడుదురు.

(120) అనేకకోట్లయేండ్లు చెకుముకిరాయి నీటిలోనుండినను దానికి దానియంత రాగ్నిపోదు. దాని నేసమయమునందు గొట్టినను నిప్పుపడును. భక్తునియొక్క భక్తిఁగూడ నటువంటిదియే. ప్రపంచములోఁగల యపరిశుద్ధవస్తువులన్నియు నాయనను జుట్టుకొనిన నాతనిభక్తినశింపదు. భగవన్నామమును వినినప్పుడెల్లఁ బొంగిప్రకాశించును.

(121) అతివేగముగాబ్రవహించుచున్న ప్రవాహములో నక్కడక్కడ సుడిగుండములువడును. మఱికొంతకాలమునకు చక్కగా నీరుపారుదలయగుచుండును. ఈతీరుననే భక్తులమనస్సుగూడ నప్పుడప్పుడు 'దుఃఖము, అపనమ్మిక'యనఁబడు సుడిగుండములఁబొంది తరువాత నెప్పటియట్లగుచుండును. ఈసుడిగుండములు విశేషకాలముండునవి కావు.

(122) ఒకమనుజుఁ డొకబావినిత్రవ్వించెను. ఇరువదిమూరలలోతు త్రవ్వఁబడినది కాని బుగ్గపడలేదు. కనుక దానినివిడిచి యింకొకదానినిద్రవ్వించెను. ఇచ్చట నంతకం

కొ లోతు త్రవ్వినను నీటిబొట్టగుపడలేదు. ఇంకొక బావిని త్రవ్వించెను కాని కష్టమంతయు నేలఁబడిపోయెను, తుదకు విసుకుజనించి యాపని నేమానుకొనెను. ఈ మూడుబావుల లోతు సుమారు నూరుమూరలుకలదు. ఇంతపని నోర్పుఁగలిగి మొట్టమొదటిబావియందే చేసిన నెంత దివ్యమయిననీరుపడునది తెలుసుకొనలేకపోయెను. పలుపర్యాయములు మనోరథదృష్టుల దొలఁగించుచుండువారి స్థితియు పై జెప్పఁబడినకథలో మనుజుని స్థితివంటిదియే. జయమునొందఁదలఁచుకొనిన నేదియో యొక దానియందు గుఱిఁబెట్టుకొనిపనిఁజేయ వలయును.

(123) ఎన్నిదినములు రాయి నీటిలోనున్నను నీరు దానిలోపలికిఁ జొరనేరదు బురదనేల యెంతనీరుతగిలిన నంత మెత్తఁబడిపోవును. దృఢమయిన దైవభక్తిఁగలవానిని నెంత గొప్పయాపదవచ్చినను మనస్సుచలింపదు. అట్టి గట్టినమ్మికలేనియెడల నాపదలు సంభవించినకొలఁది మానవుఁడు దుర్బలుఁడగును.

(124) పొగబండి యింజన్ తనవెంటనెన్నియో పూర్తిగనింపఁబడినబండ్లనులాగుకొనిపోవును. అట్లే దృఢనమ్మికఁగలవారెన్నికష్టములననుభవించుచున్నను దమనాశ్రితుల భగవత్సన్నిధానమునకుఁ గొనిపోవుట కేమాత్రముఁ గష్టపడరు.

(125) పిల్లవానియజ్ఞానమెటువంటిది? పిల్లవాఁడు ధనము నాభరణములను విడిచి బొమ్మలనుమాత్రముకోరును. భక్తునివిషయముఁగూడ నిటువంటిదియే. మఱెవ్వరు నీ ధనమును గీర్తిని గౌరవమునువిడిచి భగవద్ధ్యానముఁజేయ నిచ్చగింపరు.

(126) పిల్లవాఁడు స్తంభమునుగాని, కఱ్ఱనుగానిపట్టుకొని యేమియుభయములేక దిరుగును. ఒకవేళఁబడినఁ దిరిగిలేచి తిరుగుచుండును. అట్లే నీవును భగవంతుని యాధారముగఁజేసికొని లోకవ్యవహారములఁ జక్కఁబెట్టుకొనుము. భయపడవలదు.

(127) విశేషములోతులేనిగుంటలోనీరు నెవ్వరుపయోగింపకఁబోయినను నది త్వరలో నిగిరిపోవును. అట్లే పాపిష్ఠైనవాఁడుగూడ 'సర్వము భగవంతునిదే. ఆయనయనుగ్రహ'మని పూర్తిగ మనస్సులోఁదలఁచిన వానిపాపములన్నియు హరించిపోవును. ఆతఁడప్పుడు పరిశుద్ధుఁడగును.

(128) 'బకాలమా' (Bakalama) కంటె భద్రకరమై సులభముగనుండు మార్గము మఱివేఱులేదు. 'బకాలమా' యనిన భగవంతునియిష్టమునకు సర్వమును విడుచుట యని యర్థము. 'నాది'యనుమాటయేయుండదు,

(129) 'పూర్ణమయినవిశ్వాసము' దీనిస్వభావమెట్టిది? పగలంతయుఁ గష్టపడిపని చేసి రాత్రివేళ దిండుమీదనొరిగి మానవుడు సుఖముగానున్నపు డాతనిబాధలు, దుఃఖములు తుదకువచ్చును. ఇట్టిస్థితినే పూర్ణమయినవిశ్వాసమందురు.

(180) ఎండాకులు వాయువువీచుప్రక్కకుఁ గొట్టుకొనిపోవుచుండును. వానికి స్వాతంత్ర్యబుద్ధిగాని, కష్టముగానిలేదు. అట్లే భగవంతునిమాత్ర మేనమ్ముకొనువా రాయన యిష్టమువచ్చినట్లు నడచుకొందురు. వీరికిస్వాతంత్ర్యబుద్ధిగాని శరీరకష్టముగాని లేదు.

(181) చక్కఁగాబండిన మామడిపండును భగవంతునకు నర్పణజేయవచ్చును. లేనియెడల దానితో నేపనియైనఁజేయవచ్చును. కాని పక్షికొరికిన పండెందుకుఁ బనికిరాదుగదా. అట్లే బాలునిమనస్సు పరిశుద్ధమైయున్నప్పుడే యీశ్వరసేవకు వానిఁబ్రేరేపింపవలయును. ప్రాపంచకవిషయాసక్తి, కోరిక మొదలగునవి పట్టుబడకపూర్వమే యట్లుచేయుము. ఈ లోకవ్యవహారసముద్రమునందు మునిఁగినవారిని లేవనెత్తి సన్మార్గముకు ద్రొక్కునట్లుచేయుట దుర్లభము.

(182) సన్యాసి కాషాయవస్త్రములఁ గట్టుకొనినందువలన నేమిలాభము? దుస్తులలో నేమికలదు? పరిశుద్ధవిషయములతో సంబంధముఁ గల్గియుండుటకాషాయవస్త్రముల స్వభావము. మురికిగుడ్డలను, జిరిగిపోయిన గుడ్డలను ధరించిన వినయోద్దేశములు కలుగును. కొంచెము సుందరమగు వస్త్రములఁగట్టి కాళ్ళకు బూట్సు దొడిగినవానికి గర్వ మధికమగును. నల్లకమ్ములబట్టలఁ గట్టుకొనినవాఁడు శృంగారపద్యములను, పాటలను బాడును. కాషాయవస్త్రములు స్వాభావికముగ మనస్సునందు పవిత్రమైన తలఁపులు పుట్టునట్లుచేయును, 'దుస్తు' యనునది విశేషమేమియు బోధించకున్నను బ్రతివిధమయిన దుస్తుస్వాభావికముగఁ గొన్ని సంబంధములఁ గల్గియుండును.

(188) ఒకమనుజుఁడు తనకొడుకులలో నొకనిఁజంకలో నెత్తుకొని యొకనిని నడపించుకొనుచు నొకతోటలోగుండ బోవుచుండెను. గాలిలో గాలిపటమొకటి యెగురుచునాడుమండుటఁ జూచి నడచుపిల్లవాఁడు, "తండ్రీ! అదిగో గాలిపట'మని చప్పట్లు కొట్టుకొనుచు నఱచెను- ఇప్పుడీతఁడు తండ్రిచేతినివిడిచెను గనుక క్రిందఁబడిపోయెను చంకలోఁబిల్లవాఁడుగూడ జప్పట్లుగొట్టెనుగాని క్రిందఁబడలేదు. నడచుపిల్లవాఁ డాత్మైకవిషయములలో స్వయంసహాయమును గల్గినట్లును రెండవపిల్లవాఁ డొకరుచేయు సహాయమునకు లోఁబడియున్నాఁడని తెలియుచున్నది.

(184 ' వేనకువేలు గురువులు కలరు. కాని యనుభవసిద్ధులొక్కరుగూడనుండ' రని యొకసామెతకలదు. సలహాలనిచ్చువా రందురుగాని వానిప్రకారము నడచుకొనువారు కొద్దిమందియుందురు.

(185) సూర్యరశ్మి యెక్కడవ్యాపించినను నదియొక్కటియేకదా. అయినను నది i మెఱయుప్రదేశము ii నీరు iii అద్దము iv లోహము వీనిపైఁబడిప్రతిఫలించుచుండును. దివ్యజ్యోతియు నట్టిదియే. అందఱి హృదయములందు సమముగానే పడును. కాని సాధుజన హృదయమునందుఁబడినఁ జాలఁబ్రతిఫలించును.

(186) కొన్ని పదార్థములఁగల్పి ముద్దఁజేసి బియ్యపుపిండిలో ముంచి రొట్టెలఁ జేయుదురు. ఆ కలుపఁబడు పదార్థములనుబట్టి యారొట్టె రుచిమారుచుండును. అట్లే మనుష్యులందఱికి దేహము లొక్కటేయైనను వారిహృదయముయొక్క పరిశుద్ధాపరిశుద్ధతలఁబట్టి వారియందు భేదములగుపడును.

(187) మతమేలభ్రష్టగుచుండును? వాననీరు నిర్మలమైనదయ్యును భూమిమీదఁబడి ప్రవహించునపుడు భూమితీరునుఁబట్టి మలినపూరితమగుచున్నదిగదా. ఇండ్లకప్పులు, గొట్టములు కాలువలు మురికిగానుండిన వానిలోఁ బ్రవహించు నీరుగూడ ననిర్మలముగ నుండును.

(188) సత్త్వరజస్తమోగుణములనుబట్టి మానవులనేక భేదగుణములను గలవారుగా నున్నారు.

(189) గొంగళిపురుగు తాఁగట్టుకొనిన గూటిలోనే యిరుకుకొనిపోవును. అట్లే ప్రపంచమునుగోరువారి మనస్సును విషయములం దిరుకుకొనిపోవుచున్నది. తరువాత నా పురుగు శీతాకోక చిలుకగామారి బయటికివచ్చి వెలుగును వాయువును ననుభవించుచున్నది. అట్లే ప్రాపంచిక విషయాసక్తుడైనవాఁడు మాయయనఁబడు తెగనుండి వైరాగ్యమనఁబడు రెక్కలుగల్గి బయటికివచ్చును.

(140) ప్రేమమూఁడువిధములు i సమర్థ (నిష్కపటమైనది) ii సమంజస (పరస్పర) iii సాధారణ (సామాన్యలేకకపటసహిత). ఈమూఁడింటిలోసమగ్రప్రేమయుత్తమము. ప్రియుఁడు తనకష్టములనుఁగూడ లక్ష్యపెట్టక బ్రియురాలి మేలునుమాత్రముజూచును. ఈప్రేమను సమగ్రప్రేమయందురు. ప్రియురాలి మేలును జూచుచుఁ దనమేలు

నుఁగూడ జూచుకొను ప్రియుని ప్రేమ సమంజసప్రేమ యనఁబడును. ప్రియురాలి మేలు నుజూడక దన మేలునుమాత్రము జూచుకొను వాని ప్రేమను సాధారణ ప్రేమయందురు.

**(141)** మంచునుగూర్చి వినినవారు పలుమందియుందురు. కాని దానిఁ జూచినవారు తక్కువమై యున్నారు- అట్లే భగవద్గుణములగూర్చి గ్రంథములలో జాలామంది చదివియుందురు కాని యనుభవసిద్ధముగ జూచినవారరుదు. మంచునుజూచి ... కాని రుచిజూచినవారుండరు. అవ్విధముననే భగవంతునిఁజూచినవా రున్నను నాయన స్వభావమెఱింగినవారు తక్కువ. మంచును రుచిజూచినవారు మాత్రమే దానిని గూర్చి చెప్పఁగలరు. అట్లేయొకపర్యాయము భగవంతునిఁ దనయధికారిగను నొకప్పుడు తన మిత్రునిగనిట్లనేక రూపములతో భగవంతునిఁ జూడనేర్చినవారే యాయన గుణముల వర్ణింపనేర్తురు.

**(142)** మనస్సొక్క పదార్థమైనను నందలిమనస్సులు నాల్గువిధములు i బద్ధమనస్సు ii ముముక్షుమనస్సు iii ముక్తమనస్సు iv నిత్యముక్తమనస్సు.

**(148)** అప్పుడే గ్రుడ్డులోనుండివచ్చిన కప్ప మొదలగువాని పిల్లకుఁ దోకయూడిపోయినభూమిమీదను నీటిలోనునివసింపఁగలదు. మనుష్యునకజ్ఞానమనుతోక యూడిపోయిన లోకములోనేగాక భగవంతునితోఁగూడనివసింపఁగలడు. అనగా నట్టివాఁడులోకములోఁ దిరుగుచున్న నజ్ఞాన మహాసాగరములోఁ బడక నీశ్వరునియందే తన దృష్టిని నిల్పును.

**(144)** చేతులకు నూనెరాచుకొని పనసపండుఁగోసిన దానిసమంటుకొనిబాధింపదు- అట్లేనీవు నిజమైన జ్ఞానమును (తత్వమును) సంపాదించిన నప్పుడీ ప్రాపంచకవ్యాపారములు, విషయములు నిన్నేమియుఁ జేయలేవు.

**(145)** చింతామణివలన బంగారముగఁ జేయఁబడిన యినుపతునుక నింటిలోనుంచినను పైటఁబెంటలోఁ బారవేసినను బంగారు తునుకగనేయుండును. ఇవ్విధమున నొక్కపర్యాయము భగవత్సాన్నిధ్యమునకుఁ బోవనేర్చినవాఁడు మహాకల్లోలముగనుండు గృహమునందుండిన నడవియందుండిన నొక్కటియే. ప్రాపంచక విషయములేవియూనాతని నంటుకొనవు.

**(146)** సముద్రములో నొకచిక్కన నడుగుభాగమున సూదంటిరాయి యుండును. దానిపైఁబోవు పడవయొక్క యినుపమేకుల నన్నిటి నిది యాకర్షించును. ఇప్పుడు చెక్కకూర్పు వదలిపోవుటవల్ల పడవమునిఁగిపోవును. అట్లే యపారమైన భగవంతు

నిచేత భక్తునిమనమాకర్షింపఁబడిన నీయనకుఁగల యహంభావత్వము, కపటము మొదల గు దుర్గుణములన్నియు వదలిపోవును. అంతభక్తుని మన మీశ్వరునియందు లీనమగును.

(147) నూతనముగవచ్చిన కోడలు గృహకృత్యములఁ జక్కఁబెట్టుచుండును. కాని సంతానముకలిగిన తరువాతఁ బూర్వమువలె నింటిపనిఁజేయనేరదు. దీనిని జేయు టయందామెకు సంతోషముండదు- ఎప్పుడు బిల్లను దగ్గరబెట్టుకొని ముద్దాడి యాడు చుండును. ఇదేవిధమున నజ్ఞానియైనవాఁడు ప్రాపంచక విషయములందు సంతోషముఁ బొంది చేయుచుండును. ఒకతడవ భగవద్రూపముఁ గనుఁగొనినవాఁడు ప్రపంచ విషయ ముల నిచ్ఛయింపక సర్వకాలములందు మనస్సును సర్వశక్తునియందే లీనము చేయును.

(148) సిద్ధుఁడుపొందు స్థితియెట్టిది? (చక్కఁగనుడికినయన్నమునకు, బరిపూర్ణజ్ఞా నికి, 'సిద్ధ'యనిపేరు) వంకాయగాని బంగాళాదుంపగాని చక్కఁగ నుడికినపుడు మెత్త పడును. మనుజుఁడు సిద్ధుఁడైనపుడు శాంతునిగను దయామూర్తిగను మారును.

(149) లోకములోఁ బంచసిద్ధులు కలరు- i స్వప్న సిద్ధులు. వీరు స్వప్నజ్ఞానముఁ బడయుదురు. ii మంత్రసిద్ధులు. వీరు పవిత్రమంత్రములజపించి పూర్ణులగుదురు. iii హ ఠాత్ సిద్ధులు ధనముకొరకిగాని, లేక ధనపతియైనకాంతఁ బెండ్లియగుటవల్లగాని యక స్మాత్తుగ భాగ్యవంతులగు బీదవారివలె నాకస్మికముగ బ్రహ్మజ్ఞానులగువారు హఠాత్ సిద్ధులు. ఏవిధముననో కొంతమంది పాపాత్ములు హఠాత్ సిద్ధులగుదురు. iv కృపా సి ద్ధులు, ఈశ్వరానుగ్రహమువల్ల ముక్తిబొందువారు. అడవినిఁ బాగుచేయుచున్నవానికి స్వంతముగ గృషిఁజేసి నిర్మింప నవసరములేక బావియింటినొకదానిఁ గనుఁగొనవచ్చును. ఇట్లేకొంతమంది యనాయాసముగ ముక్తిఁబొందుదురు. v నిత్యసిద్ధులు. వీరెప్పుడు ను బరిపూర్ణజ్ఞానులే యయి యున్నారు.

(150) కూరగాయలవీధికి దూరముగ నున్నంతవఱకు మన మొక పెద్ద యవ్యక్త మైన ధ్వని వినఁబడును. ఆవీధికిఁ బోయిన నొకరు వంకాయలు బేరముచేయుచున్నట్లు, మఱియొకరు పచ్చిమెరపకాయల బేరముఁజేయుచున్నట్లు నింకొక రింకొక బేరముఁజేయు చున్నట్లు మనకుఁ దెలియఁగలదు. అట్లే మానవుఁడు భగవంతునకు దూరముగ నున్నంత వఱకు విషయాసక్తుఁడై వృథావాదములలోమున్గిపోవును. ఇవియన్నియు నొకడు భగ వంతునిని సాన్నిధ్యమునకుఁ జేరినపుడు మాయమైపోవును. అప్పుడీశ్వరచిత్రముల జక్కఁ గా గుర్తింపఁగును.

(151) 'జాన్' యనుతెగవారు 'జేసస్'ను గొయ్యకుఁబట్టించి మేకులఁగొట్టించి నహాయన వారిని క్షమించవలయుననెను. కారణమేమి? సామాన్యపు కొబ్బరికాయకు జ

న్న రంధ్రముఁ జేసి లోపలికొబ్బరిని దాకవచ్చును. కాయయెండిపోవును. ఇప్పుడు కొబ్బరిచిప్ప నంటుకొనియుండదు- ఇదివఱకుఁ జేసినట్లిప్పుడుఁగూడ రంధ్రముఁ జేసిచూచినలోపలికొబ్బరి వ్రేలికిఁదాకదు. 'జేసస్' యెండుకొబ్బరికాయవంటివాఁడు. అతని యంతరేంద్రియము బహిర్దేహముతో సంబంధముఁ గల్గియుండలేదు. అందువలన దేహమునకుఁ గల్గిన బాధ మనస్సునకులేదు. ఎంతలోతుగ మేకులను నాయన దేహములోఁ గొట్టినను దనశత్రువుల మేలుకై శాంతమనస్సుతో నాయనప్రార్థింపఁగలఁడు.

(152) ఒక వనితారత్నమున కనేకమంది పిల్లలుకలరు. ఒకరికి నొక ముత్యమనిచ్చును. మఱియొకరికి నొక బొమ్మనిచ్చును. వీరు వీరితల్లినిఁగూడ మఱచిపోయి తమ కాటవస్తువులు దొరకినవియని సంతోషపడుచుందురు. అప్పుడుతల్లి గృహకృత్యముల నెఱవేర్చుచుండును. ఇంతలో నాపిల్లలలో నొకఁడు తనయాటవస్తువునుబోఁగొట్టుకొని "అమ్మా! అమ్మా! నాదిపోయినదే" యని తల్లినిగూర్చి యేడ్చును. ఈమె వానియొద్దకుబోయి పోయినదా' యని ముద్దాడును. కనుక నోమనుజుఁడా! ప్రాపంచక విషయములలో మునిఁగి జగన్మాతను మఱపోతివి. వీనిని విడిచి యామెనుఁగూర్చి ప్రార్థించిన నిన్నామె దగ్గిరకుఁదీసి కాపాడును.

(153) భగవంతునకు బెక్కునామములు, పలురూపములు కలవు. ఏరూపమును గోరి యేనామమును స్మరింతువో యా రూపముననేనీకు సర్వశక్తుఁడయిన యీశ్వరుఁడు దర్శనమిచ్చును.

(154) నీటిగుంటకలదు- దానిలోఁ బెరుగుచున్న పాచి, తుంగవలన వద్దుననున్న నీకు నీరగుపడదు- నీరునుఁజూడవలయునన్న గుంటలోపలికిదిగి తుంగను బాచిని దొలఁగింపవలయును- 'మాయ' నీనేత్రములఁ గప్పియున్నంతవఱకు నీవు భగవంతుఁడు లేఁడందువు- భగవంతునిఁ జూడవలయునన్న 'మాయ' యను తెరను దొలగింపుము- నీకోరిక సిద్ధింపగలదు-

(155) వివాదములు పెట్టుకొనకుము- నీవెట్లొక దానిని నమ్మి యొకయభిప్రాయమును గలిగియుంటివో యితరులకుఁగూడ నంతస్వాతంత్ర్య మివ్వుము- వారినివారియిష్టమువచ్చినట్లు తలఁచనిమ్ము- వారికి నిష్టమువచ్చిన మతమునవలంబించనిమ్ము- వట్టివాదములవలనబరమతద్ధుని భక్తిని నీవు చెఱుపలేవు- భగవదనుగ్రహముండిన నెవరితప్పులు వారే కనుగొందురు-

(156) మలయమారుతమువీచినపుడు కర్ణికలఁగల్గిన చెట్లన్నియు గంధపుచెట్లుగ మారునందురు. కర్ణికలులేని యరటి, వెదురు మొదలగుచెట్లుమార్పుజెందకనుండును. "ప

విత్రత, మంచిగుణములు, భక్తి" వీనిగల్గినవారు భగవదనుగ్రహముకలిగినపుడు దైవత్వముఁ బొందుదురు. ప్రాపంచకకార్యాచరణపరాయణులయినవారెప్పటివలె మార్పుబొందక నుందురు.

(157) పిల్లవాఁడు తల్లినిఁజూచి, "నాకాకలియగునపుడు నిద్రలేపవలసినద"ని చెప్పెను. అప్పుడు తల్లి 'నీయాకలియే నిన్ను లేపున'ని బదులుచెప్పెను.

(158) నేను ప్రతిదినము నాహారము సంపాదించుకొనవలసియుండ భగవంతుని నెట్లుసేవింపగలను? నీవెవరికొఱకు బనిచేయుచున్నావో వారే నీకుఁగావలసినదియిచ్చి నీ కోర్కెలఁదీర్తురు. పుట్టించినప్పుడే భగవంతుఁడు నీ కాహారము నేర్పఱచియుంచెను.

(159) నీవు నిజముగా భగవచ్చిత్రములఁగనుఁగొనుట కాసక్తియుండిన భగవంతుఁడే నీయొద్దకు సద్గురువునుబంపును. గురువునకై నీవు వెదకుకొననవసరములేదు.

(160) ఒకానొకప్పుడొక దైవభక్తుఁడు వీధిఁబోవుచు నొక పాపాత్ముని పాదమును ద్రొక్కఁదటస్థించెను. ఈతఁడమితకోపముఁదెచ్చుకొని యాసాధువును మూర్ఛవచ్చి పడిపోవునట్లుగాఁ గొట్టెను. సాధువుయొక్క శిష్యులు తమగురువునకుఁ దిరిగి తెలివి వచ్చుట కనేకయుపాయములఁబన్నిరి కొంతకాలమయినతరువాత స్మారకము తెలిసి సాధువు కూర్చునియుండ వారిలోనొకరు, "అయ్యా! మీకిప్పుడు సేవఁజేసినదెవరనియడిగను. 'నన్నుకొట్టినవాఁడే సేవఁజేసెన'ని సాధువు బదులుచెప్పెను. సాధులకు మిత్రులని శత్రులనిలేరు.

(161) నల్లగిండ్లని, తెల్లదిండ్లని, యెఱ్ఱదిండ్లని యనేకవిధములయిన దిండ్లుకలవు. వీనియొక్క పైగుడ్డలరంగులు మారుచున్నవికాని వీనిలోఁగల దూదియంతయు నొకటేకదా. అట్లే మానవులలో నొకరు సుందరముగ నొకరునల్లగా నొకరుపచ్చగా నుందురు. ఒకరు పరిశుద్ధులై మఱియొకరు పాపులైయుందురు. అయినను నందఱిలోనుండు భగవంతుఁడొక్కఁడే.

(162) జలమంతయు నారాయణస్వరూపమని సర్వవిధములయిన జలములఁద్రాగుటకూడునా? కూడదు. ఆవిధముననే భగవంతుఁడందఱిలోనున్నప్పటికి మనుజుఁడు ప్రతియితరమనుజునిఁ బూనుకొనఁగూడదు. కొంతజలము కాళ్లుగడుగుకొనుటకుఁ బనికివచ్చి కొంత దైవకర్మలఁజేయుటకుఁ బనికివచ్చి కొంత త్రాగుటకుఁబనికివచ్చి మఱికొంత యితరులుత్రాగుటకుఁ బనికిరాకయుండును. అట్లే పలువిధములయిన స్థలములుకలవు. కొన్ని

టికిఁ దగ్గరకుఁబోవచ్చును. కొన్నిటి లోతుపాతులఁ దెలిసికొనవలయును. కొన్నిటికిఁ జెంతకుఁగూడబోవక దూరముగఁ దొలఁగిపోవలయును.

(163) పెద్దపులిలోఁగూడ నీశ్వరుఁడు కలఁడని మనమాజంతువును సమీపించి యెదుర్కొనలేముగదా. అట్లే యతినీచపదార్థములందుఁగూడ భగవంతుఁడున్నాఁడ వానిని మనము కోరఁగూడదు- దుష్టులసహవాసముఁ జేయవలదు-

(164) ఒకతోటవాఁడు పగలంతయుఁ దోటకునీరుఁబెట్టి యాపనిముగిసినతరువాత తోటలోఁజూడఁగా నొకనీటిబొట్టును నగుపడదయ్యె. ఎలికబొక్కలలోఁగుండ నీరంతయు భూమిలోపలికిఁబోయినది- భక్తునిస్థితిఁగూడనిటువంటిదియే- ప్రాపంచకసుఖములను గీర్తినిఁగోరి సర్వకాలములందు నీశ్వరునినారాధించినను మనుజుఁడు లాభమును బొందనేరఁడు. ఏలయనిన కోరికలనెరవేర్చుకొనుటలోనే కాలమంతయుఁగడచిపోవును. కనుక చిన్నతనమునందెట్లుండునో జ్ఞానమందుఁ బెద్దవాఁడయినప్పుడు నట్లేయుండును.

(165) భగవదారాధన నసహ్యించుకొని యెగతాళిసల్పువారియొద్ద నెప్పుడు భగవంతుని నారాధింపకుము.

(166) 'పాలు, నీరు' ఈరెంటినిఁగలిపినఁ జక్కఁగఁగలసిపోవును- కనుక జ్ఞాని కాఁగోరువాఁడు ప్రపంచములోఁగల నందఱితోఁ గలసిమెలసితిరుగుచున్న నాయన కదివ ఖలోనున్న భక్త్యుత్సాహములుగూడ చచ్చిపోవును-

(167) మతభేదములఁగల్పించుట మంచిదియా? నీటిప్రవాహములో రెల్లు చెట్టు నిలిచియుండనేరదు- చలింపనినీరులోనుండగలదు- అట్లే భగవద్దర్శనముఁగోరువాఁడు మఱియితరవిషయములఁజూడఁడు. కీర్తిమర్యాదలకు నాశపడువారు మతభేదములఁగల్పించుచుందురు-

(168) 'వేదములు, తంత్రములు, పురాణములు' ఇవియన్నియు బాతపడిపోయినవి- మానవులెప్పుడు వీనిని నొకరివల్లనొకరు చెప్పుకొనుచునేయుండిరి- ఇంతవఱకు బ్రహ్మమును వర్ణించినవారెవ్వరును లేరు-

(169) సూర్యుని మేఘములు కప్పివేయుచున్నట్లు భగవంతునిమాయకప్పివేయుచున్నది- మేఘములువిడిపోయిన సూర్యుఁడగుపడురీతి 'మాయ'ను దొలఁగించిన భగవంతుని దర్శనమగును-

(170) ఒకగురువొకనాఁడు తనశిష్యుఁడున్న మఱియొకయూరికిఁబోవుచుండెను ఈయనవెంట నెవ్వరును వెళ్ళలేదు- మార్గమందున నొకమాదిగవాఁడగుపడగాగురువు, "ఓరీ నీవు నావెంట నాకరుగవచ్చెదవా? నీకుభోజనము బెట్టించెదను- రావలసినది' యని యడిగెను- 'నేను హీనజాతివాఁడను తమరికి సేవకునిగనుండుట యెట్ల'ని మాదిగవాఁడు తిరిగియడుగ గురువు, 'అయినను సరియే నేను మాదిగవాఁడనని యెవ్వరితోఁ జెప్పవద్దు- ఎవ్వరితో మాట్లాడకుము- ఎవ్వరితో సహవాసము జేయకుమ'ని చెప్పెను- అందుల కా హీనజాతివాఁడొప్పుకొని వెంటవెళ్ళెను- అరుణోదయమువేళ గురువు భగవత్ప్రార్థన ముఁజేయుటకుఁ గూర్చుండెను- ఇంతలో నక్కడికి నింకొకబ్రాహ్మణుఁడువచ్చి యా సేవకునిఁజూచి 'ఓరీ నీవక్కడనున్న నాపాదరక్షలఁగొనిరమ్ము' అనిచెప్పగా నీతఁడుగురు వాజ్ఞప్రకారము బదులుచెప్పక నూరకయుండెను- ఆబ్రాహ్మణుఁడు తర్వాత నెన్నిప ర్యాయములుచెప్పినను మాట్లాడకనుండెను- అంత బ్రాహ్మణుఁడుకోపమువహించి 'ఓరీ దుర్మార్గా! నీవేల బ్రాహ్మణునిమాటవినవు? నీపేరేమి? నిజముగా నీవు మాదిగవాఁడవు కాదా?'యనిపలుక నాహీనజాతివాఁడు దీనస్వరముతో 'నయ్యా! కనుఁగొంటిరా? ఇక ముందు నిచటనిలువలేను- నన్నుపోనిండు' అనిచెప్పి పరుగెత్తిపోయెను- 'మాయ' ఈ మాదిగవానివంటిది- దానిఁగనుగొనఁగానే యది వానంతటనదియే మనయొద్దనుండి పారి పోవును

(171) 'హరి' భయంకరముగనుండునట్లు సింహపుతలనుదాల్చుకొని తనతోఁబుట్టు వాఁడుకొనుచోటికిబోయి బిగ్గరగానఱచును- ఆమె భయఁపడి పెద్దగా కేకలఁబెట్టి 'యీ యాపత్తునుండితప్పించుకొనలేననితలంచి యాశవదలుకొనును- కాని హరి తన మొగముపై నున్న తోలునుదీసివేసిన నామె తక్షణము 'అన్నయ్యా! నీవేనా'యని యనును- మాయ వల్ల మోహింపఁబడినవారిసంగతియు నింతయే- 'మాయ'యను తెరనుదీసివేసిన బరబ్రహ్మ మిదివరలో ననుకొనుచున్నంత భయంకరముగానుండక దయామూర్తివలెనగుపడును-

(172) జీవాత్మ, పరమాత్మలనఁగానేమి? నీటిలోనొకకొయ్య నడ్డముగబెట్టుదువు అప్పుడు నీరు రెండుభాగములుగానగుపడును- అట్లే మాయవలన నాత్మ రెండుగా నగు పడినప్పటికి జీవాత్మ, పరమాత్మలొక్కటియే-

(173) ఒక పెద్ద పంచదారగుట్టకలదు- చిన్నచీమ కొద్దిపంచదారనుహరించును- పెద్దచీమ యింకకొంచెమపహరించును- ఇంతమాత్రమున నాగుట్ట యేమాత్రము తగ్గదు- భగవంతుఁడొకపెద్ద పంచదారగుట్టవంటివాఁడు- ఆయనభక్తులు చీమలవంటివారు- వీరు భగవద్గుణముకొంచెము తమకుఁగల్గినను సంతోషింతురు- ఈశ్వరగుణములన్నిటి బొంది నవారెవ్వరును లేరు-

(174) కొంతమందికి గొద్దిగాఁద్రాగిన నేమత్తుకల్గును- కొందఱికి రెండుమూఁడు బుడ్లుత్రాగినఁగాని మత్తుకలుగదు- ఇట్లయినను వీరిద్దఱికినుండు మత్తుసుఖ మొక్కటియే- అట్లే భగవత్ప్రభయొక్క కిరణ మొక్కటివచ్చితాకిన సంతోషింతురు- మఱికొందఱు భగవత్సాన్నిధ్యమునకుఁబోయినప్పుడుమాత్రము సంతోషముఁబొందుదురు- కాని వారియిద్దఱియదృష్ట మొక్కటియే-

(175) సజ్జనసాంగత్యము బియ్యపుకడిలివంటిది- ఈకడిలి సారాయిమత్తునుబోఁగొట్టును- ప్రాపంచకవిషయాసక్తి యెక్కువయి మత్తెక్కియున్నవారు సజ్జనసాంగత్యముఁజేసిన మత్తువదలి బాగుపడుదురు-

(176) చాలాభాగ్యవంతుఁడయిన యొకజమీందారునకొక నౌకరుకలఁడు- ఈయన గ్రామాదులకుఁబోయి విశేషక్రూరకృత్యముఁ జేయుచుండును. జమీందారుయొద్దకుఁబోయినపుడు ప్రజలబాధలన్నియుఁ జక్కగ దెలియఁజేసి యతిసాధుగుణము గనఁబఱచి యందఱికిఁబక్షపాతములేకుండ న్యాయముజూపునట్లునటించును. అధికారికి వంగివంగి మాట్లాడును- అట్లే పవిత్రులు భక్తులునైవారిసాంగత్యమువలన దుష్టులుఁగూడబాగుపడుదురు- దుర్జనులు సజ్జనులఁజూచి భయఁపడి గౌరవించుచు కొన్నిదినములగునప్పటికి సజ్జనులు గామారుదురు.

(177) కొయ్య తడిదియైన నగ్నిలోఁబెట్టినపుడు తడియారి యంటుకొనిమండును- అట్లే దుష్టులయినవారిమనస్సునయందుఁగల 'కోరిక'యను తడి సజ్జనసాంగత్యమువలన వారిపోయి వివేకమనుయగ్ని వారిలోపలమండును-

(178) జీవితకాలము నెట్లుగడుపవలయును? అగ్నిహోత్ర మిటునటుమండకుండునట్లు మన మెట్లు సరిచూచుచుందుమో యట్లే యప్పుడప్పుడు దుష్టులమనస్సు సజ్జనసాంగత్యమువలన పరిశుద్ధముచేయఁబడుచుండవలయును-

(179) కమ్మరివాఁడెట్లు తిత్తులలోగుండనూదుచు గొలిమిలోనిప్పు చల్లారిబోకుండ నిల్పుకొనునో యట్లే సజ్జనసహవాసముఁజేయుచు మనమనస్సును పరిశుద్ధముగఁ జేసికొనుచుండవలయును-

(180) సమాధియందున్నవాని మనస్సెట్లుండును? కొంచెముకాలము పైకితీయఁబడి తిరిగి నీటిలోపలికి వేయఁబడిన చేపమనస్సువలెనుండును-

(181) సత్యజ్ఞానమనఁబడు వెలుతురును బొంది ప్రకాశించుమనస్సుగలవాఁడే నిజమైన మనుజుఁడు- తక్కినవారందఱు పేరునకుమాత్రము మనుష్యులు-

(182) అహంభావత్వము రెండువిధములు: 1 వివేకాహంభావత్వము- 'చూచునది వినునది, అనుకొనునది నేనుకాదు- ఈదేహము నాదికాదు- నేనుశాశ్వతుఁడను, సర్వజ్ఞుఁడను, స్వేచ్ఛుఁడను' అనియిట్లుతలచుట వివేకాహంభావత్వమనబడును. 2 "ఇదినాయిల్లు, నాదేహము, నాపిల్లలు, నాభార్య" అనియిట్లనుకొనుట యవివేకాహంభావత్వము-

(183) భగవంతునిఁదెలిసికొనినవాఁడొకఁడు- భగవంతునిఁబ్రేమించువాఁడొకఁడు కలసి యిద్దఱొకయడవిలోఁగుండ వెళ్ళుచున్నారు- మార్గమున నొకపెద్దపులి వారికగుపడినది- అప్పుడు జ్ఞాని 'మనము పరుగెత్తవలసినపనిలేదు- భగవంతుఁడే మనలను గాపాడును' అనిపలికెను- ఈమాటలవిని భగవంతునిఁబ్రేమించువాఁడు 'సహోదరా! మనమిప్పుడగత్యము పరుగెత్తుకొనిపోవుదము- స్వయంకృషివలనఁ జేసికొనఁగల్గినదానికిఁగూడ భగవంతుని నేలబాధపెట్టవలయును?' అని బదులుచెప్పెను-

(184) ఈశ్వరజ్ఞానము పురుషునివంటిది- భక్తి స్త్రీవంటిది- జ్ఞానము భగవంతుని భవనముయొక్క ముంగటిగడపయొద్దకుఁ గొనిపోవును- భక్తి యాభవనాంతర్భాగమునకు గొనిపోవును-

(185) రాంబందు లాకాశముయొక్క పైభాగమున నెగురుచుండును- అయినను వానిమనస్సు భూమిమీఁదనుండు కళేబరములమీఁదనే యున్నది- అట్లే బాగుగా జదివిన విషయాసక్తులు తమచుట్టునున్నవారందఱికి మహావేదాంతములఁబోధించుచున్నను వారిబుద్ధి ప్రపంచవ్యాపారములయందువ్యాపించి యాలోచనలఁజేయుచుండును- పరుల పొగిడికమాటలకు సంతోషపడుచుండును- బంగారముఁ గోరుచుండును-

(186) గ్రంథములఁజదివి భగవంతునివర్ణించఁబ్రయత్నించుట, కాసీబొమ్మనుఁజూచి కాసీనిగూర్చి చెప్పఁబ్రయత్నించునట్లుండును-

(187) 'స,రి,గ,మ,ప,ద,ని,స'యని నోట ననవచ్చును- కాని యావర్ణముల సంగీతవాద్యముపైఁ బలికించుట చాలాకష్టము- అట్లే మతమునుగూర్చి యుపన్యాసముల నివ్వవచ్చును- అనుభవముఁ గల్గియుండుట దుర్లభము.

(188) " i దంతములు ii నమలుట కుపయోగించు దంతము" లను రెండువిధములయిన దంతములు గజమునకు గలవు- శ్రీకృష్ణుఁడు మొదలగువారు లోకములో మనుజులవలెఁ దిరుగుచున్నను వారిమనస్సు కర్మరాహిత్యమై వెలుఁగుచుండును.

(189) గొప్పయుపన్యాసములిచ్చి బోధింపఁగలవానికి నాత్మజ్ఞానాభివృద్ధి యుండదు- అట్టివానినిఁగూర్చి మీయభిప్రాయమేమి? తనస్వాధీనములోనున్న పరులయాస్తిని గాను ఖర్చుపెట్టునట్లుండును- తనకప్పుడేమియు నష్టములేదుగనుక నితరులకు ననాయాసముగ సలహాలనివ్వవచ్చును- ఆమాటలు (అభిప్రాయములు)గూడ నితరులవికాని తన స్వంతములుకావు-

(190) పేలములవేయించుటకు గుండను నిప్పుమీదఁబెట్టి గానిలోపడ్డనుబోయుదురు- వేగినగింజ యెగిరిపడుచుండును- ఏమాత్రము పచ్చియున్నను నణఁగిపడియుండును- అట్లేలోకమును బూర్తిగావిడచువారుందురు- వీరికేలోపమునుండదు- భూమిపైనిచ్ఛగలిగినవారందఱు లోపములుకలవారే-

(191) వెన్నపూసనుదీసి మజ్జిగలోనుంచరు- ఉంచినట్లయిన దానిరుచి తగ్గిపోవును- కనుక దానిని నీరుగల యింకొక గిన్నెలోవేయుదురు- ప్రపంచములోనుండిజ్ఞానముఁబొందినవారు భ్రాంతిఁగలుగఁజేయు లోకములో నింకనుండినవారి కదివఱలోనున్న జ్ఞానముఁగూడ నశించును- కనుక ప్రపంచమును ద్యజించి బ్రతికినవాఁడు జ్ఞానాభివృద్ధిఁగాంచును-

(192) ముఱికిగదిలోఁగూర్చున్నపుడు నీదేహమున కేమాత్రముముఱికికాకపోవునా? కాకపోదు- అట్లేదుష్టుల సహవాసముఁ జేయుచు నెంతజాగ్రత్తఁ దీసికొనుచున్నను, నెంతమతమనోనిశ్చయముఁ గల్గియున్ననుఁ నీకువారియాలవాట్లు, బుద్ధిపట్టుబడకమానవు-

(193) ఒకబ్రాహ్మణుఁ డొక సన్యాసియుఁగలసి లోకవ్యవహారములను మతవిషయములనుగూర్చి ముచ్చటించుచుండిరి- తుదకు సన్యాసిబ్రాహ్మణునిజూచి "చూచితివా ఈలోకములో నొకరినైనొక రాసించుకొనియుండఁగూడదు. అట్లుచేయుటకు వీలులేదు-"అని చెప్పెను- ఈమాటలసత్యమును బ్రాహ్మణుఁడునమ్మజాలక సన్యాసితోఁ రాత్రింబవళ్ళు కష్టపడి దేనికై మనముపనిఁజేయుదుమో యాసంసారము నాసించుకొనియుండదగదా? నాకు కొంచెము తలనొప్పి వచ్చినప్పుడు నా తల్లి తనకదివచ్చినటుగాఁ దలంచి యెంతో పనిఁజేయును- అట్టితల్లినిఁగూడ మనమేలును గోరుదానినిగాఁ దల్చకుండుటనాకిష్టములేదు- మీరుచెప్పినమాటలయందు నాకు నమ్మకలేదు-"అని పలికెను- అప్పుడా

సన్యాసి, "నిజముగా నీతల్లియట్లుచేయునెడల నామె నీమిత్రకోటిలోనిదే- నిజమును విచారించిన నీతల్లియునట్టిదిగాదు- తల్లిగాని, భార్యగాని, పిల్లలుగాని సమయమువచ్చినపుడు వారిప్రాణముల నిచ్చెదరనుమాట యసత్యము- అదికలలోవార్త- దీని నిజమును నీ వనుభవించి చూడవచ్చును- ఇంటికివెళ్ళి యేదియోబాధ గల్గినట్లు నటించియేడ్వుము- అప్పుడు నేనువచ్చి యొకచిత్రముఁజేసెదను" అనిచెప్పి బ్రాహ్మణునినింటికిఁ బంపెను- ఈతఁడువచ్చి సన్యాసిబోధించినరీతి నాచరించెను- వైద్యులువచ్చినలాభములేకపోయెను- ఈయన(బ్రాహ్మణుని)తల్లి యేడ్చుచున్నది- దారాపుత్రులు ఘొల్లున ఘోషిల్లుచుండిరి- ఇంతలో మనసన్యాసి యటకరిగినాఁడు-

ఈతఁడు, "ఈరోగము మానునదికాదు- ఎవ్వరయిన వారిప్రాణముల నిచ్చువారున్న నీయనబ్రతుకవచ్చును-" అనిపలికెను- ఈమాటలువిని యందఱిమొగములు తెల్లవోయినవి- అంతటనాసన్యాసి ముసలిదియైన బ్రాహ్మణునితల్లినిజూచి, "అమ్మా! నీకీ ముసలితనమునందు బడుచువాఁడయిన నీకొడుకుబోయిన నీవు బ్రతికియుండినను జచ్చినను నొక్కటియే- కనుక నీప్రాణములనిప్పు డివ్వవలసినది- నీ కుమారుఁడుఁ బ్రతుకును- తల్లివైన నీవే యీయుపకారము జేయుటకు వెనుకకుదగ్గిన మఱియెవ్వరిచ్చెద'రని యనెను- ఆమెయేడ్చుచు- "అయ్యా! నీవేమిచెప్పినను జేయుటకు సిద్ధముగనున్నాను. కానియొక్కసంగతి—నాప్రాణము, నాప్రాణము- అమ్మా, నాకొడుకు ప్రాణమును నాప్రాణముతోఁజూచిన నెటువంటిది యెంతగొప్పది- నేను చచ్చిపోయిన నీచిన్నవారేమగుదురని తలఁచిన నాకుగడుభయము కల్గుచున్నది- ధైర్యము తప్పిపోవుచున్నది- నాదురదృష్టమువలన వీరందఱు నున్నారుగదా" యని బదులుపలికెను.

ఇట్లు సన్యాసికి బ్రాహ్మణునితల్లికి వాదము జరుగుచుండ బ్రాహ్మణునిభార్య తన తలిదండ్రులజూచి, "మీకొఱకు నేను ప్రాణములివ్వలేను" అనియేడ్చుచుండెను- ఇంతలోసన్యాసి యామెవంకకు దిరిగి, "నీభర్తగదా. వారికొఱకు నీవేమయిన నీ ప్రాణము నిత్తువా?" యనియడుగ నీమె, "నేనేనా, దురదృష్టురాలను, నాకు విధవరికము వచ్చినను సరియే. బిడ్డపోయిన దుఃఖము నా తలిదండ్రులకు నేను కలుగఁజేయను" అని ప్రత్యుత్తరమిచ్చెను. ఈవిధమున బ్రతివారును వెనుకకుదీసిరి. అప్పుడా సన్యాసి, 'ఎవ్వరును బ్రాణము నివ్వలేరట. ఇతరులపై నాసించుకొనియుండుటకు వీలులేదనుమాట సత్యమిప్పుడైనను దెలిసికొంటివా?' యని బ్రాహ్మణునితోఁజెప్పగ నీతఁడు తెల్విఁదెచ్చుకొని సంసారముఁ ద్యజించి సన్యాసివెంటవెళ్ళి బాగుపడెను.

(194) మనస్సునందు దుష్టబుద్ధుల నుంచుకొనుట యగ్రజాతి బ్రాహ్మణుఁడు వెళ్ళి మాలవానియింటిలో నివసించినట్లుండును. ధనముఁగలిగి పెద్దమనిషియైనవాఁడు పెద్దపట్టణమునందు వెనుకప్రక్క నొక చిన్న సందులో నివసించినట్లుండును.

(195) నీరు రాతిలోపలికిఁ బోలేనిరీతి నీశ్వరజ్ఞానమునుగూర్చి యివ్వబడిన సలహో బద్ధజీవున కంటుకొనదు.

(196) గోరును భూమిలోపలికి గ్రుచ్చవచ్చునుగాని రాతిలోపలికి గ్రుచ్చలేము. అట్లే సజ్జనులమాటలు నమ్మకస్థులకుఁ జెవిదూరునుగాని నమ్మకములేనివారికిఁ జెవిదూరవు.

(197) బురదమట్టిపై నడుగులు పడునుగాని రాతిపై నడుగులు పడనేరవు. అట్లే భక్తునిమనస్సు భగవంతుని జ్ఞానమును గ్రహించునుకాని బద్ధమనస్సు గ్రహింపనేరదు.

(198) పిల్లలకు సంసారసుఖము తెలియనట్లు ప్రపంచకవిషయాసక్తులకు నీశ్వరసంయోగమనిన నర్థముకాదు.

(199) మురికిగానున్న యద్దములో బ్రతిరూపమగుపడునా? అగుపడదు. అవ్విధమున నపరిశుద్ధాత్మునకు నీశ్వరుఁడగుపడఁడు. నిర్మలమయిన దర్పణమెట్లు ప్రతిబింబమగుపఱచునోయట్లు పరిశుద్ధాత్మయందు భగవంతుఁడు కనఁబడును.

(200) ఒకమరదిండుకలదు. దానిపై గూర్చున్నపుడు తగ్గి తిరిగిలేచినపుడు యథారూపమును వహించును. విషయాసక్తులయినవారి మనస్సుఁగూడ నటువంటిదియే. మతబోధలు చెవినిఁబడుచున్నంతవఱకు మంచితలఁపులు కలుగుచుండును. కానిలోకవ్యవహారమును జక్కఁబెట్టుకొనుచున్నపుడు భగవంతుని మరచిపోయి యపరిశుద్ధతలఁపులు తలఁచెదరు.

(201) ప్రపంచముఁ గోరువారిని సులభముగఁ గనుఁగొనవచ్చును. అట్టివారు భగవత్ప్రార్థనల సల్పునపుడు తాముఁగూడ సలుపరు. ఈశ్వరకీర్తనలకుఁ జెవియొగ్గరు. భగవన్నామమును స్మరింపరు. వీలుగానున్నఁ జేయువారినిగూడ నడ్డగించెదరు. మతాచలంబులఁ దిట్టుచుందురు. ఇటువంటివారు ప్రపంచకలోలులుగాక మఱియెవరు.

(202) మొసలివీపు చాలాదట్టముగనుండును. బాణమువేసినను దానిలోఁ బ్రవేశింపదు. అట్లే ప్రపంచప్రియునకు మతమును బోధింపవచ్చుగాని యెంతఁజెప్పినను వారిమనమున కెక్కదు.

(203) పాపాత్ముని మనస్సు యుంగరములు చుట్టుకొనిన జుట్టువంటిది. దీనినెన్ని పర్యాయములు తిన్నగఁ దీసినను సరిగానుండదు. ఇట్లుచేయుటకు నీవుచేయు కృషి యంతయు నిష్ఫలమగును. అట్లే దుష్టుని మనస్సును సరిఁజేయుట దుర్లభము,

(204) విశేషదూరములోనున్న యొకపట్టణమునకుఁ జేపలనమ్ముకొనుటకుబోయికొంత మందియాడవాండ్రు తిరిగివచ్చుచుండిరి. వీరికిమార్గమునఁబెద్దవాన కొట్టుటతటస్థించుటవలనఁదమయూరికిఁ జేరలేకదగ్గిరలోనున్న యొక పువ్వులమ్ముకొనువాని యింటికి నారాత్రి పరుండుటకు వెళ్ళిరి. దయాపరుఁడై యాతఁడు తనయింటికివచ్చినవారికి నొకగదిఁజూపించి పరుండుఁడనియెను. తెల్లవారిన తరువాతనమ్ముకొనుటకు నూతనపుష్పములఁదెచ్చియాగృహాధికారి యాగదిలోనుంచెను. ఇందువలన గదియంతయు ఘుమఘుమ వాసనగొట్టుచుండెను. అక్కడఁబరుండవలసిన యా స్త్రీలకు బూలవాసన నసహ్యముగాఁ దోచెను. కంటికెప్పను వాల్చినవారులేరు. ఇట్లుండ వారిలోనొకరు, "అమ్మలారా! ఈ పాడు పూలు మననిద్రను భంగపఱచుచున్నవి. కనుక మనతట్టలను (చేపల తట్టలను) ముక్కులయొద్దఁ బెట్టుకొనెదము. అప్పుడావాసనపోవును. మనకు నిద్రపట్టును" అని యుపాయముఁజెప్పిరి. అప్పుడు తక్కుఁగలవారందఱుఁ గడుసంతోషించి యట్లుఁజేసి గుఱకలుబెట్టుచు నిద్రవోయిరి. దుర్గుణములు దుష్టులకుండి వారికిఁజేయు హానినిదలఁచుకొనినఁజాల కష్టముగ నుండును.

(205) ఒకమానవుఁడొకప్పుడు, "నాపుత్రుఁడయిన హరి పెరిగినతరువాత వానికిఁ బెండ్లిజేసి నేను వానికి సంసారము నప్పగించి లోకమును విడిచివేసి యోగము నభ్యసించెదను" అని భగవానునితోఁ జెప్పెను. ఈమాటలవిని యాతఁడు, "నీకెప్పుడును భగవంతునిఁ బ్రార్థించుటకు సమయముదొరకదు. హరిగిరినాకు చాలాయఁటుకొని వదలకున్నాఁడనియు, నేనీలోకమును విడిచిపోయిన తర్వాత నాసాంగత్యమువారికి నుండదనియు, నాకు మనమఁడుపుట్టి యాతనికి పెండ్లికావలయుననియు నప్పుడు పలికెదవు. ఈ కోరికలకంత ముండదు" అని బదులుచెప్పెను.

(206) పావురముగూటిలో, నేరుకొనఁబడిన వడ్లగింజలు నిండియున్నట్లు విషయాసక్తునితో మాట్లాడునపుడు వానికిఁ గోరికలు, దుష్టతలంపు లున్నట్లుతేటతెల్లమగును.

(207) తుపానుకొట్టుచున్నపుడేది యశ్వత్థవృక్షమో యేదివటవృక్షమో తెలిసికొనుట కష్టము. అట్లేనిజమైన జ్ఞానమనఁబడు తుపానుకొట్టునపుడు మనుజులందు మతభేదములు కనఁబడవు.

(208) కాల్చనికుండ పగిలిపోయినఁ గుమ్మరివాఁడు దాని చెక్కలను మఱియొకదానిని జేయుట కుపయోగించును. కాని కాల్చినకుండ పగిలిపోయినదాని చెక్కలెందుకుఁ బనికిరావు. అజ్ఞానదశలోనుండి చనిపోయినఁ దిరిగిపుట్టును. జ్ఞానియై ముక్తిఁబొందినపుడు తిరిగిపుట్టఁడు.

(209) ఉడికినవడ్లు మొక్కలు మొలువవు. వట్టివడ్లే విత్తనములకుఁ బనికివచ్చును. అట్లేజ్ఞానియై ముక్తినిబొందినవాఁడు తిరిగి జన్మమెత్త నవసరములేదు. అట్టి పూర్ణజ్ఞానముఁ బొందనివాఁడు సిద్ధుఁడయ్యేటంతవఱకుఁ బుట్టుచుఁజచ్చుచునే యుండవలయును.

(210) పిల్లవాని ప్రేమ పూర్ణమయినది. భాగింపఁబడియుండలేదు. పెండ్లియయినపుడు సగమైనను భార్యకుఁ బంచిపెట్టఁబడును. పిల్లలుపుట్టిన తరువాత మిగిలిన సగము ప్రేమలో సగభాగము పిల్లలకుఁ బంచిపెట్టఁబడును. తక్కినపావు తలిదండ్రులకు, మర్యాదకు, గీర్తికి, గర్వమునకు, దుస్తులకు నివ్వఁబడును. ఇఁక భగవంతుని కిచ్చుటకెక్కడఁ గలదు? లేదు. కనుక బిల్లవాఁడయి యుండఁగనే భగవంతునిఁ బ్రేమించినఁ ద్వరలో దేవుఁడు దర్శనమిచ్చును. వయస్సునందుఁ బెద్దలయినవారికి భగవద్దర్శనము కలుగుట దుర్లభము.

(211) చిలుకకు మాటలఁ జిన్నప్పుడే నేర్పవలయును. పెద్దదైన తరువాత దానికి మాటలు రావు. కనుక మనుజులకుఁగూడ వయోవృద్ధులైన తర్వాత నీశ్వరునిపై మనస్సు నిల్పుట దుర్లభము. చిన్నతనమునం దిట్లుచేయుట కడుసులభము.

(212) వెదురుకఱ్ఱను దేలికగా వంచవచ్చును. అది పెద్దదయి వాసమయిన తరువాత నెంతప్రయత్నముఁజేసినను వంగక బలవంతముమీద వంగి విరిగిపోవును. అట్లే పసివాని మనస్సు ననాయాసముగ భగవంతునిపైఁ ద్రిప్పవచ్చును. కాని యజ్ఞానియైన ముసలివానికి నిది నేర్పఁబోయిన నసలుకే మోసమువచ్చును. ఏమాత్రము వీలుపడదు.

(213) రెండువంతుల నీళ్ళతోఁగలిపిన యొకవంతు పాలుగడ్డకట్టిన పాలుగామారుటకుఁ జాలాకాలము పట్టును. అట్లే విషయాసక్తుఁడైన మానవుని హృదయమునం దుండు దుష్టతలంపులఁ దొలఁగించి పరిశుద్ధముఁజేసి సారవంతముగఁ జేయుట కడుకష్టసాధ్యమైన కార్యము.

(214) అందఱు భగవంతునిఁ జూడఁగలరా? ఎవ్వరు నుపవాసముఁజేయలేరు. కనుకఁ గొందఱు పగలు తొమ్మిదిఘంటలకు భోజనముఁజేయుదురు. కొందఱు పండ్రెండు ఘంటలకుఁ గొందఱు సాయంత్రము రెండుఘంటలకు భుజింతురు. అందఱు నొక్కప

ర్యాయమైనను గాకపోయినను నీ జన్మయందయినను గాకపోయినను భగవంతుని ఎప్పు డోయొకప్పుడు చూడగలుగుదురు. చూచితీరుదురు.

(215) 'ఆనందబాష్పములు, కన్నీరు' ఈ రెండును నేత్రముల నుండియే కారును. కాని కన్నీరు కొలుకులనుండి కారును. ఆనందబాష్పములు నేత్రాగ్రములనుండి కారును.

(216) ప్రేతభూములందు శవములు శాంతముగఁ బడియుండ రాబందులు మొదలగు పక్షులు నక్కలు మొదలగు మృగములు పిలువని పేరంటముగఁ దశ్శవముల భక్షించుటకు వచ్చుచుండును.

(217) అగ్నిఁ జేసినపుడు చుట్టుప్రక్కలనుండు దోమలన్నియును వచ్చి దానిలోఁ బడి మృతినొందుచుండును. అగ్ని వెళ్లి దోమలఁ బిలుచుటలేదు. అట్లే పూర్ణులైనజ్ఞానుల బోధగూడనుండును. తత్వమును బోధించుటకై వీరు పరులయొద్దకుబోవరు. కాని నలుదిశల నుండి జ్ఞానబోధ నాశించి వందలకు వందలు జనులు వచ్చెదరు.

(218) మిఠాయి, పంచదారలున్న స్థలములకుఁ జీమలు వాటియంతట నవియే వచ్చుచుండును. కనుక నీవు పంచదారవగుటకుఁ బ్రయత్నింపుము. అప్పుడు చీమలు నీవు పిలువనక్కఱలేకనే నీయొద్దకు వచ్చును.

(219) మనుష్యులు మేలుకొనియున్న యింటిలో దొంగలు ప్రవేశింపఁజాలరు. ఆవిధముననే నీవు జాగ్రత్తగానుండినయెడల దుష్టతలంపు లేవియు నీ మనస్సునందుఁ జొచ్చి నీ మంచితనమునుఁ జెడగొట్టవు.

పక్షియెగిరిపోయిన పంజరమునకు, బ్రాణముపోయిన శరీరమునకు నెవ్వరు లక్ష్యముఁ జేయరు.

(221) చమురులేక దీపము వెలుఁగనట్లు భగవంతుని సహాయములేక యెవ్వరు సజ్జీవితమును జీవింపనేరరు.

వేటాడబడిన మర్కటమెట్లు వేటకానిదగ్గర బ్రాణములనిడుచునో యట్లు మనుజులు శృంగారముఁజూచిన బ్రాణముల విడిచెదరు.

(228) దుష్టవర్తనముగల్గిన స్త్రీ యొకపరిశుద్ధ హృదయునకుఁ దన దుష్టత్వమునే ర్పుటకుఁ బ్రయత్నించిననేమియగును? చక్కఁగఁబండిన మామిడిపండును వత్తినటెంక,

గుజ్జుతప్పించుకొనిపోయి తోలుమనచేతిలోఁ జిక్కును. అట్లే పవిత్రుని మనస్సు భగవత్సాన్నిధ్యమునకుఁబోయి దేహము మాత్రమీస్త్రీయొద్దనుండును.

(**224**) ధనమువలన రొట్టెయు వెన్నయువచ్చును- ఇది కలిగినంతమాత్రమున నెత్తురుఁ గండయు నేర్పడునా? ఏర్పడదు- కనుక నా ధనమును సంపాదించుకొనుటయే జీవితముయొక్క ముఖ్యపని యని తలంపకుము.

(**225**) వాయుదేవుఁడు గంధపుతరువు వాసనను శవముల దుర్వాసనను నొక్క పర్యాయమే తీసికొనిపోవును- కాని యాతఁడు వానికినంటుకొనఁడు- అట్లేజీవన్ముక్తుఁడు లోకములోఁ దిరుగుచున్నను విషయములందు మనస్సుఁ జొరనీయఁడు.

(**226**) సూదిరంధ్రమునందు దారము నెక్కించవలయుననిన దారపుకొనను సన్నముగఁజేసి పొడుచుకొనియుండు చిన్నపీచులను దీసివేయుము- అప్పుడనాయాసముగ దారము సూదిరంధ్రమునం దెక్కును- ఇట్లే నీవు భగవంతునియందు మనస్సు నిలుపవలయుననిన శాంతి, గర్వహీనత్వము, అణకువ గల్గియుండి కోరికలఁజంపివేయుము.

(**227**) ఒకమార్గమునం దొకపాముబొక్క కలదు- పాము కఱచునేమోయని భయఁపడి యెవ్వరు నాత్రోవను వెళ్ళరు. మహాత్ముఁడొకఁ డాదారిఁబోవుచుండ నాదుష్టసర్పము వానినిఁ గఱచుటకుఁ దరుముకొనివచ్చెను- కాని వానియొద్దకు వచ్చినపుడు దానికి దాని క్రూరత్వముపోయి సాధుత్వము పుట్టుబడెను- అప్పుడా మహాత్ముఁడు "నన్ను కఱచుటకుఁ దలచివచ్చితివా?"యని యడుగ సిగ్గుపడి సర్పమేమియుఁ బదులుఁజెప్పకఁబోయెను- అంత నికముందెప్పుడెవ్వరినిఁ గఱచుటకు బోవకుమని చెప్పి మహాత్ముఁడు వెళ్ళిపోయె- అప్పటినుండి పామీ మాటలజ్ఞప్తియం దుంచుకొని యెవ్వరికి హానిఁ జేయకయుండె. పామునకు విషముపోయినదని తలఁచి యందఱు దానిచెంతకుఁజని యిష్టమువచ్చినట్లు హానిఁజేయసాగిరి. కొందఱు తోకనుబట్టి జరజరలాగిరి. కొందఱుకొట్టిరి. ఇట్లు చేయఁబడిన పాము బాధల కంతములేకయుండె. ఇంతలోఁ దిరిగి యా మహాత్ముఁడు తన్మార్గమునఁబోవ దటస్థించి చిక్కియున్న యాపామునుజూచి, "ఇట్లు చిక్కిపోతివి. కారణమేమి?" యని యడుగ నా పాము, "మీమాటప్రకారము నేనొరుల కిప్పుడు హానిఁజేయుటలేదు. కాని వారు నాయందుఁ గరుణా విహీనులై వర్తించుచున్నార"ని బదులుఁజెప్పెను- ఈ పలుకులవిని మందస్మిత వదనారవిందుఁడై యామహాత్ముఁడు, "ఎవ్వరిఁ గఱవవద్దంటిని గాని భయఁపెట్టవద్దంటినా? కరవకఁబోయినను బుసపెట్టుచు నీచెంతకు నితరులు రాకుండునట్లు భయపెట్టుచుండవలయును. అట్లే నీవీలోకములోనుండునం

తనయందు నితరులు నీవు భయపడి గౌరవించునట్లు చేయుము- పరులకు హానిఁదలంచకఁ బరులవల్ల హానిఁ బొందకుము-

(228) పండ్లతోనిండియుండి వంగియున్న చెట్టువిధమున గొప్పవాఁడవు కావలయుననుకొనిన నీవు శాంతిఁగలిగి యణఁగియుండుము.

(229) త్రాసుయొక్క రెండుపళ్ళెములలో బరువైనది వాలిపోవును. తేలికయైనది పైకిలేచిపోవును. అట్లే సామర్థ్యమును సుగుణములనుగలవాఁడు సర్వకాలసర్వావస్థలందు నణఁగియుండును. కాని మూఢులయినవారు గర్విష్ఠులై విఱ్ఱవీగుచుందురు.

(230) మహాఋషులు భగవంతుని బంధుకోటిలోఁజేరినవారగుదురు. వారు దేవునిఁదమమిత్రునిగను సహవాసిగను నెత్తురుసంబంధముగలిగినచుట్టముగ నెంచుకొనెదరు. ఇఁక సామాన్యులు భగవంతునిచేత సృష్టింపఁబడి యాతనను మించి దూరముగనుందురు.

(231) ప్రపంచములోనుండి ముక్తికై పాటుపడువారు కోటలోనుండి? యుద్ధము చేయువారివంటివారు. ఇఁకసన్యాసులు బహిరంగముగఁ బోట్లాడవచ్చినవారివంటివారు. బహిరంగముగఁబోట్లాడుటకంటెఁ గోటలోపలనుండిపోరుట యెక్కువ భద్రకరముగదా

(232) 'ఓజగన్మాతా! నీయందు నాకపారమైన భక్తిప్రేమలుకలుగునట్లనుగ్రహింపుము' అని జగన్మాతనుగూర్చి ప్రార్థింపుము.

(233) విశేషముపాము లోకయింటిలోనుండును. అప్పుడాయింటివారు కడు జాగ్రత్తగనుందురుగదా. అట్లే కామలోభాదులను పాములు పట్టిబాధింపకుండ లోపలతి జాగ్రత్తగానుండవలయును

(234) నీళ్ళకుండకడుగునఁ జిన్నరంధ్రముండినను దానిలోనీరంతయుఁ గారిపోవును. అవ్విధమున నేమాత్రము విషయాసక్తియుండియుండినను సన్యాసిమైనగూడ మానవుఁడుచేయుకృషి వృథాయగును.

(235) భగవంతుఁడు 'పామునై నేనుకరతును వైద్యుఁడనై నేనే తద్విషమునకు మందువేయుదును. అట్లే నిందింపయధికారిని నేనే. శిక్షఁబొందు సేవకుఁడను నేనే నైయున్నాను' అని చెప్పెను.

(236) భగవంతుఁడు దొంగవానిని దొంగతనముఁజేయుటకుఁబంపును- ఆ భగవం

తుఁడే 'దొంగలువచ్చెదరేమో మేలుకొనియుండు'మని యింటివారికి నూహపుట్టునట్లు చేయును- ఆయన సకలపనులను జేయఁగలఁడు.

(237) దేవునికొఱకై తమగురువులనుగూడఁ దిరస్కరించినవారు కొందఱుకలరు 'భరతుఁడు, ప్రహ్లాదుఁడు, శుకదేవుఁడు, విభీషణుఁడు, పరశురాముఁడు, బలి, గోపికలు' వీరటువంటివారే.

(238) నాటకశాలయం దొకఁడనేకవేషములు వేయునట్లు భగవంతుఁ డీలోకమునం దనేకరూపములవహించెను- ఒకదుస్తు ననేకమందిధరించుటకు వీలున్నట్లు పలుమృగములు మనుజాలవలెఁగనఁబడినను బలురూపములధరించియున్నవి- కొన్నిటికిఁదోడేలురూపము, కొన్నిటికి నక్కరూపము, కొన్నిటికి నెలుగుగొడ్డురూపముఁగలదు-

(239) సన్యాసియగుటకు నర్హుడైనవాఁడెవఁడు? దుస్తులనుగూర్చి యాహారమునుగూర్చి యేమాత్రమాలోచనఁజేయక ప్రపంచమునువిడుచువారందఱు సన్యాసులగుటకు నర్హులు- చెట్టుకొనకునెక్కి యక్కడనుండి ప్రాణభయములేక దుముకువారివంటివారు సన్యాసులగుటకు నర్హులయినవారు-

(240) పాము విషజంతువై కఱచునప్పటికి బాముమంత్రగాఁడు దానిఁబట్టుకొని యేభయములేక మెడయందు బంగారుహారమువలెఁదాల్చును- అట్లే జ్ఞానులయినవారు కామలోభములనఁబడు విషము చేఁదగిలి బాధనొందరు-

(241) శాంతస్వభావమును సుగుణములనుగలిగి జీవయాత్రఁజేయుచుఁ బరులపొగడికలకు, నిందలకు లక్ష్యముఁ జేయకుము-

(242) వరిగంటిరాయిపైరాచి బంగారమేదియో రాగియేదియో కనుగొనవచ్చునుగదా- అట్లే సాధులను, కపటసాధులను 'నింద, హింస'లనఁబడువరిగంటిగ నుపయోగించి కనుఁగొనవచ్చును-

(243) లోకమునందుండినను లోకవ్యవహారాసక్తుఁడవు కాకుము- కప్పను బాము చెంతనాడనిమ్ము- కాని పాము దానిని మ్రింగకుండఁజూడుము-

(244) పరిశుద్ధాత్ముఁడు కొమ్మలుగల దీపస్తంభముయొక్క త్రిపార్శ్వములోఁ జూచిచూచి తుదకునవ్వును- ఏలయనిన త్రిపార్శ్వములో వర్ణములన్నియునగుపడిన నవి

యన్నియు నిజమైన రంగులుకావనియుఁ బ్రపంచకముగూడ నిట్టిదియేయనియు నాతఁడు తెలిసికొనును.

(245) ఒకరు 'ప్రకృతికి మార్పులే'దనిరి. మఱియొకరు 'బొగ్గులో నగ్నియున్నపుడు బొగ్గుయొక్క యసితవర్ణము నశించిపోవు'నని నుడివిరి. అప్పుడు భగవాన్ "మనస్సు వివేకాగ్నివలన దహింపఁబడినప్పుడు దాని నైజస్వభావము నశించును. అప్పటినుండి యది భ్రాంతికిఁగారణముకాదు."

(246) తెల్లుల్లిగడ్డ గసమునుంచినగిన్నె నెన్ని పర్యాయములుతోమినను వాసన పూర్ణముగఁబోదు. అట్లే యెంతకృషిసల్పినను నహంభావత్వము పూర్తిగానశింపదు.

(247) విషయాసక్తుఁడైనవాఁడు తేలికగా ధనమును గాంతనుద్యజించి భగవంతుని బ్రార్థింపలేడు. ఎన్ని కష్టము లెన్ని దుఃఖములుకలిగినప్పటికి జ్ఞానము దెచ్చుకొనఁడు.

(248) మనస్సునకు నిశ్చలతయుండనంతవఱకు సద్గురువున్నను, సజ్జనసాంగత్యమున్నను లాభముండనేరదు.

(249) 'అష్టకష్ట'మనబడునాటలో గింజలు మధ్యస్థానమునకుఁ జేరుటకుఁబూర్వము చదరములన్నిటిలోఁ దిరిగిరావలయును. గింజమధ్యస్థానమునుఁ జేరనంతవఱకుఁ దనయథాస్థానమునకువచ్చును. తిరిగితిరిగి తిరుగుచుండును. కాని రెండుగింజలుకలిసి యొక్కచదరమునుండి మఱియొకచదరమునకుఁగదలుచుండిన వానినింకొకగింజ వెంబడించి వెనుకకుఁ ద్రిప్పలేదు. అట్లే మానవులు గురువును నిష్టదైవమునునుంచుకొని భగవద్ధ్యానాదుల నభ్యసించిన నేవిధమయినకష్టములను దిరుగుబాట్లనుబొందరు. వారికిఁగల్గుయభివృద్ధికి నడ్డను మాటయుండదు.

(250) అహంభావత్వముఁబోగొట్టుకొనుటయెట్లు? సంతతాభ్యాసమువలనఁబోగొట్టుకొనవచ్చును. వడ్లను బియ్యముగాఁజేయవలెననుకొనుడి. ముందు వడ్లనుదంపి ముడిబియ్యమును జేయవలయును. తరువాత బియ్యము చక్కఁగఁబోటుపడుటకు నెగత్రోయుచు నప్పుడప్పుడు బియ్యము బాగుగామెదిగినదిలేనిది చూచుచుదంపవలయును. అట్లే మానవుఁడు తనకుఁగల విషయాసక్తి, కామము, లోభము మొదలగునవియన్నియు నశించినవా లేక యుండినవాయని యప్పుడప్పుడు పరీక్షఁజేసుకొనుచుండవలయును. తనకుఁగల యాత్మప్రేమ నిర్ధారణయగుటకు దూషించుకొనవలయును. 'ఈదేహమేమిటి? తోలుతోఁగప్పఁబడిన యెముకలపుట్ట యీదేహము. దీనిలోనేమికలదు? నెత్తురు, కండ, పై

త్యరసము మొదలగునవి కలవు- ఈపాడుదేహమునుజూచి నేనేలగర్వపడవలయును? ఎన్నటికి నీదేహమునుజూచిగాని తత్సంబంధములఁజూచిగాని మనముగర్వించఁదగదు' ఇట్టి యాలోచనవలన నహంభావత్వము చీల్చివేయఁబడును-

(251) ఏమతమునందుగాని, యేతెగయందుకాని స్వపక్షాభిమానముండఁగూడదని భగవానునియభిప్రాయము- ప్రతిమతస్థుఁడుఁ దనమతమునందు గట్టినమ్మికఁగలిగి కృషిఁజేయవలయును- దృఢనమ్మికయుండవలయునేకాని 'పరమతదూషణ, స్వపక్షమందలి దురభిమానము' ఇవి యుండఁగూడదని భగవాన్ యప్పుడప్పుడు చెప్పుచుండెడివాఁడు-

(252) రాస్మణిగారికట్టించిన కాళీదేవాలయమునకు నొకప్పు డొకసాధువు వచ్చెను- ఆదినమున నాయనకు నన్నమెవ్వరును బెట్టలేదు- కావుననాయన చాలాయాకలిఁగొనియున్నాఁడు. కాని యెవ్వరినేమియునడుగలేదు- ఇంతలోఁబారవేయఁబడిన యొక విస్తరంటునాకుచున్న యొకకుక్క దృగ్గోచరమయ్యెను- సాధువు దానియొద్దకు నేగి దానినిఁగౌఁగలించుకొని 'సహోదరా! నాకుఁగూడ నొకభాగము పెట్టక నచ్చగా నీవేతినఁదలఁచితివేమి' యనినుడువుచు దానితోఁగూడఁ దానుఁదినసాఁగెను- కావలసినదితిని యాసాధువు గుడిలోపలికివచ్చి కాళిని మహాసక్తితో స్తోత్రముఁజేయఁదొడఁగె- ఇది ముగిసిన తరువాత వెళ్ళిపోవుచుండెను- ఆగుడిలో నదివఱలోనున్న భగవాన్ యీసంగతియంతయుఁగనిపెట్టి తనమేనల్లుఁడయిన హ్రిదాయిముఖర్జీనిఁబిల్చి 'నీవీసాధువువెంటనరిగి యాతఁడుపల్కుమాటల నాతోవచ్చిచెప్పుము' అనిచెప్పెను- మేనమామయాజ్ఞనుశిరసావహించి యాయనవెంటవెళ్ళెను- కొంతకాలమునకు సాధువు వెనుకకుఁదిరిగి నీవేలనావెంట వచ్చుచున్నావనియడుగ నప్పుడు ముఖర్జీ 'నాకేదైన దయచేసిచెప్పవలసినది'యని విన్నపించిన సాధువు 'ఈమురికిగుంటలోనీరు గంగానదినిర్మలోదకము నీకంటికి నొకటిగానగుపడినపుడు, నీపిల్లనగ్రోవిశబ్దము తత్సమూహామునుండి వచ్చుచున్న శబ్ద మొకటిగా నీకువినబడినప్పుడు నీవు నిజమైనజ్ఞానివగుదువ'ని బదులుఁజెప్పెను- ముఖర్జీచెప్ప, నీమాటలువిని భగవాన్ 'అతఁడు మహాజ్ఞాని- నిత్యానందముననుభవించువాఁడు- పిల్లవానివలెనైన, పిచ్చివారివలెనైన, మురికివారివలెనైన మఱి యనేకరూపములతోనైన జ్ఞానులు తిరుగుచుందురు-

(253) విగ్రహముల భగవంతునిరూపములుగఁ దలఁచువారుభగవంతునిఁజేరుదురు- వానిని మట్టి, రాయి యనుకొనువారెట్లు వానినిఁబూజఁజేసిన నేమియుఁలాభముండదు-

(254) తార్కికుఁడొకఁడు భగవానునిఁజూచి 'జ్ఞానమన నేమి? తెలుసుకొనువాఁడెవఁడు? తెలియఁబడునదియేది?' యనియడిగెను- ఈప్రశ్నలకు భగవాన్ 'నేను చదువు

కొనినవాఁడనుగాను- మీరడుగుమాటలన్నియు నాకుఁదెలియవు- నేను నాయాత్మను జగన్మాతనుమాత్రమే యెఱుఁగుదును-

(255) భగవంతుఁడు, ఆయనమాటలు, ఆయనభక్తులు' వీరందఱొక్కటేగాని వేఱుకాదు-

(256) మనుజులు భూములను బంచిపెట్టనేర్తురుకాని యాకాశమునుబంచలేరు- ఇట్టియాకాశము సకలవస్తువులనుజుట్టుకొని సర్వముఁగల్పుకొనియున్నది- అట్లే యజ్ఞానియైనవాఁడు మతవాదములవిడిచి యొక్కటియై శాశ్వతమైనదై యభేద్యమయినమతమును గోరును-

(257) 'రాముఁడు, సీత, లక్ష్మణుఁడు' వీరడవికివెళ్ళినపుడు రాముఁడు ముందు, సీత మధ్య, లక్ష్మణుఁడు వెనుకనుండెను- లక్ష్మణునికెప్పుడు రామునిమొగముఁ జూడవలయునని కోరిక- ఇట్లుచేయుటకు సీత నడుమ నడ్డముగనున్నది- కనుక నీమెను లక్ష్మణుఁడు కొంచెము ప్రక్కకుఁదొలఁగియుండునట్లు ప్రార్థించెను- సీతతొలఁగియున్నది- లక్ష్మణుఁడు రామునిమొగంబుఁజూడఁగలిగెను- అట్లే ప్రపంచములోఁ 'బరబ్రహ్మము, మాయ, జీవుఁడు' యివియాక్రమముననేయున్నవి- పరబ్రహ్మము ముందు- మాయనడుమ జీవుఁడు వెనుకనుండును- మాయతొలఁగినఁగాని జీవుఁడు పరబ్రహ్మముఁ జూడఁజాలఁడు-

(258) ఒకమట్టికుండలోనీరుపోసి యెండలోఁబెట్టుము- నీరంతయునిగిరిపోవును. ఎండలోఁబెట్టక నీటిలోఁబెట్టుము నీరేమియుఁగదలక యెప్పటిరీతినుండును- భగవంతునియందు నీకుఁగల ప్రేమయు నట్టిదే- కొంతకాలమతిభక్తి ప్రేమలఁగలిగి భగవంతునిఁబ్రార్థనఁజేసి తరువాతఁ గొన్నిదినములూరకయుండుము- అప్పుడు నీభక్తిపాడగును- ప్రేమ నశించును- అట్లుగాక సర్వకాలములందు భక్తిప్రేమలనుగలిగి యీశ్వరునియందు మనస్సు నిల్పుము- అప్పుడవినశింపవు-

(259) యోగాభ్యాసముఁజేయుటకుఁ గూర్చున్నపుడు మనస్సునకు నిలుకడ యేలనుండదు? ఈఁగ మిఠాయిదుకాణములో మిఠాయిపైవ్రాలియుండును- ఇంతలో నామార్గమున నొకరు పేడతట్టనెత్తుకొనిపోవుచుందురు- దీనినిజూచి యీఁగ మిఠాయిని వదలి యాతట్టపైవ్రాలును- ఇఁక దుమ్మెదలెప్పుడు పువ్వులమీదవ్రాలునుగాని పాడు వస్తువులపైవ్రాలదు. ప్రపంచకవిషయాసక్తులీఁగలవంటివారు- ఉన్నతాత్మఁగలిగిన పరమహంస యెప్పుడు నిత్యానందములోమునిఁగియుండును-

పూలికగవిషయములలో మునిఁగినవాఁడెప్పుడు దుమ్ములోఁబుట్టి దుమ్ములోఁబెరిగి దు

మ్ములోఁజచ్చు పురుగులవంటివారు- ఇప్పుడుదుమ్ములోనుండి యింకఁగొంతకాలమునకుఁబంచదారపైవ్రాలు యీఁగలవంటివారుసామాన్యులు- నిత్యానందముననుభవించువారు పరబ్రహ్మజ్ఞానులు-

(260) ప్రపంచలోలునిమానసము పేడపురుగువంటిది- ఈపురుగెప్పుడుఁ బేడలోనుండి పేడలోఁబెరుగును పేడలోనేచచ్చుచుండును- ఎవ్వరయినదీనినిదీసి రోజాపువ్వుమీదఁబెట్టిన దీనివాసనసహింపలేకఁ జచ్చిపోవును- అట్లే విషయానురాగముఁగలవాఁడు కామలోభాదులవిడచి ప్రపంచవిషయములఁద్యజించియుండలేడు-

(261) పక్షియొకటి నావయొక్క తెరచాపకొయ్యపైవ్రాలును- ఇచ్చటఁ గొంతకాలముండి విసుకుతోఁచి యింకొకవస్తువుపైవ్రాలనిశ్చయించి లేచిపోవును- కాని యెంత తిరిగినను వ్రాలుటకేమియు నాధారముకానఁబడక తిరిగి యానావ తెరచాపకొయ్యపైకి వచ్చివ్రాలును- ఈశ్వరజ్ఞానముఁబడయఁగోరి యొకగురువుయొద్దఁజేరి కొన్నిదినములుండి యాయనచెప్పుతత్వములురుచింపక నక్కడనుండుటకష్టమనిలేచిపోయి యింకొకగురువును వెదకుటకు నారంభించును- కాని మరియెవ్వరుఁగానరాకఁ దిరిగి పూర్వగురువుచెంతకే రావలసివచ్చును- ఇప్పుడు శిష్యునకుఁగురువునందుఁగల గౌరవమధికమగును-

(262) లోకములోనుండి త్యాగియైనవానిమనస్సెట్లుండును? ఈయన నీటిలోఁబెరుగు రోజాచెట్టాకువంటివాఁడు- బురదగుంటలోనుండు బురదగుడిసెవంటివాఁడు- రోజాచెట్టాకునకు నీరంటుకొనదు- బురదగుడిసెకు బురదయంటుకొనదు-

(263) లోతయినబావియంచునగూర్చుండినవాఁడు విశేషముజాగ్రత్తగానుండును- అట్లే మనుజుఁడు లోకములోనున్నంతవఱకు 'మాయ'కు వశముఁగాకుండునట్లు జాగ్రత్తపడవలయును- ఒక్కపర్యాయము 'మాయ'యను బావిలోఁబడినగాయములుతగులక నొప్పికలుగక బయటికి రాలేరు-

(264) వైరాగ్యము నేర్చుకొనుటయెట్లు? ఒకగృహిణి తనభర్తతో 'నాకు నాతోడఁబుట్టినవానివిషయమై చాలాదుఃఖముగానున్నది. ఆతఁడు వారముదినములనుండి సన్యాసియగుటకుఁ బ్రయత్నించుచున్నాఁడు- క్రమక్రమముగాఁ గామలోభాదులఁ జంపివేయుచున్నాఁడు' అనిచెప్పెను- అప్పుడు భర్త 'నీకుఁజింతవద్దు- ఆతఁడు సన్యాసికాఁడు. ఆలోచనలఁజేయువాఁడు సన్యాసికానేరఁడు' అని బదులుచెప్ప విని 'మఱియింకనెట్లగు'నని యడిగెను. అంత భర్త 'సన్యాసియగువానిపద్ధతియిది'యనిచెప్పి తనవస్త్రముల

ఁజింపుకొని యొక పేలికను మొలకుఁజుట్టుకొని భార్యతో 'లోకములో స్త్రీలు నాకుతల్లు'లని నుడువుచు నింటినుండి లేచిపోయెను.

(265) వైరాగ్యములెన్ని విధములు? తీక్ష్ణవైరాగ్యమని, సామాన్యవైరాగ్యమని రెండువిధములు. ఒక్కరాత్రిలోఁ జెరువుఁద్రవ్వి నీరుఁబెట్టుటవంటిది తీక్ష్ణవైరాగ్యము. నెమ్మదిగానోర్పుగలిగి సంపాదించుకొనునది సామాన్యవైరాగ్యము. ఇదియెప్పుడు పూర్ణమగునది యెవ్వరికిఁదెలియదు.

(266) ప్రపంచలోలునిస్వభావమెట్టిది? ఈతఁడు కుండలోనుండు ముంగిసవంటి వాఁడు. ముంగిసను బెంచినవాఁడు గోడపైభాగమున నొకతట్టనుదగిల్చి యందులో నాజంతువును బెట్టును. దీని మెడకు వదులుగా నొకత్రాటినిఁగట్టి యాత్రాటిరెండవకొనకుఁ బెద్ద బరువుఁగట్టును. ఆముంగిసబయటికివచ్చి యాడుకొనుచు నెప్పుడయిన భయపెట్టబడినవుడు దట్టలోపలికిఁబోయి దాఁగుకొనబ్రయత్నించును. కాని త్రాటికిఁగట్టబడినబరువు దానినిఁబరుగెత్తనీయదు. అట్లే ప్రపంచలోలుఁడుగూడ నప్పుడప్పుడీకష్టములకు నీదుఃఖములకునోర్వలేక భగవంతునిఁబ్రార్థింపఁదలఁచును. కానియట్టివానిని దిరిగియీప్రపంచకముకష్టములలోనికి నాకర్షించును.

(267) పల్లెవాఁడు జేపలకై వలను వేయును. కొన్ని చేపలు దానిలోఁబడి కదలకయుండును. కొన్ని కదలి తప్పించుకొనఁజూచును. కాని వానిప్రయత్నములువృథాయగును. కొన్ని తప్పించుకొనఁగల్గును. లోకములో నుండువారుగూడ మూఁడుతరగతులు. (i) ఎన్నఁడును జ్ఞానమునుగోరనివారు. (ii) ముముక్షువులు. (iii) ముక్తులు.

(268) సూర్యోదయమునకుఁబూర్వముతీసినవెన్న తరువాతదీసినవెన్నకంటె రుచిగానుండును. శ్రీ పరమహంస పడుచువారలయిన తనశిష్యులఁజూచి 'మీరు సూర్యోదయమునకుఁబూర్వమునఁదీయఁబడిన వెన్నపూసవంటివారు. ఇఁక నాశిష్యులలో గృహస్థులయినవారు సూర్యోదయాత్పరమందుఁ దీయఁబడిన నవనీతమువంటివారు.

(269) ఈశ్వరుఁడెక్కడనున్నాఁడు? ఆయననెట్లుకనుఁగొనవచ్చును? లోతైన సముద్రమునందు మత్స్యములున్నవి. వానికొఱకు నీవందులోమునిఁగి పలుపర్యాయములువెదుకవలయును. లోకములోనున్న భగవంతునివిషయముగూడనింతయే.

(270) 'నెత్తురు, చీము' వీనితోఁగూడిన యీదేహమునందు భగవంతుఁ డెట్లుం

డును? పిచికారులో దండమెట్లు దానిని నంటుకొనక నుండునో యట్లే భగవంతుఁడు గూడ దేహమున కంటుకొనక నందులోనుండును.

(271) భగవన్నామమును దలఁచుకొనినప్పుడు లేక వినినప్పుడు తన దేహమునందలి రోమము లెప్పుడు పొడుచుకొనునో, యెప్పుడానంద బాష్పములు వానికండ్లవెంటఁ గారునో యప్పుడు వానికదియే చివర జన్మయని చెప్పవచ్చును-

(272) గాలిలో ననేకకోట్ల గాలిపటము లెగిరియాడుచున్నవి- కాని వానిలో నొకటి రెండుమాత్రము ధారములఁ ద్రెంపుకొని యెగిరిపోవుచున్నవి- అట్లే యనేకవందల సాధనములలో నొకటి రెండుమాత్రము మనకు విషయాసక్తినిఁ దొలఁగించి వైరాగ్యము నివ్వగలుగును-

(273) 'పరభక్తి' యననేమి? భక్తుఁడు భగవంతునిఁ దన యనుంగు చుట్టముగాఁ జూచుకొని చింతించుచుండుటయే 'పరభక్తి' యనఁబడు- శ్రీకృష్ణునకు గోపికలు చూపిన భక్తియటువంటిదియే- వారాయనను 'గోపీనాథా'యని పిలిచిరికాని జగన్నాథాయని పిలువలేదు-

(274) ధనకామములఁగోరు మనస్సు లేతపోకకాయవంటిది- ఇయ్యది లేతగానుండునంతవఱకు దానిడొల్లకు రసముతో నంటుకొనియుండును- పచ్చి వదలిపోయినప్పుడు డొల్లకంటుకొనక లోపలఁగొట్టుకొనుచుండును- అట్లే మనుష్యునకు 'భాగ్యము, సుఖము' అను రసమారిపోయిన తరువాత స్వేచ్ఛుఁడగును-

(275) 'సత్త్వరజస్తమములు' అనఁబడు పూజాభాగములకుఁగల భేదమేమి? గర్వము, నటనలేక సత్యాసక్తిఁగల్గి పూజించుట సాత్త్వికపూజ యనఁబడును- ఇల్లునలంకరించి, సంగీత నృత్యములుండున ట్లేర్పాటుఁజేసి, పంచిపెట్టుటకుఁ బండ్లు ఫలములఁదెప్పించి పూజచేయుట రజసిక పూజనాఁబడు- దేవాలయములో ననేకవందల మేకలను గొఱ్ఱెలను బలియిచ్చి, కల్లుసారాయి మాంసములఁ దెప్పించి, యాటలాడుటకు బోగమువారి గప్పించి సంగీతములఁ బాడుచు బూజసల్పుట తామసిక పూజయందురు-

(276) మనుజుని జ్ఞానిగానయిన నజ్ఞానిగానయినఁ జేయునది మనస్సు- ఒకఁడు మనస్సువల్లనే పరిశుద్ధతఁగల్గి భక్తుఁడగును- ఇంకొకఁడు దానివల్లనే దుష్టుఁడగును- మఱియొకఁడు పాపియగును- కనుక మంచిగుణములకుఁ గారణమైనదిగూడ యీ మనస్సే యయియున్నది- ఈశ్వరునిపై సర్వకాలములందు మనస్సును నిల్పినవానికి మఱియే సాధనగాని యితర దైవభక్తిగాని యవసరములేదు-

(277) జ్ఞానముఁ బొందిగాక కష్టములఁ బడలేక సన్న్యాసిత్వమైనవాని స్వభావమెట్టి ది? ఇంటియొద్దఁ దండ్రితోఁగాని తల్లితోఁగాని భార్యతోఁగాని మఱియెవ్వరితోనైనఁ బోట్లాడి సన్న్యాసము పుచ్చుకొనువాడుఁ పేరునకుమాత్రము విరాగియనఁబడును. ఆవై రాగ్యము మనస్సునఁబుట్టినదికాదు- తిరిగి మంచిభాగ్యము కలిగినట్లయిన నాసన్న్యాసము మాయమైపోవును-

(278) అకస్మాత్తుగ నేపనియైనఁ గానేరదా? ముక్తినిఁగాని మఱిదేనినైనను సా ధించవలయుననిన సామాన్యుఁడైనవాఁడు క్రమముగా ననేకప్రయత్నములఁ జేయవలయు ను- ద్వారకనాథమిత్రుఁ డొక్కదినములోఁ బ్రధానన్యాయస్థానమునకుఁ దీసికొనఁబడ లేదు- ఇట్లు తీసికొనఁబడుటకు బూర్వమనేక సంవత్సరములు కష్టించి పనిఁజేసెను. వి శేషము కష్టపడుటకు నిష్టములేనివారు న్యాయవాదులుగనే యెప్పుడునుండవలయును- అయినప్పటికి భగవదనుగ్రహమువలన కొందఱు హఠాత్తుగా జ్ఞానులగుదురు- మహాకవియై న కాళిదాసిటువంటివాఁడే- ఈయన మొట్టమొదట మోటవాఁడుగానుండి తరువాతస రస్వతీదేవి యనుగ్రహమువలన హిందూదేశమంతటను మహాప్రసిద్ధివహించిన సంస్కృతక వియై విలసిల్లినాఁడు.

(289) భక్తియొక్క యుగ్రరూపమేమి? సతతము 'కాళీ, జైకాళీ' యనుటయు 'హరీ, హరీ' యని కేకలవేయుటయు భక్తియొక్క యుగ్రరూపము- ఈ కలియుగము లోనిదియే ప్రశస్తము. శాంతివహించిచేయఁబడు భగవచ్చింతనకంటె నిదిత్వరలో ముక్తి నొసగును- ధూర్తతనమువహించియైనను స్వర్గమును బొందవలయును-

(280) మనుజుని తలఁపులు, నుద్దేశములఁబట్టి వానికిఫలము కలుగుచుండును- భ గవంతుఁడు కల్పవృక్షమువంటివాఁడు- ఒక బీదవానికొడుకు కష్టించి చదువుకొని ప్ర ధాన న్యాయస్థానాధిపతియై "నేనుహాయిగా నిప్పుడుంటిని- పూర్ణగానభివృద్ధిఁబొం దితిని- నేను కోరఁదగినది మఱియేమియులేదు" అని తలఁచును- దీనికి భగవంతుఁడు, 'నీవెప్పుడు దీనిలోనే యుందువు'మని చెప్పును. కొంతకాలమైన తరువాత నాతఁడు పిం ఛనుఁ బుచ్చుకొని "అయ్యో! నేనేమిచేసితిని"యని యనుకొనెను- తిరిగియీశ్వరుఁడు "అయ్యో! నీవేమిచేసినావ"ని బదులుచెప్పును-

ఒకనికిఁ జేపలఁబట్టుటయిష్టము, కనుక వాఁ డదివఱలోఁ జేపలఁబట్టువారి యొద్దకు వెళ్ళి, "ఎక్కడ మంచిమత్స్యములు దొరకును? వానినిఁ బట్టుటకు మంచిగాల మేది?" యనియడిగి వారిజవాబునాలించి తగుసాధనములఁగైకొని యాగుంటకువెళ్ళి గా

లము వేసి వేచియుండి పెద్దపెద్దచేపలఁ బట్టును. అట్లే మహాపురుషులు చెప్పు మాటలయం దు దృఢనమ్మికఁగల్గి భక్తియను యెఱను వేసి మనస్సను దండముతో భగవంతునిఁబొం దవలయును- తత్సమయమున నసమానమైన యోర్పుఁగల్గి వేచియుండువానికే భగవంతుఁ డు కనఁబడును.

(282) చెరువులో గాలము వేసినప్పుడా యెఱను దినుటకు నన్నిప్రక్కలనుండి మత్స్యములువచ్చుచుండును- అట్లే పరిశుద్ధుఁడైన భక్తునియొక్క భక్తిప్రేమల మెచ్చు కొని భగవంతుఁడు దర్శనమిచ్చుచుండును-

(283) 'నాకజ్ఞానము కలదని యెవరు తెలుసుకొనెదరో వారు జ్ఞానము బొంది యజ్ఞానమును విడిచివేయుదురు. అట్లే తననుమాయ యావరించుకొనియున్నదని యెఱిఁ గినవాఁడు మాయావిమోహితుఁడగును-

(284) తామరనుఁ గోసినకొలఁది యింకనుగోయుటకుబుద్ధిపుట్టి గోయునపుడుసంతో షముగ నుండును. అట్లే భగవద్భక్తులకు భగవంతుని కీర్తనలఁబాడుటయందు విసుగు తోఁచదు.

(285) తామరను గోయుచున్నపుడు హాయిగానున్నను తరువాత మంటపుట్టుచుం డును- అట్లే యీలోకమందలి సుఖములు మొట్టమొదట బాగుగానుండినను దరువాత వాని ఫలములుఁ దలంచుటకు సహించుటకు జాలాకష్టముగ నుండును.

(286) దయ్యముపట్టినవానికి నువ్వుల మంత్రించియిచ్చినఁ బోవును. దయ్యము పట్టిన నువ్వులెట్లు దయ్యమును వదలింపఁగలవు? ఆవిధముననే నీవునీమనస్సునందు దుష్ట తలంపులఁ గల్గియుండి భగవంతునిఁ బ్రార్థించిన నెట్లు జయమునొందుదువు?

(287) నీటిలోఁ బడవ యుండవచ్చును కాని పడవలో నీరుండఁకూడదు. అట్లే భగవద్భక్తుఁడు ప్రపంచములోనున్నను భక్తునిలోఁ బ్రపంచముండఁగూడదు.

(288) ప్రార్థనలవలన లాభమున్నదా? మనస్సునందు వాక్కునందు నొక్క వి షయమునే తలఁచి ప్రార్థించిన లాభముండును. మనస్సులో సర్వమూ నాదియని తలఁచు చు మాటలయందు మాత్రము, "ఓభగవంతుఁడా! సర్వమునీదియే" యని ప్రార్థించిన లాభ మేమాత్రము నుండనేరదు-

(289) ఒకపెద్దగోడ యొకప్రదేశముచుట్టుఁ బెట్టఁబడియున్నది, దీనిలో నేమి యున్నది- యెవ్వరు నెఱుఁగరు- ఒకపర్యాయము నలుగురు మనుజు లందులో నేమి యున్నది యొక నిచ్చెన సహాయమువలనఁ జూచి కనుఁగొనెదమనుకొనిరి. మొదటివాఁడు పైకెక్కి హాహాయని దానిలోపలికి దుమికెను. రెండవవాఁడు మూఁడవవాఁడుఁ గూడ నట్లే దుమికిరి. కాని నాల్గవవాఁడు గోడపైనెక్కి దానిలోపల ఫలవంతమయిన యొక శృంగారవనమును వీక్షించి తక్కినవారివలె లోపలికి దుముకనిశ్చయించియు దుముకక దిగివచ్చి తన సహోదరులతో నాతోటవృత్తాంతమంతయుఁ జెప్పెను. చుట్టును గోడఁగల్గిన యాతోటవంటిది పరబ్రహ్మము- ఆపదార్థమును జూచినవాఁడు తన దేహముఁగూడ మఱచిపోయి యాయనలో లీనమగును. ఋషులు సన్యాసులునటువంటి వారే- ఇకనీశ్వరునిఁజూచి తమసౌఖ్య మితరులకుఁగూడఁ గలుఁగునట్లు చేయువారు మానవకోటిని రక్షించువారు. తత్క్షణము నిర్వాణస్థితిని వీరుకోరక దమ సహోదరుల యజ్ఞానమును బాపుటకు దిరిగి జన్మమెత్తుచుందురు.

(290) “పరిశుద్ధమైన జ్ఞానము, పరిశుద్ధమైనప్రేమ” ఈరెండు నొక్కటియే.

(291) పిల్లవాఁడు తల్లిని బొమ్మలిమ్మని యేదయినఁ దినుటకుఁబెట్టుమని యేడ్పించును. అట్లే తనదగ్గిఱ చుట్టముగ భగవంతునిఁ జూచుకొని యజ్ఞానుఁడయిన పిల్లవానివలె నాయనను జూచుటకుఁ దొందరఁబడువానికిఁ దుదకు భగవద్దర్శనముతప్పకఁగలుగును అట్టిభక్తునకు దేవుఁడు దర్శనమిచ్చుటకు నాలస్యముఁ జేయఁడు.

(292) ఓమనసా! సర్వశక్తుఁడయిన భగవంతుని నాసక్తిఁగల్గి పిలువుము. ఆయన యెంత త్వరితముతో నీయొద్దకు బఱుగెత్తుకొనివచ్చునో చూచెదవు. మనహూసక్తితోనే పిలిచినట్లయిన నీశ్వరుఁడు దర్శనమియ్యక నుండలేఁడు.

(293) ఈనాందారుఁడు భాగ్యవంతుఁడైనను దన బీదకాపు భక్తితోఁదెచ్చియిచ్చు చిన్న బహుమానమును సంతోషముతో గ్రహించునుగదా. అట్లే తనభక్తుఁడిచ్చు నైవేద్యముల,దీనమైనవియైనఁ, దృప్తిగల్గి సంతోషముతో నీశ్వరుఁడు గ్రహించును.

(294) శ్రీరామచంద్రుఁ డీలోకమునం దవతరించినప్పుడాయన యవతారపురుషుఁడని యేడుగురుమాత్రము తెలుసుకొనఁగల్గిరి. అట్లే భగవంతుఁ డవతరించి నప్పుడు కొద్దిమందిమాత్రము నిజమును దెలిసుకొనఁ గల్గుదురు.

(295) గంటయొక్క ధ్వని చక్కఁగా వినఁబడునంతవఱకు నదియాకార మిచ్చుచుండును. వినఁబడనప్పుడు రూపమునివ్వలేదు. ఈవిధముననే భగవంతుఁడు రూపారూపములఁగల్గియున్నాఁడు.

(296) "లక్కయేనుగ, లక్కపండు" ఇవియెట్లు నిజమైన యేనుగను బండునుఁ జ్ఞాపకమునకు దెచ్చుచున్నవో యట్లే విగ్రహములుగూడ నిరాకారుఁడును శాశ్వతుఁడు నయిన యీశ్వరుని జ్ఞాపకము చేయుచున్నవి.

(297) విగ్రహములను హేతము చేయువాఁడగు కేశబ్ చంద్రసేనునిఁ జూచి శ్రీరామకృష్ణ పరమహంస, "నీవు విగ్రహములను జూచి వట్టిరాళ్ళని నిరుపయోగమైనవని యేలఁదలఁచెదవు? ఈవిగ్రహములలో మాత్రము శాశ్వతుఁడు సర్వజ్ఞుఁడునయిన భగవంతుని రూపము నేల నూహింపలేవు? ఇవిగూడ భగవద్రూపము లేయని యెఱుంగుము" అని చెప్పెను.

(298) పంచదారతోఁ బక్షులను మృగములను జేయవచ్చును. అట్లే వివిధకాలములలో వివిధ స్థలములలో వివిధనామములతో వివిధరూపములుగ నీశ్వరుఁడు పూజింపబడును.

(299) వివిధమతములు భగవదాలయమునకుఁబోవు వివిధమార్గములు. కలకత్తా యొద్ద కాళీఘట్టములోఁ గాళీదేవిగుడికి బోవుమార్గము లనేకములు. ఆవిధముననేయీశ్వరుని భవనమునకుఁ జేరుట కనేకత్రోవలు కలవు. ప్రతిమతము నట్టిత్రోవలలో నొకటిగాని మఱివేఱుకాదు.

(300) బంగారముతోఁ బలువిధములైన యాకారములను బలునామములను గల్గిన యాభరణములఁ జేయించవచ్చును. అట్లే భగవంతుఁడుగూడ ననేకపేరులతో ననేక రూపములుఁగాఁ బూజింపఁబడుచుండును. కొందఱాయనను దండ్రీయని మఱికొందఱు తల్లీయని యింకొందఱు మిత్రమాయని ప్రియుఁడాయని పిలుచుచుందురు. ఎన్ని విధములుగాఁ బిలువఁబడినను భగవంతుఁ డొక్కఁడే.

(301) ఒక బీదబ్రాహ్మణునకు బట్టలవర్తకుఁ డొకఁడు శిష్యుఁడుగా నుండెను. వర్తకుఁడు సహజముగ లోభియైయుండును. ఆబ్రాహ్మణునకొకనాఁడు తనపుస్తకము నంటించుకొనుటకొక చిన్న గుడ్డపేలిక కావలసివచ్చి శిష్యుని యొద్దకుఁబోయి యొకగుడ్డపీలిక నివ్వుమని యడిగెను. అప్పుడావర్తకుఁడు 'అయ్యో! ఇప్పుడడిగినారే. కొంచెముముంద

ర నడిగినట్లయిన నిచ్చువాఁడను. ఇప్పుడు నాయొద్ద నేమియు లేవు. అయినను జ్ఞాపకముఁ బెట్టుకొనెదను. అప్పుడప్పుడు జ్ఞాపకముఁ జేయుచునుండవలసినది' యని బదులుచెప్పెను. ఇప్పుడు బ్రాహ్మణుని యాశ నిరాశయై వెళ్ళినమార్గముననే తిరిగివచ్చుచుండెను. ఈ యనకుఁ దనభర్తకుఁ జరిగినసంభాషణఁ జాటుగానుండివిని తక్షణము తిరిగిపోవుచున్న యా విప్రునిఁ బిలిపించి 'అయ్యా! ఏమిటి మీరు వారినడుగుచుంటిరి' యనియడిగెను. జరిగిన వృత్తాంతమంతయు నీయన చెప్పగావిని యామె 'ఈదినమునకు మీగృహమునకు దయచేసి వెళ్లుడి, రేపు ప్రాతఃకాలమున మీకుగుడ్డవచ్చును' అని చెప్పి యాయన నానాటికి బంపివేసెను. రాత్రి భర్తయింటికిరాగా 'కొట్టునప్పుడేమూసినారా?' యని యామెయడిగెను. అట్లడుగుటకుఁ గారణమేమని భర్తయడుగ నామె 'తక్షణము నీవు వెళ్ళి ప్రశస్తమయిన రెండుగుడ్డలను దెమ్మ'ని యాయనతోఁ జెప్పెను. ప్రొద్దునఁ దీసికొనివచ్చెదనన్న వినక నిప్పుడే నాకవి కావలయునని భార్య బలవంతపెట్ట నాయన చేయునదేమియు లేక, తనగురువును దిరస్కరించినట్లు గృహగురువయిన భార్యమాటల కెదురుఁ జెప్పజాలకఁ దక్షణము వెళ్ళి ప్రొద్దుపోయినను గొట్టుతాళముఁ దీసి గుడ్డలఁ దీసికొనివచ్చి యామెకిచ్చెను. మంచిహృదయము గలయామె వానిమరునాఁడుదయమున నాబ్రాహ్మణునకుఁ బంపుచు, 'ఇఁకముందు మీకేమైనఁ గావలసియున్నయెడల నన్నడిగిన నేనిచ్చెద'నని వార్తబంపించెను. కనుక నట్లే భగవంతునిఁ దండ్రిగాఁదలఁచువారికంటెఁ దల్లిగాఁదలఁచువారు త్వరగాఁ శ్రేయస్సుఁ బొందుదురు వీరిప్రార్థనలు వారిప్రార్థనలకంటెఁ ద్వరగా దేవునిచే నాలకింపఁబడును.

(802) ఒకబ్రాహ్మణుఁ డొకతోటను బెంచుచుండెను. గాత్రింబవళ్లు కాపాడఁబడుచున్నను దానిలోపలికి నొకనాఁ డొకయావువచ్చి యొకమామిడిపిలకఁ ద్రొక్కివేసె. అప్పుడా బ్రాహ్మణుఁ డమితకోపాయత్తచిత్తుఁడై దానిని గొట్టిచంపివేసెను. 'బ్రాహ్మణుఁడు, గోవును జంపె' ననువార్త లోకమంతయు వ్యాపించెను. ఈవార్తవిని యారామాధికారి పరమవేదాంతివలె "నేను గోవును జంపలేదు. నాచెయ్యి చంపినది. ఇప్పుడు హస్తాధిపతి యింద్రుఁడై యున్నాఁడు. కనుక గోవు నెవ్వరుచంపినను నింద్రుఁడు చంపినవాఁడగు" నని పల్కెను. ఈమాటలను హరివాయుఁడు విని వృద్ధబ్రాహ్మణరూపముఁ దాల్చి యా వనాధికారియొద్దకు వెళ్ళి 'అయ్యా! ఈతోట యెవరిది' యనియడిగెను. 'నాది' యని విప్రుఁడు చెప్పగావిని యింద్రుఁడు "ఇయ్యది చాలాసుందరముగనున్నది. తోటమాలిగూడ చాలాతెలివిఁగలవాఁడు. చూడుడు! ఏంతచిత్రముగ నెంతచక్కగ నీచెట్లను నాటినాఁడో కనుగొనుఁడ" నిపలికెను. ఈమాటలకుఁ దిరిగి బ్రాహ్మణుఁడు "అదిగూడ నేనుచేసినదే. ఇట్లు చేయవలసినదియని చెప్పి వానిచేతఁ జేయించితిని" అని చెప్ప స్వర్గాధిపతి 'ఈమార్గము నెవ్వరుపోయించినారు? విశేషమాలోచనఁ జేసిపోసియుండవలె' నని తిరిగి విప్రునియడిగెను

ఈయన 'ఇదియంతయు నేనుచేసినదియే'యని ప్రత్యుత్తరమిచ్చెను. అంతట నింద్రుఁడు బ్రాహ్మణునిచేతులఁబట్టుకొని, 'అయ్యా! ఇవియన్నియు నేనుచేసినవే. ఆకీర్తి యంతయు నాకురావలసినదియే'యనిచెప్పుము నీవుచంపినగోవుపాపమునుమాత్రము దీనుఁడైన యింద్రునిమీదఁద్రోయుట న్యాయమగునా'యనిచెప్పి వెళ్ళిపోయెను.

ఒకరాజుగృహములో నర్ధరాత్రివేళ నొకదొంగప్రవేశించెను. అప్పుడు రాజు తనభర్యతో 'మనపిల్లను నానదియొడ్డుననివసించియుండు సాధువులలో నొకరికి నివ్వఁదలఁచితి'నని చెప్పుచుండెను. ఈమాటల నాదొంగవాఁడువిని 'నాయదృష్టము బాగుగానున్నది. రేపాసాధువులలో వెళ్ళికూర్చుందును. రాజప్పుడువచ్చి తనపిల్లను నాకిచ్చిన నివ్వవచ్చు'నని తలఁచి యచ్చటనుండి వెళ్ళిపోయి మరునాఁడాసాధులలో వెళ్ళి కూర్చుండెను. రాజుదగ్గిరనుండువారా నదియొడ్డుకువెళ్ళి యక్కడనున్నసాధులందఱిని రాజుకుమార్తెను వివాహమాడవలసినది యనియడిగిరికాని యొక్కరునొప్పుకొనకఁబోయిరి. తుదకా రాజుదగ్గిరవారీకపటసాధువుదగ్గిరకువచ్చి యాప్రశ్ననడిగిరి. ఈప్రశ్నవిని యాతఁడేమియుఁజెప్పక నూరకుండెను. అంతట నీసంగతిని వారువెళ్ళి రాజునకుఁజెప్పగా నీయన తక్షణమాకపటసాధువుయొద్దకుఁజనుదెంచి "అయ్యా! మీరు నాకుమార్తెనుగ్రహించి నన్ను పవిత్రునిఁజేయు"మని ప్రార్థించెను. కపటసాధువయిన యాదొంగవానిమనస్సు తక్షణమునమారిపోయినది. 'నేను సాధునిదుస్తులమాత్రముధరించితిని- ఈరాజువచ్చి యీవిధమునఁ బ్రతిమాలుకొనుచున్నాఁడు- సాధువుగానటించినమాత్రముననే యిట్టిగొప్పవింతలుజరిగినవి- నిజముగా సాధునయినట్లయిన నెట్లుండునోగదా' యనియాదొంగతలఁచి తక్షణము వివాహమునుమానివేసి నిజమయినసాధువగుటకుఁ బ్రయత్నించెను. తరువాత నెప్పుడుఁ బెండ్లిఁజేసుకొనలేదు. కొద్దికాలములో నొకపెద్దఋషియయ్యెను. మంచివిషయములనటించినను గొన్నిసమయములయందు జాలా మంచిఫలములుకలుగుచుండును.

(804) ఒకానొకప్పుడు మహాభక్తుఁడయిన యర్జునుఁడు గర్వితుఁడై యీశ్వరుఁడును నామిత్రుఁడును నైన శ్రీకృష్ణునియందు నాకుఁగలప్రేమ మఱియెవ్వరికిలేదని తలఁచెను. ఈవిషయము నెఱింగి శ్రీకృష్ణుఁ డొకనాఁడర్జునుని సాయంత్రముపూట షికారునకుఁ దీసికొనిపోయెను. వారు విశేషదూరము వెళ్ళకమునుపే వారికి నొకబ్రాహ్మణుఁడు దృగ్గోచరమయ్యెను. ఈయన యెండుగడ్డిఁదినుచున్నాఁడు. ఈయనకు నొకప్రక్కవాడిమొనగల యొకకత్తి మెఱయుచున్నది. ఈతఁడువిష్ణుభక్తుడనియు, నేభూతమునకు హింసఁజేయఁజాలక పచ్చిగడ్డిలోఁగూడఁ బ్రాణమున్నదనియెఱింగి యీయన యెండుగడ్డినిఁ దినుచున్నాఁడనియు నర్జునుఁడుగ్రహించెను. అయినను బ్రాహ్మణుఁడై క్షత్రియునివలెఁ గత్తినిధరియించుటఁజూచి యాశ్చర్యపడి శ్రీకృష్ణునిఁజూచి 'మిత్రమా! ఈయన వైష్ణవుఁ

డైయుండి కత్తి నేలఁ దాల్చవలెను? భూతహింసఁ జేయఁజాలక నెందుగడ్డినిఁ దినుచున్న యీ బ్రాహ్మణునకు మరణచిహ్నమయిన యీ వాడి కత్తితోఁ బనియేమి? ఈ సంకోచమును దీర్పవే' యని యడిగెను అంతట శ్రీకృష్ణుఁడు 'నీవే వెళ్ళి యాయన నడుగవలసినది' యని బదులు చెప్ప నర్జునుఁ డావిప్రుని డాయఁజని 'ఓ మహాత్మా! అహింసనే వ్రతముగాఁ దాల్చి యెండు గడ్డినిఁ దినుచున్న నీకు బాణమది యేల?' యని యడిగెను. ఈ ప్రశ్నను విని తద్బ్రాహ్మణుఁడు 'మొదట నారదుఁడు దుష్టుఁడ' నెను. ఇట్లాడినందులకుఁ గారణమడుగఁబడి యాయన తిరిగి 'ఆతని దుష్టతనముఁ జూడుఁడు! ఏ మేఘియో కీర్తనలను సంగీతములను సతతముఁ బాడుచు నా ప్రభువైన యీశ్వరుని శాంతిని భంగపఱచుచున్నాఁడు. రాత్రింబగళ్లు యుక్తాయుక్త సమయమెఱుఁగక నా ప్రభువును విసికించుచున్నాఁడ' ని చెప్పెను. అంత నర్జునుఁడు 'రెండవ దుష్టుఁ డెవర' ని యడుగఁగా బ్రాహ్మణుఁడు 'ద్రౌపది' యని బదులు చెప్పెను. 'ఆమె జేసిన తప్పేమి' యని యర్జునుఁ డడుగఁ దద్బ్రాహ్మణాగ్రేసరుండు 'చూడుఁడి! ఆమెకేమియు నాలోచన లేదు. నా ప్రభువయిన శ్రీకృష్ణుఁడు భోజనముఁ జేయఁబోవుచుండ నానాఁడు తొందరపడి 'నీవు వచ్చి నన్ను కాపాడవలసినద' ని పిలిచినది. అప్పుడాయన యన్నముఁ జాలించుకొని కామ్యవనమునకు వెళ్ళి దూర్వాసుని శాపమునుండి పాండవులను ముక్తులఁ జేసి రక్షింపవలసివచ్చెను. ఆమె తాఁదినగా మిగిలిన యపరిశుద్ధాన్నమును గూడ నాయన తినునట్లు చేసెను' అని ప్రత్యుత్తరమిచ్చెను. ప్రహ్లాదుఁడు మూఁడవ దుష్టుఁడని చెప్పగా నర్జునుని చే నాతీరునఁ బల్కినందులకుఁ గారణంబడుగఁబడి యావిప్రుఁడు 'అతఁడు నా ప్రభువు నానాఁడు మరగఁ బెట్టిన నూనెలోనుండి కాపాడవలసినదనియు, వేదండముల కాళ్ళలోనుండి బాధలగులకుండ రక్షింపవలసినదనియు, నినుపస్తంభములోనుండి పగులగొట్టుకొని రావలసినదనియుఁ బల్కినాఁడ' ని వాక్రుచ్చెను. నాల్గవ దుష్టుఁ డెవఁడని యడుగఁబడి యాభూదేవుం డర్జునుండని పలికెను. 'అది యేమి యట్లంటిరని' ప్రశ్నించ నాయన, 'నా ప్రభువైన శ్రీకృష్ణుని నాకురుక్షేత్రయుద్ధమందుఁ దనరథసారథినిగా నర్జునుఁ డుంచుకొని యున్నాఁడ' ని వచించెను. అప్పుడర్జునుఁడు తద్బ్రాహ్మణుని పరమభక్తియుఁ బ్రేమనుజూచి మహాశ్చర్యమునొంది నిర్గర్వితుఁడాయెను.

(805) ఈ సంసారబాధలు నీవి కావనియు, భగవంతునివే యనియుఁ దలఁచుము. నీ వాయన సేవకుఁడవు. కనుక నాయన యాజ్ఞల ప్రకారము నడచుకొనుము. దృఢనమ్మకముఁ గలిగి యిట్లు తలఁచినవానికి 'నాది' యనుమాట యుండదు.

(806) శ్రీరామకృష్ణభగవాన్ 'నా యాజ్ఞల ప్రకారము నీవు పూర్తిగా నడచుకొనఁ గలుగుదువా? ఇంతయేల, నేను చెప్పు దానిలోఁ బదునాఱవవంతుఁ జేసిన నీకు ముక్తి వచ్చును. సంశయము లేదు— నా మాటలను వినుము' ని యిట్లు చెప్పుచున్నాఁడు—

(807) ఇనుమును గొలిమిలోఁ బెట్టి చక్కఁగాఁ గాచినఁగాని యుక్కుఁగా నేరదు. ఉక్కుఁగానిదే కత్తిజేయుటకు వీలులేదు. ఇట్లు చేయఁబడిన యుక్కుకత్తి యెట్లు త్రిప్పిన నట్లు తిరుగును. మనస్సుఁ బరిశుద్ధముఁ జేసుకొనవలయునని మనము దానిని 'నాపదలు, దుఃఖములు' అను కొలిమిలోఁ గాల్చవలయును. తరువాత 'హింస'యను సుత్తిదీసికొని దెబ్బల వేయవలయును.

(808) ఒకమంగలవాఁ డొక చెట్టుక్రిందుగా బోవుచుండఁ నప్పు డాతనికి 'నీ యేడు బిందెల బంగారము గ్రహింతువా?' యని యొక పెద్దశబ్దము వినఁబడెను. ఈమాట్లాడినదియెవరో యని యతఁడు చుట్టుఁ బరికించి చూచెను గాని యెవ్వరును గనుపడలేదు. బంగారము వచ్చునని యాసపడి గ్రహింతునని బిగ్గఱగా నఱచి పల్కెను. 'నీవు నీగృహమునకు నేగుము. అవి మీ యింటిలో నుండు' నని తిరిగి యొక శబ్దము వినఁబడ నీమాటల సత్యమునుఁ గనుఁగొనుటకు దక్షిణమాతఁడు గృహమునకరుదెంచెను. ఏడుబిందెలున్నవి. తెరచి చూడ నాటింటిలోఁ బూర్తిగా, నొక దానిలో సగము వఱకు బంగారముకలదు. అంతట నామంగలి 'ఈ యేడవ బిందెగూడ నిండియున్నగాని నాసౌఖ్యము పూర్తిగాద'ని తలంచి తనయింటిలోఁగల నగలనమ్మి యా ధనమునందుంచి వేసెను. కాని యా యేడవబిందె యెప్పటివలె నున్నది. కనుకఁ దానుఁ దనసంసారముఁ దినుటగూడ మాని తమయాదాయమునంతయు నందులో వేసిరి. ఇప్పుడును నది పూర్వము రీతి నేయున్నది. అందువలన నామంగలి యొకనాఁడు రాజుచెంతకుఁబోయి 'నాకు మీరిచ్చుజీతము చాలుటలేదు. కనుక నాజీతమును హెచ్చింపుఁడ'ని దీనముగా వేడెను. రాజతనికిఁ బ్రియుఁడగుటవలన నీతనికి జీతమునిబ్బడి చేసెను. తన జీతము నంతయుఁ దాచి మంగలి యా బిందెలో వేయుచుండెను. కాని యదినిండు సాధనయేదియు గానఁబడదయ్యె. అక్కడనుండి యాతఁడు ముష్టియెత్తి యాధనమునుగూడ నందులో వేయసాగెను. అనేక నెలలు గడచినవి కాని యామంగలి దుఃఖము హెచ్చియున్నది. అప్పుడు రాజాతనినిఁ జూచి "ఇప్పుడిచ్చుదానిలో సగమిచ్చునప్పుడే చాలా సంతోషముగను హాయిగ నుంటివి. ఇప్పుడీయవస్థయేమి? ఇబ్బడి జీతమునుదీసికొనుచు నిట్లు దీనుఁడవై దుఃఖించుచుంటివి. నీసంగతియేమి? నీకేడు బిందెల బంగారము వచ్చినదా?" యని యడిగెను. ఈ మాటలకు మంగలి యాశ్చర్యపడి, 'మీకిదియెవ్వరు చెప్పిరి?' యని యడిగెను. అంతట రాజు 'యక్షుఁ డెవ్వనికి నేడుబిందెల బంగారమునిచ్చినను వాని స్థితి యిట్లగునని నీ వెఱుఁగవా? నాకుఁగూడ నట్లేయిచ్చినాఁడు. అప్పుడు నేను 'నీవు నాకిచ్చుచున్న ధనమును దాచమందువా? లేక ఖర్చుపెట్టమందువా' యని యడిగితిని. నేనిట్లు ప్రశ్నించగనే యా యక్షుఁడు తిరిగి చూడకఁ బారిపోయెను. ధనముఁగలవారు ఖర్చుపెట్టగనియెఱుఁగవా? ధనమువచ్చుచు దానివెంట లోభితనమునుగూడఁ దెచ్చును. కనుకఁ దక్షణము వెళ్ళి యా ధనము నిచ్చి వేయు'

మని చెప్పెను. అప్పుడా మంగలి మొదట శబ్దము వినబడిన చెట్టు యొద్దకుఁ బోయి 'నీ ధనముఁ దిరిగి నీవు తీసుకొనుము' నగా యక్షుఁడు 'సరే' యనియెను. గృహమునకు వచ్చి చూచునప్పటికి నా యేడు బిందెల ధనముతోఁ గూడఁ దాను సంపాదించుకొనినదియు మాయమై పోయినది. స్వర్గరాజ్యమునందు కొంతమంది మనుష్యుల స్థితి యిటువంటిది. తమకు వచ్చునదియెంతయో తమకు ఖర్చగునదియెంతయో చక్కఁగాఁ దెలిసికొనలేని వారికిఁ దుదకు నంతయుఁ బోవును.

) పిల్లవానికి దుమ్ములో నాడుకొని యొడలంతయుఁ దుమ్ముఁ జేసుకొనుట యిష్టము. కాని తల్లి పిల్లవాఁడట్లు చేయుటకు నియ్యకొనక నప్పుడప్పుడు శుభ్రము గరుద్ది నీళ్ళు పోయును. అట్లే మనుష్యునకుఁ బాపముఁ జేయుట స్వభావము. కాని నరుఁడు పాపముఁ జేయకుండునట్లు భగవంతుఁడు పలు యుపాయముల యోచించి చేయుచుండును. ఇది నిస్సంశయము.

(809) మనుజుఁడు జీర్ణము వలనఁ దీసికొనుచున్నను, గడుపు నిండుగానున్నను నాతనికి మిఠాయిగాని మఱియే తినుపదార్థము గాని కనుఁబడినప్పుడు నోరూరుచుండును. అట్లే యొకరి ధనమును, భ్రమగల్పించు వస్తువులను జూచినపుడు తప్పక నెటువంటివానికిఁ బీనాసితనము దురాశఁ బుట్టును.

(810) ఇతరుల గుణాగుణముల విచారించువాఁడు తన కాలమును వృథా పుచ్చినవాఁడగును. ఏలయనిన నట్లు చేయుట తన యాత్మను గూర్చి తలంచుట కాదు. ఈశ్వరుని గూర్చి తలఁచుట కాదు. పరుల యాత్మలఁ గూర్చి మాట్లాడుట యగును.

(811) భగవంతుఁ డాద్యంతములు లేనివాఁడు. జీవుఁ డాద్యంతములఁ గలవాఁడు. ఆద్యంతములు కలదానిచే నాద్యంతములు లేనిదానినిఁ దెలుసుకొనుట యెట్లు? ఉప్పుతోఁ జేయఁబడిన బొమ్మను సముద్రము దుగువలకు ముంచుటకుఁ బ్రయత్నించినట్లగును. ఇట్లు చేయుటయందా బొమ్మ కరగి నీటిలోఁ గలసిపోవును. అట్లే జీవుఁడు విడిగానుండి భగవంతునిఁ గనుఁగొనుటకుఁ బ్రయత్నించిన నా ప్రయత్నములోఁ దన యహంభావత్వమును వదలి భగవంతునితో లీనమగును.

(812) ప్రతివస్తువు నారాయణుఁడనియు, మానవుఁడు నారాయణుఁడనియు, జంతువు నారాయణుఁడనియు, ఋషి నారాయణుడనియు, దొంగవాఁడు నారాయణుఁడనియు శ్రీరామకృష్ణభగవాన్ చెప్పుచుండెడివాఁడు. ప్రతివస్తువుయు నారాయణరూపమే. నారాయణుఁ డనేక రూపములఁ గలవాఁడు, సకలము నారాయణుడే.

(818) భగవాన్ తనహృదయముఁజూపిఁ "మనస్సులో భగవంతుఁడున్నాఁడని తలఁచువారికి బహిర్ప్రపంచమందుగూడఁ గలఁడు. తనలో నీశ్వరునిఁ జూడలేనివాఁడు బయటఁజూడలేఁడు. కాని తనయంతర్హృదయమునందు భగవంతునిఁ జూడనేర్చినవాఁడు జగదాలయమందుగూడ నీశ్వరునిఁ గనుఁగొనఁగలఁడు" అని చెప్పెను.

(817) ఎవ్వ రెవ్వరిగురువు? భగవంతుఁడే ప్రపంచమంతకును మార్గదర్శియగు గురువుయున్నై యున్నాఁడు

(815) మనుజుని యాత్మజ్ఞానాభివృద్ధి వాని యభిప్రాయములనూహలఁబట్టియుండును. అదియాతని మనస్సునందు వృద్ధిఁజెందుచుండునుగాని యాతనికార్యములనుండిగాదు. ఇద్దఱు స్నేహితు లొకమార్గమునఁ బోవుచుండ నొక్కచోట భాగవతమును జదువుచుండిరి. ఈయిద్దఱి స్నేహితులలోనొకఁడు, "అక్కడికి వెళ్ళి కొంచెముకాలముండి వినెదమురా!" యని రెండవవానితోఁ జెప్పెను. ఈమాటలవిని వీఁడు, "అదియేమి లాభము? ఇక్కడికిఁగొంతదూరములోనున్న పట్టణశాల (Town Hall) యొద్దకేగిమనకాలము నుత్సాహముతో గడుపుదుమురా", యని పిల్వగా మొదటివాఁడు వినకఁ బురాణముఁజెప్పుచున్న స్థలమునకు వెళ్ళి వినసాగెను. అంతట రెండవవాఁడు పట్టణశాలయొద్దకు వెళ్ళి యేమాత్రమును సంతోషమునుగాంచక, "నయ్యో! ఇచటికి నేలవచ్చితిని? హరికథల వినుచు నా స్నేహితుఁ డానందించుచుండునుగదా" యని తలఁచెను. ఇట్లీతఁడు పట్టణశాలలోనుండియైనను హరినామముఁ దలఁచుకొనెను. భాగవతమును జెవులారవినుచున్న వానికి సంతోషమేమియుఁ గలుగఁ లేదు. కనుకవీఁడు, "అయ్యో! నా స్నేహితునితోనయిన వెళ్ళకపోతిని. ఇప్పుడాతఁ డెంతసంతోషముగ నుండునోగదా." యని యనుకొనెను. తుదకువీఁడు పురాణమును వినక నూరకఁగూర్చుండెను. కనుక నీతఁడు దురూహలఁగలిగి యిక్కడనుండియే యక్కడకు వెళ్ళినపాపముఁ గట్టుకొనెను. అక్కడికి వెళ్ళినవాఁడు హరినామము నక్కడనే దలఁచుకొని పురాణమును వినినఫలమును సంపాదించుకొనెను.

(816) ఒకగుడిప్రక్క నొకసన్యాసి నివసించువాఁడు. ఈయనయున్న స్థలమున కెదురుగా నొక భోగముదాని యిల్లుకలదు. ఈయింటికి ననేకమంది వచ్చుచుండుటఁ బోవుచుండుటఁజూచి యొకనాఁడా సన్యాసి తద్గృహమునందుండు వెలయాలిఁజూచి, "నీవురాత్రింబగళ్ళు పాపముఁజేయుచున్నవు. ఇకముందు నీగతియేమౌనో యని సందేహమువొందెదముచున్న"దని పలికెను. ఇప్పలుకుల నాలించి యామెతన పాపవర్తనకుఁ జాలఁజింతిల్లి క్షమించవలసినదని భగవంతునిఁ బ్రార్థనఁజేసెను. లంజరికె మామె వృత్తియై

యున్నది- కనుక దానినిఁ గాదనివిడిచి రెండవవిధమున నన్నము సంపాదించుకొనలేక పోయెను- తరువాత నెప్పుడుఁదిరిగిపాపముఁ జేయుచుండినను మున్నటికంటె నధికమగు జిజ్ఞాసఁగల్గి భగవత్ప్రార్థన సల్పుచుండెను. ఆసన్యాసి తాఁజెప్పిన మాటలవలన నామె యేమియు బాగుపడలేదని తలఁచి యీమెజన్మలో నికముందు నీమెయింటికి నెంతమంది వచ్చెదరో చూచెదననుకొనెను- తరువాతఁ దద్గృహమునకు మనుజుడు వచ్చినపుడెల్ల నొక్కొక్కరాతిని ప్రత్యేకముగ నుంచుచుండెను. కొంతకాలమునకొక కుప్పయయినది. ఇంకొకపర్యాయ మామెనుబిలిచి యీ రాతికుప్పనుజూపి సన్యాసి, "ఈకుప్పను జూచితివా! నీకు నేను వలదనిచెప్పినది మొదలు నీవుచేసిన ప్రతిపాపకార్యమునకు నొక్కొక్కరాతినివేయగా నీకాలమున కీకుప్పయేర్పడినది- ఇప్పుడయిన నీదుష్కార్యముల వదలివేయుడ"ని బోధించెను- అప్పటినుండి యావెలయాలు గడగడవణకిపోయి కన్నీరు విడచుచు, "ఓదైవమా! నాకీపాపపుజన్మయేల? దీనినుండి నన్ను విడుదలబెట్టుమ"ని భగవంతుని వేడుకొనెను- చిత్రముగా నప్పుడే మృత్యుదేవతవచ్చి యామెను ద్రుంచుకొనిపోయినది- ఆదినముననే పైఁజెప్పఁబడిన సన్యాసిగూడ మృతినొందెను- విష్ణుదూతలు వచ్చి భోగముదానిప్రాణమును, యమదూతలువచ్చి సన్యాసిప్రాణమును గొనిపోయిరి- దుష్టవర్తనముఁగల్గిన యాస్త్రీ యదృష్టముజూచి సన్యాసి, "భగవంతుని న్యాయమిదియా! నాజీవితమునంతయు సన్యాసిగను సామాన్యునిగను గడిపితిని- తుదకు నాకునరకము సంప్రాప్తమైనది. పాపకార్యములఁజేయుటయే వృత్తిగాఁగల్గిన యీవెలయాలు స్వర్గసుఖము ననుభవించుచున్నది-" నియనుకొనెను. ఈమాటలను విష్ణుదూతలువిని, "భగవంతుఁడుచేయునది న్యాయముకాని యన్యాయముకాదు. నీతలఁపులనుబట్టి నీకుఫలము కలుగును- 'పరు లనుకొందురుగదా' యని నీవుసన్యాసివైయుంటివి- నీవలెగాక నీమె పాపకార్యములఁ జేయుచున్నను సత్యాసక్తిఁగల్గి దేవునిఁబ్రార్థించినది- ఇప్పుడు మీకళేబరములనుజూడుడు. నీకళేబరమును బూదండలతో నలంకరించి సంగీతముఁబాడుచు నూరంతయుఁద్రిప్పి నదిలోఁబారవేయుటకుఁ గొనిపోవుచుండిరి- ఈమెకళేబరమావలఁబారవేయఁబడి నక్కలచేతఁ రాబందులచేతఁ జీల్చుకొని తినఁబడుచున్నది. అయిననునీమెహృదయముమంచిది- కనుకస్వర్గమునకువచ్చుచున్నది. ఎప్పుడునీవామె పాపముల నెంచుచుంటివి కనుకనీవు నరకప్రాప్తుఁడవయితివి. నీవుదుష్టుఁడవుకాని, యామెదుష్టవర్తనఁగలదికాదు" అనిబదులుచెప్పిరి.

(817) ఒకఁడునదికిస్నానమునకుఁబోవుచుండెను. అప్పుడాయనకు నెవ్వరోయొకరు కొన్నిదినములనుండి సన్యాసియగుటకుఁ బ్రయత్నించుచున్నాఁడని చెప్పిరి. తక్షణమాయనకేవిధమునో సన్యాసిజీవితముత్తమమైనదనితోఁచి సన్యాసియయ్యెను. ఇంటియొ

ద్దనుండివచ్చునపుడు పూర్తిగాఁగూడ దుస్తుల ధరింపకవచ్చెను. కనుక నిప్పుడు నవ్యాసి
రైయె యాగుడ్డలతోనే వెళ్ళిపోయెను. తీక్ష్ణవైరాగ్యమునకు నిదియొక యుదాహరణ.

(818) ప్రసిద్ధుఁడైనయొక బ్రహ్మసమాజ మతస్థుఁడు శ్రీరామకృష్ణ పరమహంస పిచ్చివాఁడనియు, నాతనపిచ్చికి నెప్పుడు నొక్కవిషయము నే యాలోచించుచుండుట కారణమనియుఁజెప్పినాఁడు. ఈసమాజకునితోఁ దరువాత భగవాన్, "మీరు 'ఐరోపా' ఖండములోఁగూడనెల్లకొంతమంది యీకారణమువలనఁ బిచ్చివారయిరని చెప్పియుంటిరి. ఆయొక్క సంగతియు నేది? ఆత్మా? లేక ప్రకృతియా? ప్రకృతియైనట్లయిన దానిని సతతమాలోచించి పిచ్చివాఁడగుట యాశ్చర్యవిషయము కాదు. భగవంతుని నాత్మనుగూర్చి తలఁచుచుండిన నేలపిచ్చివాడగును? మీగ్రంథములిట్లు చెప్పనాయేమి?" అనిప్రత్యుత్తర మిచ్చిరి.

(819) ఒకమనుజుఁడు చేతిలోలాంతరుఁబట్టుకొని పోవుచుండును. దాని వెలుతు రెవ్వరిమీదబడునో వారి నా మనుజుఁడుచూడఁగలఁడు. పరులా మనుజునిఁజూడవలయు ననిన నాలాంతరు నాయినముఖమువంకఁ ద్రిప్పవలయును. అట్లే భగవంతుఁడందరినిఁజూడగలఁడు. కాని పరులాయనను గాంచలేరు. చూడగోరువారాయనయనుగ్రహము నేసంపాదించవలయును.

(820) గర్వము బూడిదకుప్పవంటిది. ఈకుప్పపై నీరుపోసిన నిగిరిపోవును. అట్లే గర్వితుఁడైనవాఁ డెన్నిప్రార్థనలుసల్పినను లాభములేదు.

(821) ఒకనదికలదు. దానికి నొక్కప్రక్క నొక బ్రాహ్మణుఁడుండువాఁడు. రెండవప్రక్కనున్న యొకగొల్లది యీబ్రాహ్మణునకుఁ బాలుఁబోయునది. నదిని దాటుటకుఁ దెప్పకొయ్యవచ్చుట యాలస్యమగుచుండుటవలన నాగొల్లది ప్రతిదినము వేళకుఁ దీసికొనివచ్చునదికాదు. ఒకపర్యాయము బ్రాహ్మణుఁ డాలస్యమగుచున్నందులకుఁ గోపము వహించి యాగొల్లదానిని దూషించనామె, "అయ్యా నేనేమిచేయుదును. ఇంటినుండి త్వరగా బయలుదేరుదును. కాని నది దగ్గర నాలస్య మగుచుండు"నని బదులు చెప్పెను. ఈ ప్రత్యుత్తరమును విని తద్బ్రాహ్మణుఁడు, "ఓ గొల్లదానా! కొందఱు భగవన్నామమును దలఁచుకొని ప్రపంచసముద్రమును దాటుచుందురు. ఇక నీవీ చిన్ననదిని దాటలేవా?" యనియడిగెను. నదినిదాటుటకు సులభమార్గము నేర్చుకొంటినని సంతోషపడుచు నావెఱ్ఱిగొల్లది వెళ్ళిపోయెను. మరుసటిదినమునుండియుఁ బ్రాతఃకాలముననే పాలుతెచ్చిపోయుచున్నది. ఒకదినమున బ్రాహ్మణుఁడు 'నీవిప్పుడేమాత్ర మాలస్యము

ఁజేయక వచ్చుచున్నా వెట్లు?'' నియడిగెను- దీనికిగొల్లది 'మీరుచెప్పినట్లు భగవన్నామమును దలఁచుకొని పడవయవసరములేక నదినిదాటుచున్నా'నని బదులుచెప్ప నా మాటలయందు నమ్మకములేక నాయన 'నీవెట్లుదాటుచున్నది నేనుఁగూడఁజూడవచ్చునా?' యని యడిగెను- అంతట నామె యాయనను వెంటఁదీసికొని నీటిమీద నడువసాగెను- ఆయన యామెతో నడువఁజాలక వెనుకఁజిక్కెను- కొంతకాలమునకు నామె వెనుకకుఁ దిరిగిచూచి 'ఇదియేమి? భగవన్నామమును నోటితోనుచ్చరింపుచుండిరి. బట్టలుతడియునని భయపడి పైకెత్తుచుండిరి- మీరు పూర్తిగా నీశ్వరునిపై నాశించుకొని యుండలేర'ని వాక్రుచ్చెను- 'మనది'అని దేనినిఁదలఁచక సమస్తమును భగవంతునకువిడుచుట సంపూర్ణమయినభక్తి యొక్క పరమరహస్యమైయున్నది-

(222) క్రొవ్వువత్తిదీపమునుజూచి మనస్సునిల్పుట నేర్చుకొనవలయును- క్రొవ్వువత్తిపై ముందు మానసమును నిల్పవలయును- దాని వెల్తురుయొక్క లోపలిదయిన నీలభాగము కారణశరీరమునకుఁ బోలును- దృష్టినిదానిపైనుంచి యభ్యాసముఁజేసిన మనోనిశ్చలతయేర్పడగును- ఈనీలభాగమునకుఁ బైనున్న భాగము సూక్ష్మశరీరమును, దానిపైనున్న భాగమునకు స్థూలశరీరమునుబోలును-

(823) 'హిందూమతమునకును బ్రాహ్మమతమునకుఁగల భేదమేమి'యని ప్రశ్నింపఁబడి శ్రీరామకృష్ణభగవాన్ బ్రాహ్మమతస్థునితో 'ఈరెండుమతములకునుగల భేదము సంగీతమంతకు దానిలోభాగమయిన యొకరాగమునకుఁగల భేదమువంటిది- బ్రాహ్మమతము బ్రహ్మమను సంగీతమం దొకరాగముతోఁ దృప్తిఁజెందునది- హిందూమతమునకు బ్రహ్మమంతయుఁ గల్గినఁగాని తృప్తిలేద'ని వచించెను-

(824) తనచుట్టు నేమియున్నది తెలిసికొనలేకఁ బ్రార్థనలో మునిగినవాఁడు తనజుట్టులోఁ బక్షులు గూళ్ళుఁగట్టుకొనినను గనుఁగొనలేఁడు. అట్టివాఁడే నిజమైనజ్ఞాని-

(826) ఒకపర్యాయము రామకృష్ణపరమహంసను నాయన శిష్యులలో నొకరు 'స్వామీ! నేను ప్రార్థనలసల్పుచుండినను దుష్టతలంపులప్పుడప్పుడు నాకుఁ బుట్టుచుండును- కోరికనుజంపుకొనుట యెట్లు'ని యడిగెను- అప్పుడు భగవాన్ 'ఒకడు కుక్కను బెంచుచుండును- దానిని ముద్దాడును- ఆడించును- ఎత్తుకొనితిరుగును- జ్ఞానముఁ దెలిసినవాఁడొకఁడు తనకాధికారినిఁజూచి 'ఇదినీకుఁదగదు- కుక్కకై నీకాలమంతయు గడపకుము- అది క్రూరజంతువు- ఎప్పుడయిన నిన్నుకరవవచ్చున'ని మంచిమాటలతోఁ జెప్పెను- 'ఇకముందెప్పుడుఁ గుక్కనే ముట్టుకొన'నని కుక్కనుబెంచుచున్నవాఁ డా

పలుకులువిని నిశ్చయించుకొనెను- కుక్క నీమాటలఁ దెలుసుకొనలేదుగనుక బలుపర్యాయములు తనయధికారియొద్దకుఁ బోవుచుండెను. ఈతఁడనేకతడవలు దానిఁగొట్టెను. కనుక నదివచ్చుట మానుకొనెను. నీయొక్క స్థితియునట్టిదియే. దుష్టతలంపులు త్వరగా విడిచిపోవు. అయినను మించిపోయినదియేమియు లేదు. దుష్టతలంపులుపుట్టినను నీవు వానిని స్థిరముగా నుండనియ్యకుము. నీ మనస్సుచెంతకువచ్చినప్పుడెల్లఁ దరిమివేయుము. కొంతకాలమునకు నవి వచ్చుటయేమానుకొనున'ని వాక్రుచ్చెను.

(826; ఇక్కాలపువిద్యనేర్చుకొనిన యొక పెద్దమనిషి గృహస్థులకుఁ బ్రపంచకవిషయాసక్తి కలుగుటకువీలులేదని భగవానునితో వాదించుచుండెను. అప్పుడు భగవాన్ 'ప్రస్తుతకాలమునందు గృహస్థులుగానుండి విషయాసక్తులుగానివారెవ్వరో నీకుఁదెలియునా? ఏమైననివ్వుమని యొకబీదవాఁడొకవిరాగియింటికివచ్చి యడిఁగిన నీయనభార్యచేతిలోధనముఁబోసియొక్కఁగుడ్డిగవ్వనైనగలిగియుండక 'ఓబీదవాఁడా! నేనుధనముముట్టను. పరులనడుగుటయందేల నీకాలమునంతయు వృథాపుచ్చుచున్నావ'ని చెప్పెను. బీదవాఁడువదలిపోక నడుగుచుండ విసుకుతోఁచి భార్యయొద్దకుఁబోయి యావిరాగి 'కాంతా! ఒక బీదవాఁడువచ్చి బిచ్చమడుఁగుచున్నాఁడు. ఆయన బ్రాహ్మణుఁడట. రేపురమ్మని చెప్పినాను. కనుక వానికి నొక్కరూప్యమునయిన నివ్వవలయు'నని చెప్పెను. ఈమాటలు తన శ్రుతపుటములఁజొచ్చిన వెంటనేభార్య 'ఏమి! నీదాతృత్వము. రూప్యములు రాళ్ళనుకొంటివా?'యని యదిరిపడిన భర్త దీనస్వరముతో, 'పాపము కటికబీదవాఁడట అట్టివానికి నొక్కరూప్యమునకుఁ దక్కువయిచ్చినఁ బాగుగనుండునా?'యని మనవిచేసుకొనెను. తుదకు నాయనభార్య కోపముఁదాల్చి, 'ఇవిగో నాయొద్ద రెండణాలు కలవు. ఇష్టమున్నయెడల వీనినిఁదీసికొని యివ్వుము. లేకపోయిన వెళ్ళిపొమ్మనిచెప్పు'మని చెప్పెను. సతీమణివాక్యముల కెదురాడఁజాలని యావిరాగి యారెండణాలను గైకొని మరునాఁడు తద్బ్రాహ్మణునకిచ్చివేసెను. కనుక మీరుచెప్పుచున్న విరాగులందఱు భార్యయాజ్ఞల శిరసావహించి వంగివంగి సలాములుఁజేయువారైయున్నారు. వారు వారనుకొనునట్లు విరాగులుకారు గాని రాగులైయున్నారు.

(827) తెలిసియైనను దెలియకనైనను, జ్ఞానముఁగల్గియైనను గల్గకయైనను భగవన్నామమునుఁదలఁచిన ఫలము తప్పకఁగలుఁగును- నదికివెళ్ళి స్నానముఁ జేసినవాఁడు స్నాతయగును- నదిలోనికిఁద్రోయఁబడువాఁడు స్నాతయగును- నిద్రఁబోవుచుండగా నీరు పైఁజల్లఁబడినవాఁడుగూడ స్నాతయగును-

(828, మానవదేహము కుండవంటిది- 'మనస్సు, జ్ఞానము, బుద్ధి' ఇవిక్రమముగా

కుండలోనుంచఁబడిన 'నీరు, బంగాళాదుంప, బియ్యము' వంటివి- వీనినిగల్గినకుండను నిప్పుపైఁబెట్టిన లోపలిపదార్థములన్నియు వేడిపట్టును- అప్పుడు దానిలోఁ జెయ్యిఁబెట్టినఁ గాలిపోవును- ఈవేడిమి కుండదికాదు- 'బియ్యము, నీరు, దుంప' వీనికి సంబంధించినదికాదు- మనుజునియందుఁగల బ్రహ్మముయొక్క-శక్తియు నటువంటిదియే- ఈశక్తిమనస్సును, జ్ఞానమును, బుద్ధిని దానిదాని పనిఁజేయునట్లుచేయును- అది యేపనినిఁ జేయనపుడవిగూడఁ బనిఁజేయమానును-

(329) వాననీ రింటిమీదఁబడి పులినోరువలెనున్న గొట్టముగుండఁ గ్రిందికిఁ బడుచున్నది- అయినను నిది యాకాశమునుండి పడుచున్నట్లే యెంచఁబడునుగదా- అట్లే ఋషులు మహాఋషులుచెప్పు నుపదేశములు వారి స్వంతమయినవానివలెనగుపడినను నవి వారివికావు- నిజముగ నవి భగవద్వాక్యములు-

(330) ఒంటరిగానున్నను బరులు నన్నుచూచుటలేదుగదాయని పాపకార్యములఁ జేయక నీశ్వరుఁడు కనిపెట్టియున్నాఁడని తలఁచి పాపకృత్యములనొనరింపనివాఁడు నిజమయిన మతముఁగలవాఁడు- అడవిలోనున్న పుడొకయతి సుందరమయినస్త్రీ యగుపడినను భగవంతుఁడు నన్నుఁజూచుచున్నాఁడని తలఁచి యామెవంక మొగమునుగూడఁ ద్రిప్పనివాఁడు నిజమయినమతముఁగలవాఁడు- ఎవ్వరునులేనిగృహములో బంగారపు మూటయగుపడినను దానిఁదీసికొనఁదలఁచనివాఁడు నిజమయిన మతముఁగలవాఁడు- ఇతరు లనుకొనుటకై మతముఁగల్గినట్లు నటించువాఁడు యథార్థమతమునుగలవాఁడుకాఁడు- శాంతము, రహస్యము నిజమతముయొక్క-చిహ్నములు 'నటన, గర్వము' ఇవికానేరవు-

(331) వెదురుబద్దలతోఁగట్టఁబడిన మావులోగుండనీరు మెఱయుచుఁ బ్రవహించుచుండును. ఇందువలనఁ జిన్నచేపలు సంతోషముగా నందులోఁబ్రవేశించును. కానియందులోఁజిక్కు-కొనిపోయి బయటికి రాలేవు. అట్లే వట్టిభ్రమచేత నాకర్షింపఁబడి మూఢులు ప్రపంచమనువలలోఁ జిక్కు-కొనిపోవుదురు. వలలోపలికిఁబోవుట బయటికివచ్చుటకంటెఁ దేలికకనుక లోకములోనుండి విషయాసక్తుఁడగుటఁ తేలిక. విరాగియగుటకష్టము.

(332) తడిసిననిప్పుపుడక యెంతరాచినమండదు. కాని పొగబారిపోవును. ఎండియున్నపుడక తక్షణమంటుకొనును. నిజమయినభక్తునిమన స్సెండుపుడకవంటిది. భగవన్నామము వినఁబడినమాత్రమున నాయనప్రేమ బయటికివచ్చి ప్రజ్వలించుచుండును. కామము, విషయాసక్తిఁ గలిగినవానిమనస్సు తడిసిననిప్పుపుడకవంటిది. ఇట్టి మనస్సుండినవానికి యెన్నిపర్యాయములు భగవంతునిఁగూర్చి చెప్పినను ప్రేమయనుమాట పుట్టదు- భక్తి యంకురించదు,

(383) భగవంతుఁడు స్వతంత్రుఁడును శాశ్వతబ్రహ్మమును జగత్పితయు నై యున్నాఁడు. సముద్రము నెట్లు భేదింపలేమో యట్లే భగవంతునిఁగూడ భేదించలేము. పరబ్రహ్మమును దెలిసికొనుట కష్టము. కాని సముద్రములో మునిగిపోవుచున్న వానిని బయటికిలాఁగిన వానికెట్లుండునో యట్లేభగవంతునిఁదలఁచుకొనువానికిఁ ద్వరగా మనస్సునకు శాంతికలుగును.

(384) భక్తునిమనస్సునందుఁగల్గు తలంపులకేలఁ దుదయుండదు? ఒకభాగ్యవంతునకు వడ్లకొట్టుండును- దానిలోఁగలధాన్యము నొకకోమటి కొలుచుచుండును. ఈతఁడు దీనునివలె వడ్లను తానే తెచ్చుకొనిపోసుకొనక నూరకఁగొల్చుచుండును. దాసీయొకతె వడ్లనుదెచ్చిపోయుచుండును. అట్లే భక్తునిమనస్సునందు తలఁపులను భగవంతుఁడుకలిగించుచుండును. గర్వితుఁడై తనదేహము నేయాశించుకొనియున్న వాఁడు పుస్తకములలో మాటలను దలఁచుచుండును. కనుక నివి త్వరగా ముగిసిపోవును- ఈతఁ డొక చిన్నకొట్టును బెట్టుకొనినవానివంటివాఁడు.

(385) స్త్రీలందరు 'భగవతి' యనఁబడు దేవియొక్క భాగము లేకనుక నందఱు కాంతలు మనకుఁ దల్లులైయున్నారు.

(386) 'మాయ' యననేమి? ఆత్మజ్ఞానాభివృద్ధికినడ్డగించు 'కోరిక' యే మాయ-

(387) భర్తచనిపోయినను బతివ్రతయె ట్లాయన నేకలుసుకొనియుండునో యట్లే యిష్టదేవతనునమ్మికొనినవాఁడుతప్పక భగవంతునిఁజేరును-

(388) సీసమును పాదరసములో వేసినఁ గరగిపోవునట్లు జీవుఁడు బ్రహ్మమను సముద్రములోమునిఁగినఁ దాను భగవంతునకు వేఱైయుండుటఁ బోఁగొట్టుకొనును- అనఁగా భగవంతునిలోఁ దానుగూడఁ గలియును-

'లోకవ్యవహారము, విపత్తులు, దుఃఖములు' మొదలగువానిచేత నీవు బాధపడకుము- ప్రతియుక్తకాలమునం దప్పటికిఁగావలసిన పనిఁజేయుము-

'పరబ్రహ్మ'మను సముద్రమునుండివచ్చుగాలి దానిననుభవించువారికి నందఱికిని ఫలమునిచ్చును- దీని ననుభవించిరియే పూర్వమా సనకసనాతనాదులు సుఖంబుఁగాంచిరి- నారదుఁడాసముద్రమును గొంచెముదూరముననుండిచూచుటవల్లనే తనకుఁ దాను మరచిపోయి పిచ్చివానివలెనెప్పుడు హరికీర్తనలఁబాడుచు లోకములందుఁ దిరుగు

చుండును. పుట్టుఋషియైన శుకదేవుఁడు మూఁడుపర్యాయములుమాత్రమే యీ పరబ్రహ్మాఖ్యసముద్రజలమును రుచిఁజూచి యమితానందముఁబొంది పిల్లవానివలెఁ బ్రవర్తించుచున్నాఁడు. గొప్పయుపదేశకుఁడయిన మహాదేవుఁడు తత్సముద్రమునుండియే మూఁడు దోసిళ్ళనీరుఁద్రాగి మహానందమువలన మత్తెక్కి పడియున్నాఁడు. అట్టి మహామహిమఁగల సాగరముయొక్క లోతు నెవ్వరుకనుఁగొనఁగలరు?

(841) 'స్వతంత్ర-విజ్ఞాన-ముక్తి-సచ్చిదానంద' యనఁబడు చెట్టుపైఁ 'గృష్ణులు-రాములు-బుద్ధులు-క్రీస్తుల'నఁబడు పండ్లగుత్తులుకలవు. వాటిలో నప్పుడప్పు డొక రిద్దఱువచ్చి లోకములో ననేకమార్పులఁజేయుచుందురు. ఇట్లేపరిణామముకలుగుచున్నది.

(842) ఒకపర్యాయము భగవాన్ తనశిష్యులలో నొకరిఁజూచి 'ద్రాక్షరస మొకగిన్నెలోఁగలదు. ఈఁగలువచ్చికొన్ని యంచుపైవ్రాలి ద్రాక్షరసమును ద్రాగును. కొన్ని యందులోఁబడిదొర్లును. కొన్ని మునిఁగిపోవును. అట్లే నీవుఁగూడ సచ్చిదానందరసమున నంచుపైనుండిత్రాగి లేచిపోయెదవా? లేక నందులోఁబడి యనుభవింతువా' యని యడిఁగెను. ఈప్రశ్నవిని శిష్యుఁడు, 'అంచుపైనుండి త్రాగివెళ్ళిపోవుట నాకిష్టము. అందులోఁబడి మునిఁగిచచ్చిపోవుట నాకిష్టమయినసంగతికాద'ని ప్రత్యుత్తరమిచ్చెను. ఇది విని గురువు, 'నీవెంతపిచ్చివాఁడవు. అమృతములోఁబడినవారు చనిపోవుదురా? చనిపోరు కాని మృత్యుంజయులగుదురని తిరిగివాక్రుచ్చెను.

(843) జీవాత్మకు భగవంతునిలో లీనమగుట సాధ్యమయినకార్యము. కాని 'ఆయనయు నేను నొక్కటియే'యని మనస్ఫూర్తిగా దలఁచవలయును. ముసలివాఁడయిన సేవకుఁడు కాలక్రమమున నింటివారితో నొకఁడుగా నెన్నుకొనఁబడును. అతనిపనులకు మెచ్చుకొని యధిపతి 'నా సేవకుఁడు నేను వేఱుకా'దని తలఁచి తన గౌరవాసన మాతనికి నివ్వవచ్చును. నాసేవకుఁడు నేను నొకటియే. అతఁడు నాయాజ్ఞల నెట్లుచేయుచున్నాఁడో నేనునువానియాజ్ఞల నట్లుచేయవలయు'నని చెప్పుచు నధిపతియైనవాఁడు తన ముసలి సేవకుఁడు భిడియముచేఁ గొంచెము వెనుకకుఁదగ్గినను బలవంతముగనయిన నాతనినిఁ దన పీఠముపైఁ గూర్చుండఁజేయును. విశేషకాలము భగవంతునకు సేవఁజేసి యాయనలో లీనమైనవారిస్థితియు నిట్టిదియే. ఈశ్వరుఁడిట్టివారికి దన సుగుణములను గీర్తినిఁబ్రసాదించి తనసింహాసనముపైఁ గూర్చుండఁబెట్టుకొనును.

(844) నీటివడియాగదుకనుక వంతెనలోఁబ్రవేశించిననీరు తప్పక బయటికివచ్చుచుండును. ధనము గూడఁబెట్టలేనివారియొద్ద నది నిలువకఁబోవుచుండును.

(845) అవతారపురుషుఁడు భగవంతుడు పంపినమానవదూత. ఈతఁడు గొప్పరాజుయొక్క రాజప్రతినిధివంటివాఁడు. పరగణాలలోఁ గలహమేదయినఁ జరిగినదానిని విచారించుటకు రాజాజ్ఞవలన రాజప్రతినిధి పోవునట్లు లోకములో మతములు భ్రష్టగుచున్న సమయమున వానిని నిల్పి రక్షించుటకు భగవంతుఁడవతారపురుషులఁ బంపుచుండును.

(846) అవతారపురుషుఁడెప్పుడొక్కఁడేయైయున్నాఁడు. జీవమను సముద్రములోనున్న భగవంతుఁడొకచోటఁ దేలి కృష్ణుఁడనుపించుకొనుచున్నాఁడు. మఱియొకచోటఁ దేలి క్రైస్తనిపించుకొనుచున్నాఁడు. ఇంకొకస్థలమందుఁ దేలి మఱియొక నామమును ధరింపుచున్నాఁడు. కనుక నవతారపురుషుఁడొక్కఁడే.

(847) 'మాయ'యే బ్రహ్మమును వెల్లడిఁజేయును. 'మాయ'యొక్క సహాయములేకఁ బరబ్రహ్మము నెవ్వరు తెలుసుకొనఁగల్గుదురు? భగవచ్ఛక్తినిఁ దెలిసికొనక భగవంతుని నెవ్వరుఁ దెలిసికొనఁజాలరు.

(848) 'హరి'యన 'మనస్సును హరించువాఁడ'ని యర్థము. 'హరిబల్' యన 'హరియే మనకుబలమ'ని యర్థము.

(849) ఓ బోధకుఁడా! నీకధికారచిహ్నము కలదా? రాజధికారమును వహించి రాజ్యమునందుఁగల కలహములనణచి యెట్లు ప్రజలవలన గౌరవింపఁబడునో యట్లే నీ యుద్దేశము నెఱవేఱవలసియున్న నీశ్వరప్రేరేపితజ్ఞానమనఁబడు చిహ్నమును నీవు కలిగియుండవలయును. అది నీకుఁ గలుగనంతవఱకు మాటపోకడయే గాని లాభముండనేరదు.

(850) పరబ్రహ్మస్వభావమెట్టిది? పరబ్రహ్మము నిర్గుణమయినది, నిశ్చలమైనది, యభేద్యమయినది, మేరునగసమాన దృఢత్వముఁగలది

(851) పూర్వమందున్న ఋషులు, యోగులు పూర్వకాలపురాజు లుపయోగించిన నాణెములవంటివారు. ఈ నాణెము లెట్లీదినములలోఁ జెల్లవో యట్లే పూర్వపుఋషులు యోగులు బోధించినవిషయము లిప్పు డుపయోగముకావు. ఈకాలమునకు నేను భగవత్ప్రేరేపకుఁడనయి పల్కుచున్నాను. నామాటలను నమ్మువారు త్వరలో రక్షింపఁబడుటకు నర్హులగుదురు.

(852) మత్స్యభక్షకులు శేపతోకను దలను విడిచిపెట్టి మధ్యభాగమును దినగోరుదురు. అట్లే శ్రుతిస్మృతులయందలి సూత్రములు మనకిప్పుడు పనికివచ్చునట్లు చేసుకొనవలయును.

(853) ఒకానొకప్పుడు భగవాన్, "నాకుమాలలోనుండు పుష్పములతోఁ బని లేదు. దారముమాత్రముకావలయును. ప్రపంచములోఁగల వస్తువులన్నియు నా కవసరము లేదు కాని వానినన్నిటినిఁ గల్పుచున్న "సూత్రాత్మన్" నాకుఁగావలయును." అని చెప్పియున్నాఁడు.

(854) దీపమునకుఁగాంతియిచ్చుట స్వభావము. కొందరుదానివలన నన్నమువండుకొనెదరు. కొందఱు దానిమసితో ముద్రలవేయుదురు. కొందఱు దాని వెలుతురు సహాయమువల్ల దైవగ్రంథములఁ జదువుదురు. అట్లే కొందఱు భగవన్నామమును స్మరించి ముక్తినిఁబొందఁగోరుదురు. దుష్టకార్యములఁజేయకుండుటకుఁ గొందఱు, నిట్లనేకవిధములఁ బలుయుద్దేశములతో లోకములోనుండుజనులు భగవన్నామస్మరణఁజేయుదురు. ఈశ్వరుని పవిత్రనామము పరిశుద్ధమై యెప్పుడునుండును.

(855) తోతాపురి, "ప్రతిదినమును రాగిబిందెను దోమకఁబోయినఁ దుప్పుపట్టును. అట్లే మనుజుఁడు ప్రతిదినమును భగవన్నామమును దల్చకుండిన నపరిశుద్ధుఁడగును" అని చెప్పెను. ఒకపర్యాయము శ్రీరామకృష్ణ పరమహంస, బిందెను బంగారమునఁజేసినయెడలఁ బ్రతిదినముఁ దోమనవసరము లేదు ముక్తినిఁబొందినవానికి, నీప్రార్థనలతో తపస్సులతోఁ బనిలేదు.

(856) "పండు, పెరడు, పీచు, కొబ్బరి"ఇన్నియు నొక్క కొబ్బరిచెట్టువలననే కలుగుచున్నవి. అట్లేయొక్క భగవంతునినుండియే చరాచరాత్మకమైనట్టి సమస్తసృష్టియు నేర్పడుచున్నది.

(857) సామాన్యులు మతమునుగూర్చి యెన్నియోవిషయములఁ జెప్పుదురు. కానివారిలో నొక్కవిషయమునుఁగూడ ననుభవమువలనఁ జెప్పువారు లేరు. జీవితమంతయు ననుభవించుటయందుఁ గడపినవాఁడయ్యు జ్ఞాని యొక్కమాటనుగూడ మాట్లాడడు.

8) మాయకుఁబ్రహ్మమునకుఁగల సంబంధము కదలుచున్న పామునకుఁ గదలని పామునకుఁగల సంబంధమువంటిది. పనిఁజేయుచున్న శక్తి మాయయనఁబడును. దాగియుండి పనిఁజేయనిశక్తిని బ్రహ్మమందురు.

(859) పరబ్రహ్మము నిశ్చలముగానుండు సముద్రజలమును, మాయకదలింపఁబడిన సముద్రజలమును బోలును.

(860) అగ్నికిదానియందుఁగల మంటకునెట్టి సంబంధముకలదో యట్టిసంబంధము బ్రహ్మమునకు శక్తికిఁగలదు.

(861) దేవుఁడాకారుఁడు నిరాకారుఁడు. ఆకారానాకారములనుమించు పదార్థముగూడ భగవంతుఁడేయైయున్నాఁడు. 'సమస్తము నేనే'యని యాయనకొక్కనికి మాత్రము తెలియును.

(862) పాముకుఁ, బాము కుబుసమునకు సంబంధములేనట్లు దేహమునకు నాత్మకు సంబంధములేదు.

(863) పాదరసముఁబూసిన యద్దములో మనము ప్రతిబింబమును జూడఁ గలిగినట్లు పవిత్రతయు, నాత్మశక్తియుఁగల మనస్సునందు సర్వశక్తుఁడైన యీశ్వరుని రూపము ప్రతిఫలించును.

(864) " 1 అన్నదమ్ములు పగ్గముఁదీసికొని పొలముఁబంచుకొనుచు 'నీభాగము నాద'ని పోట్లాడు సమయమునందు 2 రోగి చనిపోవుచుండునప్పుడుఁ గూడ వైద్యుఁడు 'నేనుగదా యీరోగమును గుదుర్చునది'యని చెప్పునప్పుడు." ఈ రెండుపర్యాయముల యందు భగవంతుఁడు నవ్వును.

(865) కోరలలోవిషమున్నను బామునకది విషముకానేరదు. పరులకది విషముగానుండును. అట్లే భగవంతునియందు మాయకలదుగాని దానిలో నీశ్వరుఁడు చిక్కపడఁడు జగత్తుఁ చిక్కుపడును.

(866) పిల్లితనపిల్లలను బండ్లతోఁబట్టుకొనును. కానియెలుకలనట్లే పట్టుకొని నపుడవిచచ్చును. అట్లేమాయ యితరులను నశింపఁజేసినను భక్తులకు హానిఁజేయఁదు.

(867) త్రాడుకాలిపోయి పూర్వపాకారముఁ గల్గియున్నను బంధించుటకుపయోగపడనివిధమున బంధవిముక్తుఁడైన మానవుఁడు తనయహంభావత్వముఁ గుచ్ఛితముఁ బోఁగొట్టుకొనియుండును.

(868) గిన్నెక్రింద మంటయున్నంతవఱకుఁ దానిలోనున్న పాలుకాగును. మంట నుదీసినపుడు తిరిగి యెప్పటివలెనుండును. అట్లే యోగాభ్యాసముఁ జేసినంతవఱకే ప్రారంభకునికి నుత్సాహముండును. కానిదానినినాపివేసితరువాత నా యుత్సాహ మంతయు నణఁగిపోవును.

(870) భాగ్యవంతుఁడొకఁడు కార్యదర్శి నేర్పఱచుకొని తనయింటి వ్యవహారమునంతయు నాయనకు నొప్పగించెను. ఈకార్యదర్శి, "ఇదియంతయు నాయాస్తి, యిదినాయిల్లు, తోటలన్నియు నావి" యని తలఁచుచు గర్వముఁగల్గి నడచుచుండువాఁడు. ఈతని యధికారికి నొకతోటలో నొకగుంటకలదు. 'దీనిలోఁ జేపలబట్టవద్ద'ని యధికారి కార్యదర్శితో ననేకపర్యాయములు చెప్పెను. కాని యీమాటల సరకుసేయక నొకదినమునఁ గార్యదర్శి యొకచేపనుబట్టుకొనెను- ఇంతలో నధికారివచ్చి తన కార్యదర్శికూడని కార్యమును జేయుచుండుటఁజూచెను- అంతట నా యధికారి 'ఈతఁడు నమ్మఁదగినవాఁడు కాఁ'దనితలఁచి యగౌరవించి దాచుకొనిన ధనమంతయు లాఁగుకొని పాతరసామగ్రిఁ దీసికొని కార్యదర్శినిఁ బంపివేసెను.

(871) కొన్నిచేపల కొక్కవరుస యెముకలుండును. కొన్నిటికి ననేకవరుసల యెముకలుండును. ఎన్నియున్నను వానిఁదినువారు వానిలోనుండు యెముకలన్నిఁటినిదీసివేయుదురు. అట్లే యెక్కువపాపముఁగలవారు కొందఱు తక్కువ పాపముఁ గలవారు కొందఱునైయున్నారు. ఈశ్వరానుగ్రహ మందఱిని సమముగా యుక్తకాలములందుఁ బరిశుద్ధులఁ జేయుచుండును.

(872, భక్తిమార్గమునఁ గొంతవఱకుఁబోయిన తరువాత భక్తుఁడు భగవంతుఁడాకారుఁడని తెలుసుకొనును. మఱికొంతదూరముఁబోయిన తరువాత నిరాకారుఁడని యెఱుంగును.

(873) తెల్లగుడ్డమీద నొకచిన్ననల్లని మచ్చయున్నను స్పష్టముగ నగుపడును. అట్లే పరిశుద్ధుఁడైనవాని ప్రవర్తనయందొక్క చిన్నతప్పగుపడినను నది విస్పష్టముగ నగుపడుచుండును.

(884) ఆకారుఁడయిన యీశ్వరుఁడు మననేత్రములకు నగుపడును. మనమాయనతో మనమిత్రునితోవలె మాట్లాడవచ్చును. ఆయనను దాకవచ్చును.

(875) కఠినపుమంచైనను దేహములో మిళితమగురీతి నీవుభగవంతునిలోఁ గలసిపొమ్ము.

(876) ఒకపెద్దరాజును జూడవలయుననిన నాయన వాకిలివాండ్లతో నాయనయొద్దనుండువారితో స్నేహముఁజేసి వారిదయ సంపాదించుకొనవలయును. అట్లే భగవత్సన్నిధానమునకుఁబోవఁగోరువాఁడు విశేషభక్తిఁగల్గి యుండవలయును. అనేకమందిభక్తులను సేవింపవలయును- సజ్జనసాంగత్య మగత్యముగాఁజేయవలయును-

(377) "హేలాకొచ"ను దినుట తోటకూరదినుటవంటిదికాదు- చెఱకుగడ ముక్కనుదినుట మిఠాయిదినుట కాదు- ఏలయనినవి యారోగ్యమునకు హానికరమైనవికావు. జబ్బుగానుండినవారుఁగూడ వానినుపయోగింతురు- అట్లే 'ప్రణవము' దేవుని స్వరము దెలుపునదికాని వట్టిమాటకాదు. ఆవిధముననే పవిత్రముగానుండుటకుఁ బ్రేమఁగల్గియుండుటకుఁగోరుట సామాన్య కామములవంటిదికాదు.

(378) లకుముకిపిట్ట నీటిలోమునిఁగినను దానికి నీరంటుకొనదు. అక్కరణి మహాఋషిలోకములోనుండినను లోకమాయకు నంటుకొనడు.

(379) మనోనిశ్చలతను భంగపఱచునోపు యాహారమును భక్షింతునిఁగూడదు.

(380) "పంచదార, ఇసుక" ఈరెంటినిఁగల్పినను జీమ యిసుకను ద్రోసివేసి పంచదారను గ్రహించును- అట్లే పరిశుద్ధులయిన పరమహంసలుఁగూడఁ జెడుగునుండి మంచిని గ్రహింతురు.

(381) చిన్న చిన్నగింజలను ద్రోసివేసి పెద్దగింజలఁబట్టుకొనుట జల్లెడస్వభావము. అట్లే మంచినివిడిచి చెడుగునవలంబించుట దుష్టుల స్వభావము.

(382) తేలికగనుండి నిరుపయోగములయిన పదార్థములఁద్రోసివేసి బరువుగానుండి యుపయోగముగానుండు పదార్థములఁగలిగియుండుటచేత (Winnowing basket) యొక్క స్వభావము. పవిత్రహృదయులన్నియు నిట్టివియే.

మేఘుచ్ఛిన్నముగాక నిర్మలముగనుండు యాకాశమునందకస్మాత్తుగనొకమేఘమగుపడి సూక్ష్మమగుచీకటిఁ గ్రమ్మఁజేసి తరువాత వాయువువలనఁగొట్టుకొనిపోవును. మాయఁగూడ నిట్టిదియే. అంతలో మనోవిజ్ఞానమునుగప్పి సమస్త దృశ్యప్రపంచమును గల్పనఁజేసి యీశ్వరుని యుచ్ఛ్వాసబలమువలనఁ జెల్లాచెదరై పోవును.

(384) ఒకఁడొక సాధువుయొద్దకు వెళ్ళి, 'నా కుమారునకుఁ జబ్బుగానున్నది. మందివ్వవలసినద'ని యడిగెను. సాధువీతనిని మఱుసటిదినమున రమ్మనియెను- మఱునాఁడీతఁడు వెళ్ళి యడుగఁగా సాధువు, "పిల్లకు మిఠాయిఁబెట్టవద్దు. జబ్బప్పుడు త్వరలోఁబోవును." అనిచెప్పెను. అంతటఁబిల్లతండ్రి, "అయ్యా! ఇదిమీరు నాకు నిన్ననే చెప్పవచ్చునుగదా'యనిన సాధువు, "నిజమే, నిన్ననే చెప్పవచ్చును- కాని నిన్న నాయొద్దఁ జాలపంచదారకలదు- అదినీపిల్లచూచి, 'యీతఁడుపరులను మిఠాయిఁదినవద్దనిచె

ష్వితౌను దానిని బాగుగఁదిను"నను కొనును. అందువల్ల నేనునిన్నుఁ జెప్పలేద"ని బదులు చెప్పెను.

(885) రాజును ప్రియునిగాఁగల్గిన స్త్రీలలామము ముష్టియెత్తువాఁడిచ్చు కట్నమును గ్రహింపదు. అట్లే భగవంతునిఁజూడఁగల్గిన మనస్సు ప్రపంచమందలి వస్తువులను జూడఁగోరదు.

(886) పటికబెల్లమును దినువానికి బెల్లముఁదినుటయం దిష్టముండదు. దివ్యమందిరములలోఁ బండుకొనువారు మురికిగనుండు గుడిసెలలోఁ బండుకొన నిచ్ఛయింపఁరు. ఆ విధముననే శాశ్వతమైన సచ్చిదానందము ననుభవింపనేర్చిన వారికి నీప్రపంచమందున్న సామాన్యసుఖములు రుచింపవు

(887) పాపము పాదరసమువంటిది. కనుక దానిని దాచిపెట్టుటకష్టము.

(888) ఉల్లిపాయలను దినిన నుల్లిపాయలవాసనకొట్టును. దోసకాయలఁదినినదోసకాయలవాసనకొట్టును. అట్లే మనస్సునం దేమియున్నది మాటలవలనఁ గనుఁగొనవచ్చును.

(889) 'సమాధియందున్నప్పుడు మీకుప్రపంచ విషయములు జ్ఞాపకముండునా' యని యడుగఁబడి భగవాన్, "సముద్రములోఁ బర్వతములు గుట్టలు, గుహాలులోయలు జలములోఁగలవు. కాని పైనుండి చూచువారికి నివియన్నియు నగుపడవు. తద్విధమున సమాధియందున్నపుడు 'సచ్చిదానందా'ఖ్య సముద్రము కనఁబడును. కాని యాతని విజ్ఞానమంతయు నాయనలో దాగియుండును.

(890) న్యాయవాదినిఁ జూడగా నేమనకు స్వాభావికముగ నేరములు వ్యాజ్యములు జ్ఞాపకమువచ్చునట్లు పరమభక్తునిఁజూచినపుడు మానవునకు దేవునిఁగూర్చి స్వర్గమునుఁగూర్చి కొన్నివిషయములు జ్ఞప్తికివచ్చును.

(891) వేదములను బురాణములను జదువవలయును వినవలయును. కాని చదివి విని యాతంత్రములప్రకారము నడచుకొనుట ప్రధానము. అట్లే హరినామమునునోటితో నుచ్చరింపవలయును. చెవులతో వినవలయును. నిజమేగాఁగొన్ని జబ్బులకు మందునులో పలికిఁ బుచ్చుకొనవలయును. ఇంతేగాక పైకిఁగూడఁ గొన్నిమందుల నుపయోగింప వలయును,

(392) ప్రతిమనుజుఁడును భూతదయ విషయములోఁ గ్రైస్తవునిగను బహిర్వ్యాపములఁ జక్కఁగనుంచుకొనుటయందు మహమ్మదీయునిఁగను, సమస్తభూతములకు ధర్మముఁ జేయుటయందు హిందువునిగ నుండవలయును-

(393) నీటిపైనుండు మురికిని మట్టును గొంచె మొకప్రక్కకు నదిమినఁదిరిగి పైకి వచ్చుచుండును- వెదురుగడలతోఁ జక్కఁగా నదిమినయెడల దిరిగి రానేరదు. అట్లే మాయ నొకవిధముగ నణచివేసినఁ దిరిగివచ్చి మనలను బాధించుచుండును. కాని మనస్సునందు భక్తిజ్ఞానములు పూర్తిగనుండిన మాయ తిరిగి రానేరదు- నిజముగ మానవులకుభగవంతుఁడు దర్శనమిచ్చుటకు నిదియే విధము-

(394) సంతతము హరికీర్తనఁబాడుయింటికి దయ్యమువచ్చి బాధింపదు.

(395) ఒకకప్పయొక భావిలోఁగలదు- అదిదానిలోనే పుట్టి దానిలోనే పెరుగుచున్నది- ఒకదినమున నదివఱలో సముద్రములో నివసించుచున్న కప్పయొకటివచ్చియీ భావిలోఁబడెను- అప్పుడు భావికప్ప, 'నీవెక్కడనుండి వచ్చినా'వని క్రొత్తకప్ప నడిగెను- ఇది సముద్రమునుండివచ్చితినని చెప్ప బావికప్ప 'సముద్రము! అదియెంత పెద్దదిగానుండును?' అని యడిగెను- చాలా పెద్దదియని ప్రత్యుత్తరమువిని బావికప్ప కాళ్ళుబారఁజాచుకొని, 'ఇంత పెద్దదిగానుండు నా'యనెను- రెండవకప్ప యింకఁజాలఁ బెద్దదిగానుండునని చెప్పగాఁదిరిగి భావికప్ప యీబావిలో నొకప్రక్కనుండి మఱియొకప్రక్కకు దుమికి, 'ఈ నాభావియంత పెద్దదిగానుండు నా'యని ప్రశ్నించెను- అప్పుడు క్రొత్తకప్ప, 'స్నేహితుఁడా! అంత పెద్దసాగరమును నీచిన్నభావితో నేలబోల్చెదవు?' యని యుత్తరమిచ్చెను- తుదకు భావికప్ప, ''నాభావికంటె లోకములోఁ బెద్దదేదియులేదు. ఇదియబద్ధమాడుచున్నది- కనుకదీనిని వెళ్ళఁగొట్టవలయును'ని యనుకొనెను- చక్కగా వికసించని మనస్సుఁగలవానిస్థితి యొకచిన్నభావిలోఁ గూర్చొని ప్రపంచము భావికంటెఁ బెద్దదికాదని తలఁచు కప్పస్థితివంటిది.

(396) 'భక్తి, నమ్మిక' ఇవికలవానికి నన్నియుఁగలవు- ఇవిలేనివానికి సమస్తముఁగావలయును-

(397) భక్తి జబ్బులగుదుర్చును- భక్తివలన జబ్బులగుదుర్చువారు రోగులచేత 'నాకు జబ్బులేద'ని మనస్ఫూర్తిగా మూఁడుపర్యాయము లనిపించెదరు- రోగి యిట్లు మనస్ఫూర్తిగ జబ్బులేదని చెప్పినతరువాత నిజముగా జబ్బుండనేరదు- అట్లే భగవంతుఁడులేఁడని యెప్పుడుఁదలఁచి చెప్పవానికి యథార్థముగా భగవంతుఁడుండఁడు-

(398) ఒకమనుజుఁడు మైదానములో నిల్చి చిన్నదిగనుండు గఱికను బెద్దదిగనుండు వటవృక్షమునుఁ జూచి 'ఈ వటవృక్ష మింత పెద్దదిగ నున్నదియేమి? గఱిక యింత చిన్నదిగా నున్న దే?'మని తలఁచెను- కాని పర్వతము నెక్కి చూచినపుడు చెట్టును గఱికయుఁ గలిసిపోయి రెండునుఁ బచ్చని మైదానమువలెఁ గనఁబడెను- అట్లే విషయాసక్తుల యభిప్రాయములో స్థానాధికార భేదములుండును- ఒకఁడు రాజును, నొకఁడు చెప్పులఁ గుట్టువాఁడునై యున్నాఁడు కాని భగవత్సాక్షాత్కారమయినప్పుడు సమస్తజనులు సమానులే- సజ్జనులని, దుష్టులని, యగ్రజాతియని, హీనజాతియని యేమియు నుండదు-

(399) అహంభావత్వముండుట చాలా యపాయకరము- దానిని రూపుమాపువఱకు ముక్తి కలుగదు- అప్పుడు పుట్టిన దూడను జూడుము- అది 'హమ్హా' యని యఱచును ఈశబ్దమునకు 'నేనున్నా'నని యర్థము- ఇది పెరిగి పెద్దదయిన తరువాత బండ్లులాఁగి పొలములు దున్నుచుండును- ఆవులు చంపఁబడి తినఁబడుచున్నవి- చంపఁబడినను వాని యహంభావత్వము పోలేదు- వాని చర్మములతోఁ జేయఁబడు డోళ్లుఁగూడ, 'నేనున్నా'న'ని యర్థము వచ్చు శబ్దముఁ జేయుచుండును- తుదకు వీని ప్రేగులను దూదేకులవాఁడు తన దూదేకు కొయ్యకుఁ గట్టునప్పటికి వాని (యావుల యెద్దుల) యహంభావత్వము పోవును- అప్పుడా ప్రేగు 'తూహే' (నీవు యున్నావు) యని యనును- అహంభావత్వము పోవలయును- 'నీవ'నుమాట రావలయును- మనుజునకు ననుభవము విశేషముండువఱకు నహంభావత్వము నశింపదు-

(400) భగవంతుని మొట్టమొదటఁ జేరుము- తరువాత ధనము సంపాదింపవచ్చును- కాని ధనమును సంపాదించి భగవంతునిఁ గనుఁగొనుటకుఁ దర్వాతఁ బ్రయత్నముఁ జేయవచ్చునని యెప్పుడు తలఁచకుము ఒక్కపర్యాయము భగవంతునిఁ జూచుటవల్ల శాంతికలిగినపుడు తరువాతఁ బ్రపంచములో నున్నను నీ మనోశాంతి చెడనేరదు.

(401) భగవంతుఁడు నూదిరంధ్రములోఁ గుంజె నేనుగను బోవునట్లు చేయఁగలఁడు- ఆయన యిష్టమున్నయెడల నేమయినఁ జేయఁగలుగును.

(402) అతివినయముగా నొకఁడొక సాధువు యొద్దకుఁ జనుదెంచి 'ఓమహాత్ముఁడా నేనతిదీనుఁడను- నేను రక్షింపఁబడుటకు విధమెద్ది?'యని యడిగెను, అప్పుడు సాధువు 'మంచిది అట్లే చెప్పెదను- నీకంటె నీచమయిన పదార్థమునుఁ గొనిర'మ్మని చెప్పఁగా శిష్యుఁడు వెళ్ళి తిరిగితిరిగి యెక్కడఁ దనకంటె నీచమయిన పదార్థమును గనుఁగొననేరకఁ దుదకుఁ దనమలమునుఁ జూచి 'ఇది నాకంటె నీచమయినదిగదా- కనుక దీనినిఁ దీసికొనివెళ్ళెద'నని యనుకొని దానిమీఁదికిఁ దనహస్తములఁ బోనిచ్చెను- ఇంతలో 'ఓపాపీ!

నన్నంటుకొనకుము. మొదట నేను భగవంతునికి నర్పణఁజేయఁబడు గారెలును బూరెలును నయియున్నాను- నాదురదృష్టమువల్ల నీయొద్దకువచ్చి యింతస్థితికివచ్చితిని- ఇప్పుడు నన్నుఁజూచినవారు పెడమొగములఁబెట్టి ముక్కుపైఁ గుడ్డలఁబెట్టుకొని పోవుచుందురు- ఒక్కపర్యాయము నీయొద్దకువచ్చినంతమాత్రముననే నాకింతదశపట్టినది- ఇప్పుడు తిరిగి నన్నుముట్టుకొనిన నింక నెట్టిదీనస్థితికి వచ్చెదనోగదా'యని యొకశబ్దమువినఁబడెను- ఈ సమయమునం దానూతనశిష్యునకు నిజమయినసాధుత్వము ప్రాప్తించినది అందువలనఁ దరువాత ముక్తిఁబొందినవాఁడాయెను.

(403) నాకీజన్మమందుననే భగవంతుఁడగుపడవలయును- జన్మగూడఁగాదు మూఁడుదినములలోనే దర్శనమియ్యవలెను- అట్లుగూడఁగాదు- ఒక్కపర్యాయమాయన నామమును స్మరించి నావంకకుఁ ద్రిప్పుకొనెదను- ఇటువంటిప్రేమ భక్తియుండిన నీశ్వరుఁడు త్వరలోఁ దర్శనమిచ్చును- సోమరులయినవారికి నెప్పుడయిన దైవదర్శనము కలిగినను నది యనేకకాలముల కృషియొక్కఫలమగును-

(404) నీటిలోమునిఁగిపోవుచున్నవాఁ డెట్లు శ్వాసనిశ్వాసములఁ బెద్దగావిడుచునో యట్లే భగవద్దర్శనార్థి యత్యాసక్తితోఁ బనిఁజేయవలయును-

(405) ఒక్కపుష్కరముకాలము వర్షము కురియకఁబోయినను వ్యవసాయమును వృత్తిగాఁగల కాపు వర్షించినపుడు వ్యవసాయముఁజేయకమానఁడు- క్రొత్తగా వ్యవసాయమును మొదలుపెట్టిన కోమటి యొక్కసంవత్సర మెండిపోయిననే నిరుత్సాహుఁడగును- అట్లే నిజమయినభక్తుఁడు తన జన్మమంతలో నీశ్వరుఁ డగుపడకఁబోయినను నిరుత్సాహుఁడుకాఁడు-

(406) యోగులకు ఋషులకు నేమయినను దినుమని పెట్టకుము- ఏలయనిన నది వారిమనోశాంతిని భంగపఱచును-

(407) అద్వైతజ్ఞానముఁగలిగియున్నవాఁ డిష్టమువచ్చినట్లు తిరిగినను నేవిధమైన చెరుపుకలుగనేరదు-

(408) పగటివేళఁదృప్తియగునట్లు భుజంపుముకాని రాత్రివేళఁ గొంచెము తేలికగానుండునట్లు భోజనముఁజేయుము-

(409) విషయాసక్తులకు నిర్వాణసుఖముకంటెఁ బ్రపంచసుఖ మెక్కువ రుచిం

చును. విషయపరాయణుఁడయిన శిష్యుఁడొకఁడు గురువయిన శ్రీ రామకృష్ణునిఁ దనకు మూర్ఛకలుగునట్లు చేయుమనియడిఁగెను. ఈయన యట్లుచేసెను. వైద్యులువచ్చియుపయోగముండకఁబోయెను. పదియేనుదినములవఱకు శిష్యుఁడట్లే యొడలుఁ దెలియకఁ బడియుండెను. భగవాన్ తాకినంతమాత్రమునఁ దిరిగిలేచి శిష్యుఁడు 'నాకు కొడుకులుఁ కలరు. ఆస్తికలదు. వానినిగూర్చి నేను శ్రద్ధఁదీసికొనవలయును. నాకిప్పుడీ సమాధితోఁ బనియేమి?' యనిపలికెను.

(410) ప్రపంచమంతయుఁ బరబ్రహ్మమని గురువు చెప్పఁగావిని యొకరాజు చాలా సంతోషపడి లోపలికిఁబోయి భార్యతోఁ 'రాణికిని, రాణిదానికిని భేదములేదు. కనుక నీదాసీది నాకు రాణిగానుండు'నటంచనెను. రాణికిప్పుడు గుండెలలో రాయిపడినట్లున్నది. అంతట నామె తనభర్తగురువునుబిలిపించి దీనస్వరముతో 'అయ్యా! మీ బోధవలన నెంతపనిజరిగినదియో వింటిరా?' యని జరిగినవృత్తాంతమంతయు నుడివెను. గురువప్పుడామె కోపమును దుఃఖమునుఁ జల్లార్చి, 'నీవీదినమున రాజుకు భోజనముఁబెట్టునపుడొకగిన్నె యన్నమును నొకగిన్నె పేడయుఁ బెట్టుము' యని సలహాచెప్పెను. ఆహారమువేళవచ్చినపుడు రాజు, రాజగురువు యిద్దఱు భోజనమునకువెళ్ళిరి. భార్య గోమయముఁగలిగిన గిన్నెనుదెచ్చిపెట్టగా రాజుకువచ్చిన యాగ్రహమింతయని యెవ్వరుచెప్పగలరు? గురువంతట రాజునుఁజూచి, 'అయ్యా! నీవద్వైతజ్ఞానివి. గోమయమునకు నన్నమునకు భేదముగనిపెట్టుచున్నావ'ని పలుకగా రాజు కోపముఖుఁడై 'అద్వైతజ్ఞానివైన నీవీ గోమయముఁ దినఁగలిగినఁదినుమ'ని వచించెను. అప్పుడు గురువొక చిన్న జంతువుగామారి గోమయమునుభక్షించి తిరిగి మనుజుఁడాయెను. ఇంతటితో భూపతికిఁ జాలా సిగ్గువచ్చి తిరిగి తనరాణితో నెప్పుడు నట్లుమాట్లాడలేదు.

(411) లంకకువెళ్లుటకు రాముఁడు సముద్రమునకు వంతెనఁ గట్టవలసివచ్చెను. రామభక్తాగ్రేసరుండయిన హనుమంతుండు సముద్రము నొక్కదుముకుతో దాటెను.

(412) గోక్షీరములు గోవుదేహమంతటఁ బ్రవహించును. అంతమాత్రముననే దాని చెవులనుబట్టి లాఁగినఁ బాలురానేరవు. స్తనములఁబిండవలయును, అట్లే భగవంతుఁడు లోకమంతటనుండును. కాని నీవాయననుఁజూడలేవు. పూర్వకాలమందు మహాపురుషులు తపస్సుచేసుకొనుటవలనఁ బరిశుద్ధముకాబడినదేవాలయములలో భగవంతుఁడు త్వరగా దర్శనమిచ్చును.

(413) నదినిదాటుట కొకమనుజున కొకమహాత్ముఁడొకరక్షనిచ్చిపంపెను. దా

నిసహాయమువలన నీతఁడు రక్షఁగైకొనినవాఁడు, జలముపైఁగూడనడువఁజొచ్చెను. నది సగమువఱకుబోయినతరువాతఁ జిత్రముతోఁచి యారక్షను దెఱచిచూడ నందొక చిన్నకాగితముమీఁద భగవన్నామము వ్రాయఁబడియున్నది. దీనిరహస్యమిదియేనాయని పరిహసించెను. తత్క్షణము నదిలోమునిఁగిపోయెను. భగవన్నామముచేయఁగలచిత్రము లనేకములు. నమ్మిక ప్రాణమిచ్చును. సందేహము మరణమునుఁదెచ్చును.

(414) ఒకరాజొకవిప్రునకు మరణశిక్షవిధించి యేపనిఁజేసిన నీ పాప పరిహారమగునని యడుగుటకు నొకమహాపురుషుయాశ్రమమునకు వెళ్ళెను. ఆయన యాశ్రమమందు లేఁడు. కుమారుఁడుమాత్రముండెను ఈకుమారుఁడు సంగతియంతయువిని 'భగవన్నామమును మూఁడుపర్యాయములుతలఁచుకొనుము. నీపాపము పరిహారమైపోవు'నని చెప్పెను. ఇంతలో మహాపురుషుఁడువచ్చి కుమారుఁడుచెప్పినదివిని 'ఈశ్వరనామము నొక్కతూరి తలఁచిననే కోట్లజన్మములనుండిచేసిన పాపములునశించిపోవును. ఓమూర్ఖా! నీభక్తి యెంతహీనమయినది. మూఁడుమార్లుస్మరించమని చెప్పనేల? ఇంతభక్తిహీనుఁడవయిన నీవు వెళ్ళి ఛండాలుఁడవగుము'ని పలికెను- తండ్రియాజ్ఞ శిరసావహించి కుమారుఁడు తరువాత, రామాయణములోఁజెప్పఁబడిన గుహుఁడాయెను'

(415) 'అత్యాశ, అభిమానము, భయము' వీనినిగలవారికెన్నఁడు నీశ్వరుఁడుకనఁబడఁడు.

(416) బంధింపఁబడినయాత్మఁగలవాఁడు మానవుఁడు- స్వేచ్ఛామానసముగలవాఁడు భగవంతుఁడు.

(417) పృథివ్యాపస్తేజో వాయురాకాశములసంబంధముఁగలిగి పరబ్రహ్మముదుఃఖము ననుభవించును.

(418) దేనితోఁగప్పఁబడని వట్టియద్దముపై గుర్తుపడనేరదు- కాని ద్రవాదులఁబూసినపుడు దర్పణముపై గుర్తులుపడును- బొమ్మలగుపడును- మానవహృదయముఁగూడ నిట్టిదియే- ఇది భక్తియనుదానితోఁగప్పఁబడినఁగాని దానిలో భగవద్రూపములు కనఁబడనేరవు.

(419) సామాన్యముగా బావులలో నీరులోతుగానుండి తోడుకొనుటకుఁ గష్టముగానుండును- కాని వర్షాకాలములో ననాయాసముగా నెక్కుడయిన నీరుదొరకును- అట్లే సామాన్యముగా విశేషముతపస్సుఁజేసిన నీశ్వరుఁడుకనఁబడును- కాని యవతారపు

రుషుఁడు పుట్టినపుడు సకలప్రదేశములందు ననాయాసముగా భగవంతుఁడు దర్శనమిచ్చును.

(420) భగవంతునకు మానవునకుఁగలసంబంధము సూదంటురాయికి నినుమునకుఁ గలసంబంధమువంటిది. కాని యేయనవలన మానవునిహృదయ మేల నాకర్షింపఁబడదు? పూర్తిగా మట్టిలోఁగూరుకొనిపోయినయినుమును సూదంటురాయి యాకర్షింపలేదు. అట్లే మాయలోఁజిక్కినమనస్సు దేవునివలన నాకర్షింపఁబడదు. చుట్టునున్న మంటిని నీటితోఁగడిగివేసిన సూదంటురాయి యినుమును నాకర్షించును. అట్లే మనస్సునుఁజుట్టుకొనియున్న జిజ్ఞాసను మాయనుఁ బ్రార్థనలనఁబడు కన్నీటిచేతఁ గడిగివేయుము. అప్పుడు తత్క్షణము భగవంతునిచే నాకర్షింపఁబడును.

(421) భూమిఁద్రవ్వి పాటుపడి పూడిపోయినభావినిఁగనుఁగొనిన పురాతనవాస్తుశాస్త్రవేత్తవంటివాఁడు సిద్ధపురుషుఁడు. నీరుపడనిస్థలమునందుఁగూడ భావిని ద్రవ్వించు నింజనీరువంటివాఁ డవతారపురుషుఁడు. ముక్తిఁబొందుటకుఁ జేరువనున్న వారికి సిద్ధపురుషులు ముక్తినిప్పింతురు. ప్రేమయనుమాటలేక నెడారివలె నెండియున్న హృదయముఁగలవారిని నవతారపురుషులు రక్షింపుదురు.

(422) గురువు మధ్యవర్తివంటివాఁడు. వివాహముఁజేయువాఁడు ప్రియునిఁ బ్రియురాలినిఁ గలుపురీతి గురువైనవాఁడు మానవుని భగవంతునిఁ గలుపును.

(423) నూనె కాగితముపై వ్రాయుటకు వీలుగాదు. అట్లే 'విశేషభోగము, దుర్గుణము' వీనిఁగలమనస్సు దైవభక్తికిఁదగదు. నూనెకాగితమును సీమసున్నముతో రుద్దిన వ్రాయుటకు వీలగునట్లే పైఁజెప్పఁబడినట్టి హృదయమును 'వైరాగ్య'మను సీమసున్నముతో రుద్దిన నాత్మైకవృద్ధికలుఁగును.

(424) ఒకవిధమయినపురుగుకలదు. దానికి పులికోచయను పేరు. ఇదికుట్టిన మందులేదు. కాని కుట్టగానే పసుపుచెట్టువేళ్ళతో సేవించిన నాపుండుకుదురును. కొంచమాలస్యమయిన నేమందువలనను బ్రయోజనముండదు. అట్లే నరుఁడు 'ధనము, కోరిక' యనఁబడు పురుగుచేతఁ గుట్టఁబడిన తక్షణము వైరాగ్యమనువేరుచే సేవింపవలయును. లేనియెడల నాతనికి నాత్మజ్ఞానాభివృద్ధికలిగి బాగుపడఁడు.

(425) పిల్లలమనస్సు రంగువేయఁబడని తెల్లగుడ్డవంటిది. ఇఁక పెద్దవారిమనసు రంగువేయఁబడియుండి మఱియేరంగును వేయుటకు వీలుపడని గుడ్డవంటిది.

(425) భాగ్యవంతుఁడయిన యొకమార్వారి భగవానునిఁజూచి 'అయ్యా! నేను సమస్తమునువిడిచినాను. ఇక నాకెందువలన భగవంతుఁ డగుపడ'దని యడిఁగెను. అప్పుడు భగవాన్ 'నీమనస్సు నూనెఁబోసుకొను తోలుసంచివంటిది. నూనెనంతయు వంచి వేసినను నింక నాసంచి వాసనఁగొట్టుచుండును. అట్లే నీవు సమస్తమును విడిచినను నింక బూర్ణముగ విషయములందుఁ గోరికయుణఁగలేద'ని బదులు చెప్పెను.

(426) కలకత్తాకు వెళ్లుబాట లనేకములుగలవు. సందేహంగారు (Mr. Doubtful) కలకత్తాకుఁ జాలదూరమునమున్న యొకగ్రామమునుండి బయలుదేరి మార్గములోఁ గలకత్తాకుబోవు దగ్గరమార్గమేదని యొకమనుజునినడిఁగెను. 'ఈదారినే పోవలసిన' దని యాతఁడు చెప్పగాఁ గొంతదూరముపోయి 'యిదియేనా కలకత్తాకు దగ్గిరమార్గమ'ని యింకొకరినడిఁగెను. ఈప్రశ్నవిని యాతఁడు, 'కాదు. ఇదికాదు. వెనుకకుఁబోయి యెడమ ప్రక్కగానున్న మార్గమున వెళ్ళవలయున'ని ప్రత్యుత్తరమివ్వగా సందేహముగా రట్లు చేసిరి. ఇప్పుడింకొకమనుజుఁ డింకొకత్రోవనుజూపెను. ఈవిధమున నడకసాగక నొక బాటనుండి మఱియొకబాటకు వెళ్లుటయందే యాదినమంతయుఁ గడుపఁబడెను. మొదటఁజెప్పఁబడిన మార్గముననే యీసందేహముగారు కలకత్తాఁబోవలసినది. అట్లే భగవంతునిఁ జేరఁగోరువాఁ డొక్కమార్గదర్శినిమాత్రమే కోరవలయును.

(428) ఇతరదేశభాషను బూర్తిగాఁ జదువనివాఁడు మాట్లాడునప్పు డాభాషాపదము లుపయోగింపఁజూచును. కాని పూర్తిగఁజదువుకొనినవాఁడు తన స్వంతభాష మాట్లాడుచుఁ బరభాషాపదముల వాఁడనేవాఁడఁడు. మతమునందు వృద్ధిఁగాంచినవారి స్థితియు నిట్టిదియే.

(429) వట్టిచెంబులో నీరుఁబోయునపుడు శబ్దము కలుగును. కాని నిండుచెంబులోఁబోసినపుడే శబ్దముకలుగును. ఆవిధముననే భగవంతునిఁజూడనివాఁ డాయనగుణములఁగూర్చి మహిమలఁగూర్చి యూఁగకబడాయిఁ గొట్టుచుండును. కాని భగవంతునిఁగనుఁగొనినవాఁడు శాంతిఁగల్గి మాట్లాడకనుండును.

(430) కల్లుఁద్రాగినవాఁడొకప్పుడు తనచొక్కాయిని టోపీగాను నింకొకసమయమునందు కాలికిమేజోళ్ళగా నుపయోగించును. అట్లే భగవజ్జ్ఞానమువలనఁ బిచ్చిపట్టినవానికి బహిర్ప్రపంచజ్ఞానముండదు.

(431) 'కోరిక, ధనాశ' ఇవి యున్నంతవఱకు మానవునకు భగవంతుఁ డగుపడఁడు.

(432) నరుఁడు పుట్టినపుడు విద్యావిద్యలరెంటిని గలిగియుండును. జన్మమెత్తినపుడీరెండు సమముగానుండును. ఈరెండు త్రాసుపళ్ళెములవంటివి. జన్మమెత్తిన తత్క్షణము ప్రపంచమొకదానిలోఁ బ్రపంచసుఖములనుంచును. భ్రమఁబుట్టించని విషయముల రెండవపళ్ళెమునందుఁ బెట్టును. మనము ప్రపంచసుఖములున్న పళ్ళెమునుఁగోరిన మనము క్రిందికిఁగ్రుంగిపోవుదుము. రెండపళ్ళెముఁగోరిన భగవంతునివైపునకుఁ దేలిపోవుదుము. అందువలన బాగుపడుదుము.

(432) సత్యమును మాట్లాడువారు మాత్రమే యీశ్వరునిఁజూడఁ గలుగుదురు.

(433) ముళ్ళున్న యడవిలో వట్టికాళ్ళతో నడచుట కడుదుర్లభము. కాళ్ళకుఁ బాదరక్షలఁదొడుగుకొనిగాని లేక నడవియంతయుఁ జర్మముతోఁ గప్పించిగాని వెళ్ళవచ్చును. ఈ చివరి యుపాయముఁ జేయుట కష్టముకనుకఁ జెప్పులఁదొడుగుకొని నడుచుటయే తేలిక. తద్విధముననే లోకములో మనుష్యులు కామలోభాదులచేత నడ్డగింపఁ బడుచున్నారు. అన్ని కోరికలఁ దీర్చుకొనుటవలనఁగాని లేకఁగోరికల నణచి వేయుటవలఁగాని సౌఖ్యముకలుగవచ్చును. కోరికలఁ దీర్చుకొనినకొలఁది క్రొత్తవిపుట్టుచుండును. కనుక నీ యుపాయము మనకుపయోగపడదు. ఇందుమూలముగ రెండవదానినే యవలంబింపవలయును. కోరికలనణఁచి విజ్ఞానముఁగల్గియుండుట చాలామంచిపని.

(434) "1 ఫలమునుండి కారణమునకుఁబోవుట 2 కారణమునుండి ఫలమునకు వచ్చుట" అనియుక్తి రెండువిధములు, మొదటితరగతియుక్తి నవలంబించి సృష్టినాలోచించుకొనిపోయిన భగవంతునియొద్దకుఁ బోవుదుము. భగవంతునిఁజేరి రెండవ తరగతియుక్తి నవలంబించిచూచిన సృష్టికంతకు నాయనయేకారణమనియుఁ బ్రతివిషయము, పదార్థమునందు నాయనకలఁడనియుఁ దెలియవచ్చును. అరటిచెట్టు మట్టలనొకటి తరువాతనొకటిఁదీసివేయుటవంటిది మొదటిపద్ధతి. తిరిగియొకమట్టపై నొకటి పెట్టుటవంటిది రెండవపద్ధతి.

(435) "పిచ్చివాండ్రు, త్రాగుబోతులు, పిల్లలు" వీరు సత్యమునుఁగూర్చి పలుమారు ముచ్చటించుచుందురు.

(436) "కామక్రోధాదులు మానవుని నెప్పుడు వదలును?" అని యడుగఁబడి భగవాన్, "ఈ కామక్రోధాదులన్నియు నెంతవరకు విషయాసక్తి మనకుఁగల్పించునో యవి యంతవరకు మనశ్శత్రువులు. విషయాసక్తినిఁ బోగొట్టి యెప్పుడవి మనహృదయముల భ

గవంతుని వైపునకు ద్రిప్పినచో యప్పుడు మనముఖ్యమిత్రములగును- విషయములయందుఁ గల కోరికను దేవునిఁజూచుటయందుఁగల కోరికగాను, దమసోదరులందు పడు కోపము భగవంతుఁడింకను దర్శనమివ్వనందులకు వచ్చిన కోపముగానుమార్పవలయును- ఇట్లుమార్పవచ్చునుగాని నిర్మూలముఁజేయలేము.

(437) శ్రాద్ధకర్మకుఁజేయఁబడిన పాకమును భుజింపకుము- ఏలయనిన నది దైవభక్తిని,ప్రేమను నశింపఁజేయును- ఇతరులకొఱకు బలులనిచ్చు బ్రతుకుపురోహితుని యింటిలోఁగూడ భోజనముఁజేయకుము-

(438) తెలిసియైనఁ దెలియకనయిన నమృతత్వమనఁబడు సరస్సులో మునుఁగువారమర్త్యులగుదురు- అట్లే తెలిసియో తెలియకనో భగవన్నామముఁ దలఁచువారు తక్షణమమర్త్యత్వమునుఁ బొందుదురు-

(439) గర్వపడుట యతిపాపము- కాకి 'నేనెంత తెలివిఁగలదాన'నని తలఁచును. అదియెప్పుడు వలలోఁబడదు- ఆపత్తురానున్న సమయమునఁ దెలిసుకొని తక్షణమె గిరిపోవును- అన్నమునుఁ జమత్కారముగా నపహరించును- కాని మలిన పదార్థములఁ గూడఁదినును- కనుక నెక్కువ తెలివిఁగల్గి యుండుటవలనఁగాని, చిన్న వ్యాజ్యములఁ బట్టెడువకీలు తెలివియుండుటవలనఁగాని వచ్చుఫలితమిట్టిది-

(440) జలములో నొకగిన్నెనుంచిన దానిలోపల, దానిపైన, దానిచుట్టు నీరుండును గదా- అట్లేభగవంతునిలో మునిఁగిపోయినవాఁడు తనచుట్టు సర్వస్థలములయందు భగవంతుఁడే యున్నాఁడని తెలుసుకొనును-

(441) బ్రతికియుండి చనిపోయినవాఁడు నిజమైనమానవుఁడు. అనగాఁ జచ్చిపోయినవానివలెఁ గామము, కోరిక మొదలగునవిలేకుండ నుండువాఁడు మానవుఁడని పిలువఁబడుట కర్హుఁడు- నీనికినేమాత్రము కామచిహ్న మగుపడినను భగవద్దర్శనము కలుగనేరదు- కనుక నీకుఁగల కొద్దికోరికల నన్నిటినిఁదీర్చుకొని తృప్తిపడి పెద్దకోరికలను విజ్ఞానమువలనను యుక్తివలనఁ జంపివేయుము.

(442) 'శివ (జ్ఞానము), శక్తి' ఈరెండును సృష్టికివవసరము- నీటిసహాయములేకఁ గుమ్మరివాఁడు వట్టిమట్టితోఁ గుండలఁజేయలేఁడు- నీరుతప్పకఁగావలయును- అట్లే సృష్టిఁజేయుటకుఁ గేవలము జ్ఞానముండినఁజాలదు- శక్తిగూడ నుండవలయును.

(443) ఋషియొద్దకుఁగాని దేవాలయమునకుఁగాని రిక్తహస్తములతోఁ బోవకుము- అచ్చటనర్పణఁజేయుటకు నేదోయొక వస్తువును (స్వల్పఖరీదుఁగలదయినను) దీసికొనిపొమ్ము-

(444) భగవంతునిఁజూచుటయెట్లు? దేహమును, మనస్సును, ధనమును వ్యయపఱచి యాసక్తిఁగల్గి కష్టించిన నీశ్వరుఁడు కనఁబడును-

(445) దైవత్వమువచ్చుటకుఁ బూర్వమునరునకు మానుషత్వము చచ్చిపోవలయును- ఈదైవత్వమును జగన్మాత యగుపడుటకుఁబూర్వము నశించవలయును- దైవత్వము నశించినవానియందుండి జగన్మాత శృంగారముగ నృత్యముఁజేయును-

(446) నీగురువునుఁ బరులునిందించుచున్నపుడు నీవునెమ్మదిగా నూరకుందువు. ఆయన నీ తలిదండ్రులకంటె గొప్పవాఁడు- నీ యెదుట నీతలిదండ్రుల నిందించిన నూరకుందువా? తుదకుఁ బోట్లాడియైన నీవునీగురువుమర్యాద నిల్పుము.

(447) "మనోనిశ్చలత, ఆసక్తి" ఇవియెక్కువగానున్నచోట భగవంతుఁడుత్వరలోనగుపడును-

(448) ప్రపంచమెటువంటిది? ఆమ్రఫలమువంటిది ప్రపంచము- ఈ ఫలమునకుఁ దోలు, టెంక నధికముగానుండి పిప్పితక్కువగనుండును- దీనినిఁదిన్నయడల శూలనొప్పి వచ్చును-

(449) గురువనిశిష్యుఁడని లేకున్నస్థలమెంతచిత్రముగా నుండును! బ్రహ్మజ్ఞానముఁగూడ నటువంటిదియే- ఒకపర్యాయము దానిఁబొందఁగల్గినవానికి గురుశిష్యభేదము లుండవు.

(450) కుమ్మరియొద్ద గుండెలు, జట్లు, మూకుళ్లు, బిడతలుండును- అవియన్నియు మంటితోఁజేయబడినవియేగదా- అట్లే దేవుఁడు వివిధనామములతో వివిధరూపములుగా వివిధకాలములందుఁ బూజింపఁబడును-

(451) అద్వైతజ్ఞానము చాలనున్నతమయినది- అయినను మొదటమనము సేవకులవలె మనయధికారియైన భగవంతునకుఁ బూజసల్పవలయును- ఇదియే సులభమార్గము. దీనివలన భగవత్సన్నిధానమునకు శీఘ్రముగాఁ బోవుదుము-

(452) పూర్ణాభక్తి ప్రేమలఁగల్గి సర్వమును దేవునకు విడుచువాఁడు త్వరలో భగవన్మందిరమునకుఁ జేరును-

(453) నకిలీకూతలన్నియు నొక్కటే యైనట్లు జ్ఞానులమాటలన్నియు నొక్కటే-

(454) వడ్లకొట్టుముందు మూషకములఁబట్టుటకు బోనులు పెట్టఁబడును. వీనిలో నేమిగానా కలదనివచ్చి యెలుకలువీనిలోఁ బడిపోవుచుండును. తప్పించుకొనిరాలేకఁ దుదకు మృతినొందుచున్నవి. ఆత్మగూడనట్టిదియే. ఇది సచ్చిదానందముయొక్క గడప పైనిలిచియుండును- తన్నిత్యసుఖము ననుభవింపలేక నిమిషమాత్రములయిన యీ భూలోకసుఖములవలన నాకర్షింపఁబడి మాయయనఁబడు బోనులోఁబడి చనిపోవుచుండును.

(455) పదునాల్గు సంవత్సరములు తపస్సుఁజేసి యొకఁడు నీటిపైనడచు శక్తిని సంపాదించెను. ఇంతఘనకార్యముఁజేసితినని సంతోషఁపడి గురువుయొద్దకు నేగి తద్వృత్తాంతముఁ జెప్పఁగావిని గురువిసుకుఁదోచ, "ఛీ, పదునాల్గు సంవత్సరములు తపస్సుఫలమిదియేనా? నీవిప్పుడు సంపాదించినది యొక్కపైస యనుమాట. ఏలయనిన సామాన్యులొకపైసయిచ్చి కాలువను బోటుమీద దాటరేరా? నీవుచేసినకార్య మిదియేగదా" యని బదులు పలికెను.

(456) భగవాన్ యొక్క శిష్యుఁడొకఁడు తలఁపులఁజదువుశక్తి (Thought-reading)ని సంపాదించెను- మహానందముతోదీనిని గురువునకుఁ జెప్పనీయక కోపముతో, "నీకు సిగ్గులేదా? ఇట్టిస్వల్పవిషయములయందేల నీబలమునువ్యయపఱచుకొనెదవు?" అనివచించెను-

(457) కండ్లకుగంతలఁగట్టినఁగాని బెదురుగుఱ్ఱము తిన్నగా నడువనేరదు. అట్లే విషయాసక్తుఁడయినవానికి వివేకవైరాగ్యములను కంటిమూతలఁ(Eye-flaps) గట్టినఁగాని సన్మార్గమున నే నడువఁజాలఁడు-

(458) మూలికల నౌషధముల నిచ్చుచు సాధుననిచెప్పువాఁడు నిజమయిన సాధువుకాఁడు- అటువంటివాని సాంగత్యముఁజేయకుము-

(459) దుర్లభమయిన మానవజన్మఁబొంది భగవంతునిఁ గనుఁగొనఁ బ్రయత్నించనివాని జన్మవృథాయగును.

(460) అనేకమందిచేత గౌరవింపఁబడి విధేయతఁజూపబడువానికిఁగల భగవద్భక్తికంటె నట్టిగౌరవములేనివానిభక్తి తక్కువ.

(461) నారదునకొకతూరి నాయంతవారులేరని గర్వము పుట్టినదని భగవంతుఁడైన శ్రీకృష్ణుఁడు తెలుసుకొని, "నారదా! నేను చెప్పుచున్న స్థలమునకు వెళ్ళుము. అచ్చట నాభక్తుఁడొకఁడుకలఁడు. కనుక నాయనసాంగత్యముఁ జేయుము." అని చెప్పెను. నారదుఁడక్కడికిఁజని యొకవ్యవసాయకునిఁగాంచెను. ఈతఁడు నిద్రలేవగానే 'హరీ' యని యనుకొని తరువాత బగలంతయుఁ గృషిఁజేసి తిరిగి పండుకొనువేళ 'హరీ' యని యొక్కతడవననుకొని పరుండువాఁడు. అప్పుడు నారదుఁడు "వీఁడెక్కడిదైవభక్తుఁడు! ఈతనియొద్ద భక్తిచిహ్నములేవే"వని తలఁచి కృష్ణునియొద్దకు వెళ్ళి యీసంగతినంతయుఁ జెప్పెను. అంతట శ్రీకృష్ణుఁడు, నారదా! ఇదిగో యీగిన్నెలోఁ బూర్తిగా నీరుకలదు. ఒక్కబొట్టుఁగూడఁ గ్రిందఁబడకుండ దీనినిఁబట్టుకొని యూరంతయు దిరిగిరావలసినదని చెప్పెను. నారదుఁడట్లు తిరిగిరాగాఁ గృష్ణుడు, "నీవు దారిలో నన్నెన్నితడవలు తలఁచుకొంటివ"ని ప్రశ్నించెను. ఈప్రశ్నకు నారదుఁడు, "ఒక్కతూరిగూడఁ దలఁపలేదు. నాదృష్టియంతయు నీగిన్నెమీదనేయున్నద"ని ప్రత్యుత్తరమివ్వనప్పుడు శ్రీకృష్ణుఁడు, "ఆకాపంత పెద్దసంసారము నీదుకొనుచు నన్ను దినమునకు రెండుపర్యాయములు తలఁచుచుండును. ఇఁక నీవీ చిన్నగిన్నెనుఁ బట్టుకొనివచ్చునపుడు నన్నుఁ దలఁచుకొనక పోతివి"అని వాక్రుచ్చెను.

(462) కలవానియింటినిఁగూర్చి భాగ్యమునుఁగూర్చి విచారించువారనేకులుందురు. కాని యాయనను స్వంతముగా వెళ్ళిచూచువారు కొద్దిమందియుందురు. అట్లే శ్రుతిస్మృతులనుఁగూర్చి చదివి మహోపన్యాసములనిచ్చువారనేకులుందురుగాని కష్టించి భగవంతునిఁ జూడవలయునని యనుకొనువారరుదు.

(463) ఒకఁడు, "నేను పదునాలుగు సంవత్సరములనుండి యీశ్వరునిఁగనుఁగొనుటకుఁ బ్రయత్నించుచున్నాను. ప్రతివారు చెప్పినవిధమున నడుచుకొంటిని. యాత్రాస్థలములన్నింటికి వెళ్ళి చూచివచ్చినాను. అనేకమందిసాధులను మహాత్ములనుఁజూచినాను. ఇప్పటికి నాకేబదియైదుసంవత్సరములుకలవు. ఇంతవఱకు నాకేమాత్రము లాభమగుపడలేద"ని భగవానునితో నొకపర్యాయము చెప్పెను. ఈయన "ఆసక్తి, భక్తిఁగలిగి కొలిచినవారికి నీశ్వరుఁడు తప్పక నగుపడును. ఈసంగతినే తిరిగితిరిగి చెప్పుచున్నాను. నన్నుఁజూచి యుత్సాహముఁబొందుము. నిరుత్సాహుఁడవు కాఁబోకుము"ని ప్రత్యుత్తరమిచ్చెను.

(464) కొందఱుపుత్రులుకలుగలేదని మఱికొందఱు భాగ్యముకలుగలేదని చింతిల్లుదురు. కాని భగవంతుఁడగుపడలేదని చింతించువా రొక్కరులేరు. ప్రయత్నము జేసినవానికి నాయన తప్పక దర్శనమిచ్చును ఆయనకనఁబడలేదని యేడ్చినఫలముకలదు.

(465) గంగానదిలో సమస్తమయిన చెడుపదార్థములుఁద్రోయఁబడినను దాని పవిత్రత తగ్గలేదుగదా. అట్లే గురువునకుఁ గొద్దిలోపములు, దప్పులు, నిందలు నున్నను నాయన పవిత్రత తగ్గదు.

(466) భగవంతుఁడు కావలయునని కోరువారికి దర్శనమిచ్చును. ఈ వాక్యము యొక్క నిజమును నీ వీజన్మములో నేకనుఁగొనవచ్చును. మూఁడుదినములు నిజమయినయాసక్తిఁగలిగి పనిఁజేయుము. నీవు జయముకలుగునను మాట నిశ్చయము.

(467) ఈ కలికాలములో భగవదనుగ్రహమును సంపాదించుకొనుటకు మూఁడు దివసము లాసక్తితోఁ జేయఁబడిన ప్రార్థనచాలును.

(468) ఒకపర్యాయ మొకస్థలమున నేను విత్తులుతీయఁబడిన యెద్దుల రెంటింజూచితిని. ఆవొకటి యాదారినిఁబోవుచున్నది. ఒకయెద్దు కామముఁగలిగి యాయావుపై నెక్కుటకుఁ బరుగెత్తెను. రెండవది యూరకనుండెను. ఇట్లు జరుగుట నాకాశ్చర్యముగ నుండి విచారింపఁగా నీ రెండవయెద్దు పెద్దదయినతరువాత విత్తులుతీయఁబడి యావులపైఁ బంపఁబడినదనియు మొదటియెద్దు చిన్నప్పుడే విత్తులుతీయఁబడినదనియుఁ దెలిసినది. అలవాటుయొక్క మహిమయిటువంటిది. పసితనమునందు సన్యాసులగువారు స్త్రీలఁజూచినను గామపీడితులుకారు. ప్రపంచసుఖములననుభవించి వృద్ధాప్యమున సన్యాసులగువారు మనస్సునిల్పుకొను శక్తిలేక గామసుఖమునే కోరుచుందురు.

(469) తలకాయ కొట్టివేయఁబడినను గొఱ్ఱెమొండెము కొంచెముకాలము కొట్టుకొనుచుండును. అహంకారమిట్టిదియే. స్వేచ్ఛాత్మఁగలవారికి నహంకారముండదు. జీవయాత్రఁగడపుటకుమాత్రము కొద్దిగా మిగిలియుండును. తిరిగి వ్యవహారములచేత బంధింపఁబడుటకు నీయహంకారముచాలదు.

(470) 'నేను జీవుఁడన'ని యనుకొనువాఁడు నిజముగా జీవుఁడేయగును. 'నేను భగవంతుఁడన'ని యనుకొనువాఁడు భగవంతుఁడేయగును. తలఁపులనుబట్టియే మనుజుఁడుండును.

(471) అనేకమంది యతిదీనముగా 'మేము మట్టిలోనుండు పురుగులవంటివార' మని తలఁచుచుందురు. కాలక్రమమున వారు నిజముగాఁ బురుగులవలె దుర్బలులై పోవుదురు. నీవెప్పుడును దీనముగానుండకుము. నిరుత్సాహుఁడవుకాకుము. 'నిరుత్సాహము, నిరాశ' ఇవి యభివృద్ధిమార్గమున కడ్డమువచ్చు పరమశత్రువులు. మనుజుఁ డెట్లుతలఁచుకొనునో యట్లుండును.

(472) ఈలోకములో సుఖమునిచ్చు ప్రతివస్తువును నిత్యసుఖమునుఁ గొంత యిచ్చుచుండును. ఈ రెండువిధములయిన సుఖములకునుగలభేదము మంచి పంచదారకును బూర్తిగాఁ దయారుకాఁబడని పంచదారకునుఁ గల భేదమువంటిది.

(473) సూర్యుఁడు సమస్తప్రపంచమునకు వెలుతురును వేడిమిని నిచ్చుచున్నాఁడు. మేఘములు తనకడ్డమువచ్చి తనకిరణములను భూమికిఁబోకుండఁజేసిన నేమియుఁ జేయఁజాలఁడు. అట్లే యహంభావత్వ మాత్మనుఁ గప్పియుండునంతవఱకు భగవంతుఁ డేమియుఁ జేయఁజాలఁడు.

(474) "(1) సత్పదార్థమునుగనుఁగొని శాంతివహించి యితరులసంగతి దలఁచక దమకుఁదామే నిత్యానందము ననుభవించువారు. (2) వీరివలె నానందమునుఁబడసి దాని ననుభవించుటకు నితరులనుఁగూడ రమ్మనిబిల్చువారని పూర్ణజ్ఞానులలో రెండుతరగతులవారు కలరు.

(475) సత్యము నొక్కమాటలోఁ గనుఁగొనఁదలఁచిన నాయొద్దకురమ్ము. అనేక మాటలలోఁ గనుఁగొనవలయుననిన నుపన్యాసకులయొద్దకు వెళ్లుము. 'సత్యమును నా కొక్కమాటలో జెప్పుమ'ని యడుగఁబడి భగవాన్ 'ప్రపంచముసత్పదార్థము. బ్రహ్మము సత్యపదార్థము. ఇదియే సత్యమ'ని బదులుచెప్పెను.

(476) నేనుచేసినత్యాగమును, నేనీశరీరమునుధరించుటకుఁ బూనినబరువును నెవ్వరు తెలుసుకొనఁగలరు? భగవంతుఁ డవతారమెత్తినపుడాయన యెంత త్యాగముఁ జేయునో యెవ్వరికిఁ దెలియదు.

(477) వడ్రంగియొక్క పట్టెడనుఁజూడుము. దానినిఁజాలఁ గఠినముగాఁ గొట్టుదురు. అయినను నది తనస్థానమునుమార్చదు. మానవులుదానిఁజూచి యోర్పును సహిష్ణుత నేర్చుకొనవచ్చును.

(478) అప్పులలోఁ దలమునుకలు మునిఁగినవాఁ డొకప్పుఁ డప్పుల నెగవేయఁదలఁచి పిచ్చివానివలె నటించెను. మందులు మాకులు నేమియుఁ బ్రయోజనముగాకుండపోయె

ను. ఆతనికి మందులనిచ్చినకొలఁది యాయనపిచ్చి యెక్కుడాయెను. నిజముఁగనుఁగొని యొక వైద్యుఁడీపిచ్చివానిఁ జాటునకుఁగొనిపోయి 'నీవేమిచేయుచున్నావు. పిచ్చివాఁడవుగా నటించిన నిజముగాఁ బిచ్చివాఁడవగుదువు. ఇదివఱలోనే కొన్ని పిచ్చిచిహ్నములు కనఁబడుచున్నవ'ని చీవాట్లు పెట్టెను- ఈమాటలు కొంతఫలమునిచ్చినవి- అప్పులోమునిఁగియుండువాఁడు పిచ్చివాఁనిగానటించుట మానెను- మనమెట్లునటింతుమో యట్లు కొన్నిదినములకగుదుము. కాలక్రమమున నటనయే నిజమగును.

(479) భగవంతుఁడందఱిలోఁగలఁడు- కాని యందఱు భగవంతునిలో లేరు- అందువలననే వీరు కష్టములననుభవించుచుందురు-

(480) ఎంతవఱకు పిల్లవానివలె జ్ఞానముఁగలిగి సాధారణత్వముఁబొందవో యంతవఱకు భగవత్సాక్షాత్కారముఁ గాంచనేరవు- నీవుఁదెలిసినప్రపంచవిషయమంతయు మఱచిపొమ్ము- పసిపిల్లవానివలె లోకమునెఱుంగకుము- అప్పుడు నీకు సత్పదార్థజ్ఞానము కలుఁగును-

(481) నెమ్మదిఁగలిగి సిగ్గుతోఁగూడినవారై పతివ్రతలుగా నుండువారినిఁజూచినపుడు పవిత్రస్త్రీవేషముఁగలిగియున్న జగన్మాతయని తలఁచెదను. సిగ్గులేక నిష్టమువచ్చినట్లు తిరుఁగు దుష్టచేడియలఁజూచినపుడు మఱియొకరూపముననాడుచున్న జగన్మాతయని యనుకొందును

(482) 'ఒకటి'ను సంఖ్యతరువాత సున్నలఁజేర్చి యెంతసంఖ్యనయినఁ జేయవచ్చును- కాని యాయొకటినిఁదీసివేసిన మిగులుసున్నలకు విలువయుండదుగదా! ఒక్కఁడయినభగవంతునకు జీవుఁడు కలిసియున్నంతవఱకు ఫలముండును- కాని కలసియుండనపుడు ఫలమేమాత్రమునుండనేరదు-

(488) అట్లే భగవంతునితో జీవుఁడు కలసియుండి యాయనకొఱకు సమస్తము జేయుచుండిన నంతకంతకు లాభ మెక్కుడగుచుండును- ఇట్లుగాక దేవునిఁదలఁచుకొనక సమస్తముఁ దన గొప్పతనమునకే చేయుచుండిన లాభమనుమాటయుండదు-

(484) నేనెట్లు వస్త్రముల నొకప్పుడుధరించి మఱియొకసమయమున విడచివేసి దిగంబరినై యుందునో యట్లే యీశ్వరునకు గుణము లొకప్పుడుకలవు- మఱియొకవేళ నుండవు- శక్తితోఁగూడుకొనిన బ్రహ్మము సగుణబ్రహ్మము- అప్పుడాయనకునీశ్వరుఁడని పేరు-

(485) స్వేచ్ఛాత్మను మాయకవ్వకొనియుండునా? ఆభరణములు కేవలము బంగారముతోఁజేయఁబడక నేదోయొకటి కొంతకలసినబంగారముతోఁజేయఁబడును- మానవుఁడు దేహధారియై యుండునంతవఱకుఁ గొద్దిగానయిన మాయనుగలిగి యుండవలయును- ఇదిలేనియెడల లోకవ్యవహారమేమియుఁ జేయఁజాలఁడు- మాయనుండి పూర్తిగా విడుదలయగువాఁ డిరువదియొక్కదినములకంటె నెక్కువకాలము బ్రతుకఁజాలఁడు-

(486) విషయాసక్తుఁడయినవాఁడు జ్ఞానికిఁగల యంతజ్ఞానమును బుద్ధినిఁ గలిగియుండవచ్చును- యోగిచేయునంతకష్టముఁ జేయవచ్చును- సన్యాసిచేయు త్యాగమునుఁ జేయవచ్చును- కాని యాయనకష్టమంతయు నిష్ఫలమగును- ఈయన వీనిఁజేయు పద్ధతి మంచిదిగాదు- ప్రపంచముకొఱకై చేయుచున్నాఁడు- గౌరవమును, గీర్తిని, భాగ్యమును సంపాదింపఁదలఁచినాఁడు- కాని భగవంతునిఁదలఁచుట వీలులేదు-

(487) పరులుప్రార్థించుచోట నీవుఁగూడ బ్రార్థింపుము- పూజలవల్ల ఫలములేకపోలేదు-

(488) చాకలివాఁడు మురికిగుడ్డలఁదెచ్చి యింటినిండవేయును- ఇవి వానిస్వంతముకావు- ఉతికి బాగుఁజేసి పరులకిచ్చివేయఁగాఁ దిరిగివానియిల్లు విడుదలయగును- స్వంతముగా నాలోచింపలేనివారు చాకలివానివంటివారు- ఎప్పుడు నీవటువంటివాఁడవు కాఁబోకుము-

(489) 'పప్పు, పులుసు, పచ్చడి' ఇన్నియు నొక్క పప్పుతోఁ దయారుచేయుదురు- వీనిలో దేనినిఁగోరువారు దానినిఁగోరి భక్షింపవచ్చును- అట్లే భగవంతుఁ డనేకరూపముల ననేకనామములం గలిగియున్నాఁడు- కనుక నెవ్వరి కిష్టమయినరూపమును వారు దానినే పూజింపవచ్చును- భగవంతుఁడు కొందఱికిఁ దండ్రియుఁ గొందఱికిఁ దల్లియుఁ గొందఱికి భర్తయు నైయున్నాఁడు.

(490) ఒకఁ డొకక్రొత్తయూరికిఁబోయిన నక్కడ రాత్రిపూటనుండి పరుండుటకు స్థలముఁగుదుర్చుకొని యాతఁడక్కడనుండి యిష్టమువచ్చినట్లు పట్టణమందుఁ దిరుగవచ్చును- స్థలమునుఁ గుదుర్చుకొననియెడల రాత్రి చీకటిలోఁ బాధపడును- అట్లే మానవుఁడు శాశ్వతముగానుండు స్థానమునుఁగుదుర్చుకొని యక్కడినుండి తన యెప్పటిపనిని జేసుకొనుచుండవచ్చును- అట్లుగాక మరణనికిఁపైగొనునపుడు చాలాబాధలు కలుగును-

(491) మాయను(జూచుటకిచ్ఛయించి నేను స్వప్నమునందొకనాఁడు, 'ఒక చిన్న బిందువు క్రమక్రమముగాఁ బెరిగి యొకపిల్లయైనది- ఈపిల్ల పెద్దదయి యొకబిడ్డను గనినది- ఈబిడ్డపుట్టినతక్షణము మ్రింగినది- ఈతీరున నామె కనేకమందిపుట్టిరి- ఆమెవలననే గిట్టిరి- నేనప్పుడామెను మాయయనుకొంటిని'- ఇట్లుతలఁచితిని-

(492) బ్రహ్మమనగా నేమి? ఎవ్వరును దీనిని మాటలవలనఁ జెప్పలేరు- ఎన్నఁడును సముద్రమును(జూడనివానికి దానినిఁగూర్చి కొద్దిగా దెలుపవలసియుండిన మనము 'సముద్రము పెద్దనీటిమడుగు- నీటితోఁగూడుకొనిన యొకవిశాలప్రదేశము'ని మాత్రము చెప్పుదుము-

(493) నీతలఁపులను నీవు ద్రోహింపకాకుండుము- చెప్పినట్లుగా నడచుకొనుము- ఇట్లుచేసిన నీకు నిశ్చయముగా జయము కలుఁగును- అమాయకత్వమును సాధారణత్వమునుఁ బూని ప్రార్థనసల్పుము- అటువంటిప్రార్థన ఫలమునిచ్చును-

(494) జబ్బుగానున్న పిల్లలను బెంచుతల్లి యొకరికిఁ బెరుగన్నమును, నొకరికిరొట్టెబాలు, మఱియొకరికి నింకొకవిధముగ నాహారమునిచ్చుచుండును- అట్లే భగవంతుఁడు డేవరితత్వములనుఁబట్టునట్లు వారికిఁ బ్రత్యేకముగ మార్గమును సృష్టించియున్నాఁడు-

(495) మనుజులు మెచ్చుకొనుటకు నిందించుటకు నీరెండుపనులకుఁ దగ్గరపడుదురు కనుకఁ బరులమాటలకు లక్ష్యపెట్టకుము-

(496) స్వపక్షమునందలి దురభిమానముఁగలిగి 'ఘంటకర్ణు'నివలె నుండకుము- ఒకభక్తుఁడు శివునిమాత్రముపూజించి యితరదేవతల నసహ్యపడుచుండెడువాఁడు. ఒకదినమున నతనికి శివుఁడగుపడి, "నీవు ద్వేషముండువఱకు నేను నీపూజతో సంతోషింపన"నిచెప్పెను. భక్తుఁడేమియుఁజెప్పక నూరకుండెను. తిరిగి కొన్ని దినములయిన తరువాత శివుఁడాతనికి హరిహరరూపమున దర్శనమిచ్చెను. ఇప్పుడు భక్తునకు సగముసంతోషము సగము దుఃఖముఁ గల్గినది తనమొక్కుబళ్ళను శివుఁడున్నప్రక్కకుఁ జెల్లించెను- అప్పుడు శివుఁడు, "ఈదురభిమానము జయింపనేరనిది. నేనీరెండురూపముల ధరించి యందఱుదేవతలొక్కటేయనియు, నందఱు భగవద్రూపములేయని తెలిపినను నీవు తెలుసుకొనవైతివి. కనుక నీదురభిమానమునకు నీవు ఫలితము ననుభవింపవలసియున్నద"ని చెప్పి యదృశ్యుఁడయ్యెను- భక్తుఁడు వెళ్ళిపోయి యొకగ్రామములోనుండెను. క్రమక్రమముగా విష్ణువైరియయ్యెను. పిల్లలందఱువచ్చి 'విష్ణు'యనిపలికి విసికించుచుండిరి. ఈభక్తుఁడు తుదకుఁ దనరెండుచెవులకు రెండుఘంటలఁ గట్టుకొనెను. ఇప్పుడు 'విష్ణు'యని వినఁబడగానే యాగంటల వాయించుచుండును- అప్పటినుండియు నాయనను 'ఘంటాకర్ణుఁ డ'ని పిల్చుచుండిరి.

(497) అజ్ఞానులయిన లోకులు పరిహాసముఁజేయుదురని యనుకొనిపోవుదురని తలఁచి మతమునభ్యాసముఁ జేయకుండకుము. చూడఁదగనిపురుగులుగా నందఱిఁజూడుము.

(498) ఒకదంపతిబృందము లోకమునువిడిచి తీర్థయాత్రలఁ జేయుచుండెను. ఒకదినమునవారు నడచుచుండగా ముందరనడచుచున్న భర్తకొక వజ్రపుతునుక యగుపడెను. తత్క్షణమాతఁడు కొంతమంటినిద్రవ్వి వజ్రమునుఁ బూడ్చిపెట్టఁబోవుచుండెను. ఇట్లుచేయుటయందు, భార్యదానిఁజూచి యాశపడితీసుకొని వైరాగ్యమునకు భంగముఁగలుగఁజేయునేమోయని యాయన యభిప్రాయము- దీనినంతయుగ్రహించి భార్య 'అదియేమి?'యని యడుగ నాతఁడేదో జవాబును మెల్లగా నిచ్చెను. అప్పుడామె, "లోకమునువిడిచి యింకను వజ్రమునకు మట్టికి మీకు భేదముఁ గనిపెట్టుచున్నా'రని బదులు చెప్పెను.

(499) బర్ద్వాన్ మహారాజాగారి సంస్థానములో నొకపర్యాయము 'శివుఁడు విష్ణువు' వీరిద్దఱిలో నెవ్వఁరధిదైవమని పోట్లాటవచ్చెను- కొంతమంది శివుఁడని కొందఱు విష్ణువనిచెప్పిరి. ఈపోట్లాట తీక్ష్ణమైనపుడు తెలివిగల పండితుఁడొకఁడులేచి, "నేను శివునిఁజూడలేదు విష్ణువునుఁజూడలేదు' ఎవ్వరుగొప్పవారయినది యెట్లుచెప్పగలను?" అనిచెప్పెను. అట్లేయొకదైవమును మఱియొకదైవమునకుఁ బోల్చకుము. వారిద్దఱిలో నొకరినిఁజూచినపు డిద్దఱును భగవద్రూపములేయని తెలుసుకొనెదవు.

(500) భగవంతునినామము బుద్ధి (చిన్మయుఁడు). ఆయన నివాసస్థానము బుద్ధి. ఆయనసమస్తబుద్ధికిఁ బ్రభువు.

(501) దాహమగుచున్నవాఁడు నదోదకము నిర్మలముగా నుండకపోయినను ద్రాగును అప్పుడవిత్రాగక నిర్మలోదకముకొఱకు క్రొత్తగాభావిఁ ద్రవ్వఁడు- అట్లే భగవంతునిఁగోరువాఁడు చేరువనున్న మతమును గ్రహింపక క్రొత్తమతమును సృష్టింపఁ దలఁచఁడు- నిజముగా నీశ్వరునిఁజూచుట కాసక్తియున్న వానికిట్టి యాలోచనలన్నియుఁ జేయుట కవకాశము లేదు.

(502) కొన్ని సంవత్సరములక్రిందట హిందువులు బ్రహ్మసమాజమతస్థులు వారివారి మతముల నమితాసక్తితో బోధించుచున్నపుడు, "ఈయుభయపక్షములఁ గూర్చి మీ యభిప్రాయమేమి?"యని యడుగఁబడి శ్రీరామకృష్ణుఁడు, "నాతల్లియైన జగన్మాతయీ యుభయపక్షములవారిచేతఁ బనిచేయించుకొనుచున్నదని నాయభిప్రాయము"ని ప్రత్యుత్తర మిచ్చెను.

(503) ఆలోచింపక దానమునుజేయకుము. ఏలయనిన నొక్కొక్కప్పుడు పుణ్యముకాక పాపమువచ్చును. అడిగిన బాటసారులకెల్ల నన్నముబెట్టుటకు నొకరొకసత్రమును వేయించిరి. కటికవాఁడొకయావునుఁ జంపుస్థలమునకుఁ గొనిపోవుచు నలసినవాఁడై యాసత్రమునకువచ్చి భోజనముఁజేసుకొనివెళ్ళి యావునుఁ జంపివేసెను- ఇందువలన వచ్చినపాపము కటికవానికి నొకవంతు ధర్మశాలాధికారికి మూఁడువంతులు వచ్చెను.

(504) అశాశ్వతమైన పదార్థమునుండి శాశ్వత పదార్థమును సాధింపవలయును. అసత్పదార్థమునుండి సత్పదార్థమ్మునుఁ దెలిసుకొనవలయును.

(505) సాత్వికపదార్థములఁదినుచు భగవంతునిఁ జూడఁగోరని వాఁడట్టిపదార్థములఁదినినను మాంసముఁదినినట్లే యగును- కాని మాంసముఁదిని యీశ్వరునిఁ దలఁచువాఁడు- మాంసముఁదినినను సాత్వికపదార్థములఁదినినట్లే యగును.

(506) విషయాసక్తులయినవారేల వైరాగ్యముఁబూని భగవత్సాన్నిధ్యమునకుఁ బోవఁబ్రయత్నింపరు?

ఈప్రపంచము నాటకరంగమువంటిది. దీనిపయి ననేకులనేకవేషముల ధరించి తిరుగుచుందురు. ఒకవేషము వేసుకొనిన వాఁడుకొంచెముకాల మా వేషముతో నాడినఁగాని యావలకుఁ బోవనిచ్చగింపఁడు. వానియిష్టప్రకారము వానినిగొంతకాల మాడనిచ్చినదరువాత వాఁడేపోయి యావేషమును విడిచివేయును.

(507) గంగానదియొడ్డున నివసించువారు పరిశుద్ధులు పవిత్రులు.

(508) ప్రతిపిల్లవానికిఁ జంద్రుఁడెట్లు 'మామ'యనునో యట్లే భగవంతుఁడు సమస్తమానవకోటికి నాత్మైక గురువు. (వంగదేశమందుఁ బిల్లలు చంద్రుని 'మామ' యందురు.)

(509) "ఆత్మ, దేహము" ఈరెంటిని గౌరవించుము.

(510) దీర్ఘాలోచనవలన నాలోచనవిషయముయొక్క స్వభావము తెలిసి యా యాలోచనఁజేయువాని హృదయమునందు బ్రవేశించును.

(511) భూమికంటెఁ జాలఁబెద్దవాఁడయ్యు సూర్యుఁడు విశేషదూరమునందుంటవలన నొకచిన్న పండువలె నగుపడుచున్నాఁడు. అట్లే భగవంతుఁడు గొప్పవాఁడయి

నను మనమాయనకు దూరముగానుండుటవల్ల నాయన గొప్పతనమును గనుఁగొనఁజాలము.

(512) తరంగములు సముద్రమునకెట్టివియో యవతారము లీశ్వరునకట్టివి.

(513) బ్రతికియున్నంతవఱకు భక్తిప్రేమల మహామహిమలఁ జిత్రములఁ గనుఁగొనుచుండుము. అట్లుచేయుటవలన నీకు లాభము కలుగును.

(514) అనేకవందలమంది నన్నుఁజూచుటకు వచ్చెదరుకాని నాకు సంతోషము కలుఁగదు. కాని యొక్కవిరాగి నన్నుఁజూచుటకువచ్చిన నాకు సంతోషముగనుండును.

(515) సత్యమతముఁగలవాఁడు సర్వమతములు భగవంతునకుఁజేరు మార్గములే యని తలఁచవలయును. ఎప్పుడునుమనము పరమతసహిష్ణుత పరమతగౌరవముఁగల్గి యుండవలెను.

(516) 'క్షమించుట'యే సన్యాసియొక్క నిజమయిన స్వభావము.

(517) ఒకశిష్యుఁడు తనగురువుయందు విశేష భక్తిశ్రద్ధలుగలవాఁడై యాయన మహామహిమఁగలవాఁడని నమ్మి యాయన నామమును స్మరించుకొనుచు నదీజలముపై నడచిపోయెను. ఈతఁడిట్లుచేయుట గురువుచూచి, "నాపేరులో నంత మహిమకలదా? నేనిదివఱలో నీసంగతియెఱుఁగను." అని పలికి తాఁగూడ నదిపై నడవఁ బ్రయత్నించెను. పాపమాగురువు జలముపైఁ గాలుపెట్టగానే యాతఁడుగూడ నెఱుఁగనివాఁ డగుటవలన నడుగునకుఁబోయెను. నమ్మిక యెట్టిచిత్రముల నయినఁ జేయఁగలదు. అహంకారము మనుజుని నశింపఁజేయును.

(518) శంకరునకు మూర్ఖుఁడయిన శిష్యుఁడొకఁడుకలఁడు. ఈయనతనగురువును బ్రతివిషయములో ననుకరించును. గురువు 'శివోహమ్మ'నియనగానే తానుఁగూడ 'శివోహమ్మ'ని యొకపర్యాయ మనెను. శిష్యునకుఁగల యీరోగ మణచవలయుననితలఁచి శంకరుఁ డాతనిని వెంటఁబెట్టుకొనివెళ్ళి యొక కాల్చిన యినుపముక్కను మ్రింగి 'నీవుఁగూడ మ్రింగవలసినది'యని శిష్యునడిగెను. ఈతఁడట్లుచేయలేక తరువాతనెప్పుడు 'శివోహ'మ్మనుట మానుకొనెను. ప్రతిమనుజునిఁ బ్రతివిషయమునందనుకరించుట కూడదుగాని గొప్పవారి చరిత్రలఁజూచి తమతప్పుల దిద్దుకొని బాగుపడుట యెప్పటికిని మంచిది.

(519) ఒకమనుజుని నాతనిభార్య యెప్పుడు నేదయిన యుద్యోగము సంపాదించుకొనుమని వేధించుచుండెను. ఆయనకుమారున కొకప్పుడు ప్రాణముమీదికివచ్చినది.

వైద్యులులాభములేదనిరి- అప్పుడు తండ్రి యుద్యోగమునకుఁ బ్రయత్నించుట మొదలు పెట్టెను- ఇంతలోఁబిల్లవాఁడు మృతినొందెను- తండ్రికొఱకై వెదికిరిగాని యెక్కడను గానరాఁడయ్యె- రాత్రివేళఁ జాలప్రొద్దుపోయి యాయన యింటికి వచ్చుచుండెను- "ఇంతయాపత్తుసమయములో నెక్కడికి నేగితివి, వివేకహీనుఁడా!" యని చీవాట్లఁ బెట్ట నప్పుడు భర్త నవ్వుచు, "నాకేడుగురు కొడుకులు పుట్టినట్లు వారితో నాకాలమును సుఖముగా గడుపుకొనినట్లు నాకొకపర్యాయము కలవచ్చినది- నిద్రమేల్కొన్నపుడెవ్వరు నులేరు- కల కల్లయాయెను- అందులకు నే నేమాత్రముఁ జింతింపలేదు- అని బదులు చెప్పెను- అట్లేయీలోకమును వట్టికలయనుకొనువాఁడు విషయబంధనముచేఁ గట్టుబడి సుఖదుఃఖముల ననుభవింపఁడు-

(520) ఒక పెద్దతటాకముచుట్టు ననేకచోట్ల స్నానములఁజేయుటకు వీలగునట్లు మెట్లనుగట్టిరి- ఏమెట్లయొద్దను నేగిదిగినను నీటిలోపలికి వెళ్ళుదువు. కనుక 'నా మెట్లు మంచివ'ని యెవరు బోట్లాడనవసరములేదు. సచ్చిదానందమను సరస్సున కనేక రేవులుకలవు. లోకమునందుఁగల ప్రతిమతము నొకరేవైయున్నది. ఈరేవులలో దేనినయిన నెన్నుకొని లోపలికివెళ్ళఁబ్రయత్నించిన సచ్చిదానంద రసమునుఁ బొందనేర్చెదవు. అంతియకాని నామతముమంచిదనియు, నీమతము దూష్యమైనదనియు'నెన్నఁడును బోట్లాడకుము.

(521) గంటను వాయించునప్పుడు వినఁబడుశబ్దముల కాకారమున్నట్లు మనకు స్పష్టముగఁ దెలియును- కాని వాయించుట యాపివేసినతరువాతనగు శబ్దమును జక్కఁగాఁ దెలుసుకొనలేము. ఈశబ్దము క్రమక్రమముగా నణఁగిపోవును- గంటధ్వనివలె భగవంతునకును రూపారూపములురెండును గలవు.

(522) 'మాయ' అనునదియుండుటవల్లనే మనకు వివేకమునుఁ బొందుటయని సచ్చిదానంద సుఖము ననుభవించుటయని కలదు- ఆమాయలేనియెడల మనమిట్టి సుఖముఁ బొందుదుమని యెవ్వరూహింపఁగలరు? మాయనుండియద్వైతమనిద్వైతమనికలుగుచున్నది. మాయకావలవైపున ననుభవించువాఁడని యనుభవింపఁబడునదియని రెండులేవు.

(523) భక్తుఁడు శాశ్వతమైనంతకాలము భగవంతునితోఁ గలసియుండునా? కలసియుండిన నెట్లు?

ఉ॥ వృద్ధుఁడయిన సేవకుని నీతికి, మర్యాదకు, మంచిపనులకు, నసమాన విధేయతకు మెచ్చుకొని యాతని యంగీకారములేకున్నను దనపీఠముపై నెట్లుకూర్చుండఁ బెట్టుకొ

నునో యట్లు జగన్నాథుఁడయిన దేవుఁడు తనభక్తుని పరమభక్తికిని స్వార్థత్యాగమునకు మెచ్చుకొని యాతనికి నిష్టమున్నను లేకపోయినను దనసింహాసనముపైఁ గూర్చుండఁ బెట్టుకొని దైవత్వమొసఁగుచుండును-

(524) ఒకపర్యాయ మాకాశమునిర్మలముగానుండి యంతలో మేఘములచేఁ గప్పఁబడి తిరిగియప్పుడే నిర్మలమగుటఁజూచి పరమహంస నృత్యముఁజేయుచు సంతోషముతో, ''మాయగూడ నిటువంటిదియే. ఆమెపూర్వము లేదు- బ్రహ్మమను యాకాశమునంతలోఁగప్పి సర్వప్రపంచమునుసృష్టిఁజేసి తిరిగి బ్రహ్మముయొక్క యుచ్ఛ్వాసము వలననే మాయమైపోయినద''ని పలికెను-

(525) ఊరకఁబిల్లలఁ బుట్టించి పెంచినంతమాత్రమున మొగతనమగుపడదు- ఏలయనినఁ గుక్కలుఁబిల్లులు బిల్లలఁగని పెంచుటలేదా? కనుకఁదాఁజేయవలసిన విధినిఁదెలిసికొని దానిని నెఱవేర్చినప్పుడు నిజమయిన మొగతనమగుపడును- ఇట్టిమొగతనమర్జునిని యందుమాత్ర మగుపడుచున్నది-

(526) గురువు శిష్యునకు బోధఁజేయుచు 'బ్రహ్మము, మాయ'యను యీరెంటినిఁదెల్పుటకు రెండువ్రేళ్ళనుఁజూపెను. అంతటనొకవ్రేలినివాల్చి మాయయణఁగిపోవునని యుఁ బ్రపంచమంతయునశించి బ్రహ్మమొక్కటిమాత్రము నిలుచుననియు బోధించెను.

(527) భగవంతుఁడు దర్శనమివ్వకుండునంతవఱకు, హీనలోహము చింతామణివలన బంగారముగా మారనంతవఱకుఁ 'గర్తను నేన'నియు, 'నేనుమంచిపనిఁజేసితిని- నేను దుష్టకార్యమాచరించితి'నని మానవునకుండును- ఈభేదమే ప్రపంచము కొనసాఁగుటకు నవసరమైన మాయయైయున్నది- సన్మార్గమవలంబించుటవల్లఁగల్గిన విద్యామాయ (సత్వగుణప్రధానమైన మాయ)నుఁ బొందగల్గినట్లయిన భగవంతునిఁ జేరగలరు- కండ్లయెదుట నీశ్వరునిఁజూడఁగల్గినవాఁడే మాయనుదరింపఁగలఁడు- ఈశ్వరుఁడే కర్తయనియు దాఁ గాదనియుఁ దెలిసికొనినవాఁడు దేహధారిగానుండినను నిజమైన స్వేచ్ఛనుగలవాఁడగుచున్నాఁడు.

(528) ఎప్పుడును బంగారమును గోరు పిశాసివానివలె నీవెప్పుడు భగవంతునిఁ గోరుము-

(529) 'ఈశ్వరప్రేమ'యను రసమును బూర్తిగాఁ గ్రోలిన పరమభక్తుఁడు తృప్తియగునట్లు కల్లుద్రాగి యుక్తతనెఱుంగని వానివంటివాఁడు-

(580) దొంగచీకటింటిలోఁ బ్రవేశించి ధనపుపెట్టెకొఱకు వెదకులాడును- ఒక తడవబల్లనుదాకి యిదికాదని యావలకుఁబోయి కుర్చీని దాకును, తిరిగి యిదికాదని తలఁచుచు నీవిధమున నిల్లంతయు వెదికి తుదకు ధనపుపెట్టెనుఁ గనుఁగొనఁగల్గును- అప్పుడాతఁ డిదిరాయని యనుకొని యిఁక వెదకులాడుట మానును- పరబ్రహ్మమునకు వెదకులాడుటగూడ నిట్టిదియే.

(581) గడ్డితుంగ పెరుగుచున్న నీటిగుంటలోఁ గల మత్స్యములు బయటికి నగుపడవుగదా. అట్లే భగవంతుఁ డాత్మలో నృత్యముఁజేయుచున్నను మాయచేఁగప్పఁబడి మానవుల కగపడఁడు.

(582) మానవునకు నేమాత్రము కోరికయొక్క చిహ్నములుండినను నాతఁడు స్వర్గమునకుఁ బోఁజాలఁడు. దారపుకొన సరిగాలేకఁ జిన్నచిన్నవిడిపోగులుఁగలిగి చీలియున్నయెడల సూదిరంధ్రములో నెక్కునా? ఎన్నఁడు నెక్కదుగఁదా.

(583) భగవంతునిఁ గనుఁగొనినవాఁడే జ్ఞాని. ఈతఁడు బిల్లవానివలె నొకవిధమైన యహంకారముఁగలిగియుండును- ఇయ్యది కుచ్చితముతోఁ గూడుకొనినది గాదు. పిల్లవానియాత్మకును బెద్దవానియాత్మకునుఁ బోలికలేదు.

(584) పిల్లవానియహము దర్పణమందుఁ బ్రతిఫలించుప్రతిబింబమువంటిది. ముఖప్రతిబింబము ముఖాకారమునే కలిగియున్నను నెవ్వరికిహానిఁజేయదు.

(585) మనస్సనఁబడుసముద్రము కామమనువాయువుచే నెంతవఱకుఁ గదలింపఁబడుచుండునో యంతవఱకు మనము దానిలోనీశ్వరునిప్రభనుఁజూడలేము. భగవంతునితోఁ గలసి శాంతిఁగలిగియున్న మనస్సునందు దివ్యప్రభగోచరమగును-

(586) భగవద్దర్శనమయినతరువాత మానవుఁడు మున్నటివలెనుండకమారిపోవును

(587) మన కాహారమిచ్చుచున్నాఁడని యీశ్వరుని దయఁగలవాఁడనుటకు వీలులేదు- పిల్లవానికిఁ దండ్రి యన్నముఁబెట్టకఁదప్పునా? ప్రపంచవిషయములందు భ్రాంతిఁగలిగి పెడమార్గమునుద్రొక్కి మనమణగిపోవుచుండ నీశ్వరుఁడప్పుడు మనలనుఁగాపాడినయెడల నాయనను దయార్ద్రహృదయుఁడనవచ్చును.

(588) సమాధియొక్క యేడవమెట్టుఁజేరఁగల్గి భగవంతునిలోఁ గలసినవారు కొంతమంది యక్కడనుండి తిరిగివచ్చి మానవకోటిమంచికై పనిఁజేయుచుందురు. అట్టి

వారికి విద్యయను యహమముండును. కాని యియ్యది వట్టిరూపమునకే. ఇది నీటిపైవ్రాసి న గీతవంటిది.

(539) సమాధి తుదదశనుబొందినవారు కొందరు భక్తుని యహము, సేవకుని యహముఁగలిగియుందురు. శంకరాచార్యులితరులకు బోధఁజేయుటకు 'విద్య'యను యహమును గలిగియుండవలయును.

(540) గురువు శిష్యులకుఁజరిగిన సంభాషణ:—

గు॥ నాకేమయిన యభిమానముకలదా?

శి॥ ఉన్నది. సూక్ష్మముగానున్నది. 1 దేహమునుధరించియుండుటకు- 2 భగవద్భక్తి నభ్యాసముఁజేయుటకు- 3 భక్తులసాంగత్యముఁజేయుటకు- 4 నితరులనుబోధఁజేయుటకు- నీ యతిసూక్ష్మమయిన యభిమానమయిననుండును. దీనిఁ జిరకాలము తపస్సుఁజేసినతరువాత గలిగియున్నారు. మీయాత్మ స్వాభావికస్థితినిఁదెలుపుటకు 'సమాధి' యని చెప్పినఁజాలదు. కనుక మీయభిమానము తపోఫలమనియే నేనుచెప్పుదును.

గు॥ అవునుగాని దానిఁగల్గినది నాతల్లియైన జగన్మాతకాని నేనుకాను. నాప్రార్థన పాలించుపని యా జగన్మాతదైయున్నది.

(541) హనుమంతునకు సాకారనిరాకారములతో భగవంతుఁడ గుపడినాఁడు. అయినను నాయన (హనుమంతుఁడు) సేవకునియహముఁ గలిగియున్నాఁడు. నారద సనక సనందన సనత్కుమారులస్థితియు నిట్టిదియే.

(ఇచ్చట 'నారదాదులు భక్తులేకాని జ్ఞానులుకారా?' యని యడుగఁబడి భగవాను 'నారదులు బ్రహ్మజ్ఞానమునుఁబొందినారు. ఇంకను వారు నదీజలమువలె నెమ్మదిగా హరికీర్తనలఁ బాడుచున్నారు. దీనివలన వీరు 'విద్య'యను యహమును గలిగియున్నట్లు గూడ మనకుఁ దెలియుచున్నది. ఈశ్వరునివదలి ప్రత్యేకముగనున్నారని యిది సూక్ష్మముగఁ దెలియఁజేయుచున్నది. విద్యయను యహమునుగలిగియున్నది. పరులకు వేదాంత రహస్యములఁ బోధపఱచుటకేయైయున్నది.

(542) సముద్రమడుగుభాగముననున్న ముత్యపుచిప్ప స్వాతినక్షత్రము వచ్చిన తోడనే వాననీరుఁద్రాగుటకు నీటిపైభాగమునకు వచ్చుచుండును. ఈచిప్ప దానిలో వానబొట్టుపడునంతకుఁదెఱచుకొనియుండి పడగానే క్రిందికిఁబోయి ముత్యమేర్పడువరకు స

ముద్ర మడుగుభాగముననేయుండును. అట్లే కొంద ఱాసక్తిఁగలిగిన భక్తులు సద్గురువు కొఱకు నొకస్థలమునుండి మఱియొకస్థలమునకుఁ దిరుగుచుందురు. తుదకు సద్గురువు దొరికిన నాయనయుపదేశముల శిరసావహించి లోకమునుఁబరిత్యజించి మనఃపద్మమునందుఁ దపస్సునాచరించి సచ్చిదానందబ్రహ్మమునుఁబొందుదురు.

(543) ఈకాలమువారు ప్రతివిషయముయొక్క ప్రధానాంశముఁగూర్చి జాగ్రత దీసికొనెదరు. వారు మతముఖ్యాంశముల నొప్పుకొందురు- కర్మలు మొదలయిన స్వల్పాంశంబుల కంగీకారమివ్వరు,

(544) ముత్యమునుగలిగియుండు శుక్తియే చాలా విలువఁగలిగియుండును. ఆది ముత్యము పెద్దదియగుటకు నదికావలయును. ముత్యముగలవానికి నాశుక్తితోఁబనిలేకఁబోవచ్చును- అట్లే భగవంతునిఁగనుఁగొనినవారికి గర్మలతోఁ గ్రియలతోఁబనిలేకఁబోవచ్చును.

(545) తుంగపెద్దదియై నిర్మలజలపూరితంబగు తటాకంబులోఁబెరుఁగక బురదగుంటలోఁ బెరుగుచుండును- అట్లే మతభేదములు పరిశుద్ధమయినట్టియుఁ బూజ్యమయినట్టియు నిష్కపటమునునయిన తలంపులుగలవారి హృదయములందు పుట్టవు- కాని దురభిమానముఁ గపటత్వము స్వపక్షాభిమానముఁగలవారికిఁ గలుగుచుండును-

(546) ఇతరులకునియమించుపనిని నీవేచేయుము-

(547) దుష్టునిమనస్సు కుక్కయొక్క వంకరతోకవంటిది-

(548) క్రొత్తగాఁబుట్టినదూడ యత్యుత్సాహముఁగలిగి స్వేచ్ఛగఁ బరుగిడుచుఁ దల్లియొద్దఁ బాలుద్రాగునపుడుమాత్రము నిలిచియుండును- కాని మెడకుఁద్రాడుబెట్టగానే మొదటనున్న యుత్సాహముతగ్గి దిగులుపడినమనస్సుఁగలదయి త్వరలోఁ జిక్కిపోవును- అట్లే లోకవ్యవహారములందు సంబంధముండునంతవఱకు మానవుఁ డుత్సాహముఁ గలిగియుండును- కాని వివాహబంధముచేఁగట్టఁబడి సంసారబాధలు పైఁబడినతరువాత సంతోషముడిగి 'జాగ్రత్త, జిజ్ఞాస, కోరిక' వీనినిఁగలిగియుండును- కాలమతిక్రమించినకొలఁది వృద్ధుఁడగుచుండును- గనుకఁ గ్రొత్తగావికసించినపుష్పమువలెఁ బ్రకాశమానముగను బ్రాతఃకాలవాయువువలె స్వేచ్ఛగను మంచుబిందువువలె నిర్మలముగనునుండి సర్వకాలములందుఁ బసివానివలె నుండువాఁ డెంతటిపుణ్యుఁడో గదా-

(549) ఈగ యొకసమయమునందు మనుజునిపుండుపై వ్రాలి మఱియొకసమయమునందు భగవంతున కర్పణఁజేయఁబడు పదార్థములపై వ్రాలునట్లు విషయాసక్తుడయి

సవానిమనస్సుంగూడ నొకపర్యాయము మతవిషయముల నాలోచింపుచు నింకొకతడవ భాగ్యకామాదిజనితసుఖములం గోరుచుండును-

(550) అధికమయినజ్వరమువచ్చి దాహముచేఁజచ్చుచున్న మానవునియొద్దఁ జల్లని నీరు సువాసనఁగల పదార్థములనుంచిన వాఁడు వాని నపేక్షింపకుండునట్లు కోరిక యనుజ్వరముచే బాధింపఁబడుచు గామసుఖమను దప్పికఁగలిగి 'కాంత, భాగ్యము' యను యీసుగంధద్రవ్యములచే నరుఁడు తప్పక నాకర్షింపఁబడును-

(551) పెరుగుకుండలోఁ బాలునుంచ నెవరుసాహసింతురు- ఏలయనిన నీపాలు గూడ పెరుగుగామారునని భయముండును- ఇంకొకబనికి నుపయోగించిన నిప్పుమీదఁ బెట్టగానే పగిలిపోవుననుభయముచేత నాకుండను మఱియేపనికిఁగూడ నుపయోగింపరు-

(552) మన స్సెట్టిస్థితినిఁబొందినపుడు విషయాలోలునకు ముక్తిగలుగును?

ఉ॥ భగవదనుగ్రహమువలన వైరాగ్యముకలిగి యందువల్లఁ గోరిక ధనాపేక్ష మొదలగునవినశించిన లోకసంబంధము తెగిపోయి స్వేచ్ఛుఁడగును-

(553) భగవంతుఁడున్నదని తాళముఁదీయునపుడు దానితాళపుచెవి చిత్రముగ వ్యతిరేకముగఁ దిరుగును- ఈశ్వరునిఁజేరుటకు బ్రపంచమును విడువవలయును-

(554) భగవానుఁడొకప్పుడొకరితో 'జీవితకాలమునంతయు లోకమందుఁగడపి యిప్పుడు భగవంతునిఁగనుఁగొనుటకు వచ్చితివి- భగవంతునిఁగనుఁగొని పిమ్మటఁ బ్రపంచములోఁబ్రవేశించిన నెంతబాగుండునది-''

(555) సంగతులఁజెప్పకొనకుము- వ్యవహారమునుఁ దలపెట్టుకొనకుము- యుక్తకాలమున నాచరింపవలసినదాని నొనరింపుము- సర్వకాలములయం దీశ్వరునిపై నీ మనస్సు నిల్పుము-

(556) తలఁచినది తలఁచినట్లుగాఁజెప్పుము- మాటలకుఁ దలఁపులకు సంబంధముండనిమ్ము- బయటికి నీశ్వరుఁడే సర్వమనిచెప్పుచు నంతర్హృదయమున సర్వము లోకమే యని నమ్మి పనిఁజేయకుము- అట్లుచేసిన ఫలముండనేరదు-

(557) ఒకపర్యాయము కొందఱు బ్రహ్మసమాజమతస్థులయిన బాలురు నాకుఁదాము జనకుని ననుకరించితిమని చెప్పిరి- లోకములోనివసించుచు లోకమును విడిచిపెట్టిర

ట- 'మీరట్లు చెప్పవచ్చునుగాని నిజముగా జనకునివలెనుండుట కష్టము'ని వారితోఁ జెప్పితిని- లోకస్పర్శలేక నీజగమందుండుట దుర్లభము- జనకుఁడెన్ని కష్టములఁ దుదకుఁబొందెను? అన్ని కష్టములను మీ రనుభవించుట నాయభిప్రాయముకాదు- కాని భక్తిజ్ఞానములు కలుగువఱకు నేకాంతముగనుండి భక్తినవలంబించి తరువాత లోకవ్యవహారములఁ జూచుకొనుము- పాలనుఁగదల్పకనున్నప్పుడే మంచిపెరుగుఁ బొందుదుము- ఏమాత్రముఁ గదల్చినను బెరుగుపాడైపోవును- జనకుఁడు ప్రపంచమును విడిచినాడుకనుక నాయనకు 'విదేహ'యని పేరువచ్చినది- అతఁడు జీవన్ముక్తుఁడు- భగవంతునియందు దేహమును లీనముఁజేయుట చాలాకష్టము- నిజముగా జనకుఁడు మహాపురుషుఁడు- ఈయన యనాయాసముగ 'జ్ఞాన, కర్మ'లనఁబడు రెండుకత్తులను ధరించెను-

(558) లోకమునువిడువ నీకుఁ గోరికయున్నయెడల మొదట కొన్నిదినములు ప్రార్థనఁజేయుట నభ్యసించవలయును- ఒక్కసంవత్సరమయినను లేక సగముసంవత్సరమయినను లేక మాస మొక్కటయినను లేకఁ గనీసము పంద్రెండుదినములయినను నేకాంతముగనుండవలెను- సంతతము భగవన్నామస్మరణఁజేయుచు నీశ్వరప్రేమను నాకుఁ గలుగఁజేయుమని కోరుము- ఈప్రపంచమందు 'నాది' యని పిలువదగిన విషయమేదియులేదని నిశ్చయించుకొనవలయును. 'నావి'యని నీవుతలఁచునవి త్వరలోనశించును- భగవంతుఁడు నిజముగా నీవాఁడు- నీకు సర్వము నాయనయే- 'సర్వశక్తుఁడయిన యీశ్వరుని యెట్లుచేరుదునా?' యని నీ కాలోచనయుండవలయును-

(559) పరులకు నీ యభిప్రాయములను నీ భక్తియుఁ దెలియపఱచకుము- నీ విషయ మితరులెఱింగినఁ జాలానష్టముసంభవించును-

(560) ఏనుఁగను శుభ్రముగఁగడిగి వదలిపెట్టినఁ దిరిగి యప్పుడే దుమ్ముఁబోసుకొనును- అట్లుగాకఁ గడిగి యొక్కచోటఁగట్టివేసిన నిర్మలముగానుండును- అట్లే సజ్జనసాంగత్యమువలన నొక్కపర్యాయము పరిశుద్ధుఁడయినవాఁడు తిరిగి ప్రపంచములో నిష్టమువచ్చినట్లు సంచరించిన నాపవిత్రతఁగూడ నశించును- సర్వకాలములందు మనస్సు నీశ్వరునిపై నిల్పిన నీయాత్మచెడిపోదు- ఎప్పుడు నిర్మలముగానుండును.

(561) మలినసహితమయినదర్పణము సూర్యబింబమును ప్రతిఫలింపదు- ఆవిధముననే పరిశుద్ధమై నిర్మలముగానుండనిమనస్సు మాయకులోఁబడి భగవత్ప్రభను జూడనేరదు- నిర్మలమయినయద్దము సూర్యబింబమును ప్రతిఫలించురీతి పరిశుద్ధమనస్సుగూడ నీశ్వరరూపమును బ్రతిఫలించును- కనుక నీవు పరిశుద్ధుఁడవుకమ్ము-

(563) 'గ్రంథ'యను పదమునకెప్పుడు 'శ్రుతి'యని యర్థముఁ జెప్పుటకు వీలులేదు. 'ముడి'యనిగూడ నర్థముకలదు- గ్రంథమునుజదివిన మహాశక్తిఁగన్గి సత్పదార్థమునుఁగనుఁగొని డాంబికమును సమస్తలోకసుఖములను విడచుట నేర్చుకొనవలయును- ఊరకజదివి యూవలనుంచిన విద్యాగర్వ మహంభావత్వములు జనించును- ఇవి యన్నియు ముళ్ళవంటివి-

విశేషముఁ జదువుకొననివారు మహాగర్వితు లగుదురు. 'భగవంతుఁడ'ను విషయముపై నాకు మఱియొకరికి సంభాషణజరిగినది-, అప్పుడాయన 'ఇవియన్నియు నే నెఱుఁగుదున'ని పలుకగా నేను, ''డిల్లికి వెళ్ళినవాఁడు నేనచ్చటికి వెళ్ళివచ్చితినని కనఁబడినవారితో నెల్లఁ జెప్పుకొని డాంబికముఁ జేయవలయునా? నేను బాబునని బాబు చెప్పుకొనునా?''యని బదులు చెప్పితిని-

(564) ఆత్మైకజ్ఞానముఁ బొందలేనివారిలో నీక్రిందఁ జెప్పఁబడినవారుకొంతమంది:-

(1) విద్యాగర్వముఁగలవారు (2) తెలివిఁగలవారమనువారు (3) భాగ్యమున్నదియని డాబుఁ జెప్పువారు- వీరితో నెవరయిన, ''అక్కడ నొకసన్యాసిగలఁడు. చూచుటకు మీరుగూడవచ్చెదరా''యని యడిగిన నేవేవియో కారణములఁ జెప్పి తుదకు రాలేమందురు- అప్పుడువారు మనస్సులో, ''మనము విశేషముఁ దెలిసినవారము- పరులయొద్దకుఁ బోఁగూడద'ని తలఁచుచుందురు-

(565) ఈలోకములో నే సంబంధము లేకపోయినఁ గొన్నిటినిఁ గల్పించుకొని సంబంధముఁ బెట్టుకొనువారు కొందఱుకలరు- స్వేచ్ఛఁగల్గియుండుటకు నిచ్చగింపరు- సంసారమని, చుట్టమనిలేనివాఁడు భూసంబంధమునుఁ గల్పించుకొనుటకు నొకపిల్లినిఁగాని కుక్కనుఁగాని పక్షినిఁగాని కోతినిఁగాని పెంచుచుండును- ఇట్లుపాలనుఁ ద్రాగఁగోరి వానిఁగాఁగట్టగానుండు నీరునుద్రాగి దప్పికఁదీర్చుకొందురు- మానవకోటిపై మాయకుఁ గల యధికారమిట్టిది-

(566) అధికమైన జ్వరమువచ్చి దప్పికచే బాధఁబడుచున్న వాఁడు సముద్రమునంతయు నొక్కతడవఁ బీల్చివేయుదునని తలఁచును. ఆజ్వరముపోయిన తరువాత దోసెడు నీటితో దాహముఁదీర్చుకొనును- అట్లేమాయయను జ్వరముతోఁ దీసికొనుచున్న వాఁడు తనస్వల్పత్వము నూహింపఁజాలక దనహృదయమునందే భగవంతుని నుంచుకొనెదనని తలఁచును- మాయావిముక్తుఁడయినవాఁడు సచ్చిదానందముయొక్క యొకచిన్న కిరణము వలన నింపివేయఁబడును-

(567) భగవంతునియందు దాసభక్తిఁగల్గినవాని మనస్సు భోజనమును స్వల్పాంశము నుఁ దలఁచనే తలఁచదు-

(568) ధనమున్నంతమాత్రమున గర్వపడనేల? నీవు భాగ్యవంతుఁడ వనుకొనిన నీ కంటె భాగ్యవంతులుకలరు- వారితో నిన్నుఁబోల్చినట్లయిన నీవుకటికబీదవాఁడవు- రాత్రివేళ మిణుగురులు లోకమంతయు మనవల్లనే ప్రకాశించుచున్నవని తలఁచును- నక్షత్రములుగూడ నట్లే తలఁచును- కాని చంద్రుఁడు పైకెక్కిరాగానే నక్షత్రకాంతియు డిగిపోవును- కనుకనిప్పుడు చంద్రుఁడు, "ప్రపంచము నామూలముననే శృంగారముగఁ బ్రకాశించుచున్నది- సంతోషమున నోలలాడుచున్నది"యని యెంచును- ఇంకఁ గొంత కాలమునకు సూర్యుఁడు వచ్చుచున్నాఁడని తెల్పుచు నరుణోదయమగును- అయ్యో! ఇప్పుడు చంద్రుఁడెక్కడ! చంద్రకాంతియెక్కడ! భాగ్యవంతులమని తలఁచువారుస్వాభావికవిషయములఁ గొంచెము పరికించిచూచిన నెప్పుడును గర్వపడరు.

(569) ధనమును సేవకునిగాఁగల్గినవాఁడు నిజమైనమనుజుఁడు- ధనము నుపయోగించ నెఱుఁగనివారు మనుజులని పిలువఁబడుట కనర్హులు-

(570) వంగదేశభాషయొక్క వర్ణములలో 'శ,ష,స' యామూఁడువర్ణములు నొకటేధ్వనినిచ్చుచున్నవి- వీనికన్నిటికి నర్థము 'విడిచిపెట్టుము'అని చెప్పుదురు- మనక్షరముల నేర్పునపుడే విడువుమని నేర్పుచున్నారు- ప్రతిమనుజునకు 'విడిచిపెట్టుట' ముఖ్యము.

(571) అహంభావత్వముండునంతవఱకు నాత్మైకజ్ఞానము ముక్తిలభింపనేరదు- జననమరణాదులకుఁ దుదయుండదు.

(572) గుడ్డవడ్డముఁబెట్టినట్లయిన మనమెంతదగ్గఱగానున్నను నీవునన్నుఁ జూడలేవు- అన్నివస్తువులకంటె భగవంతుఁడునీకు దగ్గఱగానున్నాఁడు. అహంభావత్వమను తెరయడ్డముండునంతవఱకు నీ వాయనను జూడలేవు.

(573) మనమేల నిట్లు బంధింపఁబడితిమి? ఏలభగవంతునిఁ గనుఁగొనలేము?

ఉ॥ జీవున కహంభావత్వమేమాయ. ఇయ్యది జ్ఞానమను వెలుతురును రానివ్వదు. అహంభావత్వముపోయిన సర్వముపోవును. 'నేను కర్తనుగా'దనుమాట దైవానుగ్రహమువల్ల మనస్సునకుఁదోచిన నీజన్మలోనే మానవుఁడు విముక్తుఁడగును. ఇక నాతనికిఁగల్గు భయములేదు-

(574) కీర్తికిఁబాటుపడువారు నిజముగా మాయాంధకారులు. వారు "సర్వమునకు నీశ్వరుఁడే కారణమనియు, నాయనయే సమస్తమును జరుపుననియు" తలఁచరు. ప్రాజ్ఞులయినవారు, "ఓదేవా! నీవుకర్తవు. సర్వమునునీవే"యని యందురు- మాయాంధకారులు, "సర్వము నేనే, నేనే"యని తలఁచెదరు-

(575) "నే నెఱుగుదును, నే నెఱుగుదు'నని నీవు చెప్పునంతవఱకు స్వతంత్రుఁడవని తలఁచుచుందువు- నాజగన్మాత, "నేను నీయహంభావమును నశింపఁజేసినతరువాత నేనీవు సమాధియందు నానిరాకారత్వమునుఁ జూడఁగలుఁగుదువ"ని చెప్పెను- అంతవఱకు నాయందు నాయెదుట నహంభావత్వముకలదు-

(576) 'నేన'ను నీ యహంభావమును నీవుపోఁగొట్టుకొనలేకపోయిన, "నేను సేవకుఁడ" ననుకొనుము- ఈశ్వర సేవకుఁడ'నని యెఱిఁగియున్న 'నేను' అనుమాటకంత భయపడవలసిన యవసరములేదు- మిఠాయి యజీర్ణరోగమునకుఁ గారణమగును. పటికబెల్లము జబ్బుచేయదు- కనుకనిది మిఠాయిలోఁ జేరదు.

(577) 1 "నేను సేవకుఁడన"నుమాట, 2 భక్తునిమాటయగు 'నేను' 3 పిల్లవాని మాటయగు 'నేను' ఈమూఁడు పదములు కఱ్ఱతో నీటిమీఁద వ్రాసిన గీతవంటివి- అవిచిరకాలముండునవికావు-

(578) 'నేను' అనుమాట నాలోచించిన నది యహంభావత్వసూచకమని మనకుఁ దెలియును- దీనిఁబోఁగొట్టుకొనుట కష్టతరము. 'నేను'అను దుష్టా! నీ కహంభావత్వము నశింపకుండిన భగవంతుని సేవకుఁడవుకమ్ము. అప్పుడీ 'నేను' పరిపక్వమయిన యహమనిపించుకొనును-

(579) నీవుగర్వపడునెడల భగవంతుని సేవకుఁడనని భగవంతుని భృత్యుఁడనని గర్వపడుము- గొప్పమహాత్ములకుఁ బసిపిల్లలస్వభావముండును. అహంభావత్వము లేదు గనుక వారు దేవునిముందర బిల్లలవంటివారు. వారిబలము సర్వస్వము భగవంతునిదై యున్నది- వారిస్వంతమైనది యేదియు లేదు-

(580) సర్వము నీశ్వరుని యిష్టముండుటవల్లనే జరుగుచున్నదనియు నాయన చేతిలోఁ బ్రతిమనుజుఁడు నొకచిన్నపని ముట్టనియుఁ దెలిసికొనినట్టి మనుజుఁడీజన్మలో నే స్వేచ్ఛుఁడగును. "ఓదేవా! నీవునీపనినిఁ జేయుదువు. 'మేముచేసితిమ'ని విషయాసక్తులు వచింతురు."

(581) అహంభావత్వము మాయమైపోయిన స్వేచ్ఛకలుగును. అప్పుడు నీయాత్మ పరమాత్మలో లీనమగును.

(582) జీవునినిజస్వభావము శాశ్వత సచ్చిదానందమయియున్నది. తననిజస్వభావము మరచిపోవునట్టిన్ని యుపాధులను గల్పించుకొనునది యహంభావత్వము.

(583) విద్యాహమని సేవకాహమని పక్వమైన యహము రెండువిధములు.

(584) 'దుష్టమైనయహ'మని దేనికి పేరు? ఉ॥ 'వారు నన్నెరుగరా? నా కింత భాగ్యమున్నది. నాకున్నంతభాగ్య మెవ్వరికిఁగలదు? ప్రపంచములో నాకంటె నధికులైనవారు లేర'ని తలఁచుయహము దుష్టమయినయహమనఁబడును.

(585) అజ్ఞానమువలన వృద్ధిఁజెందిన యహంభావత్వము తమస్స్వభావమైయున్నది.

(586) నే నెప్పుడు స్వేచ్ఛఁజెందగుదును? 'అహం' నశించినపిమ్మట నాకు స్వేచ్ఛకలుగును. 'నేను, నాది' యనితలఁచుట యజ్ఞానము. 'నీవు, నీది'యని యనుకొనుట పరమజ్ఞానము. నిజమయిన భక్తుఁ డెప్పుడు 'ఓదేవా! నీవుకర్తవు. సర్వమును నీవు చేయుదువు. నేను కేవలము నొకసాధనమునై యున్నాను. నీవుచేయుమనినదానిఁ జేయుదును. ఇదియంతయు నీప్రభ, నీకీర్తి, ఈయిల్లు నీసంసారము నీవికాని నావికావు. నేను నీ వాజ్ఞాపించినదిమాత్రముఁ జేయఁగలవాఁడన'ని తలఁచును.

(587) ఒకపర్యాయ మొకవిద్యార్థి 'ప్రతిమనుజునియందు హరి యున్నాఁడు కనుక నెవరునెట్టినయన్నమునయినను దినగూడదా?'యని పరమహంసనడుఁగ నీయన 'నీవు బ్రాహ్మణుఁడవా?'యని యడిగెను. 'ఔన'ని విద్యార్థి బదులుచెప్పినమీదట భగవాన్ 'అందువల్లనే యిట్లడిగితివి. నీవు నిప్పుపుడకనుముట్టించి దానిపై నొకకొయ్యను వేయఁగా నది యేమగున'ని తిరిగిప్రశ్నించెను. 'ఆరిపోవున'ని ప్రత్యుత్తరమివ్వఁబడి తిరిగి భగవాన్ 'కారుచిచ్చు మండుచున్నది. అందులోఁ బచ్చనిమఱ్ఱిచెట్టును వేయుదువు. ఇప్పుడేమియగున'ని ప్రశ్నించ విద్యార్థి 'అదియంతయుఁ గాలి బూడిదయగున'ని జవాబుచెప్పెను. అప్పుడు భగవాన్ 'అట్లే నీజ్ఞానము తక్కువయైనదియైనఁ బ్రతి మనుజుని చేతియన్నముఁదినిన జ్ఞానమునశించునని భయపడుదువు. అది విశేషమయినది యైనయెడల నెక్కడ భుజించుటకు నీకుభయముండదు.

(588) విజ్ఞానముఁగలవారే మతమునకుసంబంధించని యొకమతములోఁజేరినవారు-

(589) నేనుబ్రతికినకాలఁది భక్తిప్రేమల చిత్రము లనేకములు చూచుచున్నాను

(590) భర్తతోఁజేసిన సంభాషణనంతయు నొరులకుఁజెప్పుట స్త్రీలకు సిగ్గుగా నుండును- కనుక నెవ్వరితోఁజెప్పరు- ఏవిధముగానయిన నది పరులకుఁదెలిసిన విసుకు కొందురు- ఇట్లయినను తమప్రియురాండ్రతోఁ జెప్పుచునేయుందురు- వీరితోఁజెప్పవరకును వారికి నేమియుఁ దోచదు- సమాధియందు దాననుభవించుయానందమును భక్తుఁడు మఱియెవ్వరికిఁ జెప్పనిచ్ఛగింపఁడు గాని తనవంటిభక్తులకుమాత్రము తెలుపును. ఇట్లు చెప్పనంతవఱకు నోర్వుండదు. చెప్పుటవలన సంతోషముకలుగును.

(591) పంచదారలో నీరుబోసి నిప్పుమీదఁగాచిన దానిలో నపరిశుద్ధపదార్థ ముండునంతవఱకు బొంగయు నొకవిధమయినశబ్దమునువచ్చును. ఈ పదార్థమంతయుఁ బోయినతర్వాత నాపొంగయు శబ్దమునణఁగిపోవును. తుదకుఁ బరిశుద్ధపదార్థమంతయు నొకచోటఁజేరియుండును. భక్తిఁగలవానిస్వభావముఁగూడ నటువంటిదియే.

(592) వాననీరెప్పుడు మెరకభూములనుండి పల్లపుభూములకుఁ బ్రవహించుచుండును- అట్లే భగవంతుని దయారసముఁగూడ దీనులైన ప్రాణులహృదయమునందుఁ బ్రవహించునుగాని డాంబికము గర్వముగలవారి మనస్సునందుఁ బ్రవహింపదు.

పెద్దగాలికిఁగొట్టుకొనిపోవు యెండాకువలె నీవు గర్వమును విడిచి యుండుము-

(594) ఒకమహాత్ముఁడు జపమాలఁద్రిప్పుచు భగవన్నామముఁజేయుచుండెడివాఁడు- ఈయనతో భగవాన్ 'ఎప్పుడు నొక్కస్థలమునందే యుండుదువేమి? ముందుకు వెళ్లుమ'ని చెప్పగా నాయన భగవదనుగ్రహములేనిది యట్లుచేయుటకష్టమని బదులుచెప్పెను- తిరిగి భగవాన్ 'భగవదనుగ్రహమను వాయువు రాత్రింబగళ్లు వీచుచున్నది- జీవసముద్రమునందు ద్వరత్వరగాఁబోవలయుననినీ 'మనస్స'ను పడవయొక్క తెరచాపనెత్తుమ'ని సలహానిచ్చెను-

(595) ఈశ్వరానుగ్రహమనుగాలి సతతమువీచుచున్నది- జీవసముద్రముపైఁ దిరుగు సోమరినావికులు దానినుపయోగింపరు- తెలిసినవారెప్పుడు వారిమనస్సులను తెరచాపల నెత్తియుంచెదరు- ఈకారణమువలననే భగవదనుగ్రహవాయు సహాయమువలన ద్వరగాఁ దమగమ్యస్థానమునుఁ జేరుదురు-

(596) గాలిలేనంతవఱకు విసరుకొందుము. తరువాత సట్లుచేయుట మానుకొందుము. ఇతరులసహాయములేనంతవఱకు మనము విశేషము కష్టపడవలయును. అట్టి సహాయమేమయిన నుండినయెడల మన మంత పాటుపడనవసరములేదు.

(597) గాలివీచుచుండిన విసనకఱ్ఱలతోఁ బనిలేదు. అట్లే భగవదనుగ్రహముండినఁ బ్రార్థనలతోఁ దపస్సుతోఁ బనిలేదు.

(598) చుంబకీయసూది (Magnetic needle) యుత్తరదిశను జూచుచున్నంతవఱకు, బడవలోనుండువారికిఁ గలుగు భయమేమియులేదు. అట్లే జీవనావయొక్క చుంబకీయసూదియైన మనస్సు పరబ్రహ్మమువంకకుఁ దిరిగియున్నంతవఱకు నే భయములేక హాయిగానుండును.

(599) ఈలోకములోనుంచఁబడిన నీవేమిచేయుదువు?

సర్వమును భగవంతునకు విడిచిపెట్టుము. అప్పుడు నీ కేకష్టమునుండదు. ఆయనయిష్టమువలననే సర్వముఁజేయుచున్నానని తెలుసుకొనెదవు.

(600) ప్రపంచమునువిడిచిపెట్టుట విడిచిపెట్టకనుండుట భగవంతుని యిష్టముపైనున్నది. కనుక సమస్తమును నాయనకేవిడిచి యాయననుమాత్రమేయాసించుకొని పనిఁజేయుము. నీ వంతకంటె నేమిచేయఁగల్గుదువు?

(601) 'కాంత, భాగ్యము' ఈరెండు లోకమంతఁ బాపములోముంచినవి. నీవు కాంతను నీజగన్మాతరూపముగాఁ జూచుకొనినట్లయిన నామె నీ కేయపాయముఁ జేయఁదలఁచదు.

(602) భక్తునిబలమేది? భక్తుఁడు భగవంతునిపిల్లవాఁడు. ఈయనయేడ్పులే యాయనకుబలము. యేడ్చుచున్నపిల్లవానికోరికనెట్లు తల్లితీర్చునో యట్లు దేవుఁడు భక్తుఁడు కోరినదంతయు నిచ్చును.

(603) కొన్నివేళల మనస్సునకు శాంతియుండును. ఇయ్యది చిరకాలముండకఁబోవుటకుఁ గారణమేమి? వెదురుపుడకలతోఁజేయఁబడినయగ్ని నూదకపోయిన త్వరలో నారిపోవును. అట్లే యాత్మజ్ఞానమును నిప్పు చల్లారిపోకుండఁజేయుటకు సంతతభక్తి యవసరము.

(604) నేను బ్రతికియున్నంతవఱకు నేర్చుకొనెదను.

(605) మొదట మానవుఁడు మనస్సునిల్పుట నేకాంత స్థలమున నభ్యసించవలయును- లేనియెడల ననేకవిషయములు చిత్తచలనముఁ గల్పించును- పాలును నీరును గలిపిన నవి యేకమగుటనిశ్చయము- పాలనుండి వెన్నదీసిన నది నీటిలోఁగలియదు- పైనదేలును- సంతతాభ్యాసమువలన మానవుఁడు మనోనిశ్చలతఁగలిగిన నది వానిఁ జుట్టునున్నవారికంటె బాగుపఱచి భగవంతునియందు నిలుపును-

(606) ఆరంభకుఁడు యోగమునభ్యసించుచుండి యొకవిధమయిననిద్రను బొందును- దీనిని యోగనిద్రయందురు- అప్పుడు కొన్ని దైవసంబంధమయిన కలలు వానికి వచ్చును-

(607) యోగములోఁ బరిపూర్ణుఁడయినవానికి ముక్తి చేరువలోనున్నదని యొకసామితకలదు- నరుఁ డెప్పుడు యోగమునందు పూర్ణుఁడగునో నీవుఁదెలియుదువా? యోగాభ్యాసమునకుఁ గూర్చుండినపుడంతట్లో భగవంతునిచేఁ జుట్టఁబడి యాతని యాత్మ యీశ్వరునియందు లీనమగునపుడు నరుఁడు యోగమునందు బరిపూర్ణుఁడగును-

(608) సమాధిఁబొందిన యహమును నశింపఁజేయఁబడదు. కాని సామాన్యముగా నహము నశింపదు. తిన్నగాయుక్తిచేత నాలోచించి చూడుము- తెగిమివేసినను నహము తిరిగితిరిగి నీయొద్దకు వచ్చుచుండును- నేఁడు మునఁ పిటకొక్కపుచెట్టును నఱికివేసిన నదిమఱునాఁడు చిగుర్చుచుండును-

(609) సద్గుణములన్నియుఁబోఁగొట్టుకొని యెంతోకష్టించి విజ్ఞానమునుబొంది సమాధిని సాధింపఁగల్గినపుడు నరున కహంభావత్వము మాయమైపోవును. కాని సమాధిని సాధించుట కడుదుర్లభము. 'అహం' పట్టుదలఁగలది. ఈకారణమువల్లనే లోకములోఁదిరిగి తిరిగి పుట్టుచుండుట తటస్థించుచున్నది-

(610) నీవుముందర భగవంతునిఁజేరి యాయనలోఁ గలిసిపోయెదవు- ఈస్థితినే సమాధియందురు- తిరిగి యక్కడనుండి బయలుదేరి నీయహంభావత్వమును మరల బొందుదువు. ఇందువలన నహముఁగూడ భగవంతునివల్లనే సృష్టింపఁబడినదని తెలియుచున్నది. 'భగవంతుఁడు, నరుఁడు, ప్రకృతి' ఇవియన్నియు బరమాత్మరూపములే కనుక వీనిలో నొకదాని ననుభవించి నిజముఁ గనుఁగొనిన నన్నింటసత్యమునుఁ గనుఁగొనినట్లే యగును-

(611) సాత్వికస్వభావముఁ గల్గినవాఁడట్లు ధ్యానించునో యెఱుఁగుదువా?

పక్కపై గూర్చుండి యర్ధరాత్రివేళ నెవ్వరుఁడనను జూడకుండఁ దెరవేసుకొని ప్రార్థించును-

(612) మకరందమును గ్రోలుటకు దుమ్మెద తానంతటనదియే పువ్వుయొద్దకు వచ్చును- ఈవిధముగనే చీమలుగూడ మిఠాయియున్న స్థలమునకువచ్చును- ఎవ్వరును వీనినిఁ బిలువనక్కఱలేదు అట్లే పరిశుద్ధుఁడు బరిపూర్ణుఁడునయిన మానవుని సుప్రవర్తన యొక్క ఫలము నలుదిశలకునదియే వ్యాపించును. ఆయనతనయొద్దకు రావలసినదని పరులఁ బిలువనవసరము లేదు. వారంతట్నివారే వచ్చుచుందురు.

(613) శ్రీరామచంద్రుఁడు గురువుమాటవిని లోకమునుఁ బరిత్యజించుటకు నిశ్చయించుకొనెను. దశరథుఁడు తన శ్రీగురు వశిష్ఠులవారిఁబిలిపించి యీసంగతినంతయుఁజెప్పెను. అప్పుడాయన వశిష్ఠుఁడు రామునిఁజూచి, "శ్రీరామా! నీవులోకమును త్యజించుటకుఁబూనుము నాకొక్క సంగతిఁ జెప్పుము 'భగవంతుఁడు, ప్రపంచము' ఈ రెండు వేఱువేఱుపదార్థములా? లేక నొకటే గదా? రెండని తలఁచినట్లయిన లోకమును విడువుము" అని పలుకును- ఆలోచనఁజేసి దశరథకుమారుండు జీవుఁడు ప్రపంచము భగవద్రూపములేయని కనుఁగొనెను- భగవంతునిలో సమస్తముకలవు- కనుక రాముఁడు తిరిగి మాట్లాడక నూరకుండెను-

(614) తనయగ్రకాంతియుంటినిఁజూచి యిది నాయిల్లని దాసీదిచెప్పను- ఇట్లుచెప్పునపుడామెకు నది తనయిల్లుకాదనియు, తనగృహమింకొకచోట గలదనియుఁ దెలియును- తానెత్తుకొనిన యజమానిపిల్లవానిఁజూచి, "నాహరిమెప్పుడుననల్లరిఁజేయుచున్నాఁడు లేక చెప్పకు నేదయుఁ దినఁడు" అనిపలుకును- ఇప్పుడామెకు 'హరి' తనబిడ్డకాదని తెలుసును- నాదగ్గఱకుఁ బ్రపంచమునుఁ బరిత్యజించెదమని వచ్చువాండ్రకు నీదాసీదానివలెఁ జెప్పుదును- లోకములోనుండి లోకవ్యవహారములో మునిఁగియుండకుమని చెప్పుదును. ఎప్పుడు నీశ్వరునిపై మనస్సును నిల్పుమనిగూడఁ జెప్పుదును- భక్తిసంపాదించుకొనుడ"నెదను-

(615) చదువుకొనిన బ్రాహ్మణుఁడొకఁడు రాజుయొద్దకువెళ్ళి, "ఓరాజా! నేను శ్రుతులలోఁ గట్టివాఁడను- మీకుభగవద్గీతను బోధించవలయునని నాకోరిక"ని మనవిఁజేసుకొనెను. ఈ విప్రునికంటెఁ దెలివిఁగలవాఁడగుటవలన రాజు 'భగవద్గీతలఁ జదివినవాఁడు రాజుసంస్థానమునకువచ్చి కీర్తిమర్యాదల సంపాదించఁదలఁచకఁ దనయాత్మనుఁ దెలిసికొనుటకుఁ బ్రయత్నించున'ని తెలుసుకొని బహిరంగముగా "తమరికే యీ పుస్తక

ము బాగుగారాదని నా యభిప్రాయము. మిమ్ము నాగురువుగాఁ జేసుకొనెదను, కాని మీరిప్పుడు వెళ్ళి యాపుస్తకమును దిరిగి చదువవలసినద''ని చెప్పెను- బ్రాహ్మణుఁ డీ మాటల ప్రకారము తిరిగి వెళ్ళుచు 'నేనిన్ని సంవత్సరములనుండి భగవద్గీతఁ జదువుచుంటిని. నేను చదువలేదనుటకు రాజెంత మూర్ఖుఁడోగదా' యనితలఁచుచు నింటికిఁ జేరి యింకొక పర్యాయము తద్గ్రంథముఁ జదివి రాజుయొద్దకు వెళ్ళెను- ఈయన మొదట జెప్పినట్లే తిరిగి చెప్పించెను- ఈతడవ బ్రాహ్మణునకు విశేషము విసుకు తోచెను. 'రాజిట్లు పలుకుటకు నేదో కారణముండియుండును'ని తలఁచి భగవద్గీత నింకా బాగుగఁ జదువుచుండెను. చదివినకొలఁది గూఢార్థములు తోచుచుండెను. క్రమక్రమముగా నీయనకు 'ధనము, కీర్తి' వీనియందు భ్రమతప్పుచుండెను. అప్పటినుండి సర్వపరిత్యాగముఁ జేసి రాజుయొద్దకు వెళ్ళకఁ దనకాలమునంతయుఁ దపస్సుఁ జేయుటయందుఁ గడపుచుండె. కొన్ని సంవత్సరములయినతరువాత నీ బ్రాహ్మణుఁ డేమిచేయుచున్నాఁడో కనుఁగొనెదమని రాజీయన యింటికిరాగా నీయన (విప్రుఁడు) యమితభక్తిఁగలిగి ప్రేమతో భగవంతునిఁ బూజింపుచుండెను. ఇదిచూచి రాజీయన కాళ్ళమీదఁబడి 'శ్రుత్యర్థమిప్పుడు మాకు తెలిసినట్లు నాకుఁదోచుచున్నది. ఇప్పుడు మీరనుగ్రహించిన నేను మీ శిష్యుఁడనగుదును'ని వచించెను.

(616) జూన్ నెలలో నొక చిన్న మేకపిల్ల తనతల్లిఁజూచి 'నాకు రోజ్ పుష్పములఁ (ఇవి నవంబరు నెలలోనుండును) దినవలయునని కోరికగలద'ని చెప్పెను- అప్పుడుతల్లి మేక 'అవితినుట నీవనుకొనునంత దేలికపనికాదు- వానికొఱకిప్పుడు చాలాకష్టముల ననుభవింపవలయును- రాబోవు సెప్టెంబరక్టోబరు నెలలకు నడుమకాల మంతమంచిదికాదు- ఏలయనిన నీవు తిరుగునపుడెవ్వరో యొకరు నిన్ను కాళికిబలినిచ్చుటకుఁ గొనిపోవుదురు- దీనిఁ దప్పించుకొనినవెంటనే 'జగద్ధాత్రి' పూజాదినములువచ్చును- అప్పుడు మన మంగములమంతయు మృతినొందును- నీవీగండము లన్నిఁటినిఁ దప్పించుకొనినయెడల నవంబరులో రోజ్ పుష్పములఁ దినవచ్చున'ని బదులుపల్కెను- ఈతల్లి మేకనుజూచి మనము మనకోరికలనన్నిఁటిని నెఱవేర్చుకొనుటకుఁ దలఁచఁగూడదు- మనజీవితములలో మనమనుభవించవలసియున్న పలుకష్టముల జ్ఞప్తికిఁదెచ్చుకొని మనలేతమనస్సు (అజ్ఞానమునందున్న మనస్సు) కోరునదంతయు నెఱవేర్చుటకు మనముతలఁచఁగూడదు-

(617) లోకములో నందతిగర్వములు క్రమక్రమముగా నశింపవచ్చునుగాని తన బుషిత్వమునుఁగూర్చి బుషికిఁగలగర్వము నశించుట కడుదుర్లభము-

(618) నేను నీకుఁజెప్పినదంతయు నీవుచేయఁగలవా?

ఉ॥ నేను చెప్పుదానిలో బదునాఱవవంతుఁ జేసిన నీవు నీ గమ్యస్థానమును జేరుదువు. ముక్తిని బొందుదువు. ఇది నిస్సంశయము-

(619) "ఓ జగన్మాతా, నే నధికుఁడననియు బ్రాహ్మణుఁడ ననియు, వారు మాలలనియు' దలఁచు నాబుద్ధిని నశింపఁజేయుము. ఏలయనిన సర్వజనులు నీరూపములే కాని పరులు కారు".

"ఓజగన్మాతా! నాకుఁ బ్రజలు మర్యాదఁ జేయునవసరములేదు- నాకు శరీరసుఖమువద్దు- గంగానదిలో యమున కలియునట్లు నాయాత్మనుఁ బరమాత్మలోఁ గలుపుము- నాకుభక్తిలేదు. యోగమెఱుఁగను- దీనుడను, మిత్రహీనుఁడను, పరుల మెప్పుతో నాఁకు బనిలేదు. మీ పాదపద్మములపై సతతము నామనమునుంచుటయే నాకోరిక."

(621) "ఓజగన్మాతా! నేను యంత్రమును, నీవు యంత్రివి- (యంత్రమును బనిజేయించువాఁడు). నేను స్థలమును, నీవందుండువాఁడవు- నేను పొదిని, నీవుకత్తివి. నేను రథమును, నీవు సారథివి- నీవేమిచేయుమనిన నేనుదానిఁ జేయుదును. నీవు నన్ను మాట్లాడుమనుదానిని మాట్లాడుదును. నీవెట్లు ప్రవర్తించిన నేనట్లు ప్రవర్తింతును. నేను కాదు. నేను కాదు. నీవే, సర్వమును నీవైయున్నావు.

మహాపురుషుఁడయిన శ్రీరామకృష్ణ పరమహంస జీవితము నాయనబోధించిన యుపదేశ వాక్యములను వ్రాయుట యిప్పుడు ముగిసినది. అనాదికాలము నుండియు ననుపమానమయిన చారిత్రఁగల్గిన మనదేశమునకుఁ బరబ్రహ్మజ్ఞాన విషయమున మరణావస్థ సంభవించనున్నపుడు తిరిగి యీకథానాయకుఁడు జీవరసమును బోసి బ్రతికించినాఁడు. ఇమ్మహామహుని వాక్యముల కనుకూలముగా లోకమంతయుఁ ద్వరలో నడచుకొనును గాక! మనదేశమునకు నిజమయినకీర్తిని సంపాదించిన ఋషులలో నీయన చివరవాఁడు. పూర్వము విశేషమయిన యాధ్యాత్మికజ్ఞానముఁగల్గి దిగంతములవఱకు వ్యాపించిన ప్రఖ్యాతిఁ గాంచి యిప్పుడొకయించుక తగ్గియున్న హిందూదేశము నదిరిగి యగ్రస్థానమునందు నిలిపిన జగదేకపూజ్యుఁడీ శ్రీరామకృష్ణ పరమహంస.

స మా ప్త ము.